ఆల్బర్ట్ ష్వాయిట్జర్

ఆత్మకథ

అనువాదం:

శ్రీనివాసచక్రవర్తి

ఆదర్శ గ్రంథమండలి,

విజయవాడ-2.

First Edition: 3000 copies
May 1960.

ALBERT SCHWEITZER ATMAKATHA

(Out of My Life & Thought)

BY ALBERT SCHWEITZER

Translated by :
SRINIVASA CHAKRAVARTI

FIRST PUBLISHED IN GERMAN
BY VERLAG FELIX MEINER, 1931

PRICE Rs. 2-50

Published under the auspices of
The Southern Languages Book Trust, Madras
Telugu-63

Published by :
Adarsa Grandha Mandali, Vijayawada.

Printed at:
VICTORY PRESS. VIJAYAWADA

పరిచయం

దక్షిణభాషా పుస్తక సంస్థవారు ప్రోత్సహించిన ఉత్తమ గ్రంథ సంచయములోని తొలి ప్రచురణ లివి. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం—నాలుగు దక్షిణాదిభాషలలో విద్యా సాంస్కృతిక వికాసాలకు దోహదమిచ్చే ఉత్తమ గ్రంథాలను చౌకగా ప్రచురింపజేయాలనే సత్సంకల్పముతో, సముదార దూరదృష్టితో ఫోర్డు ధర్మనిధివారు ఈ సంస్థ నిర్మాణాన్ని తలపెట్టారు. ఇందుకోసం వారు దక్షిణ దేశంలో ఉన్న ఏడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులతోను సంప్రదించి ఈ నాలుగు భాషలు మాట్లాడే ప్రజలకు, మంచి మంచి పుస్తకాలను, ప్రచురణకర్తలచే అందముగా అచ్చువేయించి అందరికి అందుబాటులో ఉండే సరసమైన ధరలకు అందజేయాలనే ఆదర్శముతో మూడేళ్ళ కార్యక్రమాన్ని రూపొందించారు. వీరి కృషివలన మనకు లభించిన ప్రథమ ఫలా లివి. దీన్ని కూర్చడంలో వీరు ప్రౌఢశైలిలో ఉండే విద్వత్కావ్యాల జోలికి పోకుండా కేవలం మాతృభాషలో మాత్రమే అక్షరాస్యులైన, ఆంగ్లభాషావాసన లేని అసంఖ్యాక సామాన్యప్రజానీకాన్ని అలరించి, ఆకర్షించి, వారికి విజ్ఞానాన్ని, వినోదాన్ని, వికాసాన్ని పూర్తిగా అందించగల సులభ సుందర శైలిలో ఉన్న ఉత్తమ గ్రంథాలను మాత్రమే ఎన్నుకొన్నారు.

ఉన్నత సారస్వతశ్రేణికి చెందిన స్వతంత్రరచనలనే కాకుండా వైజ్ఞానిక, సాంస్కృతిక గ్రంథాలనూ, ప్రపంచసారస్వతంలోని ఉత్తమ గ్రంథాల అనువాదాలనుకూడా ప్రచురింపచేయడం వీరి ప్రధానలక్ష్యం.

ఒక్కమాటలో చెప్పాలంటే ఉత్తమగ్రంథాలనుచౌకగాఅందించడం అనేది దక్షిణభాషాపుస్తకసంస్థవారి పరమాశయం. ఇందులో వీరెంతవరకు కృతకృత్యులైనదీ ఇప్పుడీ గ్రంథాలనుబట్టి ప్రజలే నిర్ణయించవలసిఉంది. ఇప్పుడు ప్రారంభమైన ఈ కృషిఫలితం బహుశా వచ్చే పదిసంవత్సరాల వరకు అంతగా కనబడకపోవచ్చు. కాని ఈ ప్రణాళిక అద్భుతమైనదని, అత్యంతప్రధానమైనదని మాత్రం దూరదృష్టిగలవారందరూ ఒప్పుకొనక తప్పదు. ఇందుకుగల అవకాశాలు అనేకం. అందమైన అచ్చుతో చౌకగా

అందరికీ అందుబాటులోఉండే ఈ ఉత్తమ గ్రంథాలు దేశంలో మారుమూలల కు గ్రామాలలో నివసించే లక్షలాది స్త్రీ పురుషులందరి జీవితాలకు కొత్తవెలుగునీ, విజ్ఞానాన్నీ అందించగలవు.

దక్షిణభాషా పుస్తకసంస్థవారి కార్యక్రమాలు ప్రస్తుతానికి తమిళం, తెలుగు, మళయాళం, కన్నడం—నాలుగు దక్షిణాది భాషలకే పరిమితమై ఉండడం వింతకాదు. ప్రాచీనకాలంలో వింధ్యకు దక్షిణానఉండే దేశమంతా దక్షిణాపథమనే పేరుతో వ్యవహారంలోఉన్నప్పటికీ, సాంస్కృతికంగా ఇక్కడ నివసించే ప్రజలందరూ ఈ నాలుగు భాషలను, వాటి ప్రాంతీయ వికృతులను మాత్రమే వాడుకచేసేవారు. నిజానికి ఈ నాలుగు భాషలున్నూ ఒకే కోవకుచెందినవి. వీటిని 'ద్రావిడ' భాషలనడం నా అభిమతం కాదు. ఈ రోజుల్లో 'ద్రావిడ' పదం జాతి, భాషాపరమైనదిగా కాక ప్రత్యేకమైన రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకోవడమే నా యీ సంకోచానికి కారణం. ఈ నాలుగు భాషలకు మధ్య సహజమైన సన్నిహిత సంబంధాలు చాలా ఉన్నవి. పైగా ఆర్యావర్తములో వ్యాప్తిలో ఉన్న సంస్కృతికంటె భిన్నమైన దక్షిణ భారతీయ సంస్కృతికి ఈ ప్రాంతం ఆటపట్టు. కర్ణాటక సంగీత సంప్రదాయం ఇక్కడిదే. అలాగే ఇక్కడి వాస్తు, శిల్పసంపద ఉత్తరాదివానికంటె భిన్నమైనది. ఈ నాలుగు భాషలు మాట్లాడే ప్రజలు పారంపర్యముగా అనుసరించే సాంఘికాచార వ్యవహారాలన్నీకూడా ఒకేతీరుగాఉన్నవి.

దక్షిణభాషా పుస్తకసంస్థవారి ప్రోత్సాహంవల్ల ప్రచురితమయ్యే పుస్తకాలన్నీ దాక్షిణాత్య సంస్కృతిని ప్రతిబింబించేవిగా ఉండగలవని ఆశిస్తున్నాను. అయితే సంకుచితమైన స్వస్థాన వేషభాషాభిమానము శ్రుతిమించిపోకుండా సమగ్ర భారత సంస్కృతిని ప్రతిబింబింపజేసే పుస్తకాలను, విశ్వమానవ సౌభ్రాత్రమును, ప్రపంచ కల్యాణాన్ని కాంక్షించే ఉత్తమగ్రంథాల అనువాదాలను ప్రచురించడం చాలా అవసరం.

పా. వేం. రాజమన్నారు

ప్రవేశిక

'మనతరంలో మహాపురుషు డెవరు?' అని ప్రశ్నించడం నేడు పరిపాటి, సరదా అయిపోయింది. ఈ ప్రశ్నగనక ఆంగ్లేయులకు వేస్తే వారు 'విన్స్టన్ చర్చిల్' అని సమాధానం చెప్తారు. కమ్యూనిస్టులు 'లెనిన్, స్టాలిన్' అని జవాబు ఇస్తారు. దీనికే భారతీయులు, ఒక్క భారతీయులేమిటి ఆసియా ఖండవాసులంతా 'మహాత్మా గాంధీ' అంటారు. వీరందరూ, మహా ప్రతిభాసంపన్ను లనడంలోగాని, వీరు విశ్వసించిన సిద్ధాంతాలకు గొప్ప సేవచేశారనడంలోగాని ఎట్టి అనుమానమూ లేదు. అయితే వీరిలో ప్రతివారూ తన ప్రజకు ప్రధానంగా సేవచేయడంలో నిమగ్నులయినారు. వీరి దృష్టిలో ప్రపంచసేవ ద్వితీయం. కాని ఇంకొక మహావ్యక్తి ఉన్నారు. ఆయన సంగీతంలో, తత్త్వశాస్త్రంలో, విజ్ఞానశాస్త్రాలలో మహామేధావి. ఈ ఈ రంగాలలో గొప్ప పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోగలిగినవారే. కాని కొత్త ప్రదేశాలలో, కొత్త ప్రజానీకానికి సేవచేయాలనే ఉద్దేశంతో స్వదేశంలో నివసించి స్వప్రజకు సేవచేయడంవల్ల లభించేలాభాలను పరిత్యజించారు. ఆ మహావ్యక్తి ఆల్బర్ట్ ష్వాయిట్జర్. ఆయన మనసా వాచా క్రైస్తవులు. ఎన్నడూ నల్ల తెల్ల జాతిభేదం ఆయన పెట్టుకోలేదు. పైగా క్రైస్తవ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా తెల్లవారు నల్లవారిని దోపిడీచేస్తున్నందుకు సిగ్గుపడ్డారు. ఈ పాపానికి పరిహారంగా నాగరిక జీవితంవల్ల కలిగె

సుఖాలను వదిలివేసి అజ్ఞాత ప్రదేశానికి వెళ్ళడానికి సంసిద్ధులయ్యారు. ఆ అజ్ఞాతప్రదేశమే నేడు ప్రపంచవిఖ్యాతిగాంచిన లాంబరేనీ. ఇది ఫ్రెంచి ఆఫ్రికాలో ఉంది.

ఆయన జీవితగాథ మనలను మైమరపింప చేయదు. కాని ఆయన 'ఆత్మకథ' లో తన ఆంతరవ్యక్తిని ద్యోతకం చేశారు.

మతగురువులఇంటిలో పెరిగి, పియానోతొక్కడానికి కాళ్ళు సెనంతగా కాళ్ళు ఎదగకముందే సంగీతంలో తన ప్రతిభను ఆయన సూచింపజేశారు. ఎనిమిదవఏట ఆర్గన్ వాయించడం ప్రారంభించి,తొమ్మిదవఏటనే గన్స్ బాచ్ లోనిచర్చిలో ఆర్గన్ వాయించారు. సంగీతంమీద ఆసక్తి ఆయన ఎన్నడూ విడనాడలేదు. అందుచేతనే ఆయన ప్రపంచంలోని ఆర్గనిస్టులలో కెల్ల ఉత్తములుగా, సంగీత అధ్యయనపరులుగా గొప్ప పేరుపొందారు. బాచ్ సంగీతంమీది ఆయనగ్రంథం శాస్త్రీయ గ్రంథంగా పరిగణింపబడుతోంది. విశ్వవిద్యాలయంలోఆయన మతవిజ్ఞానశాస్త్రం, తత్వశాస్త్రం పఠించారు. ఆయనమత విజ్ఞానంలో పిడివాదానికి తావులేకుండా పోయింది. వారి మత విజ్ఞాన రచనలలో తత్వశాస్త్రప్రావీణ్యం గోచరిస్తుంది. మత విజ్ఞానశాస్త్రవేత్తలు చిత్రించినట్లు ఏసుక్రీస్తును భావించుకోవడంఆయనకు తృప్తినివ్వలేదు. బాధితులకు సహాయంచేసేందుకు, ప్రాణాలను బలిపెట్టేందుకు అవతరించిన 'దేవుని పుత్రుడు'గా ఏసుక్రీస్తు ఆయనకు పొడగట్టారు. భగవద్రాజ్య ధర్మనిష్టకోసం అర్రులుసాచిన వ్యక్తిగా ఏసుక్రీస్తు ఆయనకు గోచరించారు. క్రైస్తవమత అధ్యయనంలో విజ్ఞానయుతికోసం

ఆయన నిలబడ్డారు. మతసారం నైతికమనే నిర్ధారణకు వచ్చి దానిని ఏసుక్రీస్తుబోధనల ప్రామాణ్యంతో స్థిరీకరించారు.

ఆయన సర్వసమత్వదృష్టిని మతవిషయంలోనేగాక జీవితరంగాలన్నిటిలోనూ వెల్లడించారు. ఆయన అల్సాస్-లో రాయిన్ కి చెందినవారు. ఫ్రెంచి వారి మాతృభాష. కాని ఆయన జర్మన్ భాషలోకూడా పండితులు. బాచ్ సంగీతం మీదిగ్రంథం ఫ్రెంచిభాషలో వ్రాసినా జర్మన్ భాషలో ఇంకా బాగా భావాలను వెల్లడించగలిగేవాడనని ఆయన గుర్తించారు. మతవిజ్ఞానశాస్త్రంఅధ్యయనంచేస్తూనే, దానితో పాటుతత్వశాస్త్రఅధ్యయనంకూడాకొనసాగించి, సహజంగా కాంట్ మతతత్వం పరిశోధించడం ప్రారంభించారు. ఈవిధంగా ముప్ఫయి ఏళ్ళ వయస్సువచ్చేవరకూ జరిగింది. అప్పుడు నూత్న క్రాంతి ఆయనలో జనించింది. మతంమీద, తత్వశాస్త్రంమీద ఆయనకు మహాప్రేమేగాని ఈక్షణంలో ఆఫ్రికా ఖండంలోని జనానీకానికి సేవచేసేందుకు ఆయన అంతరంలోనిప్రేరణశక్తి విజ్ఞానశాస్త్రాలుపఠింపజేసి డాక్టరుపట్టాపుచ్చుకునేటట్లు చేసింది. ఆఫ్రికాలో సేవచేయడానికి డాక్టర్లు కావాలని పారిస్ లోని ఫ్రెంచి మతప్రచారకసమితి ప్రకటించడంతో ష్వాయిట్జరుకు మంచి అవకాశం లభించింది. ఏసుక్రీస్తును సేవించ యత్నించే ఏ మతప్రచారకసమితిఅయినా ష్వాయిట్జరు వంటి పవిత్రాత్మకు స్వాగతంఇస్తుందని ఎవరయినాసరే ఆశిస్తారు. కాని సంకుచితదృష్టి నశిస్తూ తరచు మతంలో సిద్ధాంత భాగానికి ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. ఆ నాటి ప్రచారకసమితి అధికారులకు బోధకులకు సేవచేయాలనే ష్వాయి

[illegible] పేటికరంటె మతవిజ్ఞానశాస్త్రంలో ఆయన అభిప్రాయాలు తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువయింది. ఈ సందేహాలకోసం ష్వయిట్జర్ తన చింతనాస్వాతంత్ర్యాన్ని కోల్పోదలచుకోలేదు. బాధితులను సమాశ్వాసించే క్రైస్తవ కార్యకలాపంలో నిమగ్నులవాలని వాంఛించారు. ఏమైతేనేం చివరకు ఇంగితజ్ఞానానికి విజయం లభించింది. ష్వయిట్జర్ మహత్తర కార్యకలాపం సాగించే నిమిత్తం [illegible] చేరి 1913లో లాంబరెనీ చేరుకున్నారు. అప్పుడు పరిస్థితులు అతిఘోరంగా ఉండేవి. ష్వయిట్జర్ కాబట్టి సహించగలిగారని ఇంకొకరైతే ఆ పరిస్థితులలో [illegible].

"నా నివాసంపక్కనే ఉన్న కోళ్ళగుడిసెను రోగులను పరీక్షించేగదిగా ఉపయోగించసాగాను. కాని ఆకురాలు కాలం చివరలో నదిదిగువన ఇనపరేకులతో కట్టిన ఇంటికి మారాను. దీని పొడవు 26 అడుగులు, వెడల్పు 13 అడుగులు. తాటాకుల కప్పు. ఇందులో రోగులను పరీక్షించేందుకు ఒకగది, శస్త్రచికిత్సకు ఒకగది, మందులివ్వడానికి ఒకగది ఉన్నాయి. ఈ భవనంచుట్టూ రోగులునివసించడానికి క్రమక్రమంగా గుడిసెలు వెలిశాయి. తెల్ల రోగులు మతప్రచారకసమితిభవనంలోనో, డాక్టరుగారిఇంటిలోనో ఉంటున్నారు." ఆఫ్రికన్లను [illegible] మానవులలాగా ఆదరించి వారి ప్రేమను చూరగొన్నారు. మతబోధనవిషయం ఆయన పట్టించుకోలేదు. కార్యకలాపం ద్వారా ఏసుక్రీస్తుసందేశాన్ని అందరికీ అందజేయాలనేదే ఆయన వాంఛితం. ఆయనఆసుపత్రి ప్రపంచవిఖ్యాతి ఆర్జించుకోవడంతో దానిని ప్రపంచపటంమీద గుర్తించారు. అక్కడ

[illegible] ఆదిమవిశ్వాసాలతో. సాత్మ్యరోగజీవులతో పోరాడు తూనే అనేక మైళ్ళదూరాన్నుండి వచ్చే రోగులను ఆరోగ్య వంతులనుచేయడానికి కృషిచేశారు. ఆ స్త్రీపురుషులు సేవను మానలేకున్నారు. విద్యుద్దీపాలకు అలవాటుపడ్డ మనమనస్సుకు ఈయన అర్ధరాత్రివేళ అత్యవసర శస్త్రచికిత్స కిరసనాయిలు దీపంముందు చేశారంటే ఆశ్చర్యంగానే ఉంటుంది.

ష్వైయిట్జర్‌ది వజ్రకాయం. అందుకనే అత్యంత కష్టమయ జీవితాన్ని తట్టుకోగలిగారు. ఫాదర్ బాచ్ సంగీతానికి [illegible] ఆర్గన్ ఒకటి బహూకరించటంవల్లనే [illegible] [illegible] సుదుర్గమమయిన జీవితం భరించడం ఆయనకు సాధ్య మయింది. రాసిపెట్టి వాయించుకుంటూ కష్టమయ జీవితంలో విసుగుపుట్టకుండా చేసుకొన్నారు. అంతేకాదు, ఆలోచించ డానికి తీరికచిక్కింది. శస్త్రచికిత్స చేస్తున్నా [illegible] [illegible] క్రమక్రమంగా ఆయన ప్రతిపాదించిన [illegible] తత్త్వం రూపొందసాగింది. ఆయన జీవితంలో ఒక ప్రముఖ దినాన "తలంపు తలంపుగా, అప్రయత్నంగా" అని [illegible] [illegible] "జీవితంయెడ శ్రద్ధాభక్తులు" అనే పదబంధం తట్టింది "[illegible] తెరుచుకున్నాయి. అడవిలో [illegible] కనిపించింది. ప్రపంచ-జీవిత అస్తిత్వం, నైతికత [illegible] [illegible] ఒకటి [illegible] నాకు తెలిసింది. నైతిక ప్రపంచ-జీవిత అస్తిత్వ ప్రపంచ దృక్పథానికి, [illegible] ఆదర్శాలకు సైతం ఆధారభూతమైన ఇప్పటికి నాకు [illegible] మయింది"

'నాగరికతా తత్త్వం' అనే గ్రంథం రచించే సందర్భంలో చైనా, ఇరాన్, భారతదేశీయుల ప్రతిభా సంపత్తిని అధ్యయనం చేయడంలో గంటలకు గంటలు ష్వాయిట్సర్ గడిపారు. ఈవిధంగా 'భారతీయ చింతన, దాని పరిణామం' అనే ఉద్గ్రంథం వెలువడింది. ఈ గ్రంథంలోని భావాలు, వ్యాఖ్యానాలు సనాతన భారతీయులకు రుచించకపోవచ్చు. కాని భారతీయ తత్త్వశాస్త్రం మీద ఇంత నిజాయితీగా చెప్పే గ్రంథం, ఇంత పాండిత్యప్రకర్షతో కూడిన గ్రంథం నాకింతవరకు కనిపించలేదు.

ఈవిధంగా ష్వాయిట్సర్ ఆఫ్రికాలో సంగీత, తత్త్వశాస్త్ర, వైద్యరంగాలలో పనిచేస్తూ జీవితం గడుపుతున్నారు. స్వార్థత్యాగులయిన పనివారెంతమందివున్నా దినదినాభివృద్ధి గాంచే ఆసుపత్రికి ధనావశ్యకత ఎక్కువయింది. అందువల్ల ఏదోవిధంగా ష్వాయిట్సర్ డబ్బు సంపాదించవలసివచ్చింది. ఆయన స్నేహితులు చాలామంది సహాయం చేశారు. కాని చాలలేదు. ఆర్గన్ వాయించి, ఉపన్యాసాలిచ్చి డబ్బు సంపాదించడానికి ష్వాయిట్సర్ తరుచు యూరపు వెళ్ళారు. వస్సు గడచినకొలదీ ఆయన పేరుప్రతిష్ఠలు పెంపొందాయి. ఫ్రాన్సు, జర్మనీ, స్విడ్జర్లండు, స్వీడెన్, ఇంగ్లండు, అమెరికా దేశాలలోని విశ్వవిద్యాలయాలు ఆయనను ఆహ్వానించసాగాయి. ఇక ప్రజలు ఆయనను జర్మనీ దేశస్థునిగా గాని ఫ్రెంచివానిగా గాని, చివరకు యూరోపియన్‌గా గాని చూడలేరు. ఆయన సర్వప్రపంచానికి, సర్వయుగాలకు చెందిన వ్యక్తి. 'అడవి డాక్టరు' అని పిలిపించుకోవడంలోనే ఆయన సంతృప్తి

చెందారు. ఆయన ఆసుపత్రిలో ఒక్క ఆఫ్రికావారే కాదు, దానిచుట్టూ ఒక మృగశాల తయారయింది. అందులో కోడిపిల్లలు, బాతులు, టర్కీకోళ్ళు, పిల్లులు, కుక్కలు, మేకలు, జింకలు, పక్షులు ఇంక ఎన్నో నివసించేవి. లాంబరేనీ సందర్శించిన డా. ఎమరీ రాస్ ష్వాయిట్సర్ "నిజంగా ఆయన రెండవ సెయింట్ ఫ్రాన్సిస్" అన్నారంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. క్రైస్తవమతం ఇద్దరే ఇద్దరు క్రిష్టియన్లను తయారు చేసింది అంటారు. ఒకరు: చారిత్రక పురుషుడు సెయింట్ ఫ్రాన్సిస్. రెండవవారు: విక్టర్ హ్యూగో 'లేమిజరబుల్' అనే నవలలో బిషప్ అనే కాల్పనిక పురుషుడు. హిట్లర్, స్టాలిన్ యుగంలోకూడా మానవజాతిని సౌభాగ్యవంతంచేసిన డా. ష్వాయిట్సర్ కూడా నిజానికి చారిత్రక క్రిష్టియన్ అని చెప్ప వచ్చు.

ఆయన జీవితమంతా పరమసత్యంలో కేంద్రీకృత మయింది. ఆయన నిరాశావాదా? ఆశావాదా? అనే ప్రశ్నకు ఆయనే ఇలా జవాబిచ్చాను. "నా విజ్ఞానం నిరాశాపూర్వక మయినది. నా సంకల్పం, కాంక్ష ఆశాపూర్వకమయినవి." ఆయన ఆరోగ్యం కొంచెం సయాడెదగింది. ఘోరశీతోష్ణస్థితిని, బాధా మయ జీవితాన్ని తట్టుకోగలిగారు. ఒకమాటు ఒక స్నేహి తుడు ఆయనను, "విశ్రాంతితీసుకోకుండా యెంతకాలం ఇలా పనిచేయగలుగుతారు?" అని చివాట్లు పెట్టాడట. "ఎంతకాలం ఏమిటి. ఆయుర్దాయం ఉంటేసరి ఎంతకాలమయినాసరే" అని జవాబిచ్చారు. నిజం. ష్వాయిట్సర్ శతజీవి! ఎనభైఏళ్ళు వచ్చినా ఇంకాచురుకుగా పనిచేస్తున్నారు. ఆయన బలంలోని

[illegible] ప్రాముఖ్యం ఎక్కడఉంది? అది ఆయనకి క్రీస్తు పట్లగల విశ్వాసం కన్నా అంతర ఆనందంలోనే ఉంది. ఈ అంతర ఆనం దం [illegible] దనాశాఖకి సం[illegible]దంగా బహిర్గతమవు తున్నది. ఎవరెట్ స్కిల్లింగ్స్ [illegible] ఉదా హరణ ఒకటి ఉద్ఘాటించారు. [illegible] ఉపన్యాసం ఇవ్వబో యే ముందు అర్థరాత్రిపూట ఎలా [illegible]లను పరిచయం చేయ మని ష్వైట్జర్‌ను అడిగారట. దానికాయన, “[illegible] రికార్డులాగా కనిపించనీ [illegible] ఆల్బర్ట్ ష్వైట్జర్ [illegible] ఇవ్వండి” అని జవాబిచ్చారట! గ్రెగ్ ఫైల్ అనే ఒక [illegible] మనిషి, ష్వైట్జర్ [illegible] అభిమానిగా [illegible]రు. గ్రెగ్ ఫైల్ [illegible] దానికంద ష్వైట్జర్ “[illegible] సిలువ [illegible]ం కురిపించింది” అని వ్రాశారు.

లాంబరెనీ ఎక్కడ [illegible]ఉన్నా ష్వైట్జర్ ప్రతిష్ఠకే అడ్డురాలేదు. [illegible], స్వార్థత్యాగం [illegible] ఇక్కడ క్రైస్తవులేగాక [illegible] మెచ్చుకునే వారుగా ఆయన్ను [illegible]. [illegible] ప్రథమ ప్రపంచసంగ్రామకాలంలో నిర్బంధించడం, ఆయనపై నిషే ధాలు ప్రయోగించడం [illegible] చేస్తాయి. వైద్య[illegible] ష్వైట్జర్‌కి ఎంతో [illegible]యింది. యుద్ధం ముగియగానే తిరిగి కార్యక్రమాలు కొనసాగించ డానికి ఆఫ్రికా వెళ్ళారు. అక్కడ “ప్రేమతత్వాన్ని బోధించే

తెల్లవాళ్ళు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటూ వస్తున్న ఆ దేశాలను పాలించవలసిన యోగ్యత ఎలా సంభవమయింది? ఈ ప్రశ్నకు మేము జవాబు చెప్పలేకుండా ఉన్నాము. ఈ విషయమయి చింతన చేసినవారు నన్ను ప్రశ్నించినప్పుడు నేనీ విషయం విశదీకరించాలని కాని పరిహసించాలని కాని యత్నించకుండా మహాభయంకరమయినది అగ్రాహ్యమయినది మనకు అంతు పట్టనిది మాత్రమే చెప్పగలను. అమాయక ప్రజల పక్షం తెల్లవారి సైనిక, మత ప్రాబల్యం ఈ యుద్ధంవల్ల ఎంతవరకు క్షీణించిపోయిందో ముందుముందుగాని చెప్పలేము. ఆ ప్రాబల్యం క్షీణిస్తుందనే నా సందేహం" ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి ఆయనకు సిగ్గువేసిపోయింది.

"ఆఫ్రికాలో పాశ్చాత్యపరిపాలన సమర్థనీయమా?" అనే ప్రశ్నను ఆయన తరచు ఎదుర్కొనవలసి వచ్చింది. ఎంతో బాధతో ఆయన ఇలా వ్రాశారు:

"ఈ ఆదిమజాతివారిమీద పరిపాలనను దుర్వినియోగపరచి మన తెల్లవాళ్ళు కున్నచో? వారిమీద పరిపాలన సాగించి ఆర్థికంగా లాభంపొందడానికయితే అటువంటిహక్కు మనకు లేదు. వారిని విద్యావంతులనుజేసి సుఖమయజీవనం గడిపే స్థితికి తీసుకురావాలని నిజంగా వాంఛిస్తేమాత్రం అటువంటి హక్కు ఉంది. వారంతట వారు జీవించే అవకాశం ఎంతగా ఉంటే వారిజాతికి మనం పోకుండాఉండటం మంచిది. చివరికి ఈ క్రిందినిర్ణయానికి వచ్చాను: "మనచేతిలోని అధికారాన్ని సద్వినియోగంచేస్తే నైతికంగా మన పాలనను సమర్థించుకోవచ్చు." నిజమయినక్రైస్తవునిలాగా అన్యాయంవల్ల ఘాతిక

ప్రయోజనంకూడా సిద్ధించదని ఆయన భావించారు. పాశ్చాత్యుల దోపిడినుంచి విముక్తిపొంది పురోగమించే రోజు వస్తుందని ఆయన ఆశించారు.

"నైతిక భావ వాతావరణంలో నల్లవాళ్ళు, తెల్లవాళ్ళు కలవాలని" ఆయన కోరిక. అప్పుడే ఒకరినొకరు అర్థం చేసుకోవడం సాధ్యమవుతుంది. ఆఫ్రికాచరిత్ర రచనలో ష్వాయిట్జర్‌కు ప్రముఖస్థానం, ప్రశస్తి లభిస్తుందనడంలో ఎట్టిసందేహమూ లేదు. యుద్ధంమూలంగా జరిగిన వినాశనానికి ఆయన ఆత్మ పరితపించినప్పుడు 'లావ్ ట్సే' చింతనలో ఆయన మనసును ఊరడించుకున్నారు. ఆయుధాలు వినాశకరమయినవి. ఉత్తముల పరికరాలు కావు. గత్యంతరం లేకనే వీటిని ఉపయోగించడం. శాంతి, భద్రతలే సత్పురుషులకు ఉత్తమమయినవి. జయిస్తారు గాని ఆ విజయం వారికి సంతోషం కలిగించదు. విజయానికి సంతోషించేవారు హత్యకే సంతోషించేవారే. సేనాధిపతి ఉత్తర క్రియలలో పాల్గొన్నట్టు విజయోత్సవాలలో పాల్గొనాలి లక్షలాదిమానవులను నిలువునా హత్యచేసినందుకు కన్నీళ్ళ కాలువలుకట్టేటట్టు ఏడవాలి. కాబట్టి యుద్ధంలో జయించినవారు విషాదోత్సవాలలో పాల్గొంటున్నట్టు భావించుకోవాలి"

'ఆల్బర్ట్ ష్వాయిట్జర్ – ఆత్మకథ' అనే – ఈ గ్రంథం అందరూ చదవతగింది. ఇందులో అతిశయోక్తులు లేనేలేవు. నిరాడంబరంగా రచింపబడింది. ఇందులో యథార్థాలు ఉల్లేఖింపబడ్డాయి. ష్వాయిట్జర్ ఆత్మ బహిర్గతం గావింపబడింది. గ్రంథంలో మహోత్తమమయిన సాహిత్యస్థాయికి తొడుచు ష్వాయిట్జర్ చేరుకున్నా ఇది సాహిత్యదృష్టిలో గొప్ప

గ్రంథం అని చెప్పలేము. ఉత్తమ సాహిత్యస్థాయికి ఉదాహరణగా ఈ క్రిందివాక్యాలు తీసుకోవచ్చు: 'ఆల్బర్ట్ ష్వాయిట్జర్ ఆఫ్రికా' అనే గ్రంథంలో జామ్, ఆర్నాల్డ్ అనువాదకు ఈవిధంగా వ్రాశారు.

"పది సంవత్సరాల ఈమధ్య ప్రపంచవ్యవహారాలపై మొదటిసారిగా ఆయన మాట్లాడుతూ మాతో ఇలా అన్నారు: 'ప్రచారంస్థానంలో నిజమయిన నిజాన్ని అర్థంచేసుకునేశక్తిని మనం ప్రవేశపెట్టాలి. నేటి దేశభక్తికి బదులు మానవజాతికంతటికీ గర్వకారణమయే గొప్ప దేశభక్తిని ప్రతిష్ఠించాలి. ఆదర్శ జాతీయతకు బదులు సర్వ సామాన్యమయిన నాగరికతతో కూడిన మానవతను ప్రవేశపెట్టాలి. యథార్థమయిన ఆదర్శాలులేని సంఘానికి బదులు నాగరికతా రాజ్యంలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలి. .... . నిజమయిన ఆధ్యాత్మికతను కోల్పోయిన మన స్వత్వానికీ, బదులు అభ్యుదయం సాధ్యమనే విశ్వాసాన్ని నెలకొల్పాలి. ఇవీ మనముందున్న పనులు."

'ఉపసంహార' అధ్యాయంలోని ఈ ఆరంభవాక్యాలు మెచ్చుకోతగ్గవి. "నాలో రెండుభావాలు చెలరేగసాగాయి. ఒకటి: ఈప్రపంచం నిగూఢమయింది, కష్టభూయిష్టమయింది. రెండు: మానవజాతి ఆధ్యాత్మికంగా పతనమయినకాలంలో నేను పుట్టాను. జీవితంయెడ శ్రద్ధాభక్తులలో నైతికప్రపంచం జీవితఅస్తిత్వభావానికి దారితీసే చింతనద్వారా ఈ రెండు భావాలతో వ్యవహరించడానికిసంసిద్ధుడనైనాను ఈసూత్రంలో గట్టిపునాదులు, విస్పష్టమార్గం నాకుగోచరించాయి. చింతన

ద్వారా మానవులను ఎక్కువ నీతిపరులుగను, జ్ఞానవంతులు గను చేయాలనే లక్ష్యంతో ఈ ప్రపంచంలో నిలబడి పని చేస్తున్నాను."

ష్వాయిట్జర్ నోబిలు శాంతిబహుమాన గ్రహీత. ఈ బహుమానంపొందడం గొప్ప గౌరవకారణమని అందరకూ తెలిసిందే. ఆయన ఈ గౌరవబహుమానాన్ని స్వీకరించడం నోబిల్ బహుమాన గ్రహీతలందరికికూడా గొప్ప గౌరవ కారణం.

అనేక భాషలలోకి అనువదింపబడిన ఈ ఆత్మకథను చదివి ఆవేశం, ఉత్సాహంపొందని మానవుడంటూఉండడు. ఇప్పుడు ప్రపంచంలోని అతి ప్రాచీనభాషలయిన తమిళం, తెలుగు, మళయాళం, కన్నడభాషలలో దీని అనువాదాలు వెలువడుతున్నాయి. తెలుగుసాహిత్యం సౌభాగ్యవంతమయి నది. ఈగ్రంథం తెలుగుఅనువాదంతో తెలుగుసాహిత్యం ఇంకా సౌభాగ్యవంతం అవుతుంది,

—ఎ. ఆర్. వాడియా

1

బాల్యం, విద్యాభ్యాసం

1875 జనవరి 14న ఎగువ అల్సాస్‌లోని కేసర్స్‌బర్గ్‌లో నేను జన్మించాను. నాతండ్రిగారి పేరు లూయీ ష్వైట్జర్. ఆయన సంతానంలో నేను రెండవవాడిని. ఆ ప్రాంతజనంలో అధిక భాగం కాథలిక్కులు. అక్కడున్న కొద్దిమంది ప్రొటెస్టెంటు మతస్తులను మా తండ్రిగారు ప్రవచనాల ద్వారా నడిపిస్తుండేవారు.

మా పితామహులు ఎగువ అల్సాస్‌లోని ఫాంఫెన్‌హాఫెన్‌లో బడిపంతులు. ఆర్గనిస్టుగా కూడా పనిచేస్తుండేవారు. ఆయన సోదరులు ముగ్గురికీ అదే ఉద్యోగం. మా అమ్మ అడెలీ. తండ్రి ఎగువ అల్సాస్‌లోని మన్‌స్టర్ లోయలో మహల్‌బాచ్ అనే చోట పాస్టరు (మతగురువు). నేను పుట్టిన కొద్దివారాలలోనే మా తండ్రిగారు మన్‌స్టర్ లోయలోని గన్స్‌బాచ్ అనేచోటికి మకాం మార్చారు. అక్కడ ఆయనకు తరుచు జబ్బుచేస్తుండేది. ఇంతకు తప్పితే మరేకష్టాలూ లేకుండా నేను ముగ్గురు సోదరీమణులతో, ఒక సోదరునితో కలిసి హాయిగా బాల్యం, యవ్వనం గడిపాను. మా తండ్రిగారి ఆరోగ్యం తరవాత తరవాత బాగుపడింది. ఆయనకి అప్పటికి 70 ఏళ్లు. అయినా కాయశరీరమేమో, యుద్ధపురోజుల్లో వాస్జెస్ పర్వతాగ్రాలమీద నుంచి ఫ్రెంచి శతఘ్నులు కాల్పులు సాగిస్తూ ఆలోయలోని

ఇళ్ళను మనుష్యులను [illegible] పట్టేస్తున్నా లెక్క చెయ్యకుండా ఆ ప్రాంతజనుల యోగక్షేమాల విషయంలో బహుశ్రద్ధ వహించారు. 1925 లో బ్రహ్మపుత్రా ప్రళయంలో [illegible] రాలిపోయాయి. ఇక మా తాతగారు అంతకుముందే 1916 లో [illegible], సిస - ఇస - టావల్ మధ్య రోడ్డుమీద ఆకస్మికంగా [illegible] చనిపోయారు.

నా అయిదవ ఏట మా [illegible] పాత సితారా మీద నాకు సంగీతం పాఠాలు చెప్పడం మొదలు పెట్టారు. ఆ సితార్ని మా [illegible] పెళ్లింట్లో ఇచ్చినది. మా తాతగారి నుండి నాకు సంక్రమించింది. మా మాతామహుడికి పియానో వాయించడంలో పెద్ద నేర్పు లేకపోయినా స్వరకల్పన మాత్రం సహజంగా ఉండేది. నా పదో ఏట నేనే స్వతంత్రంగా స్వరకల్పన చేసి [illegible] మీద ప్రయోగాలు [illegible] ఆశ్చర్యపోయింది. [illegible], అప్పటికింకా [illegible] [illegible] ప్రారంభించాను. మా మాతామహుడికి [illegible] ఎక్కువ. ఆయన నుండే [illegible] వచ్చి నాకు సంక్రమించి ఉంటుంది. ఆయన స్వరకల్పన అద్భుతంగా ఉండేదని మా అమ్మ చెప్తుండేది. ఆయన [illegible] అక్కడ [illegible] ఉండేవారు. [illegible] అక్కడికి వెళ్ళి [illegible] వచ్చారు.

నా తొమ్మిదవ ఏట మొదటిసారిగా గన్స్‌బర్గ్ చర్చిలో సమూహ ప్రార్థనలకు ఆర్గన్ వాయించాను.

1884 ఆకురాలు కాలంవరకు గన్స్‌బాచ్‌లోని బడికి వెళ్ళాను. ఆ తరవాత మున్‌స్టర్‌లోని రియల్‌స్కూల్ అనే మాధ్యమిక పాఠశాలలో సంవత్సరంపాటు చదివాను. ఇక్కడ మృత (గ్రీకు, లాటిన్) భాషలు బోధించేవారుకారు. ఉన్నత పాఠశాలలో అయిదోఫారంలో చేరాలనే ఉద్దేశంతో విడిగా ప్రయివేటు చెప్పించుకున్నాను. 1885 ఆకురాలు కాలంలో అల్సాసేలోని మల్‌హౌసెన్ పట్టణ ఉన్నత పాఠశాలలో ప్రవేశించాను. మా తాతగారి సవతితమ్ముడు లూయీ ష్వయిట్జర్ ఆ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలల డైరెక్టరు. ఆయన ఎంతో దయతో నన్ను తన ఇంట్లోనే ఉంచుకున్నారు. లేకపోతే కొద్ది ఉపకార వేతనంతో పెద్దకుటుంబాన్ని పోషించవలసిన మా తండ్రిగారికి నన్ను ఉన్నతపాఠశాలకు పంపడం సాధ్యమయ్యేదికాదు.

మా తాతగారి సవతితమ్ముడికి పిల్లలులేరు. వారి ఇంట్లో ఉండగా క్రమశిక్షణ కఠినంగా అమలు జరపడం నా కెంతో మేలు చేకూర్చింది. [illegible] నామీద [illegible] కృతజ్ఞుణ్ణి. గన్స్‌బాచ్, మున్‌స్టర్‌లలో [illegible] [illegible] [illegible] కష్టమనిపించినా [illegible] నా చదువు సక్రమంగా సాగలేదు. [illegible] ఉన్నత పాఠశాలలో చదువులో కొంచెం [illegible] సోమరితనం, చపలచిత్తం నా ప్రత్యేకతలు. [illegible] అయిదో ఫారంలో [illegible] నాలుగో ఫారం మాస్టరు డాక్టరు వెహ్‌మాన్ సక్రమంగా [illegible] చెప్పడంలో

వాలో చూపించి నాకు ఆత్మవిశ్వాసం కలిగించారు. అప్పటి నుంచి నా చదువు మెరుగయింది. నామీద ఆయన ప్రభావం అంతగా పడటానికి కారణం పాఠాలు ముందుగా జాగ్రత్తగా తయారుచేసుకునివచ్చి బోధించడమేనని గ్రహించాను. కర్తవ్య నిర్వహణలో ఆయన ఆదర్శప్రాయుడుగా నాకు గోచరించారు. తరవాత తరవాత చాలాసార్లు ఆయనను దర్శించాను. యుద్ధం ఆఖరికాలంలో [illegible] స్ట్రాస్‌బర్గ్ వెళ్ళాను. అంతిమదశలో ఆయన అక్కడే ఉన్నారు. ఆయన సంగతి విచారించగా ఒంటరిజీవితంలో నరాలు దెబ్బతిన్నాయనీ ఆత్మహత్య చేసుకున్నారనీ తెలిసింది.

మల్‌హౌసన్‌లో ఉండగా యూజిన్ మంచ్ అనే విద్వాంసుడిదగ్గర సంగీతం పాఠాలు చెప్పించుకున్నాను. ఆయన సెయింట్ స్టీఫెన్ చర్చిలో ఆర్గన్ వాయిస్తుండేవారు. బెర్లిన్ సంగీతోన్నత పాఠశాలలో విద్య ముగించుకున్న తరవాత ఆయన చేసిన మొదటి ఉద్యోగం ఇదే.

బెర్లిన్‌లో ఉండగానే బాచ్ మీద ఉత్సాహం ఆయనను ముంచెత్తింది. బాల్యంలోనే నాకు బాంట్ రచనలతో పరిచయలాభం కలగడానికీ, పదిహేనవ ఏటనుంచీ ఆర్గన్ నేర్చుకోవడానికీ ఆయనే కారణం. 1898 ఆకురాలుకాలంలో మంచి యువ్వనంలో ఉండగానే, పాపం! సన్నిపాత జ్వరంవచ్చి మరణించారు. ఆయన స్మృతిచిహ్నంగా ఫ్రెంచిభాషలో ఒకచిన్న గ్రంథం రచించి అచ్చువేయించాను. అచ్చయిన నా గ్రంథాలలో ఇదే మొదటిది.

ఉన్నత పాఠశాలలో చదివేటప్పుడు చరిత్రలో, విజ్ఞాన శాస్త్రంలో నాకు ఆసక్తి ఎక్కువగా కలిగింది. ప్రఖ్యాత చరిత్రకారుని సోదరుడు డా॥ కాఫ్‌మన్ మాకు చరిత్రాధ్యాపకులు. డా॥ ఫార్స్టర్ మాకు విజ్ఞానశాస్త్రం అద్భుతంగా బోధిస్తుండే వారు.

భాషలలో, లెక్కలలో ప్రావీణ్యం సంపాదించుకోవడానికి నేనెంతో కృషిచేయవలసి వచ్చింది. నాకు ప్రత్యేక ప్రతిభలేని విషయాలలో ప్రావీణ్యంసంపాదించాలనివ్యామోహం ఏర్పడింది. అందువల్ల విద్యార్థులందరిలోకి ఉత్తమ విద్యార్థిగా కాకపోయినా బాగాచదివే విద్యార్థిగా పరిగణింపబడ్డాను. ఇక వ్యాసరచనలో అందరికంటే మిన్నగా ఉండేవాడిని.

మొదట లాటిన్, గ్రీకుభాషలు మాకు విల్‌హెల్మ్ వెకె బోధించారు. ఆయన మా పాఠశాల డైరెక్టరుకూడా. ప్రఖ్యాత పురుషుడు. సామాన్యభాషాతత్వవేత్తల పాఠాల లాగా ఆయన పాఠాలు చప్పగాఉండేవికావు. ఆయన పాఠాలవల్ల మాకు ప్రాచీనతత్వశాస్త్ర పరిచయం కలిగింది. తద్వారా ఆధునిక భాషాప్రపంచం కూడా దృగ్గోచరమయింది. ఆయన షోపెన్‌హార్ అనుచరుడు.

1893 జూన్ 18న నేను ప్రవేశపరీక్షల్లో ఉత్తీర్ణుడనయాను. వ్రాతపరీక్షల్లోనేగాక, వ్యాసరచనలోకూడా నాకు ఎక్కువ మార్కులురాలేదు. మౌఖిక పరీక్షలో మాత్రం నాకు చరిత్రలో గల పరిజ్ఞానం, విమర్శనాశక్తి పరీక్షాధికార సంఘాధ్యక్షుడు డా॥ ఆల్‌బ్రెచ్‌ని ఆకర్షించాయి. ఆయన మూలంగా చరి

త్రల్లో ఉత్తమ తరగతిలో ఉత్తీర్ణుడనయ్యాను. నా [illegible]లో వ్రాశాను. అందుకు కారణాలు కూడా ఉదహరించాను.

ఈ సంవత్సరం అక్టోబరులో [illegible] వ్యాపారం చేస్తున్న మా పెత్తండ్రిగారి ధర్మపత్ని [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] శిక్షణయి[illegible]. [illegible]. [illegible] నేను మంచి [illegible]. [illegible]. [illegible] నాకు [illegible] ప్రధానం [illegible] [illegible] సంపాదించ[illegible]. [illegible]. అసలు సంగీతంలో [illegible] చేశాను.

[illegible] అక్టోబరు [illegible] ఒక [illegible] ప్రారంభించాను. ఆ [illegible] కళ్యాణ [illegible] నాయకులు [illegible]. అపుడపుడే ప్రారంభమవుతున్న [illegible] ఈ సందర్భం [illegible]. ప్రధాన [illegible] కులను చూడడానికి జనం కిక్కిరిసి ఉండేవాళ్ళు. సంగీతం మాస్టారుగారి యింటికి చేరుకోవడం [illegible].

18[illegible] అక్టోబరు ఆఖరున స్కాటిష్ చర్చ్ విశ్వవిద్యాలయంలో ప్రవేశించి సెయింట్ థామస్ [illegible] శాస్త్ర కళాశాలలో ఉంటూ అధ్యయనం ప్రారంభించాను. ఈ కళాశాలకు ప్రధానాధ్యాపకులు రెవరెండ్ ఆల్ఫ్రెడ్ ఎరిక్ సన్. ఈయన గొప్ప

విజ్ఞానవేత్త. ఆ రోజుల్లో కాల్విన్ గ్రంథాలను సంపాదకత్వం వహించడంలో నిమగ్నులై ఉన్నారు.

స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయపుకీర్తి ఆరోజుల్లో పరాకాష్ఠకు అందుకుంది. సంప్రదాయాలనిబంధనలు లేకుండా అధ్యాపకులు, విద్యార్థులు ఆధునిక విశ్వవిద్యాలయపు ఆదర్శాన్ని సాధించడానికి పూనుకున్నారు. అధ్యాపకులలో తలనెరిసినవారెవరూ లేరు. ఎక్కడచూచినా నూత్న ఉత్సాహాన్ని పెనవేసుకొచ్చింది.

నేను మతవిజ్ఞానశాస్త్రం, తత్త్వశాస్త్రం రెండూ ముఖ్య విషయాలుగా తీసుకున్నాను. ఉన్నత పాఠశాలలో హీబ్రూభాష ప్రాథమికపాఠాలు మాత్రమే అభ్యసించి ఉన్నందున ఆ సంవత్సరం మొదటి 'టరం' అంతా హీబ్రూ ప్రాథమిక పరీక్షకు చదవడంతో సరిపోయింది. ఎంతో కష్టించి చదివి 1894 ఫిబ్రవరి 17న ఆ పరీక్షలో కృతార్థుడనయ్యాను. అప్పటినుంచి నాకు సులభంగాపట్టుబడని విషయాలనే పట్టుదల ఏర్పడింది. ఎంతో కృషిచేసి హీబ్రూ భాషలో మంచి పాండిత్యం గడించాను.

1894 ఏప్రిల్ 1 నుంచి సంవత్సరంపాటు సైనికశిక్షణ పొందాను. మా కాప్టెన్ క్రల్ అనుగ్రహంవల్ల ప్రతిరోజూ 11 గంటలకు విశ్వవిద్యాలయానికి వెళ్ళే అవకాశం లభించింది. అందువల్లనే విండెల్‌బాండ్ ఉపన్యాసాలకు హాజరు కాగలిగాను.

ఆకురాలుకాలంలో మేము దిగువ అల్సాస్‌లోని హోచ్‌ఫెల్డెన్ పరిసరాలకు సైనిక విన్యాసాలనిమిత్తం వెళ్ళినప్పుడు నా భోజనపదార్థాలసంచిలో గ్రీకు బైబిలు పెట్టుకుని మరీ వెళ్లాను. ఉపకారవేతనం పొందడానికి పోటీపరీక్షలలో పాల్గొనదలచిన విద్యార్థులు ఆకురాలుకాలం ప్రారంభంలో మూడు విషయాలలో

పరీక్ష ఇవ్వవలసిఉంటుంది. అయితే సైనిక శిక్షణ పొందుతున్న వారు మాత్రం ఒకదానిలో పరీక్ష ఇస్తేచాలును. నేను నూతన నిబంధనలలో పరీక్ష ఇవ్వడానికి నిశ్చయించుకున్నాను. నేనెంతో గౌరవించే అధ్యాపకుల దృష్టిలో న్యూనతపొందడం ఇష్టంలేక సైనికవిన్యాసాలకు వెళ్లినప్పుడుకూడా బైబిలు తీసుకు వెళ్ళాను. ఆ రోజుల్లో మంచి దృఢంగాఉండేవాణ్ణి. అలసట అంటే ఏమిటో ఎరగను. అందువల్ల సాయంకాలంపూట, విశ్రాంతి రోజులలో కొంత కృషి చేయగలిగాను. విదేశ విశ్వవిద్యాలయాలలో లాగా జర్మనీ విశ్వ విద్యాలయాలలో విద్యార్థుల 'ముక్కులకు తాళ్ళు వేయడం'గాని, ఎడతెగని పరీక్షలతో బాధించడంగాని లేదు. స్వేచ్ఛగా శాస్త్రీయ దృక్పథంతో కృషిచేసే అవకాశం ఇక్కడఉన్నందుకు నాలో ఎంతో కృతజ్ఞతాభావం కలిగింది.

ఆనాటి స్ట్రాస్‌బర్గ్ మతవిజ్ఞానశాస్త్ర పరిషత్తులో స్వేచ్ఛా స్వరూపం నిస్పష్టంగా కనిపించేది. హాల్ట్‌జమనేకు తోడుగా కారల్ బుడే పనిచేస్తుండేవారు. ఈ బుడే పాత నిబంధనలో ప్రవీణులు. ఇటీవలనే స్ట్రాస్‌బర్గ్ వచ్చారు. ఆయనంటే నాకు అభిమానం ఏర్పడింది. శాస్త్రీయ ఫలితాలను సులభంగా, సమగ్రంగా బోధించడంలో వారి విధానం నాకెంతో నచ్చింది. వారి ఉపన్యాసాలు కళాఖండాలలాగా ఆనందం చేకూర్చేవి.

స్ట్రాస్‌బర్గ్‌లో నా విద్యార్థిజీవితం త్వరత్వరగా గడిచి పోయింది. 1897 వేసవి చివరిలో మతవిజ్ఞానశాస్త్ర ప్రాథమిక పరీక్షకు కూర్చున్నాను.

—o—

2

పారిస్, బెర్లిన్

1898 - 1899

1898 మే 6న నేను ప్రభుత్వ మతవిజ్ఞానశాస్త్ర ప్రథమ పరీక్షలో ఉత్తీర్ణుడనయి ఆ వేసవిఅంతా స్ట్రాస్‌బర్గ్‌లో తత్త్వ శాస్త్రం అధ్యయనం చేయడంలో నిమగ్నుడనై యున్నాను. ఆ రోజుల్లో పాతచేపల బజార్లో, ఒకప్పుడు గైథీ చదువుకునే రోజుల్లో నివసించిన ఇంట్లో (నెం 36) నివసించాను, విండెల్ బాండ్, జీగ్లర్‌లు తమతమ శాస్త్రాలల్లో దిగ్గంతులు. ఒకరి లోని లోట్లను ఇంకొకరు అద్భుతంగా సర్దుకుపోతుండేవారు. విండెల్‌బాండ్ ప్రాచీన తత్త్వశాస్త్రంలో నిధి. ప్లేటో, అరిస్టాటిల్ రచనలమీద మాకు చెప్పిన పాఠాలు ఎన్నటికీమరచి పోలేను. జీగ్లర్ నీతి, మతతత్త్వ శాస్త్రాలల్లో జగజెట్టి. పూర్వం ఆయన తత్త్వశాస్త్రంలో సముపార్జించుకున్న పరిజ్ఞానం వీటిలో బాగా ఉపయుక్తమయింది. ఆయన ట్యూబిన్‌జెన్ మతవిజ్ఞాన శాస్త్ర కళాశాలలో విద్యాభ్యాసం చేశారు.

పరీక్షలో ఉత్తీర్ణుడ నవడం, హోల్ట్జమన్ బలపర్చడం మూలంగా నాకు గోల్ ఉపకారవేతనం లభించింది. ఈ ఉప కార వేతనం సెయింట్‌థామస్ చార్టర్, మతవిజ్ఞానశాస్త్ర పరిషత్తు కలిసి సంయుక్తంగా ఇస్తుంటాయి. సంవత్సరానికి 60

పౌనుల చొప్పున 6 సంవత్సరాలపాటు ఈ ఉపకారవేతనం ఇస్తారు. దీనిని పొందిన విద్యార్థి కనీసం 6 సంవత్సరాలలో స్ట్రాస్‌బర్గ్‌లోని మత విజ్ఞానశాస్త్ర అధ్యాపక పట్టా పొందాలి. లేకపోతే తీసుకున్న సొమ్ము తిరిగి ఇచ్చివేయాలి.

థియోబాల్డ్ జీగ్లర్ సలహామీద నా తత్వశాస్త్రంలో డాక్టరు పట్టా పొందడానికి కాంట్ మతతత్వంమీద గ్రంథం వ్రాయాలని నిర్ణయించుకున్నాను. విశ్వవిద్యాలయ వేసవి సెలవులకు ముందు విద్యార్థులు పరిశీలించవలసిన సూత్రాలను ప్రకటించారు. 'కాంట్ మతతత్వ శాస్త్రం' అనే విషయంమీద వ్యాసం వ్రాయవలసిందిగా జీగ్లర్ ప్రకటించారు. ఈ సూచన సన్నాహకంగా కాంట్ మతతత్వశాస్త్రం అధ్యయనం చేయడానికి, ప్రధాన గ్రంథ పఠనం ప్రారంభించుకొని 1898 అక్టోబరు చివరలో పారిస్ వెళ్లాను.

పారిస్‌లో నేను ఎక్కువగా అధ్యాపకుల ప్రసంగాలకు వెళ్ళలేదు: అక్కడి సొర్బోన్ విశ్వవిద్యాలయం నన్ను ప్రోత్సాహంగా లేదు. వాటిలో నాకు చిరాకు కలిగింది. బోధనా పద్ధతికూడా చాలా పురాతనమైంది. అధ్యాపకుల వ్యక్తిత్వాలు తక్కువకావు. కాని పురాతనపద్ధతి అనుసరించడం వల్ల ఉత్తమబోధన అసాధ్యమయింది. సార్బోన్‌పట్ల నాకు అయిష్టత ఏర్పడటానికి ఇది తోడ్పడింది. స్ట్రాస్‌బర్గ్‌లోలాగా నాలుగయిదు ప్రసంగాలలో సమగ్రంగా బోధించే ఆచారం ఇక్కడలేదు. అధ్యాపకులు పరీక్షా ప్రణాళికను అంటిపెట్టుకొనో ప్రత్యేకవిషయాలమీదనో ప్రసంగించేవారు.

పారిస్‌లోని ఆనాటి ప్రముఖవ్యక్తు లనేకమందితో వైడర్ ద్వారా పరిచయం కలిగింది. అంతేకాదు నా ఆర్థిక సంక్షేమవిషయంలోకూడా ఆయనపాత్ర కొంతఉంది. నా దగ్గిర డబ్బు తక్కువగా ఉండటంవల్ల సరిగా తిండి తినడంలేదని అనుమానం కలిగినప్పుడల్లా ఆయన మామూలుగావెళ్లే ఫోయెట్ అనే భోజనశాలకు తీసుకువెళ్ళి కడుపునిండా తినిపించేవాడు.

పారిస్‌లో స్థిరనివాస మేర్పరచుకొన్న మా పినతండ్రులు, వారి భార్యలు నన్నెంతో దయతో చూసేవారు. వారిద్దరిలో చిన్నవాడు చార్లెస్. భాషాతత్త్వవేత్త. ఆధునిక భాషా బోధనాపద్ధతులను పెంపొందించటానికి కృషిచేసి కీర్తి గడించారు. ఆయనద్వారా విశ్వవిద్యాలయానికి విద్యాప్రపంచానికి సంబంధించిన వారనేకమందితో నాకు పరిచయం ఏర్పడింది. ఈ విధంగా పారిస్‌లోఉన్నా స్వంతంఊళ్ళో ఉన్నట్టే అనిపించింది.

సంగీత కళాభ్యాసం వల్లగాని, పదిమందితో కలిసిమెలిసి తిరగడంవల్లగాని డాక్టరేటు కోసరం నేను వ్రాయవలసిన వ్యాసానికేమీ ఇబ్బంది కలగలేదు. నా ఆరోగ్యం మంచిదవడంమూలాన రాత్రిళ్ళు ఎక్కువగా పాటుబడడానికి అవకాశం చిక్కింది. రాత్రి ఒక్క కునుకయినా తీయకుండా వ్యాసరచనలో నిమగ్నుడనయి ఉదయం వైడర్‌కు ఆర్గన్ వాయించి వినిపించిన ఘటన లనేకం ఉన్నాయి.

1899 మార్చి మధ్యలో స్ట్రాస్‌బర్గ్ తిరిగివచ్చి నేను పూర్తిచేసిన వ్యాసం థియోబాల్డ్ జీగ్లర్‌కు చదివి వినిపించాను.

ఆయన నా భావాలతో ఏకీభవించి నా వ్యాసం ఆమోదించారు. జులై ఆఖరున పట్టా పుచ్చుకోడానికి నిశ్చయమైంది.

1899 వేసవికాలమంతా బెర్లిన్‌లో ఉండి తత్వశాస్త్రం అధ్యయనంచేయడంలో నిమగ్నుడనయినాను. ప్రాచీన అధునిక తత్వశాస్త్ర గ్రంథాలన్నీ చదవాలని నా ఆశయము. ఇలా చదువుతూనే హార్నాక్, ఫీడరల్, కాఫ్టన్, ఫాల్సెక్, సిమ్మెల్ ప్రసంగాలు విన్నాను. సిమ్మెల్ ప్రసంగాలకు మొదట్లో క్వాచితుగా వెళ్లుతుండే వాణ్ని గాని తరవాత తరవాత ఒక్కటీ విడవకుండా విన్నాను.

కైజర్ విల్‌హెలెమ్ మెమోరియల్ చర్చి ఆర్గనైజరు ప్రొఫెసర్ రీమన్‌కి వైడర్‌నుంచి పరిచయలేఖ తీసుకువెళ్ళాను. దానిమూలంగా వారితో నాకు పరిచయమయింది. వారి ఆర్గన్‌మీద వాయించనీయడమే గాకుండా ఆయన శెలవుమీద ఎక్కడికయినా వెళ్ళినపుడు ఆయన స్థానంలో సన్నునియోగించి వెళుతూండేవారు. ఆయనద్వారా నాకు బెర్లిన్‌లోని చాలామంది సంగీతజ్ఞులతోను, చిత్రకారులతోను, శిల్పులతోను పరిచయం ఏర్పడింది.

కాల్మర్ జిల్లా సూపరింటెండెంటుకు నాకు పరిచయం. అందువల్ల అయన సవతితల్లి ఎర్నెస్ కర్టిన్ నాయందెంతో స్నేహభావం చూపేది. ఆమె భర్త చనిపోయాడు. ఆమె గ్రీకుభాషా పాండిత్యానికి ఖ్యాతిపొందింది. ఆవిడ ఇంట్లో నాకు విద్వత్ప్రపంచంతో పరిచయం కలిగింది. ఆనాటి బెర్లిన్‌లోని ప్రముఖ మేధావులతో పరిచయం కలగడం నా అదృష్టమేనని నేటికీ జ్ఞప్తికి వచ్చినప్పుడు భావించుకుంటాను.

పారిస్‌లో కంటె బెర్లిన్‌లోని మేధాజీవితం నా హృదయాన్నెంతగానో హత్తుకున్నది. పారిస్ ప్రపంచపట్టణం. అక్కడి మేధాజీవితం చీలికలైనది. దాని విలువను గ్రహించాలంటే ఆ జీవితానికి పూర్తిగా అలవాటు పడిపోవాలి. ఇక బెర్లిన్‌లోని మేధాజీవితమో అలా కాదు. బెర్లిన్‌లో ఉత్తమపదవిలో రూపొందిన విశ్వవిద్యాలయముండేది. అక్కడి మేధా జీవితానికంతటికి అది కేంద్రం. సజీవమైన సంస్థ. అంతేకాక ఆ రోజుల్లో బెర్లిన్ ఇంకా ప్రపంచ పట్టణంగా మారలేదు. అన్నిహంగులతోను పెంపొందుతున్న మహాపట్టణమనేభావం మాత్రమే కలిగించేది. ఆనాటి పారిస్‌నగరంలో గోచరించని సలక్షణమైన ఆత్మచైతన్యం, నాయకులయెడ అచంచల విశ్వాసం బెర్లిన్‌లో పొడగట్టెవి. బెర్లిన్‌నగరం ఉచ్ఛస్థితిలో ఉన్నకాలంలో దానిలో పరిశుభ్రం, ప్రేమ నాకుగలిగాయి. బెర్లిన్‌లోని సంఘజీవిత విధానం, కుటుంబజీవితంలోకి సులువుగా ప్రవేశించే అవకాశం నా హృదయానికి హత్తుకున్నాయి.

—. . .—

3

స్ట్రాస్‌బర్గ్‌లో తొలికార్యకలాపాలు

1899 జులై ఆఖరున స్ట్రాస్‌బర్గ్‌కు తిరిగి వెళ్ళి తత్త్వ శాస్త్రంలో పట్టా పుచ్చుకున్నాను.

తత్త్వశాస్త్రంలో అధ్యాపక వృత్తికి శిక్షణ పొందమని నన్ను జీగ్లర్ ప్రోత్సహించారు. కాని నేను మతవిజ్ఞాన శాస్త్రంలో అధ్యాపక వృత్తికి శిక్షణ పొందాలని నిశ్చయించుకున్నాను. తత్త్వశాస్త్ర అధ్యాపక వృత్తి అవలంబిస్తే చురుకుగా మతబోధన చేయడంలేదనే అసంతృప్తి ప్రజలలో కలగ్గదని ఆయన సూచించారు.

అయితే మతబోధ నా అస్తిత్వానికే అత్యావసరం. ప్రతి ఆదివారం ప్రజానీకానికి జీవితానికిసంబంధించిన మహత్తర విషయాలపై ప్రసంగించడం అద్భుతంగా ఉంటుందని నేను భావించాను.

అప్పటినుంచీ నేను స్ట్రాస్‌బర్గ్‌లోనే ఉండిపోయాను. నేను విద్యార్థిని కాకపోయినా సెయింట్ థామస్ కళాశాల వసతిగృహంలో నన్ను ఉండనిచ్చారు. ఈ కళాశాల అంటే నాకెంతో ప్రేమ. భోజనాదికాలకు డబ్బు చెల్లిస్తూండేవాడిని. నేను చదువుకునే రోజుల్లో నివసించిన గదిలోనే ప్రస్తుతం నివసిస్తున్నాను. ఆ గది తోటకు ఎదురుగా ఉంది. తోటనిండా

పెద్ద పెద్ద చెట్లు. పెద్ద ప్రశాంతంగా ఉంటుంది. అందువల్ల నా ముందున్న కార్యకలాపానికిది తగిన ప్రదేశమని నాకు తోచింది.

తత్త్వశాస్త్రంలో పట్టా పొందడానికి రాసిన వ్యాసం తాలూకు అచ్చు ప్రతులు ఇవ్వడం పూర్తి కాగానే మత విజ్ఞాన శాస్త్ర అధ్యాపక పట్టా సంపాదించడానికి పూనుకున్నాను. సాధ్యమైనంత త్వరగా ఆ పట్టా పొందాలని తలపోశాను. నేను ఆ పట్టా పొందగానే గోల్ ఉపకార వేతనం ఇంకొకరు పుచ్చుకోవడానికి వీలవుతుంది. నేను తొందర పడింది ఒక విద్యార్థి కోసం. పేరు జాగర్. నా సహపాఠి. ప్రాచ్యభాషా పండితుడు. కాని అతను ఈ ఉపకార వేతనం పొందే అవకాశం వినియోగించుకోలేదు, తరవాత అతను స్ట్రాస్‌బర్గ్‌లోని ప్రొటెస్టెంట్ ఉన్నతపాఠశాలకు డైరెక్టరుగా చేశాడు. ఇలా జరుగుతుందని తెలిస్తే అంతటితొందరలో నేను చదువు పూర్తి చేసుకునేవాడినికాను. ఏ ఇంగ్లీషు విశ్వవిద్యాలయంలోనో ప్రవేశించేవాడిని తన్ను మాలిన ధర్మానికిపోయి మంచి అవకాశం చెడగొట్టుకున్నాను. ఈ విషయంలో అప్పటి నుంచీ పస్తాయిస్తూనే ఉన్నాను.

1890 సెప్టెంబరు 1న స్ట్రాస్‌బర్గ్‌లోని సెయింట్ నికొలస్ చర్చిలో నాకు మతబోధకుని ఉద్యోగం లభించింది. మొదట్లో డీకన్ (ఉపగురువు) మతవిజ్ఞాన శాస్త్ర ద్వితీయ పరీక్షలో ఉత్తీర్ణుణ్నైనాక వికార్ ([illegible]) గానూ నన్ను నియమించారు.

సెయింట్ నికొలస్ చర్చిలో ఇద్దరే ఉద్యోగులు. ఇద్దరూ వయసులో వృద్ధులేగాని మంచి [illegible]

యన పేరు నికెల్. ఈయన గన్సెబర్గ్‌లో మా తండ్రిగారికి ముందు పనిచేశారు. రెండో వారు గెరోల్డ్. ఈయన మా మేనమామకి ప్రాణస్నేహితుడు. మా మేనమామకి ఈ చర్చే జీవనాధారం. పాపం! చిన్న వయసులోనే మరణించారు. ఈ వృద్ధు లిద్దరికీ నన్ను సహాయకునిగా నియమించారు. ముఖ్యంగా మధ్యాహ్న ప్రార్థనలప్పుడు, ఆదివారం బాలబాలికల ప్రార్థనా లప్పుడు, నిర్ధారణ (Confirmation) తరగతులప్పుడు వీరికి బదులు నేను పనిచేయాలి. ఈ కార్యకలాపం నాకు గొప్ప ఆనందం కలిగించేది. మధ్యాహ్న ప్రార్థనలకి బాలబాలికలుత్సాహంతో వచ్చే వారు. వారికి అర్థమయ్యేటట్లు బోధిస్తూండేవాడిని. ఇలా చేస్తూ పోతే బోధించే శక్తి నాకు మా తండ్రిగారినుంచి అబ్బింది. ఉదయపు ప్రార్థనలప్పటికంటె మధ్యాహ్న ప్రార్థనలప్పుడు నా భావాలను ఎక్కువ విస్పష్టంగా వ్యక్తీకరించగలిగేవాడిని. ఇప్పటికీ జనం ఎక్కువగా ఉంటే మాట్లాడటానికి నాకు సిగ్గు వేస్తుంది. ఏళ్ళు గడిచినకొద్దీ ఆ వృద్ధులకు ఇతర వ్యాపకాలు ఎక్కువయినందున ఉదయపు ప్రార్థనలుకూడా నేనే జరపవలసి వచ్చింది. ధర్మోపన్యాసాలు (Sermons) వివరంగా ముందు రెండు మూడుసార్లు చిత్తు వ్రాసి, ఆ తరవాత సాఫు వ్రాసే వాడిని. కాని ప్రసంగించేటప్పుడు మాత్రం కంఠతా పట్టడానికి అంటిపెట్టుకుని ఉండక స్వేచ్ఛగా తరుచు విభిన్నరూపంలో వెలువరించేవాడిని.

మధ్యాహ్నపు ప్రసంగాలను ప్రసంగాలుగాగాక భక్తి ప్రబోధాలుగా పరిగణించాను. అదయినా కొద్దిసేపుమాత్రమే ప్రసంగించే వాడిని. అందువల్ల ప్రార్థనా సమాజికులలో కొందరు

నా మీాద కిటెల్‌నద్ద ఫిర్యాదుచేశారు. కిటెల్ 'ఆధ్యాత్మిక విషయ పరిశీలక' పదవికూడా నిర్వహిస్తూండేవారు. ఆయన నన్ను పిలిపించారు. ఎదట పడగానే ఇద్దరం తత్తరపాటు చెందాము. ఫిర్యాదు చేసినవారికి ఏమి సమాధానం చెప్ప మంటారని కిటెల్ నన్ను అడిగారు. నేను అసమర్థుణ్ణనీ, మాట్లా డడానికేమీలేక ప్రసంగం కొద్దిలో ముగిస్తూంటాననీ చెప్ప వన్నాను. దానిమీాద కిటెల్ నన్ను కొద్దిగా చివాట్లుపెట్టి ఇకనుంచి కనీసం ఇరవై నిమిషాలపాటయినా ప్రసంగించమని సలహా ఇచ్చారు.

[illegible] ఆర్ద్రమయిన పూర్వాచార సంప్రదాయాలకు ప్రతినిధి కిటెల్. గిరోల్డ్ మితవాది. కాని ప్రత్యక్షంగా స్నేహ భావంతో [illegible] ఉద్యోగినవర్గాలను నిర్వహిస్తూండేవారు. ప్ర[illegible] ప్రత్యేకంగా జరిగిపోయిందేమో. [illegible] [illegible] ఎటువంటివారైనా ఈ చర్చి కార్యకలాపం అవశ్య ప్రా[illegible].

[illegible] చాలామంది [illegible] [illegible]వారికి నవ[illegible] [illegible] బహుళ ప్రా[illegible] న[illegible].

[illegible] [illegible]. ఉదయం [illegible]నుంచి పన్నెండు [illegible] పాఠాలు ముగియగానే బాలుర నిద్రా[illegible] [illegible]. [illegible] ఈ తర గతులు [illegible]పాటు జరుగుతాయి. బాలురకు ఇంటిదగ్గరపని (Home work) సాధ్యమయినంతవరకు ఇచ్చేవారికి కాదు. పాఠాలు బోధించే సమయంలో పిల్లలమనసుకు, ఆత్మకు ప్రశాం

తత చిక్కటట్లు చేయాలని యత్నించాను. అందుకని ఆఖరి పదినిమిషాలు బైబిలులోని సూక్తులు, ప్రార్థనాగీతాలు సంత చెప్పేవాడిని. ఈ విధంగా అవి వారికి కంఠపాఠమై జీవితంలో ధ్రువతారగా పరిణమించాలని నా ఉద్దేశం. నా బోధనల లక్ష్యం వారి హృదయాలకి, మేధకి బైబిలులోని మహాసత్యాలు హత్తుకునేటట్టుచేసి, భావిజీవితంలో మతరాహిత్య భావాల ప్రలోభాలను ప్రతిఘటించగల శక్తిని కలుగజేయడమే. వారిలో చర్చిమీద ప్రేమ రగుల్కొల్పడానికీ, ఆదివారపు ప్రార్థనా సమయంలో గంటసేపయినా వారి ఆత్మలు పవిత్రతను సంపాదించుకోవలసిన అవసరాన్ని గుర్తింపచేయడానికీ యత్నించాను. సంప్రదాయ సిద్ధమయిన సిద్ధాంతాలను గౌరవిస్తూ "ఎక్కడ క్రీస్తు ఉంటాడో, అక్కడ స్వేచ్ఛ ఉంటుంది" అనే సెయింట్‌పాల్ సూక్తిని పాటించమని బోధించాను. ఈవిధంగా నేను నాటిన భావబీజాలు మొలిచి, మొక్కలయి, పెరిగి ఫలించాయి. క్రైస్తవ మత ప్రాథమిక సత్యాలను భావాలతో మిళితమయేటంతగా మనసుకు ఎక్కించి, తరవాత తరవాత మతాన్ని త్యజించే ఆపాయాన్నుంచి తప్పించుకునే శక్తిని కలుగజేశానని అనేకులు నాకు కృతజ్ఞతాభివందనాలు వెల్లడియ జేశారు.

మత విషయకమయిన పాఠాలు బోధించడంలో నా పూర్వీకులనుంచి బడిపంతుల తత్త్వం నాకెంత అలవడిందో దీనివల్ల తెలిసివచ్చింది.

సెయింట్‌నికొలస్ కళాశాలలో ఉండగా నాకు నెలకు 5 పౌనులు ఉపకార వేతనం వచ్చేది. కళాశాల వసతి గృహంలో

భోజనం. వసతి కారుచౌక. అందువల్ల ఈ ఉపకార వేతనం నా అవసరాలన్నిటికీ సరిపోతుండేది.

పదవిలో ఉండడంవల్ల శాస్త్రిలకు సంబంధించిన కార్య కలాపాలకు, సంగీతానికి కావలసినంతకాలం వినియోగించే అవ కాశం లభించింది. అక్కడి పాస్టర్లిద్దరూ నా కోరికను మన్నిం చడంవల్ల వసంత,శిశిరకాలపు శెలవులలో, నా బదులు ఇంకొక రిని నియోగించి,నాఇష్టంవచ్చినట్లుసంచరించడానికివీలుచిక్కింది. ఈ విధంగా సంవత్సరానికి మూడు మాసాలు, ఈస్టరు శెలవులలో నెల, ఆకురాలుకాలంలో రెండునెలలు శెలవు దొరికింది. వసంతకాలపు శెలవులలో మా పెత్తండ్రిగారి ఇంట్లో ఉంటూ వైడర్ దగ్గిర సంగీతం అభ్యసించసాగాను. ఇక ఆకురాలు కాలం శెలవులలో గన్స్‌బాచ్ వెళ్ళి మా పాత ఇంట్లో గడిపాను.

ఇలా పారిస్‌లో తరచు నివసిస్తుండడంవల్ల గొప్పగొప్ప వారి పరిచయభాగ్యం నాకు లభించింది. 1905 ప్రాంతంలో మొదటిసారిగా రోమన్ రోలాను కలుసుకున్నాను. మొదట్లో ఒకరి నొకరం సంగీతజ్ఞులుగా మాత్రమే పరిగణించుకున్నాము. కాని మేమూ మానవులమని కూడా తెలుసుకున్నాము. నాటి నుంచీ మా ఇద్దరికీ గాఢమైత్రి ఏర్పడింది.

హెన్రీ లిచెన్ బర్జర్‌తో కూడా నాకు సత్సంబంధం ఏర్పడింది. ఆయన జర్మన్ సాహిత్య విమర్శకుడు. విమర్శ సున్నితంగా ఉన్నా ఆయన సహృదయులు.

ఈ శతాబ్దారంభంలో ఒకానొక వసంతకాలపు ఉద యాన యాదృచ్ఛికంగా రూ సెయింట్ జాక్వీన్‌సందులో నాకు

తారసిల్లిన ఒకానొక వ్యక్తిని ఎన్నటికీ మరిచే పోలేను. ఒక పెద్ద మనిషిని నేను కలుసుకోవలసిఉంది. బయలుదేరడం ఆలస్య మయినందున బండి కుదుర్చుకున్నాను. ఒక సిగ్నల్ మొగలో రెండు వరసలుగా వాహనాలు ఒకదాని వరసన ఒకటి నిలిచి పోయాయి. నా బండి సరసన ఉన్న బండిలో కూర్చున్న ఒక వ్యక్తి తల నన్నాశ్చర్యంలో ముంచివేసింది. అతివికృతంగాఉన్న ఆ తలమీద అతి అందమయిన ఎత్తుపాటి టోపీ — ఈ వ్యత్యాసం ఎంతో విచిత్రంగా ఉంది. వాహనాలు చాలాసేపు నిలబడిపోవ డంవల్ల అతనికేసే చూస్తుండిపోయాను. ఆ మొహం [illegible] రంగా ఉంది. ఆధ్యాత్మిక వ్యక్తిత్వపు లక్షణాలు పొడగట్టాయి. ఆ మొహం నన్నెంతో ఆకర్షించింది. అంతకన్నా [illegible] అలాంటి ఆ [illegible] సమాజపు [illegible] [illegible] కనుగొనలేని [illegible] సంకల్ప [illegible] నే నేమా [illegible] [illegible] తేదు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సిరయా అనే భావం నాలో ఉదయించింది.

[illegible] అనే చిత్రకారుడు [illegible] [illegible] గీచిన [illegible] ఉన్నది [illegible] [illegible] రూపచిత్రం [illegible] అన్నాడని [illegible] [illegible] నాకు [illegible] [illegible].

[illegible] 'విదేశభాషాసాహిత్య' [illegible] [illegible] మొదటి సభ్యులలో జర్మన్ సాహిత్యంమీద [illegible] [illegible] మీదా, జర్మన్ భాషలో వరసగా ఉపన్యాసాలిచ్చాను. స్టెఫాన్ జ్వైగ్, గెర్హార్ట్ హాప్టమన్, సండర్మన్, గెటే మీద నే నిచ్చినఉపన్యాసాలు ఇంకానాకు జ్ఞాపకం ఉన్నాయి.

1900 వ సంవత్సరం అగస్టు నెలలో నీట్జ్ మీద ప్రసంగం తయారు చేస్తుండగా మృత్యుదేవత ఆయనను ఐహిక బాధలనుంచి విముక్తిచేసిందనే వార్త నాకు వచ్చింది.

ఈ విధంగా నా సృజనాత్మకకృషి ఒక నిర్దిష్టరూపం దాల్చిన కాలంలో నా జీవితం నిరాడంబరంగా సాగిపోయింది. నేను గాయనిగా, సంగీతం చెప్పుకుంటూ, కష్టించి ఎంతో కృషి చేశాను.

నేను ఎక్కువగా ప్రపంచాన్ని చూడలేదు. అందుకు కావలసిన తీరికా, డబ్బూ లేదు. కాని 1900లో మా పెత్తండ్రి గారి భార్యవెంట ఓబరమ్మెర్గౌ వెళ్ళాను. అక్కడ అసలు (క్రీస్తు జీవిత) నాటకం కంటె రంగస్థలం వెనకవున్న ప్రకృతి దృశ్యాలే ఎక్కువ స్మరణీయముగా ఉన్నాయి. బైబిలులోని పాత నిబంధనలు (Old Testament)నుంచి తీసుకున్న చిత్రాదృశ్యాలతో రూపొందించిన విధానం, నాటకప్రయోగంలో అతి ఆడంబరత్వం, పాత్రలలోని లోట్లు, అతిసామాన్యమయిన సంగీతం నాటకాన్ని ఆనందించనీయకుండాచేశాయి. కాని నటులుమాత్రం తమపాత్రను తమ పాత్రలలో లీనమయి నటించి నాహృదయాన్ని చూరగొన్నారు.

ఈ నాటకం గ్రామస్థులు గ్రామస్థులకో సంపూర్ణ పూర్వబాణీలో మతసేవా రూపంలో ప్రదర్శించిఉంటే బాగుండేది. విదేశ ప్రేక్షక సమూహంకోసం, వారికి తృప్తికలిగించే విధానంలో బలవంతంగా కథకు నాటకరూపం ఇవ్వడంతో సత్ఫలితాలు కలగలేదు. ఇందుకు విచారపడకుండా ఉండలేంగాని, అనేక మార్పులుచేసి పూర్వ బాణీలో నాటకం ఆడడానికి మంచి

కృషి జరిగిందనిమాత్రం ఆధ్యాత్మిక దృష్టిగలవారందరూ అంగీకరిస్తారు,

ఏదో కొంత సొమ్ము నిలవచేయగలిగిన సంవత్సరం బెరూట్‌లో తీర్థంజరిగితే అక్కడికి వెళ్ళి వస్తూండేవాడిని.

స్ట్రాస్‌బర్గ్‌లో బాచ్ సంగీతంలో కృషిచేస్తుండగా కాసిమావాగ్నర్ పరిచయం కలిగింది. బాచ్ సంగీతం కేవలం వర్ణనాత్మక మయిందనే అభిప్రాయం ఆమెలో ఆసక్తిని రేకెత్తించింది. ఆమె జానిన్ షిక్కర్ అనే క్రైస్తవగురు చరిత్రకారుని సందర్శించడానికి వచ్చినపుడు అక్కడి చర్చిలోని కొత్త ఆర్గన్ మీద బాచ్ బృందగేయాల పల్లవులు వినిపించి నా దృక్పథం తేటతెల్లం చేశాను. పడుచుదనంలో ఆమె మతశిక్షణ పొందిన నాటి విశేషాలు, ఆ తరవాత ప్రొటస్టంటు మతంలో చేరడానికి సన్నద్ధ మవుతున్న నాటి చిత్రవిచిత్ర విషయాలూ చెప్పింది. ఆమెను తరుచు కలుసుకుంటున్నప్పటికీ ఆమె ముందు ఎందుకో సిగ్గుపడకుండా ఉండలేక పోయేవాడిని. ఆమె కళాభిజ్ఞత, రాజతీవి అద్వితీయమైనవి.

ఇక సీగ్‌ఫ్రెడ్ వాగ్నర్ అనేక విషయాలలో గొప్ప మేధావి. ఆయనలోని నిరాడంబరత, నమ్రత అమూల్యమయినవి. పనిలో మునిగిఉండగాచూస్తే ఆయన కృషి, విధానం మెచ్చుకోకుండా ఎవరూ ఉండలేరు. ఆయన సంగీతంలో ఎంతో రమణీయత, భావసంపద నిబిడీకృతమయి ఉన్నాయి.

—...—

4

నా మనో నిశ్చయం

1905 అక్టోబరు 13 వ తేదీ శుక్రవారంనాడు నా తలిదండ్రులకు, పరిచయస్తులకు లేఖలువ్రాసి పారిస్‌లోని గ్రాండ్ ఆర్మీ పోస్టాఫీసులో పోస్టుచేశాను. ఆ లేఖలలో నేను ఆఫ్రికాలోని ఉష్ణమండల ప్రాంతంలో వైద్యంచేసే నిమిత్తం ఈ శీతాకాల ప్రారంభంలో వైద్య విద్య అభ్యసించడం ప్రారంభిస్తానని తెలియజేసాను. వైద్య విద్య అభ్యసించడానికి ఎక్కువకాలం వినియోగించవలసి ఉన్నందున సెయింట్ థామస్ మతవిజ్ఞానశాస్త్ర కళాశాల ప్రిన్సిపాలు పదవికి రాజీనామా ఇస్తూకూడా ఒక లేఖ వ్రాశాను.

ఇపుడు నే నాచరణలో పెట్టదలచిన పథకం చాలాకాలం నుంచీ నా మనసులో రాజుతూనేఉంది. విద్యార్థిదశలోనే నేను దీనిని ఆలోచించి ఉంచాను. నా చుట్టూ ఎంతోమంది కష్టాలతో బాధ్యతలతో పెనుగులాడుతూంటే నేను సుఖంగా జీవించడం ఏమిటో నాకేం అర్థంకాలేదు. ఉన్నతపాఠశాలలో చదువుతున్న రోజులలో నేను తోటి విద్యార్థులు నివసించే నికృష్టపు ప్రాంతాలను మేము నివసించే ఆదర్శవంతమయిన ప్రాంతాలను పోల్చి చూసుకున్నపుడల్లా నా మనసు చివుక్కుమనేది. విశ్వవిద్యాలయంలో చదువుకునేటపుడు, ఆతరవాత శాస్త్రిలు లలితకళలు అధ్యయనంచేస్తూ సత్ఫలితాలనుసాధించానని ఆనం

గడిచిన రోజులలోనూ ధనాభావంవల్లా, అనారోగ్యంవల్లా అటు వంటి ఆనందం పొందలేని వారిని గురించి సతతమూ ఆలోచిస్తుండే వాడిని. ఇలాఉండగా 1896 సంవత్సరంలో ఒకనాటి ఉదయం మేలుకొంటూనే ఈ సౌభాగ్యం అనుభవించి ఉండగలిగినవాడనీ దానికితగిన ప్రతిఫలం ముట్టచెప్పాలనీ ఆలోచనవచ్చింది. బయట పక్షులు కూస్తున్నాయి. ప్రశాంతంగా ఆలోచించి మున్ముందు సంప్రదాయానుసారమైన శాస్త్రాలను, అతీతశక్తులను అర్పించి ఆ తరువాత ఉపాసనలో ప్రవృత్తుడనై మానవ సేవను నిర్వహించడం సమర్థనీయమని నిశ్చయించుకున్నాను. బాలాసాహెబ్ వస్ప్రేస్తు ప్రసంగించిన “నేను ప్రాణంగా నమ్మిన దానిని కొని నమ్మినదానిని వదలిపెట్టకూడదు. నా ప్రాణమును వదలిపెట్టి కొన్నయినా దానిని ఒక్కటేను నమ్ము” మాటలోని అంతరార్థం నాకెలా అన్వయిస్తుందో గ్రహించ చేసుకోవాలని యత్నించాను. ఇప్పుడు దాని అంతరార్థం అవగతమయింది. భౌతిక సౌఖ్యంతోపాటు ఆంతరసౌఖ్యంకూడా లభించింది.

భవిష్యత్తులో నా కార్యక్రమపు లక్షణాలు విస్పష్టం కాలేదు. పరిస్థితులే దారితీస్తాయని వదిలివేశాను. ఒకవిషయం మాత్రం ఖాయం. ఆ కార్యక్రమపుపరిధి ఎంతస్వల్పమయినా ప్రత్యక్ష మానవసేవయే నాలక్ష్యమని నిశ్చయించుకున్నాను.

మొదటలో ఐరోపాలో నేనోఒక కార్యకలాపానికి దిగు దామని తలపోసాను. దిక్కూ మొక్కూలేని పిల్లలను చేరదీసి వారికి చదువు సంధ్యలు చెప్పించి, వారిపరిస్థితులలోనే ఉన్న ఇతర పిల్లలకు ఈవిధంగానే తోడ్పడ ప్రతినబూనేటట్లు చేయా

అని సంకల్పించాను. 1903 లో మతవిజ్ఞానశాస్త్ర కళాశాల వార్డెనుగా నియమింపబడి సెయింట్ థామస్ కళాశాల మేడ మీదికి మకాం మార్చాను. ఇపుడు నే తలపెట్టిన కార్యక్రమం అమలులో పెట్టే పరిస్థితులు ఏర్పడ్డాయి. కొంతమంది దిక్కూ-మొక్కూ లేని పిల్లల్ని సాయం చేయడానికి సిద్ధపడ్డాను. కాని [illegible]. అనాథ శరణాలయ నిబంధనాలలో ఇట్టి సహాయానికి అవకాశం లేదు. ఉదాహరణకు స్త్రీల [illegible] శరణాలయం [illegible] కొంతమంది పిల్లలను కొంత కాలం [illegible] ఉంచుకుంటామంటే ఆ శరణాలయం [illegible] చెప్పిన ప్రకారం [illegible] ఏదీ లేదు. [illegible] జరిగింది.

ముంచుకుంటున్న తాగుబోతులను, జైలునుంచి విడుదల అయిన నేరస్థులను బాగుచేయడానికి జీవితం అంకితం చేద్దామనుకున్నాను. ఇంతకు పూర్వమే ఉద్దేశంతో సెయింట్ థామస్ చర్చిలో పనిచేస్తూ ఆగస్టస్ ఎక్సెట్టు సాగిస్తున్న కార్యకలాపంలో పాల్గొన్నాను. ఆయన మధ్యాహ్నం ఒంటి గంటా రెండుగంటల మధ్య ఎప్పుడూ ఇంటిదగ్గరే ఉంటాడు. ఏదయినా సహాయం కావాలనిగానీ, రాత్రికి బస చూపించమని గానీ అడగడానికి వచ్చేవారిని ఆ సమయంలో కలుసుకునే వాడు. అలా సహాయం అర్థించినవారి చేతికిమాత్రం ఎన్నడూ డబ్బు ఇచ్చేవాడుకాడు. అతని పరిస్థితులను గురించి వాకబు చేసి తెలుసుకునే వరకూ ఆగమనీ చెప్పేవాడుకాదు. ఆ మధ్యాహ్నమే తమ ఇంట్లోనో, వసతి గృహంలోనో వారికి సకల సదుపాయాలు కలగజేసి వెనువెంటనే వారి పరిస్థితిని

గురించి, వారు చెప్పినదానిలోని యథార్థం తెలుసుకునేవారు. అలా తెలుసుకున్న తరవాతనే సహాయంచేసేవారు. అదయినా అనవసరమని తమకు తోచినంతమేరకే. సహాయం అర్థించినవారి మాటలలోని నిజానిజాలు తెలుసుకునేందుకు ఎన్నోసార్లు మేమిద్దరం సైకిళ్ల మీద పట్టణంలోనూ, చుట్టుపక్కల శివార్ల లోనూ తిరిగాం. కాని తమాషా ఏమంటే వారిచ్చిన చిరునామా ప్రకారం వెళ్ళి విచారిస్తే అక్కడివారికి ఆమనుషు లెవరో కూడా తెలియనట్టు తేలేది. అయినా చాలామందికి సమయానికి సహాయంచేసే అవకాశం ఈఅన్వేషణవల్ల కలిగింది. నాస్నేహితులు కొందరు ఇలాంటి ధర్మకార్యాలకు వినియోగించే నిమిత్తం కొంతసొమ్ము నా దగ్గర అట్టే ఉంచారు.

విద్యార్థిదశలో సెయింట్ థామస్ విద్యార్థి సమితిలో చేరి సాంఘికసేవ చురుకుగా చేస్తూండేవాడిని. ఈ సమితి సమావేశాలు సెయింట్ థామస్ కళాశాల భవనంలో జరుగుతూండేవి. మాలో ఒకొక్కనికీ కొన్ని పేదకుటుంబాలను కేటాయించారు. వారంవారం మే మా కుటుంబాలకు కేటాయించిన సహాయం తీసుకునివెళ్ళి ఇచ్చి వారియోగక్షేమాలు కనుక్కొని సమితికి నివేదించాలి. ఇలా పంచిపెట్టే ధనం స్ట్రీన్ బర్గ్ లోని కుటుంబాలనుంచి వచ్చేది. కిందటి తరంలోనే ఈ పద్ధతి అవలంబించారు. ఇప్పటికీ ఈ తరంవారు దీనిని కొనసాగిస్తున్నారు. ఏడాదికి రెండుసార్లు ఈ ధనంకోసం మేము విజ్ఞప్తి చేయవలసి ఉంది. కాని నాకు సిగ్గు ఎక్కువ. నలుగురిలో కంగారు పడతాను. అందుచేత విరాళాలకు బయలు దేరడం నాకు బాధాకరంగా ఉండేది. కాని ముందుముందు

విరాళాలజాబితా పట్టుకుని తిరగడానికిది సన్నాహదశగా పరిణ మించింది. అయితే విరాళాలు వేయించడంలో నా కేమాత్రం నేర్పులేదని తేటతెల్లమయింది. విరాళాలు సంపాదించడానికి ఉపన్యాసాలు దంచడంకంటె ఉపాయం, నిదానం ఎక్కువ ఉప యోగకారులని గ్రహించాను. ఎవరయినా విరాళం ఇవ్వ డానికి నిరాకరిస్తే వారిమీద కినియకుండా మంచిగా పోవడం సరైన పద్ధతని తెలుసుకున్నాను.

మా ఉద్దేశాలు ఉత్తమమయినవే. కాని మాకు అను భవం తక్కువ. అందుచేత మాకు అప్పగించిన సొమ్మును నేర్పుగా వినియోగించలేక పోయాం. అయితే మా ఉద్దేశం మాత్రం పూర్తిగా నెరవేరింది. యువకులు పేదవారి విష యంలో ఆసక్తి తీసుకోడానికి నడుంకట్టేటట్లు చేసింది. మా కృషికి విశాలహృదయంతో సహాకరించినవారికి కృతజ్ఞుణ్ని. దారిద్ర్యంమీద ఈ పోరాటంలోచేరే అవకాశాన్ని ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించుకుంటారని ఆశిస్తున్నాను.

ఇక తిరుగుబోతులకు, జైలునుంచి విడుదలయినవారికి సహాయం చేయాలంటే అనేకమంది వ్యక్తులు కాలంపూర్తిగా వినియోగించాలని నాకు స్పష్టమయింది. కాని ఈ వ్యక్తులకు సంస్థల సహకారం లభించినపుడే వారి కృషి ఉత్తమ ఫలితాల నిస్తుందని గ్రహించాను. కాని నేను మాత్రం వ్యక్తిగతంగా స్వతంత్రంగా పనిచేయాలని తలపోశాను. నిజంగా అవసర మయితే ఏదయినా సంస్థద్వారా కార్యకలాపం సాగించాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా సంపూర్ణ స్వాతంత్ర్యంతో పని చేయడానికి కార్యరంగం లభిస్తుందనే ఆశమాత్రం నను

నిజనాడలేదు. ఈ నా కోరిక నెరవేరడం నామీద వర్షించిన దయకు ఉదాహరణగా భావించాను.

1904 ఆకురాలు కాలంలో ఒకనాటి ఉదయం కళాశాలలోని నా వ్రాతబల్లమీద ఆకుపచ్చని అట్టగల ఒకపత్రిక నాకంటబడింది. ఆ పత్రిక పారిస్ మత ప్రచారకసమితి కార్యకలాపాలను ప్రతినెలా ప్రకటిస్తూంటుంది. సుమారుగా ఈ పత్రిక రాగానే నాబల్లమీద పెట్టబడుతోంది. ఈ ప్రచారకసమితి అంటే నాకెక్కువ ఆసక్తిగలదని అనుకుంటారు. ఆ సమితి లోని వ్రాసిన మతసమాచారాలలో ఒకరైయిన సమితి అందువారి లేఖలమూలంగా ఆసమితిలోనాకు ఆసక్తికలిగింది. ఆలేఖలను నాచిన్నతనంలో మానాయనగారు మతబోధకుల సమావేశాలలో బిగ్గరగా చదివివినిపిస్తూండేవారు. ఆనాటి సాయంకాలం పనికి అడ్డంగాఉందని ఆపత్రికను అవతలపెట్టబోతూ తెరిచిచూశాను. అలా చూస్తుండగా 'కాంగో మతప్రచారకసమితి అవసరాలు' అనే శీర్షిక నాకంటపడింది.

ఆ వ్యాసం వ్రాసింది పారిస్ మతప్రచారక సమితి అధ్యక్షులు. కాంగో వలసలోని ఉత్తరరాష్ట్రం గాబూన్‌లో పనిచేయడానికి అవసరమయినంతమంది కార్యకర్తలు లేరని ఆయన ఆ వ్యాసంలో విచారం వెలిబుచ్చారు. 'క్రీస్తుప్రభువు దృష్టిలోపడిన' వారు ఈ అత్యవసరకార్యకలాపానికి పూనుకుంటారనే ఆశ వెల్లడిస్తూ కార్యకర్తలకోసం విజ్ఞప్తిచేశారు. వ్యాసం ముగిస్తూ, "ప్రభూ! యిదిగోవస్తున్నాను" అని జవాబియ్యగల స్త్రీ పురుషులే చర్చికి అవసరం అని హెచ్చరించారు. వ్యాసం ముగిసింది. నా అన్వేషణా ముగిసింది.

కొన్ని నెలల తరవాత నా ముప్పదవ జన్మదినం వచ్చింది. బైబిలు నీతి కథలో 'గోపురం నిర్మించదలచి దానిని పూర్తి చేయడానికయ్యే ఖర్చును ముందుగా బేరీజు వేసిన' మనిషిలా ఆనాడు గడిపాను. పర్యవసానంగా ఆఫ్రికా ఉష్ణమండల ప్రాంతంలో స్వయంగా మానవసేవ చేయడానికి నిశ్చయించుకున్నాను.

నాకు నమ్మకస్థుడయిన ఒకే ఒక స్నేహితునికి తప్ప ఇంకెవరికీ నా సంకల్పం తెలియదు. నేను పారిస్ నుంచి వ్రాసిన ఉత్తరాలద్వారా ఈ సంగతి బైటికి పొక్కింది. దీనిమీద నా బంధుమిత్రులతోను, స్నేహితులతోను తీవ్రా తీవ్రి పోరాడ వలసివచ్చింది. నా మనోనిశ్చయం విషయంకంటే తమను విశ్వసించి ముందుగా తమతో చర్చించలేదని నిందించసాగారు. అసలు విషయంకంటె ఈ స్వల్ప విషయమే నన్ను నానా బాధలకూ పెట్టాయి. మత విజ్ఞానశాస్త్ర సంబంధీకులయిన నా మిత్రులు నిరాదరం తెలిపి అసమ్మతిని ప్రకటించడం మరీ ఘోరమనిపించింది. సెయింట్ పాల్ సిద్ధాంతాలను వ్రాసిన పత్రికలో జీసస్ మత విషయాలు రక్తబంధువులతోనైనా సంప్రదించలేదని చెప్పిన సంగతిని గురించి నా ధర్మోపన్యాసాలలో, అందులోనూ ప్రశంసార్హమయిన ధర్మోపన్యాసాలు ఇచ్చినవాడే!

నేను తలపెట్టిన పని పట్ల తెలియజేసిన కార్యక్రమమునుబట్టి నన్ను మందలించటంలో నా బంధుమిత్రులు ఏకమయ్యారు. భగవంతుడు ప్రసాదించిన తెలివితేటలను సొమ్ము చేసుకుని దొంగ నోట్లతో వ్యాపారం మొదలుపెట్టేవాడిలా ఉందట నా సంగతి! అడవిమనుష్యుల మధ్య పనిచేయడం శాస్త్రాలలో లలితకళలలో ప్రతిభావ్యుత్పత్తులను ఉపయోగించలేని

వారికి వదిలివేయాలట! వైడర్ నన్ను కన్నకొడుకులా ప్రేమించే వారు. ఆయనకూడా 'యుద్ధం మధ్యకు తుపాకీ పట్టుకుని ఉరికే సేనానిలా' ఉన్నావని సనునిందించారు. స్త్రీల మధ్య పనిచే యడంకన్న వారికి వైద్యసహాయం అందజేయవలసిన అవస రాన్ని గురించి ఉపన్యాసా లివ్వడం ఎక్కువప్రయోజనకారి అని ఆధునికభావాలుగలఒకావిడ నాకు హితోపదేశం చేసింది. ఈ కాలంలో ప్రచారానికి ఎక్కువవిలువఉందని రుజువు చేయ యత్నించింది.

క్రైస్తవ మతస్తులుగా చెలామణీ అవుతున్న వీరంద రితో నేను వాగ్వాదం అనేకసార్లు చేయవలసి వచ్చింది. క్రీస్తు ప్రభువు ప్రబోధించిన ప్రేమసిద్ధాంతం ఆచరణలో పెట్టే కృషిలో మానవుడు నూతనజీవిత పంథా తొక్కుతాడని బైబిలు కొత్తనిబంధన (New Testament) లో స్పష్టంగా చెప్పిఉంది. క్రైస్తవ మతస్తులమని చెప్పుకునే వీరు ఈవిషయం గ్రహించలేక పోవడం నాకు చిత్ర మనిపించింది. సామాన్య బుద్ధికి హేతుయుక్తంగా కనిపించని విషయాలను నచ్చచెప్ప డానికి నేను స్వయంగా పూనుకోవడం కంటె క్రీస్తుప్రభువు ప్రవచనాలనుంచి ఉదాహరణ లివ్వడం ఎక్కువ ఉపయోగ కరమని భావించాను. ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమసిద్ధాంతం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో నమ్రతను కోరుతుందని నచ్చ చెప్పడానికి పూనుకోవడం మూలంగా నేను అహంకారిననే నిందకు కూడా పాల్పడవలసి వచ్చింది. అయితే ఈ విధమైన వాదన నా కిష్టంలేదు. మనసులో ఎంతో బాధపడ్డాను.

చాలామంది నా అంతరాత్మను చీల్చి చూడడానికి తమకు హక్కు ఉన్నట్లు మెలిగి నన్నెంతో వేధించారు.

నా మనోనిశ్చయానికి కారణభూతమయిన ఆలోచనలను వారిని పసికట్టనీయ లేదు. దీనికంతటికీ వెనక ఏదో ఉంటుందని ఊహాగానం చేయసాగారు. పేరు ప్రతిష్టలు చరచరా పెరగకపోవడంవల్ల ఆశాభంగం పొంది ఇలాంటి నిశ్చయానికి వచ్చానని కొందరు భావించారు. కాని దీనికి ఆధారమేమీ కనిపించదు. నానాకష్టాలూ పడితేనేగాని రానికీర్తి నాకు చిన్నతనంలోనే లభ్యమయింది. ఈ నా నిశ్చయానికి కారణం ప్రేమించి విఫలమవడమేనని మరికొందరి ఊహాగానం!

వీరంతా నా మనసును చీల్చిచూడాలని యత్నించకుండా నేనేమో బుర్ర చెడిన వాడిననీ వయసుకుమించిన బుద్ధులు కలవాడిననీ భావించి నన్ను కుర్రకుంకకింద జమకట్టి వెక్కిరించారు. కాని నేనుమాత్రం ఇలాంటివారు నిజంగా నామీద దయ చూపారనే తలుస్తున్నాను.

బంధువులు స్నేహితులు నేను తలపెట్టినపని సవ్యమయిందికాదని ఆక్షేపించడం సహజమే. ఆదర్శవాదుల అభిప్రాయాలు సవ్యమయినవిగా ఉండాలి. కొత్తమార్గం తొక్కడమంటేనే సాహసకార్యమనీ, అదివిపరీత పరిస్థితులలోమాత్రమే సవ్యంగా విజయవంతమయ్యేట్టు గోచరిస్తుందనీ నాకు తెలుసు. ఇక నేను తలపెట్టినపని సమర్థనీయమయిందనే నా విశ్వాసం. ఈ కార్యక్రమం విషయమయి దీర్ఘంగా ఆలోచించాను. అనేక దృక్కోణాలనుంచి పరిశీలించాను. నాకు మాంచి ఆరోగ్యం ఉంది. శక్తిసామర్థ్యాలున్నాయి. ప్రపంచ జ్ఞానముంది.కష్టాలను

ఓర్చుకునే శక్తి ఉంది. దూరదృష్టి ఉంది. కోరికలా బహుకొద్ది. ఒక వేళ కర్మించాలక నేనీ కార్యక్రమంలో దెబ్బతిన్నా ఓర్చుకునే సహాసం ఉంది. ఇంకేం కావాలి ?

నాలాగా ఇలాంటి సాహసకృత్యాలకు దిగదలచినవారనేకమంది నా అభిప్రాయాలు, సలహాలు అడుగుతుంటారు. ఏ కొద్దిమందినో తప్ప ఎవరినీ నేను ప్రోత్సహించలేను. ఎవరో ఒక విశిష్టమయిన కార్యక్రమం పైన వేసుకోవటం [illegible] ఫలితమేనని నేను గుర్తించాను. [illegible] అందుబాటులో ఉన్నవాటితో తృప్తిచెందక పెద్దపెద్ద పనులకు జీవితం ధారపోయాలని తలపోస్తారు. అంతేకాని [illegible] దారితీసే కారణాలెన్నో [illegible] అయితే [illegible] ప్రపంచ [illegible] ఉన్నపనిని వదిలిపెట్టి విశిష్ట కార్యక్రమాలు [illegible] ఉంది.

అసాధారణమయిన కార్యక్రమాలు [illegible] జ్ఞానంతో గాక యాదృచ్ఛికంగా [illegible] వీరత్వము సాహసం ఎరగక ఉన్నా [illegible] మాత్రమే ప్రపంచాన్ని కదిలిస్తాయి. [illegible] తమూరవుతారు. ప్రపంచంలో త్యాగవీరులకెన్నడూ కరువు లేదు. త్యాగవీరులు ఎందరో ఉన్నారు. కాని వారిలో కొద్దిమంది పేరే ప్రపంచకానికి తెలుసు. ఆ తెలియడమయినా ప్రజాబాహుళ్యానికి కాదు, కొద్దిమంది వ్యక్తులకు మాత్రమే.

కార్లయిల్ రచించిన "వీరులు – వీరపూజ" అనే గ్రంథం నిర్దిష్ట మయిందికాదు.

స్వతంత్రించి ఏదయినా కార్యకలాపానికి జీవితం ధార పోయాలని ఆవేశంపొందిన వారిలో అధికసంఖ్యాకులు పరిస్థితుల ప్రభావంవల్ల మానుకోవలసివస్తుంది. వారు తమమీద ఆధారపడ్డవారిని పోషించాలి. తమ్ముతాము పోషించుకోవాలి. స్వశక్తివల్లనో మిత్రుల కృపవల్లనో ఐహికబంధనాలను తెంచుకున్నవారు మాత్రమే ఈ రోజుల్లో స్వతంత్రంగా సాహస కార్యాలకు పూనుకోగలుగుతారు. పూర్వం ఇటువంటి పరిస్థితి లేదు. సంపాదన వదులుకున్నా ఏదోవిధంగా బతికే అవకాశం ఉండేది. కాని నేటిక్లిష్ట ఆర్థికపరిస్థితులలో అటువంటివారు ఆర్థికంగా ఆధ్యాత్మికంగా కష్టాలకు పాల్పడే ప్రమాదంఉంది.

పరిశీలనవల్ల, అనుభవంవల్ల ఒక విషయం గుర్తించాను: శక్తి సామర్థ్యాలు గలవారు స్వతంత్ర కార్యకలాపాలను విసర్జించడానికి కారణం ఆధునిక పరిస్థితులే.

వ్యక్తిగతంగా, స్వతంత్రంగా పనిచేసే అవకాశాలుగల అదృష్టవంతులు దానిని సమ్మతితో స్వీకరించాలి. ఉద్దేశం, ఉత్సాహం ఉన్నా పరిస్థితుల మూలంగా అటువంటి పనులకు పూనుకోలేని వారిని గురించి వీరు సదా ఆలోచిస్తుండాలి. దృఢనిశ్చయాన్ని సమ్మతతో పదునుపెట్టాలి. కాంక్షించే కార్యకలాపానికి మార్గం గోచరించేవరకు అన్వేషిస్తూ నిరీ

క్షించాలి. వీరికంటె ముందే కార్యకలాపం ప్రత్యేకించబడిఉన్న వారు, చివరికి సర్వస్వమూ అర్పించగలవారు సుఖవంతులు.

ఈ అదృష్టజాతకులు ప్రతిఘటనకు లేచ్చిపోయే తత్వాన్ని చంపుకుని ఆణకువను అలవర్చుకోవాలి. "సరే మంచిది. అలాగే" అనే తత్వంతో వ్యవహరించాలి. మంచి పనిచేయ దలచినవారు తమదారికి అడ్డంకులను ఎవరోవచ్చి తొలగించాలని ఆశించకూడదు. ఇంకా కొన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ ప్రశాంతంగా భరించాలి. అడ్డంకుల అనుభవంవల్ల లభించే బలీయమూ నిర్మలమూ అయిన శక్తియే ఆ అడ్డంకులను జయించగల శక్తి. ప్రతిఘటన వ్యర్థప్రయాస.

ఆదర్శశిఖరం అందుకోవాలనే మానసిసంకల్పంలోని కొద్దిభాగం మాత్రమే కార్యరూపంలో వ్యక్తమవుతుంది. మిగిలినదంతా పైకికనిపించని ఫలితాలివ్వడంలో వినియోగమవుతుంది. ప్రపంచదృష్టికివచ్చే కార్యకలాపానికి ఎన్నోరెట్లు విలువగల వీ ఫలితాలు. లోతయిన సముద్రానికీ దానిమీద కదలాడే అలలకూ పైరెంటినీ పోల్చవచ్చు. జీవితమంతా అర్పించలేకపోయినా కొద్దికాలం మానవసేవకు వినియోగించేవారిలో సహృదయత నిబిడీకృతమయి ఉంటుంది. పొట్టనింపుకోవడానికి, ఏదో మనమూ మానవసేవ చేస్తున్నామని తృప్తిపడడానికీ చాలామంది జీవంలేని పనిని వృత్తిగా స్వీకరించవలసి వస్తుంది. ఆ వృత్తిలో మానవులు యంత్రాలుగా తయారవుతారు. తమలోని మానవతాలక్షణాలను వ్యక్తీకరించలేరు. అయితే మానవవ్యక్తిగా ఇతరులకు ఉపకరించలేనిస్థితిలో ఎవరూ ఉండరు.

కార్మికవర్గాన్ని పూర్తిగా సన్నాహపరిచి ఒక విశిష్టరూపం ఇచ్చి యంత్రాలుగా తయారు చేయడంవల్ల ఉత్పన్నమయే సమస్యలకు పరిష్కారమార్గం ఆ సమస్యను ఉత్పన్నంచేసిన పరిస్థితులలో లేదు. మానవులహక్కులను సంరక్షించడానికిచేసే ఉత్తమకృషిలో ఉంది. ఇంతకంటె ప్రధానమైన దేమంటే, కష్టాలకు లోనయినవారు విధికి తలవొగ్గడంకంటె అననుకూల పరిస్థితులలో సైతం వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోడానికి ఆధ్యాత్మిక కార్యకలాపంద్వారా శక్తినంతా ధారపోయాలి. తోటిమాన వునకు తోడ్పడంద్వారా తమ మానవత్వాన్ని నిలుపుకునే వారందరూ ఐహిక జీవితాన్ని విముక్తి పర్చుకోగలుగుతారు. అటువంటి ఆధ్యాత్మికపరులు సహృదయుల సేవలో నిమగ్ను లవుతారు. జీవిత కార్యకలాపంతోపాటు మానవసేవ చేయ కుండా ఏవిధీ అడ్డుపడలేదు. అటువంటి మానవసేవ ఎక్కువగా లభ్యం కాకపోవడానికి కారణం అవకాశాలను చేతులారా కోల్పోవడమే, వినియోగించుకోలేక పోవడమే.

ఉన్నపరిస్థితులలోకృషిచేస్తూ సాటిమానవులకు సహాయ పడడం మీదనే ప్రపంచభవిష్యత్తు ఆధారపడిఉంది. అవకా శాలను కోల్పోతే ఎంతో విలువయినవికూడా క్షణక్షణానికి విలువలేకుండా పోతాయి. సంకల్పంగా, క్రియగా రూపొందిన విలువలు . అమూల్యానుయినవి. అనుకున్నంతగా మానవులు భౌతికవాదులు కాలేదు. స్త్రీ పురుషుల విషయమయి నేను తెలుసుకున్న దానినిబట్టి, పైకి కనిపించే దానికంటె ఎక్కువ ఆదర్శప్రాయమయిన శక్తి మానవజాతిలో ఉందని నాకు

నమ్మకం కుదిరింది. కాలనలలో పైకి కనిపించే నీటికంటెఎన్నో రెట్లు నీరు అంతర్వాహినిగా ప్రవహిస్తున్నట్లే స్త్రీ పురుషులలో పైకి కనిపించే ఆదర్శ జీవితాభిలాషకంటె వారి హృదయాలలో ఇంకాఎన్నో రెట్లు దాగిఉంది. అలా దాగిఉన్న దానిని పైకిలాగే ముహూర్తంకోసం మానవజాతి నిరీక్షిస్తోంది, కాంక్షిస్తోంది.

నేను ఆఫ్రికాకు మతబోధకు కాకుండా వైద్యం చేయడానికి వెళ్ళబూనడం నా మిత్రులకు విపరీతంగా తోచింది. ముప్ఫయిఏళ్ళు దాటేంతరవాత మళ్ళీ చదువు మొదలుపెట్టాలి! ఈ చదువు పూర్తికావడానికి ఎంతో కష్టపడాలి, ఎంతో కాలం వ్యయంచేయాలి. రాబోయే కాలాన్ని తలుచుకుని కంపించిపోయాను. కాని నేనీ నిశ్చయానికి వచ్చిన కారణాలు మాత్రం చాలా బలీయమయినవి..

ప్రసంగించకుండా పనిచేయడానికి వీలవుతుందనే కారణం వల్లనే నాకు వైద్యంమీద మనసుపోయింది. కొన్ని సంవత్సరాల తరబడీ ప్రసంగిస్తున్నాను. మతవిజ్ఞానం వెదజల్లడం నాకెంతో ఆనందం ఒనగూర్చినమాట నిజమే. కాని ఈనూత్న కార్యకలాపంలో ప్రేమ సిద్ధాంతాన్ని మాటలలో గాక ఆచణలో పెట్టి చూపించవచ్చు. ఎక్కడికి వెళ్ళినా ప్రేమ సిద్ధాంతాన్ని ఆచరణలోపెట్టడానికి తోడ్పడంలో వైద్యవృత్తిని మించిందిలేదు. నేను వెళ్లదలచిన జిల్లాలన్నిటికంటె వైద్య సహాయం చాలా అవసరమని మిషనరీలు ప్రకటించారు. అందుచేత నేను వైద్యం నేర్చుకుతీరాలి. వైద్యుడెవరూ లేకపోవడం వల్ల నీగ్రోలకు తగిన వైద్యసహాయం ఇవ్వలేక పోతున్నామని

పత్రికలలో ఆ మిషనరీలు వాపోయారు. ఆ నిర్భాగ్యులకు అవసరమయిన వైద్యంచేయగలడాక్టర్ని కానడంకంటె వేరే ఏంకావాలి? అందుకని వైద్య విద్య అభ్యసించాలని నిశ్చయించుకున్నాను. వైద్యవిద్యాభ్యాసానికి చాలా సంవత్సరాలు వినియోగించాలని జ్ఞప్తికివచ్చినపుడల్లా రోమ్‌నగరంమీదికి దాడిచేయడానికి పూర్వరంగంగా స్పెయినును మెలమెల్లగా జయించుకుంటూవచ్చిన్ హామిల్కార్, హానిబాల్‌ల చరిత్ర తలపోసి నన్ను నేనే ఓదార్చుకునే వాడిని.

—o—

5

వైద్య విద్యాభ్యాసం (1905 - 1912)

వైద్య విద్యాపరిషత్తు అధ్యక్షులు (Dean) ఫెష్లింగ్ వద్దకు వెళ్లి వైద్యవిద్యార్థిగా నన్ను చేర్చుకోవలసిందని కోరాను. కాని ఆయన ఆన్నివైద్య ·(Psychiatric) శాఖలోని తమ సహోద్యోగికి నన్ను అప్పగించడం ఉత్తమమని భావించారు.

19(5 అక్టోబరు ఆఖరిరోజుల్లో శరీరశాస్త్రంలో ప్రథమోపన్యాసం వినడానికి దట్టమయిన మంచులోపడి వెళ్ళాను.

కాని నిబంధనావళికి సంబంధించిన చిక్కు ఒకటివచ్చి పడింది. నేను విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడను. అందుచేత విద్యార్థిగా చేరడానికి వీలులేదు. విద్యార్థిగాచేరకుండా వైద్య విద్య అభ్యసిస్తే పరీక్షకు కూర్చోడానికి వీలులేదు. విశ్వవిద్యాలయపాలక సంఘం ఈ సమస్యను సుహృద్భావంతో పరిశీలించి వైద్యవిద్యాధ్యాపకులు ప్రసంగాలకుహాజరయినట్టు ప్రమాణ పత్రం ఇస్తే పరీక్షకు కూర్చోవచ్చని అనుమతించారు. నేను సాటి అధ్యాపకుడనవడంవలన నా దగ్గిర జీతం పుచ్చుకోకూడదని అధ్యాపకులు తీర్మానించుకున్నారు.

నాటినుంచీ నిరంతరం నేను అలసటను ఎదుర్కోవలసి వచ్చింది. మతవిజ్ఞానశాస్త్రబోధన మానుకోవడం నాకు మనస్కరించలేదు. వైద్యం అభ్యసిస్తూ మతవిజ్ఞానశాస్త్రంమీద

ప్రసంగాలు, ఆదివారం ఆదివారం మతబోధ చేస్తూనేఉన్నాను. నేను వైద్యం అభ్యసించడం ప్రారంభించిన కొత్తలో సెయింట్ పాల్ ప్రబోధానికిసంబంధించిన సమస్యలమీద ప్రసంగించాను. కాని ఆ ప్రసంగాలన్నీ నిసుగెత్తించేవిగా తయారయాయి.

ఆర్గన్‌మీదకూడా పూర్వంకంటె ఎక్కువకాలంవెచ్చించవలసివచ్చింది. 1905లో నేనూ, గస్టావ్ బ్రెట్, మాకాస్ ఫాగె, సైడన్, గిల్మాంట్, డిఇండీ కలసి పారిస్‌బాచ్‌సమితిని స్థాపించాము. దీనికి బ్రెట్ సంచాలకుడు (Conductor). నేను సమితి ప్రదర్శనా లన్నిటిలోనూ ఆర్గన్ వాయించవలసిందే నని ఆయన పట్టుపట్టారు. అందుచేత కొన్ని సంవత్సరాలపాటు ప్రతిశీతాకాలంలోనూ పారిస్‌కు చాలాసార్లు వెళ్ళవలసి వచ్చింది. ప్రదర్శనానికి ముందే పారిస్ వెళ్ళి ప్రదర్శనం అయిన రాత్రే తిరిగి స్ట్రాస్‌బర్గ్ చేరుకుంటున్నా ప్రతితడవా మూడేసి రోజులు నాకాలం వృథాఅయిపోతుండేది. పారిస్‌నుంచి స్ట్రాస్‌బర్గ్‌కు రైలులో ప్రయాణంచేస్తూ సెయింట్‌నికొలస్ చర్చిలో చేయవలసిన ప్రసంగం తయారు చేసుకునేవాడిని. బార్సిలోనాలోని బాచ్‌జంత్ర సమ్మేళన ప్రదర్శనంలోకూడా పాల్గొంటూండేవాడిని. తరుచుగా ఈప్రదర్శనాలలోపాల్గొనడం తప్పనిసరయింది. ఇటీవల ఆర్గన్ వాయించడంలో పేరు సంపాదించుకున్నాను. మత విజ్ఞానశాస్త్ర కళాశాల ప్రిన్సిపాలుగా నాకు వచ్చే ఉపకారవేతనం ఇప్పుడుపోయింది. అందువల్ల సంపాదనకు ఇతరమార్గాలు చూచుకోవలసివచ్చింది.

తరుచు పారిస్ వెళ్ళుతూండడంవల్ల అక్కడి స్నేహితులను ఎక్కువగా కలుసుకునే అవకాశం చిక్కింది. అక్కడ

నేనెరుగున్న వారిలో ముఖ్యులు ఫ్రాంకానీరీనాచ్. ఈమె సుప్రసిద్ధ విద్వాంసులు థియోడర్ రీనా భార్య. మంచి తెలివిగలది. సంగీతజ్ఞురాలు. ఇంకొకరు మెలానీ డి పార్కాలిస్ ప్రభ్వీణి. ఈమె యూజినీచక్రవర్తినికి స్నేహితురాలు. వింటర్‌హాల్టర్ చిత్రించిన సుప్రసిద్ధచిత్రంలో చక్రవర్తిని ప్రక్కన ఉన్నది ఈమెగారే. ఈమె గ్రామీణగృహంలో ఈమెస్నేహితురాలుసాంటెక్ రాకుమార్తెని తరచు కలుసుకుంటూండేవాడిని. ఈమె మూడవ నెపోలియన్ కాలంలో పారిస్‌లోని ఆస్ట్రియా రాయబారి భార్య. ఈవిడ మూలంగానే వాగ్నర్ పారిస్‌లోని యుపేరాగాన నాటకశాలలో టాన్‌హాజర్ అనే రూపకం ప్రదర్శించగలిగారు. ఒకనాటి విందులో మూడవ నెపోలియన్‌తో సంభాషిస్తూ ఈ సంగీతరూపకాన్ని ఆడించమని ఈమె ప్రోత్సహించింది. ఈమె పైకి మోటుగా కనిపించినా మనసుమాత్రం బహుమంచిది. కుశాగ్రబుద్ధి. పారిస్‌లో వాగ్నర్ ఉన్ననాటి విశేషాలు, నెపోలియన్ పరివారాన్ని గురించిన విశేషాలు ఎన్నో చెప్పింది. నేను ఆఫ్రికాలో ఉండగా ఈవిడ నాకు వ్రాసిన ఉత్తరాలను బట్టి ఈమె హృదయం ఎంత విశాలమయిందో గ్రహించగలిగాను. పారిస్‌లో ఉండగా అడెలీహెరెన్‌షెమిట్ అనే ఆమెను కూడా ఎక్కువగా కలుసుకునే వాడిని. ఆమె అక్కడ ఉపాధ్యాయిని.

బార్సెలోనాలోని 'ఆర్ఫియోకటాలా' సంచాలకుడు లూయీమిలెట్ దృష్టిని ఆకర్షించాను. నేను ప్రథమశ్రేణికి చెందిన కళాకారుణ్ణనీ, మేధావిననీ ఆయన గ్రహించారు. ఆయనద్వారా సుప్రసిద్ధ శిల్పి 'గాడీ'తో నాకు పరిచయ

మయింది. గాడీ అప్పుడు సగ్రాడాఫామిలా (పవిత్రకుటుంబం) అనే చర్చినిర్మాణంలో నిమగ్నుడయి ఉన్నాడు. అప్పటికి ప్రారంభమయిన దర్వాజా, దానిమీద బురుజులు మాత్రమే తయారయాయి. మధ్యయుగంలోని శిల్పులలాగానే గాడీకూడా ఈ చర్చి నిర్మాణం కొన్ని తరాలు గడిస్తేనేకాని పూర్తికాదనే పరిజ్ఞానంతోనే పనిప్రారంభించారు. చర్చికి సమీపంలోని పాకలో, త్రిమూర్తుల ఆకారాలను సంజ్ఞారూపంలో ప్రతిరేఖలోనూ పొందుపరచడానికి అవలంబించినవిధానం గురించి ఆయన చెప్పింది నేనెన్నడూ మరచిపోలేను. "దీనిని ఫ్రెంచిలోగాని ఇంగ్లీషులోగానీ వ్యక్తీకరించలేను. అందుకని కాటలోనియాభాషలో విశదీకరిస్తాను. ఆభాష రాకపోయినా నీకు అర్థమవుతుంది" అని చెప్పాడు.

"ఈజిప్టుకు ప్రస్థానం" అనే శిల్పం దర్వాజా ముందు భాగంలో రాతిలో చెక్కబడి ఉంది. దానివంక అదేపనిగా చూసాను. మీది బరువుమోయు లేక భారంగా నడుస్తున్న గాడిదనుచూసి ఆశ్చర్యపోయాను. దానిమీద ఆయనఅన్నారు: "నీకు లలితకళలనుగురించి తెలుసుననుకుంటా. రాతిలో చెక్కిన ఈ గాడిద ఊహాజనితమయిందికాదని గ్రహించే ఉంటావు. నువ్విక్కడ చూసే శిల్పాలలో ఒకటీ ఊహాజనితమైందికాదు. వాస్తవిక ప్రపంచంలో చూసింది చూచినట్లు చెక్కాను. జోసెఫ్, మేరీ, బాలక్రీస్తు, దేవాలయ పూజారులు — వీరందరి ఆకృతులు నేను కళ్ళారాచూసిన మనుష్యులనుంచే ఎంచుకున్నాను. సున్నపు దిమ్మెలలో ఆకృతులను అచ్చుపోసి ఆ తరవాత శిల్పాలు చెక్కాను. కాని గాడిద దగ్గరికి వచ్చేసరికి

చిక్కవచ్చింది. బార్సిలోనాలో ఉన్న గాడిదలన్నిటినీ తోలుకునివచ్చి నా ముందుపెట్టారు. కాని అందులో ఒకటీ పనికి రాలేదు. దిట్టంగా బలిసి ఉన్న గాడిద మీద మేరీ, బాల్యక్రీస్తు ఎక్కారని ఎలా చెక్కేది? నాకెక్కువ గాడిద బక్కచిక్కి అలసిపోయిందిగా ఉండాలి. దాని మొహంలో దయాదాక్షిణ్యాలు ఉట్టిపడాలి. తాను ఎవరిని, ఎక్కడికి ఎక్కించుకుని వెళ్ళుతున్నది గ్రహించినట్టు కనిపించేదిగా ఉండాలి. అటువంటి గాడిదకోసం వెతుకుతున్నాను. నాకు కావలసిన గాడిదను ఇసుక బండికికట్టి ఒక స్త్రీ తోలుకుపోతూ నా కంటపడింది. ఆ గాడిద తల వాలిపోయి నేలకు తాకుతోంది. ఎంతో కష్టం మీద ఆ గాడిదను నా దగ్గిరికి తీసుకురావడానికి ఆమె అంగీకరించింది. దాని ఆకృతిని గచ్చులో చిత్రిస్తుండగా ఇక గాడిద బతికి బయట పడదని ఆమె ఏడవడం మొదలుపెట్టింది. ఆ గాడిదే ఈ శిల్పంలోని గాడిద. ఊహాజనితమయింది కాదు. వాస్తవిక ప్రపంచంలోనుంచి తీసుకొన్నది కాబట్టే నీ హృదయానికి అంతగా హత్తుకుంది.”

నేను వైద్య విద్యాభ్యాసం ప్రారంభించిన కొత్తలోనే ఆర్గన్ నిర్మాణంమీద వ్యాసం, 'చారిత్రక క్రీస్తుకోసం అన్వేషణ' అనే గ్రంథం ఆఖరిఅధ్యాయం రచించాను. 1906 వసంతకాలంలో కళాశాల ప్రిన్సిపాలు పదవికి రాజీనామా చేశాను. అందువల్ల చిరకాలంగా నేను నివసిస్తున్న కళాశాలా భవనం ఖాళీచేయవలసివచ్చింది. పనిచేసుకుంటూ తోటలోని చెట్లతో సంభాషిస్తూండేవాడిని. ఆటువంటి చెట్లను విడిచిపెట్టి

వెళ్ళడం నాకు కష్టంగానే ఉంది. కాని సెయింట్ థామస్ చర్చి మతసభకు చెందిన పెద్దభవంతిలో నివసించే భాగ్యం నాకు కలిగి మహదానందం చేకూర్చింది. అల్సానే లూథరన్ చర్చి అధ్యక్షుడు ఫ్రెడరిక్ కర్షియస్ ఈ భవంతిలోనే నివసిస్తున్నారు. మేడమీద నాలుగుగదులు నా కిచ్చారు. అందువల్ల నేను సెయింట్ థామస్ చర్చినీడలో నివసించే అవకాశం చిక్కింది. 1996 ఫ్రే మంగళవారంనాడు వర్షంలో విద్యార్థులు నా సామానంతా తీసుకుని చక్కావచ్చారు.

కర్షియస్ కుటుంబంలో ఒకణ్ణిగా మెలగే అవకాశం లభించడం నిజంగా అదృష్టమనే చెప్పాలి. ఈయన బెర్లిన్‌లోని ఒక ప్రఖ్యాత గ్రీకుభాషా పండితుని కుమారుడు. ఎర్లాచ్ ప్రభ్వీణి లూయిజాను వివాహమాడాడు. ఈమె బాడెన్ మహా ప్రభ్వీణిలూయిజాకు చదువుచెప్పిన ఉపాధ్యాయిని కూతురు. ఈ బాడెన్ మహాప్రభ్వీణి ఫ్రెడరిక్ చక్రవర్తికి సోదరి. ఈవిధంగా ఈ కుటుంబం జన్మతాయేగాక విద్యా విషయకంగాకూడా గొప్ప వంశానికి చెందింది. ఈఇంట్లో కెల్లా వృద్ధఎర్లాచ్ ప్రభ్వీణి మీదనే అందరి మనసులూ కేంద్రీకృతమయేవి. ఆమెకు ఆరోగ్యం సరిగా లేనందువల్ల బయటికెక్కడికీ వెళ్లేదికాదు. సంగీతమంటే ఆమెకు మహాఇష్టం. కాని అనారోగ్యంవల్ల జంత్ర సమ్మేళన ప్రదర్శనాలకు వెళ్లడానికి వీలులేదు. అందుకని ప్రతి సాయంత్రం ఒక గంటసేపు పియానో వాయించి వినిపించేవాడిని. ఈ విధంగా నాకు అమెతో పరిచయం ఎక్కువయింది. ఈ మహా వ్యక్తిప్రభావం నా మీద అమితంగా ప్రసరించింది.

1910 మే 3 న విల్బర్స్ అనే వైమానికుడు మొదటి సారిగా స్ట్రాస్‌బర్గ్ మీద హఠాత్తుగా విమానం నడిపాడు. సరిగ్గా ఆ సమయంలో నేను ఆ మెగదిలో ఉండడం తటస్థించింది. ఆమె స్వయంగా కదలలేదు. అందుకని విమానాన్ని చూసేం దుకు ఆమెను కిటికీ దగ్గరకి తీసుకువెళ్ళాను ఆమెకు ఇంకా పెళ్ళికాని కుమార్తెలు ఇద్దరున్నారు. ఒకామె పేరు ఆహా, రెండవ ఆమె గ్రెడా. వీరిద్దరికీ చిత్రకళలో మంచి ప్రవేశంఉంది. ఈ ప్రతిభ వారికి తల్లినుంచి సంక్రమించింది. ఆహా హెన్నర్ శిష్యురాలు. నేను కళాశాల డైరెక్టరుగా పనిచేస్తున్నప్పుడు చిత్ర శాలగా ఉపయోగించుకోడానికి నా ఇంట్లో ఒకగది ఇచ్చాను. అంతేకాదు. ఆమె తల్లి కోరికమీద మోడలుగా కూర్చు న్నాను. అడాకి ఆమధ్య పెద్ద జబ్బుచేస్తే శస్త్రచికిత్స చేయించు కున్నది. ఇప్పుడు బాధ తగ్గి కొంచెం నిమ్మళంగాఉంది. నేను మోడలుగా కూర్చుంటే ఆమెకి స్వస్థత చిక్కుతుందనేభావంతో అందుకు అంగీకరించాను. చిత్రం నా ముప్పదవ జన్మదినం నాడు పూర్తయింది. ఆ రోజున నేను మోడలుగా కూర్చు న్నపుడు నా మనసులోని కలవరం ఆమె గ్రహించలేదు.

ఈవృద్ధురాలి మేనమామ ఒకాయన డచ్ వలసలలో పనిచేశాడు. ఉష్ణమండలంలో నివసించినా ఆయనకు ఒక్క మారయినా జ్వరం రాలేదట! దీనికి కారణం సూర్యాస్త మానం అయాక తలమీద ఏమీలేకుండా వెళ్ళకపోవడమేనట ! అందుకని అలాగే నడుచుకుంటానని ఆమె నాచేత ప్రమాణం చేయించింది. అందువల్ల భూమధ్యరేఖమీద వేసవికాలపు

సాయంకాలం చల్లటిగాలి తలకుతగిలే అదృష్టం నాకు లేకుండా పోయింది. కేసిలా ప్రమాణం చేయడం కూడా మంచి పేలఅయింది. నాకూ ఎప్పుడూ జ్వరం రాలేదు.

1906 వసంతకాలంలో 'చారిత్రక జీసస్ కోసం అన్వేషణ' అనే రచన పూర్తిచేసాను. కళాశాల ప్రిన్సుపాలుపదవికి రాజీనామా ఇచ్చాను. అప్పటినుంచి వైద్యవిద్యాభ్యాసానికి కావలసినకాలం వినియోగించసాగాను. ప్రకృతిశాస్త్రాల అధ్యయనానికి కూడా పూనుకున్నాను. తత్త్వశాస్త్రంలో గట్టి వాస్తవికతా పునాదులు ఏర్పడడానికి కావలసిన పరిజ్ఞానం సంపాదించుకునే పరిస్థితి ఇప్పటికి చేకూరింది.

ప్రకృతిశాస్త్రాలు అధ్యయనం చేయడం వల్ల నేను కాంక్షించిన పరిజ్ఞానంకంటె ఎక్కువే సముపార్జించుకోగలిగాను. ఇది ఆధ్యాత్మికానుభవంగా పరిణమించింది. ఇంతవరకు మా వత్యంగా చెలామణి అవుతున్న దానిలో సత్యం ప్రకాశించలేదు. అభిప్రాయాలు సత్యంగాగుర్తింప బడుతున్నాయి. ఇది భౌతికంగా అపాయకరమని భావిస్తూవచ్చాను. చరిత్ర తత్త్వశాస్త్రాలలో సత్యాన్వేషణ వాస్తవిక పరిజ్ఞానం ఊహాశక్తి సమన్వయాన్ని దృఢంగాతయారయింది. యథార్థాలను ఆధారం చేసుకున్నవాదను, నేర్పుగా అలంకరించినవాదనమీద ఎన్నడూ విజయం సాధించలేదు. వాస్తవికతాదృష్టిని అవతలకు నెట్టి నేర్పుగా సమర్థించిన అభిప్రాయం అభ్యుదయం కింద పరిగణింపబడుతోంది.

ఇలా నిరంతరం సాగుతున్న నాటకాన్ని చూస్తూ వాస్తవికతాదృష్టి లేనివారిలో వేయివిధాల వ్యవహరించడ

వల్ల నే నెంతో క్రుంగిపోయాను. నే నిపుడు హఠాత్తుగా ఇంకో దేశంలో పడ్డాను. యథార్థాలతో కూడిన సత్యాలతో నే నే నిపుడు వ్యవహరించాలి. అక్కడివారు వెలిబుచ్చే ప్రతి అభిప్రాయాన్నీ యథార్థాలతో సమర్థించుకోవాలి. నామేధా సంపత్తి పెరగడానికి కావలసిన అనుభవం ఇదని భావించాను.

ఖచ్చితంగా నిర్ణయించబడగల యథార్థాలతో వ్యవహరించాలనే ఆనందంతో నాతల మత్తెక్కిపోయింది. ఇటువంటి పరిస్థితులలో ఇతరులయితే మానవత్వానికి అసలు విలువ ఇచ్చేవారేకాదు. కాని నాకు అలాంటి అభిప్రాయం లేదు. అంతేకాదు. రసాయనికశాస్త్రం, జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, శరీరశాస్త్రం, అధ్యయనంచేయడంవల్ల యథార్థాలవల్ల నిర్ధారితమయే సత్యాలతోపాటు అభిప్రాయంలో సత్యంయొక్క ఉనికి ఎంతవరకు సమర్థనీయం, ఎంతవరకు అవసరం అనే విషయం పూర్వంకంటె ఇపుడు ఎక్కువగా తెలుసుకున్నాను. మనసు యొక్క సృజనాత్మక క్రియద్వారా లభ్యమయే పరిజ్ఞానానికి స్వంత అభిప్రాయాలుకూడా అంటి పెట్టుకుని ఉంటాయనడంలో సందేహంలేదు. యథార్థాలమీద ఆధారపడ్డ పరిజ్ఞానంకన్న ఇటువంటి పరిజ్ఞానం ఉత్తమ మయింది.

ఈ విశ్వంలో మనస్థానం ఏమిటి? మన మెందుకు జీవిస్తున్నాం? అనే ప్రశ్నలకు ఖచ్చితమయిన జవాబు ఇవ్వనంత వరకుజీవాత్మ అభివ్యక్తీకరణవల్ల జనించేపరిజ్ఞానం అసంపూర్ణం, అసంతృప్తికరము అయిఉంటుంది. వ్యక్తిగత జీవితంలో విశ్వ

జీవితాన్ని అనుభవించగలిగినపుడే మనలనావరించినజీవాత్మలో సరయిన స్థానం పొందగలుగుతాము. నాకు వేరైన జీవాత్మ స్వభావాన్ని నాలోని జీవాత్మద్వారా మాత్రమే తెలుసుకో గలుగుతాను. విశ్వాత్మపరిజ్ఞానాన్నీ, దీనికీ మానవునికీ గల సంబంధాన్ని తెలుసుకోవాలని మానవశాస్త్రం యత్నిస్తోంది. ఈ యత్న ఫలితాల సత్యం, ఈ విషయంలో చురుకుగా పని చేస్తున్న భావసంపదలకు గల వాస్తవికతా పరిజ్ఞానం మీద, జీవాత్మకు జీవాత్మ స్వభావప్రతిబింబిత పరిజ్ఞానంమీద ఆధార పడి ఉంటుంది.

1908 మే 18వ తేదీ. వర్షం కురుస్తోంది. ఆనాడే నేను శారీరశాస్త్రం, దేహధర్మశాస్త్రం,విజ్ఞానశాస్త్రాలలో పరీక్షకు తయారవుతున్నాను.పరీక్షకు కావలసిన పరిజ్ఞానం సంపాదించడంకొంత కష్టమనిపించింది. నేను ముప్ఫయిఏళ్ళవాడిని. ఇరవై ఏళ్ల వాడికుండే జ్ఞాపకశక్తి నాకెలా ఉంటుంది? పరీక్షలను దృష్టిలో పెట్టుకోకుండా అంతా అధ్యయనంచేయాలని బుద్ధిపుట్టింది. తోటివిద్యార్థులు బలవంతపెడితే పరీక్షలలో సామాన్యంగా అడిగే ప్రశ్నలు, వాటి జవాబులు కంఠస్థంచేశాను.

జీవితంలో ఎన్నడూ ఎరగనంతగా అలిసి పోయినా అనుకున్నంతకంటె బాగానే పరీక్ష ఇచ్చాను. తరవాత ఆసుపత్రిలో శిక్షణపొందాను. ఆసుపత్రిలో శిక్షణ ఎక్కువ బాధాకరంగా లేదు.

ఔషధబోధ నాలో అమితంగా ఆసక్తిని రేకెత్తించింది. ఆచరణభాగం ఆర్నాల్డ్ కాహన్ బోధించేవారు. సిద్ధాంత

భాగం షిమెడ్ బర్గ్ బోధించేవారు. వీరు విషౌషధాలను గురించి విశేష పరిశ్రమచేశారు.

షిమెడ్ బర్గ్ కు స్వాల్బ్ అనే స్నేహితుడుండేవారు. శాల్బ్ శరీరశాస్త్రజ్ఞులు. వీరిద్దరిని గురించీ విశ్వవిద్యాలయంలో ఒకకథ ప్రచారంలో ఉంది. ఆస్ట్రేలియాలోని పట్టణంలో స్వాల్బ్ మానవశాస్త్రంమీద ప్రసంగించవలసిఉంది. ఆ ప్రసంగంలో డార్విన్ సిద్ధాంతాన్ని గురించి చెప్పకతప్పదు కదా! డార్విన్ సిద్ధాంతాన్ని గురించిచెప్పితే అక్కడివారికి కోపంవస్తుందేమో అనే భయం షిమెడ్ బర్గ్ ముందు వెలువరించారు. దానిమీద ఆయన, "డార్విన్ సిద్ధాంతాన్ని గురించి అంతా చెప్పు. కాని కోతి అనే పదంమాత్రం ఉపయోగించకు. అక్కడివారందరికీ శాంతం నీవన్నా, డార్విన్ అన్నా గౌరవం ఏర్పడుతుంది." అని సలహాఇచ్చారట! స్వాల్బ్ ఆసలహాపాటించారు. అంతా సవ్యంగా జరిగిపోయింది.

విజ్ఞానంకోసం ఆతురతపడుతున్న కొంతమందిప్రజలను సంతృప్తిపరిచడానికి విశ్వవిద్యాలయం పక్షాన ప్రసంగాలు ఏర్పాటుచేయమని అక్కడివారు కోరారు. హేకెల్ మీద ప్రసంగించవలసిందిగా కొంతమంది కార్మికులు తన్నుకోరారని ఆనందంతో తత్వశాస్త్రాధ్యాపకులు విండెల్ బాండ్ మాతో చెప్పారు.

సామాన్య మానవులు హేకెల్ ప్రాముఖ్యతను గుర్తించారని ఆయన ఉదకంఠంతో [illegible] కొనియాడించారు. కాని తరా ఆరాతీస్తే ఆ కార్మికులు కోరింది హేకెల్ [illegible]

ప్రసంగం కాదు, హెకెల్‌ను గురించీ, 'విశ్వసమస్య' అనే ఆయన గ్రంథంలో పొందుపర్చబడిన భౌతికవాదం గురించీ ప్రసంగించమన్నారని తేలింది.

మిసెస్ బర్గ్‌ని నేనెంతో మెచ్చుకుంటూండే వాడిని. కొన్ని సంవత్సరాలతరవాత వారికి సహాయంచేసే అవకాశం నాకు కలిగింది. 1919 వసంతకాలంలో నేను స్ట్రాస్‌బర్గ్ న్యూచాటెల్ రైలుస్టేషనుగుండా ప్రయాణం చేస్తున్నాను. ఫ్రెంచి ప్రభుత్వం కొంతమంది జర్మన్లను దేశంనుంచి బహిష్కరించింది. ఆ బహిష్కరణ ప్రకారం వెళ్ళిపోతున్న జర్మన్లలో మిసెస్ బర్గ్ ఒకరు. స్టేషనులో కనిపించారు. వీరంతా తమ తమ సామానులు మోసుకుపోతున్నారు. ఆయన సామాను విషయమై ఏమన్నా సహాయం కావాలాఅని ప్రశ్నించాను దానికి ఆమె నోటితో జవాబు చెప్పకుండా చంకలోని బంగీ చూపెట్టారు. అందులో ఆయన నిసౌషధులను గురించిరాసిన రచన ఉంది. సామానులు అన్నీకొన్ని తనిఖీచేస్తున్నారు. అంత పెద్దబంగీ తీసుకుపోనీయరేమోనని ఆయనభయం, ఆబంగీని నేను తీసుకుని తరవాత బాడెన్ - బాడెన్‌లో స్నేహితుల ఆశ్రయంలో ఉంటుండగా ఆయనకు తిరిగి పంపించివేశాను. ఈ గ్రంథం అచ్చయిన కొద్దికాలానికే ఆయన చనిపోయారు.

వైద్య విద్యాభ్యాసం ప్రారంభించిన కొత్తలో ఆర్థికంగా కొంత ఇబ్బందిపడ్డాను గాని తరవాత తరవాత బాక్‌మీద జర్మన్‌భాషలో నేను రాసిన గ్రంథం ప్రచారం కావడం వల్లా, జర్మనీలో ఆర్గన్ ప్రదర్శనలవల్లా సంపాదనవల్ల నా పరిస్థితి చక్కబడింది.

1911 అక్టోబరులో వైద్యపరీక్షకు కూర్చున్నాను. పరీక్ష రుసుం వైడర్ రచించిన 'సింఫోనియా సాక్రా'లో ఆర్గన్ వాయించి సంపాదించాను. డిసెంబరు 17 న ఆఖరిపరీక్ష. ఆ పరీక్ష ఇచ్చి బైటపడగానే దానికోసం ఎంత శ్రమచేశానో నాకు అర్థం కాలేదు. నేను కలలుకనడం లేదనీ, మెలకువగా నేడున్నాననీ అనేక మార్లు నాకు నేనే నచ్చచెప్పుకున్నాను. ఆరోజుల్లో నన్ను పరీక్షచేసిన శస్త్ర చికిత్సకులు మాడెలంగ్ నాతోపాటు నడుస్తూ "నీ ఆరోగ్యం మంచిదికాబట్టే పరీక్షలో నెగ్గుకొచ్చావ్" అన్న మాటలు నా చెవుల్లో గింగురుమన్నాయి.

—...—

6

ఆఫ్రికా ప్రయాణ సన్నాహాలు

వైద్యంలో పట్టా పొందడానికి వ్యాసం రచిస్తూనే ఆఫ్రికా ప్రయాణానికి సన్నాహాలు చేయసాగాను. 1912 వసంత కాలంలో విశ్వవిద్యాలయంలో అధ్యాపక పదవి, సెయింట్‌నికొలస్ చర్చిలో మతబోధకపదవి పరిత్యజించాను. 1911-12 సంవత్సరాలలో ప్రపంచ మతదృష్టిని, ప్రపంచమతాల చారిత్రక పరిశోధనాఫలితాలతో, విజ్ఞానశాస్త్ర యథార్థాలతో సమన్వయించడానికి యత్నిస్తూ ప్రసంగాలు చేశాను.

సెయింట్‌నికొలస్ చర్చిలో జనావళికి నే నిచ్చిన కడపటి ప్రసంగం "సమస్త జ్ఞానమును మించిన దేవుని సమాధానము మీ హృదయములకును, మీ తలంపులకును కావలియుండును" అనేది. ఇది సెయింట్‌పాల్ ఫిలిప్పీయులను ఆశీర్వదిస్తూ వ్రాసిన లేఖలోనిది. ఇంతకాలమూ ఈ వాక్యాలతో నే నా ప్రసంగాలు ముగిస్తూండేవాడిని.

ఇక ముందు మతబోధ చేయకపోవడం, ప్రసంగించకపోవడం అంటే త్యాగం చేయడమన్న మాట. నేను ఆఫ్రికాకు బయలుదేరే పర్యంతమూ విశ్వవిద్యాలయంమీదుగా గానీ, సెయింట్‌నికొలస్ చర్చిమీదుగాగానీ వెళ్ళడం మానుకున్నాను. ఆ ప్రదేశాలలో నేను పనిచేశాను. ఆపని నే నిక ముందు చేయబోవడంలేదు. అందువల్ల అవి కంటపడగానే

మనసు చివుక్కుమనేది. విశ్వవిద్యాలయ భవనద్వారానికి తూర్పుగా ఉన్న హాలులో నేను తరుచు ప్రసంగించానేమో దాని కిటికీలవంకకూడా కన్నెత్తి చూడలేక పోయాను.

1912 జూన్ 18 న నేను హెలెన్‌బ్రెస్లా అనే ఆమెను వివాహమాడాను. ఈమె స్ట్రాస్‌బర్గ్‌లోని ఒక చరిత్రకారుని కుమార్తె. నేను సెయింట్‌థామస్ చర్చిపక్కకు బసమార్చేశాను. ప్రయాణానికి ముందు కొన్ని నెలలపాటు మా నాయన గారిదగ్గర ఉండాలని ఉద్దేశించాను. పెళ్ళికాకముందే నా భార్య వ్రాతప్రతులను అమర్చడంలోనూ, అచ్చు ప్రూఫ్లు దిద్దటంలోనూ నాకు సహాయపడుతూండేది. ఆఫ్రికా వెళ్ళే ముందు వ్రాసి అచ్చు వేయించవలసిన రచనలలో నాకెంతో తోడ్పడింది.

1912 వసంతకాలం ఉష్ణమండల వైద్యంగురించి చదువుతూ, ఆఫ్రికాలో మాకు కావలసిన వాటిని ఖరీదుచేస్తూ పారిస్‌లో గడిపాను. నేను వైద్య విద్యాభ్యాసం ప్రారంభించిన కొత్తలోనే నాకు కావలసిన పరిజ్ఞానం సంపాదించాను. ఇప్పుడు ఆచరణరూపంలో దానిని సాధించాలి. ఇదీ నాకొక విధమయిన అనుభవమే. ఇప్పటివరకు మేధకు సంబంధించిన పనిచేస్తూవచ్చాను. ఇక నేను కావలసిన వస్తువుల జాబితా తయారుచేయాలి. వాటిని ఖరీదుచేయాలి. లెక్కలు సరిచూడాలి. వీటన్నిటినీ పెట్టెలలో సర్దాలి. సుంకాధికారులకు చూపించడానికి సరయిన జాబితా తయారు చేయాలి. ఇంకా ఇటువంటి చిల్లరపనులెన్నో ఉన్నాయి. ఆసుపత్రి నడపడానికి

కావలసిన మందులు, పరికరాలు ఒకచోటికి చేర్చడానికీ, అక్కడ ఆ అడవుల్లో సంసారం చేయడానికి కావలసిన సామాను సంపాదించడానికీ మా భార్యాభర్త లిద్దరం ఎంతో కాలం వ్యయం చేయవలసివచ్చింది. ఎంతో కష్టపడవలసివచ్చింది. మొదట్లో ఇదంతా మహాభారంగా తోచింది. ఆత్మసమర్పణా భావంతో భౌతిక విషయాలతో అవస్థపడడం అర్థమయినదనే అభిప్రాయానికి క్రమేపీ రాగలిగాను. కావలసినవస్తువులజాబితా నిటుగా వ్రాస్తే నాకు కళాత్మకమయిన సంతృప్తి కలిగేదశకు నేను వచ్చాను. ఇప్పుడు మందుల కేటలాగులతో సహా అన్ని కేటలాగులు విస్పష్టంగా లేకపోయేసరికి చికాకు కలుగుతోంది. ఈ కేటలాగులు ముక్కూ మొహం తెలియని వారి చేత తయారు చేయించరా అనిపిస్తుంచింది.

నాకు కావలసిన ధనం సంపాదించడానికి నా పరిచయస్తులందరినీ కలుసుకున్నాను. నేను తలపెట్టినపని ఇంకా ఆలోచనలో ఉన్న దేగాని ఆచరణలో సత్ఫలితా లొసంగినది కాదు కాబట్టి వారి సహాయం పొందడం ఎంతకష్టమో నా కిపుడు తెలిసివచ్చింది. ఈ ఆఫ్రికా ప్రయాణపథకం నా బుర్రలో పుట్టిందే కాబట్టి సహాయం చేస్తామని చెప్పి మిత్రులు, పరిచయస్తులు నా కలవరపాటు తగ్గించారు. మామూలుగా నేను వారిని కలుసుకున్నప్పటి వైఖరికీ, ఇపుడు విరాళాలు యాచించడానికి వెళ్ళినప్పటి వైఖరికీ ఎంతో భేదం పొడగట్టింది. అయినప్పటికీ నేను పొందిన అవమానం, వారు చూపిన దయాదాక్షిణ్యాలలో వెయ్యోవంతుకూడా లేదనిపించింది.

ఎక్కడో క్రొంచి పలసలో నేను తలపెట్టిన పనికి స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయపు అధ్యాపకులు ఉదారంగా విరాళా లిస్తూ సన్మానంలో కలిపించి చేసింది. నేను పోగుచేసిన విరాళా లలో ఎక్కువ భాగం సెయింట్ నికొలాస్ చర్చికి చెందిన జనావళి ఇచ్చిందే. ఆల్సేషియాలోని క్రైస్తవ సంఘాలన్నీ కూడా ఎక్కువ మొత్తాన్నే ఇచ్చాయి. స్విట్జర్లాండులో నా సహా ధ్యాయులు, సహృదయులు. పారిస్ బాచ్ సొసైటీవారు " [illegible] నాకిక వచ్చిన డబ్బు విరాళంగా ఇచ్చారు. [illegible]లో కూడా ఒక ఉపన్యాసంద్వారా, బాచ్ జంత్రసమ్మేళన ప్రదర్శనం వల్లా కొంతడబ్బు లభించింది.

ఈ విధంగా ప్రస్తుతానికి ఆర్థిక ఇబ్బందులనుంచి గట్టె క్కాను. ప్రయాణానికీ, సంవత్సరంపాటు ఆసుపత్రి నడపడానికీ కావలసిన ధనం చేకూరింది. ఈ సొమ్ము అయిపోతే ఇంకా పంపుతామని నా మిత్రులలో భాగ్యవంతులు వాగ్దానం చేశారు.

ఆర్థిక తదితర వ్యవహారాలలో నాకు ఆనీ ఫిషర్ ఎక్కు వగా సహాయం చేసింది. ఈమె స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో శస్త్రచికిత్సాధ్యాపకుని భార్య. పాపం! చిన్నవయసులోనే ఆయన చనిపోయాడు. నేను ఆఫ్రికాలో ఉండగా యూరోపులోని పనులన్నీ ఈవిడ చూసిపెట్టింది. కొంతకాలం తరవాత ఈమె కుమారుడుకూడా నాలాగానే ఉష్ణమండలాలలో వైద్యవృత్తి ప్రారంభించాడు.

ఆసుపత్రి నెలకొల్పడానికి కావలసిన విరాళాలువసూలు చేయగలవనే ధైర్యం రాగానే నా స్వంతడబ్బు పెట్టుకుని

లాంబెరెనీలో ఉంటూ ఆ చుట్టుపక్కలవారికి ఉచితంగా వైద్యం చేస్తానని పారిస్ మతబోధక సమితికి తెలియపరిచాను.

ఈసమితి సభాపతి ప్రెసిడెంటు రెవరెండు జీన్ బియానోన్స్ ఈ అనాథాశ్రమాన్ని పట్టుకోవాలని అక్షరాయుతంగా సమితికి తెలియచేశారు. అందుకు సమితి సభ్యులందరూ మంచి చాకచక్యంతో సమర్థిస్తున్నారు. మాటల్లో కంటే చేతల్లో చేసి ఉంచాలని అడిగితే చాలామంది మిత్రులు ఒప్పుకొన్నారు. కాని సమితిలో సనాతనులు అభ్యంతరం తెలిపారు. నన్ను సమితి ముందుకు పిలిపించి నా విశ్వాసాల విషయమై ప్రశ్నించి తెలుసుకోవాలని తీర్మానించారు. నేనిందుకు అంగీకరించలేదు. ఏసుక్రీస్తు తన అనుచరులను ఏం పరీక్షించాడు? తన్ను అనుసరించాలనే సంకల్పం ఉంటే చాలుననలేదూ? దీనిని ఆధారం చేసుకునే నేను పరీక్షను తిరస్కరించాను. 'నన్ను వ్యతిరేకించనివారు నా పక్షాన ఉన్నట్లే లెక్క!' అన్న ఏసుప్రభువు సూక్తి ప్రకారం అష్టకష్టాలు పడుతున్న నీగ్రోలకు సహాయం చేస్తానని మహమ్మదీయుడు ముందుకు వచ్చినా అంగీకరించాలని సమితికి నా తిరస్కారంతో పాటు సందేశం కూడా పంపాను. ఇదివరలో ఒక మత బోధకుడు, అపొస్టలు జాన్ నాల్గవ నిబంధన రచించాడా లేదా అనే ప్రశ్నకు ఖచ్చితంగా రచించాడని జవాబివ్వనందుకు సమితి అతనిని త్రోసిపుచ్చింది.

అటువంటిగతేనాకు పట్టకుండా ఉండేందుకు సమితిముందు పరీక్షకు నిలబడడానికి ఒప్పుకోలేదు. దీనికిప్రత్యామ్నాయంగా

ఎక్కడో ఫ్రెంచి పలసలో నేను తలపెట్టిన పనికి స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయపు అధ్యాపకులు ఉదారంగా విరాళా లిచ్చి [illegible] సన్మానంతో కప్పించివేసింది. నేను పోగుచేసిన విరాళా లలో ఎక్కువభాగం సెయింట్ [illegible] చర్చి [illegible] జనావళి ఇచ్చింది. ఆల్సేషియాలోని క్రైస్తవ సంఘాలుకూడా ఎక్కువ మొత్తాన్నే ఇచ్చాయి. [illegible] నా సహాధ్యాయులు, విద్యార్థులు. పారిస్ బాచ్ [illegible] వచ్చిన రాబడి విరాళంగా ఇచ్చారు. [illegible] ఫ్రాన్స్‌లో కూడా ఒక ఉపన్యాసంద్వారా, బాచ్ జంత్ర సంగీత ప్రదర్శనం వల్లా కొంతడబ్బు లభించింది.

ఈ విధంగా ప్రస్తుతానికి ఆర్థిక ఇబ్బందులనుంచి గట్టె క్కాను. ప్రయాణానికీ, సంవత్సరంపాటు ఆసుపత్రి నిర్వహణకీ కావలసిన ధనం చేకూరింది. ఈ సొమ్ము అయిపోతే ఇంకా సంపాదిస్తామని నా మిత్రులలో భాగ్యవంతులు వాగ్దానం చేశారు.

ఆర్థిక తదితర వ్యవహారాలలో నాకు ఆనీ ఫిషర్ ఎక్కు వగా సహాయంచేసింది. ఈమె స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో శస్త్ర చికిత్సాధ్యాపకుని భార్య. పాపం! చిన్నవయసులోనే ఆయన చనిపోయారు. నేను ఆఫ్రికాలో ఉండగా ఐరోపాలోని పనులన్నీ ఈవిడ చూసిపెట్టింది. కొంతకాలం తరవాత ఈమె కుమారుడుకూడా నాలాగానే ఉష్ణమండలాలలో వైద్యవృత్తి ప్రారంభించాడు.

ఆసుపత్రి నెలకొల్పడానికి కావలసిన విరాళాలువసూలు చేయగలననే ధైర్యం రాగానే నా స్వంతడబ్బు పెట్టుకుని

లాంబెరెనీలో ఉంటూ ఆ చుట్టుపక్కలవారికి ఉచితంగా వైద్యం చేస్తానని పారిస్ మతబోధక సమితికి తెలియపరిచాను.

ఈసమితి సూచించిందేమంటే నేను వెంటనే జీన్ బియాన్‌క్వెన్ ఈ ఆసుపత్రిని పరిత్యజించాలని అధికారయుతంగా సమితికి తెలియచేసాను. అందుకు సమితి వ్యవహారాలు మంచి నా కర్తవ్యంలో ప్రవేశిస్తున్నారు. మాటల్లో అంటే చేతల్లో కూడా అంటుకొని ఉండేటట్టే చాలామంది మిత్రులు బలపరిచారు. కాని సమితిలో సనాతనులు అభ్యంతరం తెలిపారు. నన్ను సమితి ముందుకు పిలిపించి నా విశ్వాసాల విషయమై ప్రశ్నించి తెలుసుకోవాలని తీర్మానించారు. నే నిందుకు అంగీకరించలేదు. ఏసుక్రీస్తు తన అనుచరులను ఏం పరీక్షించాడు? తన్ను అనుసరించాలనే సంకల్పముంటే చాలు ననలేదూ? దీనిని ఆధారం చేసుకునే నేను పరీక్షను తిరస్కరించాను. 'నన్ను ప్రతిరోధించనివాడు నాపక్షాన ఉన్నట్లే లెక్క!' అన్న ఏసుప్రభువు సూక్తి ప్రకారం అష్టకష్టాలుపడుతున్న నీగ్రోలకు సహాయంచేస్తానని మహామ్మదీయుడుముందుకు వచ్చినా అంగీకరించాలని సమితికి నా తిరస్కారంతో పాటు సందేశంకూడాపంపాను. ఇదివరలో ఒక మత బోధకుడు, అపొస్తలు జాన్ నాల్గవ నిబంధన రచించాడా లేదా అనే ప్రశ్నకు ఖచ్చితంగా రచించాడని జవాబివ్వనందుకు సమితి అతనిని త్రోసిపుచ్చింది.

అటువంటిగతే నాకు పట్టకుండా ఉండేందుకు సమితిముందు పరీక్షకు నిలబడడానికి ఒప్పుకోలేదు. దీనికిప్రత్యామ్నాయంగా

సమితి సభ్యులను ఒక్కొక్కరినీ విడివిడిగా కలుసుకోవడానికి అంగీకరించాను. అప్పుడునాతో సంభాషణనుబట్టి నా మూలంగా స్త్రీల ఆత్మలకు ప్రమాదం ఉన్నదీ లేనిదీ, సమితిఖ్యాతికి భంగం కలిగేదీ లేనిదీ తెల్సుకోవచ్చు. నా ప్రతిపాదనను వారు అంగీకరించారు. రోజూ మధ్యాహ్నంపూట వెళ్ళి ఒక్కొక్కరిని విడివిడిగా కలుసుకున్నాను. సమితి సభ్యుల్లో కొద్దిమంది మాత్రమే నన్ను సరిగా ఆదరించలేదు. తక్కిన వారు నన్ను ఆఫ్రికా పంపడానికి రెండు కారణాలవల్ల వెనకాడుతున్నామన్నారు. ఒకటి: అక్కడిమతబోధకులను నా విద్యాసంపదతో ఖంగారుపెట్టాలనే ప్రయోగానికి పోనవుతానని. రెండు తిరిగి మతబోధ చురుకుగా సాగించాలని కాంక్షిస్తానేమోనని. కాని నేను ఇతర విషయాలలో జోక్యం పెట్టుకోకుండా వైద్యంమాత్రం చేస్తుంటానని అభయం ఇచ్చినమీదట వారికి భయమంతా తొలగిపోయింది. ఇంతేకాదు. సమితి సభ్యులలో చాలామందితో నాకు సత్సంబంధాలు ఏర్పడ్డాయి.

ఆఫ్రికాలోని మతబోధకులకు, వారు తమ మతంలో కలుపుకున్న స్త్రీలకు హానికరంగా ప్రవర్తించననే హామీ మీద నా ప్రతిపాదనను సమితి అంగీకరించింది. ఇందుకు వ్యతిరేకించిన ఒక సభ్యుడు మాత్రం తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చాడు.

నాకు జర్మన్ పట్టా ఉన్నా గబూన్‌లో వైద్యంచేయడానికి ప్రభుత్వవలసశాఖ అనుమతి సంపాదించవలసివచ్చింది.

నా పరిచయస్థులలో కొందరికి ప్రభుత్వంలో పలుకుబడి ఉంది. వారిద్వారా ఈ విఘ్నం కూడా దాటాను. ఇప్పటికి నామార్గం సుగమమయింది.

1913 ఫిబ్రవరిలో నా సామానులున్న 70 పెట్టెలు ముందుగా గూడ్సుబండిలో బోర్డో పంపాను. తీరా ప్రయాణం అయ్యేముందు రెండువేల ఫ్రాంకుల నోట్లు బదులు బంగారు నాణేలుకూడా తీసుకు వెడదామంటే నాభార్య ఒప్పుకోలేదు. యుద్ధమేగనక వస్తే నోట్లు చెల్లకుండాపోయే ప్రమాదముంది. కాని బంగారు నాణేల విలువకేమీ భంగంరాదు. పైగా బ్యాంకు నుంచి తీసుకోకుండా ఆటంకాలుపెడితే పెట్టవచ్చు, అని వాదించాను

పారిస్‌లోని రష్యన్ రాయబార కార్యాలయం తాలూకు కొందరు తరుచు నా పరిచయస్థుల ఇండ్లకువస్తూండే వారు. పోలండులో కీలక రైలుమార్గం వేయడం పూర్తికాగానే యుద్ధం వస్తుందని వారితో సంభాషణలనుబట్టి గ్రహించాను.

ఫ్రెంచి ప్రజానీకంగానీ, జర్మన్ ప్రజానీకంగానీ యుద్ధాన్ని వాంఛించడంలేదనీ ఈ ఉభయ దేశాల పార్లమెంటు సభ్యులుగూడా కలుసుకుని తమతమ దృక్పథాలను వెల్లడించు కోవాలనే ఆతురతతో ఉన్నారనీ నా విశ్వాసం. ఫ్రాన్సు, జర్మనీలమధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి కృషిచేసిన వారిలోనే నొకడను. అందుచేత శాంతిని కాపాడడానికి ఎంత జరుగుతోందో నాకు తెలుసు. ఆ కృషి జయప్రదమవుతుందనే నా ఆశ. కాని ఐరోపాఖండవు భవిష్యత్తు రష్యాచేతుల్లో ఉందనే విషయం నేను విస్మరించడంలేదు.

జర్మనీలోనూ, ఫ్రాన్సులోనూ బంగారపు నాణేలను లాగివేసి నోట్లను చెలామణిలోకి తీసుకువస్తున్నారు. ఇదేం తుఘ్లక్ పాలనం కాదు. 1911 నుంచీ ఈ రెండు దేశాల ప్రభుత్వోద్యోగులకు జీతాలు బంగారు నాణేలలో ముడుతున్నాయి. అప్పటిదాకా బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులకు బంగారు నాణేలలో కావాలంటే బంగారు నాణేలలో, నోట్లలో కావాలంటే నోట్లలో జీతాలు ఇస్తూండేవారు.

7

ఆఫ్రికాలో తొలి కార్యకలాపం (1913 - 1917)

1913 శుభ శుక్రవారం (Good Friday సాయంత్రం నేనూ, నా భార్య గున్స్‌బాచ్ నుంచి బయలుదేరి మార్చి 26 సాయంకాలం బోర్డో వద్ద ఓడనెక్కాము.

లాంబరేనీలో మతప్రచారకబృందం మాకు ఘనమయిన స్వాగతమిచ్చింది. ఆ రోజుల్లో ఒగోవేనదిలో ఓకుం కర్రవ్యాపారం చురుకుగా సాగుతోంది. లాంబరేనలో కంటె అక్కడ కార్మికులకు కూలీ ఎక్కువగా లభిస్తోంది. అందువల్ల జబ్బుపడివున్న నీగ్రోలందరు అక్కడికి వెళుతున్నారు. ఆకారణాన ఆసుపత్రి భవనం కట్టడం సాధ్యంకాలేదు. ఇంకేంచేయాలి? నా నివాసం పక్కనేవున్న కోళ్ళగూడెను రోగులను పరీక్షించే గదిగా ఉపయోగించసాగాను. కాని ఆకురాలుకాలం చివరలో నది వెనుకను ఇనుపరేకులతో కట్టిన ఇంటికి మారాను. దీని పొడవు 26 అడుగులు, వెడల్పు 13 అడుగులు. తాటాకుల కప్పు. ఇందులో రోగులను పరీక్షించేందుకు ఒక గది, శస్త్ర చికిత్సకు ఒక గది, మందులు ఇవ్వడానికి ఒక గదివున్నాయి ఈ భవనంచుట్టూ రోగులు నివసించడానికి క్రమక్రమంగా గుడిసెలు వెలిసాయి. తెల్లరోగులు మతప్రచారసమితి భవనంలోనో, డాక్టరుగారి ఇంట్లోనో ఉంటున్నారు.

మందులు, పరికరాలు పైకితీయకముందే రోగులునన్ను చుట్టుముట్టసాగారు. ఆసుపత్రి లాంబెరెనీ దగ్గిరపెట్టాలనే నిర్ణయానికి ఆదేశపటాన్ని బట్టి, మోరెల్ అనే మతప్రచారకుడు చెప్పినదానినిబట్టివచ్చాం. ఈ నిర్ణయానికి రావడం అన్నివిధాలా మంచిదే అయింది. నది ఎగువన దిగువన 200 మైళ్ల దూరంనుంచయినా రోగులను తొట్టిపడవలలో తీసుకువచ్చే అవకాశంఉంది. చలిజ్వరం, కుష్టు, మగత, గ్రహణి, చర్మవ్యాధులు, వ్రణాలు ఈ ప్రాంతంలో ఎక్కువ. అంతేకాదు. నుమోనియా, గుండెజబ్బులలో బాధపడే రోగులసంఖ్యచూస్తే నాకే ఆశ్చర్యం వేసింది. మూత్రవ్యాధులుకూడా ఎక్కువే. వరిబీజం, బోదకాలు వ్యాధులకు శస్త్రచికిత్స చేయవలసి వచ్చింది. తెల్లవారిలో, ఈ ఆఫ్రికా నీగ్రోలలో వరిబీజవ్యాధి సర్వసామాన్యం. ఈ చుట్టుప్రక్కల వైద్యుడంటూ లేకపోతే ప్రతి సంవత్సరం ఈవ్యాధితో ఎంతమంది మరణిస్తారో చెప్పలేం! తగు సమయంలో శస్త్ర చికిత్సచేసి వరి ప్రాణం రక్షించవచ్చు. మొట్టమొదటగా ఇటువంటి రోగికే శస్త్రచికిత్సచేశాను.

నేననుకున్నంతకంటె ఎక్కువ వైద్యసహాయమే ఇక్కడి వారికి కావలసిఉందని కొద్దివారాలలోనే నిర్ధారణయింది. ఎంతమంది అభ్యంతరం చెప్పినా లెక్కచేయకుండా ఇక్కడికి వచ్చి వైద్యం చేయడం నాకెంతో సంతోషంగాఉంది.

లాంబెరెనీలో మతప్రచారక సంఘాన్ని నెలకొల్పిన డాక్టరు నాసోకు తిరిగి ఇక్కడనేను వైద్యం చేస్తున్నానని తెలియజేసేసరికి ఆయన అపరిమితంగా సంతోషించారు.

నా భాష రోగులకు తెలియదు. రోగులభాష నాకు తెలియదు. దుబాసీలు, తయినాతీలు దొరకక మొదట్లో నా పని కొంత [illegible]డింది. రోగులతో వ్యవహరించడంలో మొట్టమొదటిగా [illegible] అక్కరకు వచ్చింది నా [illegible]. వేమ [illegible]. నే నెక్కడ జీవం ఇవ్వలేకపోయినా ఇతను నా దగ్గర ఉంటున్నాడు. నాకు చాలా సూచనలు ఇచ్చాడు. కాని [illegible] ముఖ్యమయినది నేను ఆచరణలో పెట్టలేకపోయాను. [illegible] కుదరదని తెలిసిన కేసు [illegible] పట్టనే వద్దన్నాడు. [illegible] రోగులకు చికిత్సచేస్తే అప్రతిష్ఠపాలయి పోతామని [illegible] అక్కడున్న [illegible] వైద్యు[illegible] ముట్టుకునేవాడు కాదని చెప్పాడు.

కాని [illegible] తరవాత ఒక కారణంవల్ల నేను ఈ వాదన [illegible] వచ్చింది. రోగం కుదిరే [illegible] కపోతే బతికున్న[illegible], అతని బంధువులని [illegible]ంచడం మంచిది కాదు. [illegible] చనిపోయే ప్రమాదం ఉంటే ముందుగా హెచ్చరించవలసిందే. లేదా చనిపోయాక వైద్యుడు [illegible] కనిపెట్టలేకపోయాడనే నిర్ణయానికి వస్తారు. [illegible] ఏమాత్రం దాపరికం లేకుండా నిజం చెప్పడం మంచిది. నిజం తెలుసుకోవాలనే వాళ్ళు కోరతారు. చావు [illegible]ంటినే దృక్పథంతో చూస్తారు. చావంటే వాళ్ళకి భయం ఉండదు. [illegible] తంగా చావును [illegible]కోగలరు. అదృష్టవశాత్తు బతికితే వైద్యుని [illegible] ప్రతిష్ఠలు పెరిగిపోయి ఎటువంటి ప్రాణాంతకమయిన [illegible]యినా కుదర్చగల దిట్ట[illegible]ంపబడతాడు!

నా భార్య రోగులకు ఉపచారం చేయడంలో శిక్షణ పొందింది కాబట్టేమో నా ఆసుపత్రిలో ఎంతో సహాయపడింది. గడ్డ రోగులకే స్వయంగా పరిచర్య చేసేది. పట్టీలు, ప్లాస్టర్ల విషయం జాగ్రత్త తీసుకొనేది. మందులు ఇచ్చేది. పరికరాలను పరిశుభ్రస్థితిలో ఉంచేది. శస్త్రచికిత్సకు కావలసిన ఏర్పాట్లు చేసేది. మత్తుమందు ఇచ్చేది. ఆ సెప్టిక్ శస్త్రచికిత్సల్లో నాకు సాయపడేది. గంపెడు ఇంటిపనులు చూసుకుంటూ ఆసుపత్రి పని కొంతకాలం నిర్వహించడం నిజంగా చెప్పుకోదగ్గ విషయమే.

శస్త్రచికిత్స చేయించుకోవడానికి ఇక్కడి రోగులను ఒప్పించడం ఏమంత కష్టం కాదు. కొద్ది సంవత్సరాల క్రితం [illegible] అనే ప్రఖ్యాత వైద్యుడు ఇక్కడ కొన్ని వందలమందికి శస్త్రచికిత్స చేశాడు. వాళ్ళందరికీ రోగాలు నయమయ్యాయి. అందువల్ల నాచేత శస్త్రచికిత్స చేయించుకొనడానికి అనేకమంది ముందుకొచ్చారు. అదృష్టవశాత్తు నేను శస్త్రచికిత్స చేసిన కేసు ఒక్కటీ చెడలేదు.

కొద్దినెలల తర్వాత సుమారు 40 మంది రోగులకు ఆస్పత్రిలో వసతి సదుపాయాలు కల్పించవలసి వచ్చింది. రోగులకే కాకుండా దూరప్రదేశాల నుంచి పడవలలో తీసుకు వచ్చినవారికి కూడా బస ఏర్పాట్లు చేయక తప్పలేదు.

పని ఎక్కువగానే ఉంది. కాని పనివల్ల ప్రాప్తించే బాధ్యతలు, వ్యాకులపాటుకంటె నిజానికి పనిచేయడమే తేలిక అనిపించింది. దురదృష్టవశాత్తు వైద్యులకు ఉండవలసిన నిబ్బరం లోపించిన జాతివాడిని నేను. ఇటువంటివారు గడ్డ కేసు

ల్లోనూ, శస్త్రచికిత్సలోనూ అనవసరంగా ఆదుర్దా పడుతూం టారు. రోగులు ఎంత బాధ పడుతున్నా గాబరా పడకుండా గుండె నిబ్బరం అలవర్చుకోవాలని ప్రయత్నించాను గాని లాభం లేకపోయింది.

వైద్యసహాయం పొందినందుకు కృతజ్ఞత పేరునుంచి క్రియారూపంలో సాధించాను. ఇక్కడ ఇంత వైద్యసహాయం పొందుతున్నారంటే ఐరోపాలో ఎంతోమంది త్యాగం మూలాన సాధ్యపడ్డదనీ, అందువల్ల ఆ సేవ శక్తి సక్రమంగా నడవడానికి కావలసిన సహాయం చేయడం వారి నైతిక ధర్మ మనీ పదేపదే జ్ఞాపకం చేస్తూవచ్చాను. ఉపదేశంగా చెప్పి మందుకు ప్రత్యుపకారంగాను డబ్బు, వస్తువులు, గొర్రెలు, గుడ్లు ఇవ్వడం ఆచారంగా తీసుకొచ్చాను. కాని ఇలా వారు ఇచ్చింది వారు పుచ్చుకునే మందుల ఖరీదులో ఎన్నో వంతు! అయితేనేం ఆసుపత్రి నడవడానికి తోడ్పడుతుంది. తిండికి ఇబ్బంది పడే రోగులకు అరటిపళ్ళు ఇచ్చేవాడిని. అరటి పళ్లు దొరక్కపోతే సరసమయిన డబ్బు పెట్టి బిస్కెట్లు కొని ఇచ్చేవాడిని. ఉచితంగా చికిత్స పొందినప్పటికీ వారి శక్త్యానుసారం ఇంత ఇచ్చి చికిత్స పొందితే ఇక్కడివారికి ఆసుపత్రి అంటే గౌరవం పెరుగుతుందనుకొనేవాడా భావించాను. తరవాత ఈ అభిప్రాయం సరియైనదేనని అనుభవంలో తెలిసింది. అయితే బీదవాళ్ల దగ్గర, ముసలివాళ్ల దగ్గర ఏమీ పుచ్చుకునేవాడిని కాను. నల్లవాళ్ళలో ముసలితనం బీదతనాన్ని తెలియజేస్తుంది.

ఈ నల్లవాళ్ళల్లో మరీ అడవిగోల మనుష్యులలో బహూకరణ దృక్పథమే వేరు. రోగం కుదుర్చుకుని ఆసుపత్రి

నుంచి వెళ్ళిపోయేటప్పుడు నన్నె ఎదురు అడిగేవారు! మాకు అటువంటి స్నేహం ఏర్పడింది.

ఈ దేశీయులు ఆచారాలకు దాసులూ లేక స్వంత ఆలోచనలంటూ వీరికి ఉన్నాయా అనే ప్రశ్న నాకు నేనే వేసుకునేవాడిని. మాటల సందర్భంలో జీవిత అంతరార్థవిషయంలోను పాపపుణ్యాల విషయంలోను వీరు వెలిబుచ్చిన ఆసక్తికి నేను ఆశ్చర్యపోయాను.

వారికి సత్య ప్రచారక సమితి వారు ఎక్కువ విలువ ఇచ్చే సిద్ధాంతభాగం ఇక్కడి మతప్రచారకుల ధర్మోపన్యాసాలలో ఎక్కడా కనిపించదు. ఏనాటికీ అర్థం కానంతగా క్రీస్తు ద్వారా ఆత్మికబంధనాల్ని తెంచుకోగలవని బోధించే పవిత్ర ధర్మగ్రంథం 'సెయింట్ పాల్ సూక్తులు' బోధించినంత ఎక్కువ గ్రహించలేడు. క్రైస్తవ మతాన్ని సైనికమతంగా ముద్రవేసుకు తీసుకువెళ్లక తప్పించదు. ఈ మతప్రచారకులు సంవత్సరానికి రెండుపర్యాయాలు ఈ ప్రాంతంలో ఎక్కడో ఆక్కడ కలుసుకుంటూంటారు. అలా కలుసుకున్నప్పుడు వారివారి జిల్లాలలో క్రైస్తవమతాన్ని సిద్ధాంతరూపంలోగాక ఆచరణరూపంలో పెట్టించడం ఎట్లా అని చర్చించేవారు. మూఢ నమ్మకాల విషయంలో కొంతమంది అతిపట్టుదల చూపేవారు. అయినా అందరూ కలసికట్టుగా పనిచేసేవారు. నేను నూతన విజ్ఞాన విషయాలలో నా అభిప్రాయాలను వారిమీద రుద్దాలని కించిత్తు కూడా ప్రయత్నించక పోవడంవల్ల నామీద వారికిగల అనుమానం తొలగిపోయింది. ఏసుక్రీస్తుకు విధేయత చూపడంలో, క్రైస్తవ మతప్రచారం నిరాడంబరంగా చేయడంలో

అందరమూ ఒకటేననే భావంకలిగి ఉభయపక్షాలవారం ఎంతో సంతోషించాం. నే నిక్కడకు వచ్చినతరవాత ఆరేడు నెలలు కాకముందే మతబోధనలో నన్ను పాల్గొనవలసిందని కోరారు. దీనితో నేను పారిస్‌లో చేసిన వాగ్దానానికి కట్టుపడి ఉండవలసిన అవసరం లేకపోయింది.

క్రైస్తవ మతదీక్ష ఇచ్చేముందు జరిపే పరీక్షల్లో నన్ను పరీక్షకుడిగా పాల్గొనమని కోరారు. పంచ [illegible] సేవికలకిగాను ముందుగా ఒకరిద్దరు ముసలమ్మలను నా దగ్గరికి పంపుతూ చెప్పారు. అలావచ్చిన వారిలో ఒక ఇటాలియన్ జీసస్ ప్రభువు భార్య [illegible] ఎవరు అని ప్రశ్నించాను. దానికామె "నాలాంటి పిచ్చిప్రశ్న! అంతటి గొప్పవాడైన భగవంతుడైన జీసస్ [illegible] పెళ్ళాన్నెందుకు కట్టుకుంటాడు?" అంది. నేను తెలుసుకోవాలనుకున్న ప్రశ్నకన్నా ఉపయోగపడే జవాబిచ్చింది. మత సిద్ధాంత శాస్త్రవేత్తలు మంచి యోగ్యతా పత్రాలు ఇచ్చారు. కానీ ఆమె ఇల్లాలో మతప్రచారం చేసే ఆయన చాలా కఠినంగా పరీక్షించి ప్రశ్నోత్తర పాఠ్య (Catechesim) తరగతులకు పోగా కొద్దిగా కాలం [illegible] జులు త్రైనా పల్లించుకోమన్నారు. ఆమె ఇచ్చిన జవాబులు ఎంతో గొప్పవన్నా అతనికి మాత్రం నచ్చలేదు. అందుచేత ఆమె ఆ నాలుగు నెలల తరువాత తిరిగి పరీక్షకు రావలసివచ్చింది.

మతబోధ నాకు మహదానందం చేకూర్చింది. జీసస్ సూక్తులను, పాల్ ప్రవచనాలను క్రొత్తవారికి బోధించటం ఎంతో గొప్ప విషయం! ఇక్కడి మిషన్ పాఠశాలల్లోని పంతుళ్ళు

మాకు ఏబాసీలుగా పనిచేస్తూ వాక్యం వాక్యం వాళ్ళభాష లోకి తర్జుమాచేసి చెప్పేవారు.

మొదటి సంవత్సరం నాయున్న వ్యవధిలో బాచ్ ఆర్గన్ సంకేతంమీాద గ్రంథంలో ఆఖరి మూడు సంపుటాలు అమెరి కాలో ప్రచురించే నిమిత్తం తయారు చేశాను.

[illegible] బాచ్ [illegible] ప్రదర్శనాలకు సంవత్సరాలకొలది అర్గన్ వాయించానేమో నా సేవను గురించి [illegible] కోసమంచి [illegible] మొదటిగా దానిమీాద [illegible] [illegible] అఫ్రికాలో [illegible] [illegible] [illegible] ఒక నాటి [illegible] బాచ్ సంగీతం [illegible] [illegible] అర్గన్ [illegible] నా [illegible] [illegible] బాచ్, [illegible], మెండల్ [illegible], [illegible] [illegible] తీసుకుని [illegible] [illegible] [illegible] చేయడానికి ఒక సమయం [illegible] [illegible] [illegible] ప్రశాంతంగా [illegible] ఆనగింజయినాసరే [illegible] మీాద అభ్యాసం [illegible] నా కెంతో ఆనందాన్ని ఒకసూర్చింది.

నేనూ నాభార్యా ఆఫ్రికాలో ఇప్పటికి [illegible] దేనం గులుగడిపాం. మూడవ వేసంగి ప్రారంభంలో ఇంటికి తిరిగి

వెళుదామని తలపోస్తుండగా యూరపులో యుద్ధం ప్రారంభమయిందనే వార్తవచ్చింది. ఆ రోజు సాయంత్రమే మమ్మల్ని మేము యుద్ధ ఖైదీలుగా భావించుకోవాలని తెలియజేసారు. అయితే ప్రస్తుతానికి మేము మా ఇంట్లోనే ఉండవచ్చు. కాని తెల్లవాళ్ళతో కాని నల్లవాళ్ళతో కాని ఎట్టి సంబంధం పెట్టుకోకూడదు. [illegible] అయిన నల్లవాళ్ళ నిబంధనల్నే [illegible] అనుసరించాలి. మాలాగే ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఒక మత ప్రచారకుణ్ణి, అతని భార్యను [illegible] ప్రచారకస్థానంలో నిర్బంధించారు.

[illegible] కాని [illegible] యుద్ధం అంటే [illegible]

[illegible] వార [illegible] యుద్ధంలో [illegible] చచ్చిపోయినవారి [illegible] ఈ నల్లజాతి [illegible] చనిపోయినవారి [illegible] చెల్లించాలి. [illegible] కేవలం [illegible] అభిప్రాయం [illegible] అతను [illegible]కరించాడు !

తెల్లజాతి [illegible] తెల్లవాళ్ళను యుద్ధఖైదీలుగా పట్టుకుని నల్లజాతివాళ్ళ అధికారం కింద ఉంచడం నల్లజాతివాళ్ళకి అర్థం

కాలేదు. నామీద పెత్తనం చెలాయిస్తున్నారనుకుని నాకు కాపలాగా ఉన్న నల్లవాళ్లని ఆ చుట్టుపక్కల వాళ్లంతా తెగతిట్టిపోశారు.

ఆసుపత్రిలో నేను పనిచేయరాదని నిషేధించారు. అందుకని సెయింట్‌పాల్‌ను గురించి నే వ్రాద్దామని తలపెట్టిన గ్రంథం పూర్తిచేద్దామనుకున్నాను. కాని ఇంకో సమస్య నామీద విరుచుకుపడింది. అనేక సంవత్సరాలుగా [illegible] విషయం ఆలోచిస్తూనే ఉన్నాను. ఇప్పుడు యుద్ధం మూలంగా అది వాస్తవిక సమస్యగా తయారయింది. [illegible] మన నాగరికతకు సంబంధించిన సమస్య [illegible] నేను వైద్యం ప్రారంభించడానికి ముందు [illegible] బల్ల ముందు కూర్చున్నట్లే ఇప్పుడు [illegible] ఆశ్చర్యపోతూ 'నాగరికతా తత్త్వం' గురించి ఆలోచించ సాగాను.

1899 వేసంగిలో బెర్లిన్‌లో కర్టియస్ ఇంట్లో ఉండగా ఈ విషయం చేపట్టాలని ప్రథమపర్యాయంగా నాకు ఉత్సాహం కలిగింది. హెర్మన్ గ్రిమ్ మరికొందరు పరిషత్తుకు హాజరయి వచ్చి మాట్లాడుకుంటున్నారు. వారిలో ఒకరు, పేరు జ్ఞాపకం లేదు, హఠాత్తుగా "మన మెముంగోయ్ [illegible] పండితపుత్రులం" అన్న మాటలు నా చెవులపడ్డాయి నిజం! నా మనసులోని అభిప్రాయమే అతను వెల్లడించాడు.

నేను విశ్వవిద్యాలయంలో చేరినప్పటినుంచీ మానవ జాతి పురోగమిస్తుందనే అభిప్రాయంలో నాకు నమ్మకం లేదు.

మానవజాతి అనర్థాలు ఎవరికీ తెలియకుండా [illegible]ంచిపోతున్నాయనే నా ఉద్దేశం. బహిరంగంగా వ్యాపిస్తున్న అమానుష భావాలను [illegible]కుండా మానవజాతి ఆమోదించడం నేను ఎన్నోసార్లు గమనించాను. అంతేకాదు ప్రభుత్వాలు, జాతి [illegible] కృత్యాలను ఆమోదం తెల్పింది. న్యాయము, ఉచితము అనుకునేటట్లుగా కూడా మానవజాతికి పెద్ద[illegible] ఈ తరంవారు కూడా ప్రత్యేకంగా స్వాతంత్ర్య[illegible] చెప్పుకుంటారు. కాని వీరి బుద్ధి మనస్సు [illegible] అందుకని [illegible] నానాటికీ కొనసాగిస్తున్నారు. మానవ భవిష్యత్తు విషయమయి వారి ఆశలు [illegible] కంటున్నవి. స్వాతంత్ర్య[illegible] చేపట్టడం నేను [illegible] అనుకుంటున్నట్లు నాకు అనిపించింది. '[illegible]యాలు' కావాలనే [illegible]వానికి అర్థం [illegible] ఆమోదించడంగా, ఇంత వరకు [illegible] ప్రకటించిన సత్తులన్నీ, [illegible]గా పరిణమించింది. విద్యార్థులను [illegible]ంచిపోయిన మూఢవిశ్వాసాలు తిరిగి తలెత్తూండడం పతనానికి చిహ్నంగా నాకు తోచింది.

ఈ శతాబ్ది ఆరంభంలో మానవులు అన్ని కార్యరంగాలలో [illegible] స్వాతంత్ర్యానికి నిలువలను నిర్ణయించుకోవడం కోసం [illegible]. కాని వీరిలోని ఆశాభావం నా [illegible]. మనం విజ్ఞానంలోను, కొత్తవిషయాలను కనిపెట్టడంలో నేగాక మేధా, నైతిక రంగాలలో కూడా

ముందున్నామనే భావించుకున్నట్లు నాకు కనిపించింది. అంతే కాదు, ఇంతకు పూర్వం ఎన్నడూ చేరుకోని ఉన్నతస్థాయికి చేరుకున్నామనీ, ఇక పతనమంటూ లేదనీ భావిస్తున్నట్లుకూడా తోచింది. కాని నా అభిప్రాయంలో మనం మేధా, ఆధ్యాత్మిక జీవితరంగాలలో మన పూర్వీకుల స్థాయిని అందుకోలేదు సరికదా వారు సాధించిన వాటిమీద మనం బతుకుతున్నాం ...పైగా వారసత్వరూపేణా సంక్రమించినదికూడా మన చేతులలో కరిగిపోతోంది.

ఇక ఇప్పుడు -నేను మన తరంవారిమీద నిష్కపటంగా తెలిసీ తెలియకచేసిన విమర్శనే ఇప్పుడు స్వీకరించాను. కర్టిస్ ఇంట్లో ఆనాటి సంభాషణ విస్తరించి 'మన వారసత్వం' అనే గ్రంథం రచించాలని మనసులో తలపోశాను. అందులో పొందుపరచబోయే భావాలను నా స్నేహితులకు వివరించాను కాని వారు వాటిని సత్యదూరమైనవనీ, [illegible] నవనీ తోసివేశారు. అప్పటినుంచి నా భావాలను ఎవరికీ వెల్లడించకుండా మనసులోనే దాచుకుని ఇటీవలనే సన్నిహితులతో మాత్రం మన నాగరికతనుగురించి మన ఆధ్యాత్మిక విలువలనుగురించీ నా అనుమానాలను వ్యక్తీకరించసాగాను.

ఇక ఇప్పుడు నాగరికత పతనమౌతున్నదనే సిద్ధాంతం జోరుగా సాగుతోంది.

"మన వారసత్వం" అనే పేరులో ప్రత్యేకంగా అర్థమేమీ కనిపించడంలేదు. నాగరికతను విమర్శించడానికే ఆ గ్రంథం ఉద్దేశించబడింది. దాని పతనాన్ని బట్టబయలుచేసి

అందులోని ప్రమాదాలను నలుగురి దృష్టికీ తీసుకురావాలనే నా ఉద్దేశం. మహాప్రమాదం తటస్థించనే తటస్థించింది. ఇక దానికి కారణాలను గురించి సమాలోచించి లాభమేమిటి?

అందువల్ల ఈ గ్రంథం వ్రాయవలసిన అగత్యం దాటి పోయింది. అయినా నా కోసం దీనిని రచిద్దామనుకున్నాను. కాని యుద్ధఖైదీ దగ్గిర గ్రంథం ఉంచనిస్తారా? నేను తిరిగి యూరప్ చేరుకుంటానా ?

ఈ విధమయిన వైఖరితోనే నా గ్రంథం రచించడానికి ఉపక్రమించాను. తిరిగీ రోగులకు చికిత్స చేసే అవకాశం ఇచ్చినప్పుడు కూడా ఈ రచన వదిలిపెట్టలేదు. నవంబరు ఆఖరున వైటన్ కృషిఫలితంగా మాకు గృహనిర్బంధం తొలగింది. అంతేకాక మనం కూడా రోగులకు చికిత్స చేయకూడదనే ఆజ్ఞలు ఆచరణసాధ్యం కాలేదు. ఏ కారణంచేతనైనా ఉన్న ఒక్క వైద్యుని సహాయం లభ్యంకాకుండాపోయినప్పుడు పల్లెవాళ్ళు తెల్లవాళ్ళు ఉభయులు నన్ను ఆశ్రయించ ప్రయత్నించారు. దాని మీద జిల్లా సైనికాధికారి నా సహాయం పొందవలసిన వారిని నన్ను కలుసుకోనీయమని సూచిస్తూ మాకు కాపలా ఉన్న నల్లవాళ్ళకి చీటీలు పంపక తప్పలేదు.

తిరిగి వైద్యం చేయడం ప్రారంభించినా నాగరికత మీద గ్రంథం రచిస్తూనే ఉన్నాను. అనేక రాత్రులు [illegible] లోని కంటకాలలో ఉన్న సైనికులను తలచుకొని ఆ వేదనతో ఆలోచిస్తూ రచన సాగించాను.

1915 వసంతకాలం ప్రారంభంలో నేను మైకంనుంచి మేల్కొన్నాను. నాగరికతను పునర్నిర్మించటంతో సరిపెట్టుకుందాం?

అనుషంగికంగా మనకు వచ్చిన గొప్పతనాన్ని విశ్లేషించినంత మాత్రాన లాభమేమిటి? ఇంతకన్న నిర్మాణాత్మకమయిన దానికి ఎందుకు పూనుకోకూడదు?

నాగరికత చెందాలనే సంకల్పాన్ని, దానిని సాధించే శక్తిని సమకూర్చే విజ్ఞానం కోసరం, దృష్టి విశ్వాసాల కోసరం అన్వేషిస్తున్నాను. ఈ ఫలితంగా 'మానవనాగరకత్వం' అనే గ్రంథం నాగరికతా పురోగమనమును గురించిన రచనగా తయారయింది.

నేను రచన సాగిస్తున్నప్పటి నాగరికతకు ప్రపంచ దృక్పథానికి ఉన్న సంబంధం నాకు స్పష్టమయింది. ప్రపంచ దృక్పథానికి ఉన్న మహత్తు సంక్రమించడం వల్లనే నాగరికతకు మహత్తు సంక్రమించిందని గుర్తించాను.

పాశ్చాత్య నాగరికతా ఆదర్శాలు నేడు బలహీనమయి పోయాయి. ఈ ఆదర్శాలు నిలకొన్న ఆదర్శప్రపంచ దృక్పథం క్షీణించిపోయింది. నేటి ప్రపంచపు ఆధ్యాత్మిక దుర్భిక్షంగా ఉన్న లోపములవల్లనే జాతులలోను, మొత్తం మానవ జాతిలోనూ జరిగే సంఘటనలు జరుగుతున్నాయి.

ఇంతకీ నాగరికత అంటే ఏమిటి?

వ్యక్తి, సంఘం ఈ రెండూ నైతికంగా పరాకాష్ఠకు చేరుకోవడమే నాగరికతకు ప్రధాన లక్షణంగా మనం తీసుకోవచ్చు. అయితే మనం ఆధ్యాత్మికంగా ముందుకు వేసే ప్రతి అడుగూ నాగరికతకు ప్రాధాన్యమయినదే. అభ్యుదయం పొందాలనే సార్వజనిక సంకల్పమే నాగరికత చెందాలనే సంకల్పం. అయితే ఈ సార్వజనిక సంకల్పం నైతిక విలువను గ్రహించినదయి ఉండాలి. మన విజ్ఞానానికి, మనం సాధించిన వాటికి ఎంత

ప్రాధాన్యం ఇచ్చినా నైతిక ఫలితాలకోసం కృషిచేసే మానవ జాతే భౌతిక అభ్యుదయంవల్ల లభించే లాభాలనుపొంది దాని వెంట వచ్చే ప్రమాదాలను అధిగమించ గలదని స్పష్టమయింది. సహజంగా, దానంతటదే ఉత్పన్నమయే అభ్యుదయ శక్తిలో విశ్వాసం పెట్టుకున్న ఈ తరం వారు నైతికభావాల అగత్యం లేకుండానే విజ్ఞానంద్వారా సాధించిన విజయాలద్వారా లక్ష్యం చేరుకోగలమని భావిస్తున్నారు. కాని నేటి పరిస్థితి వారు తప్పుదారిని పట్టారని ఋజువుచేస్తోంది.

నేటి గందరగోళంనుంచి బయట పడటానికి ఒకేఒక మార్గం ఉంది. భౌతిక నాగరికతావిస్తారం ఆధ్యాత్మికంకిందకు తెచ్చి నూతన ప్రపంచ దృక్పథాన్ననుసరించడంకంటె గత్యంతరం కనిపించడంలేదు.

అభ్యుదయం పొందాలనే సంకల్పం. నైతిక స్ఫూర్తి. ఏ మేరకు ప్రాధాన్యతనిచ్చి వాటిలో ఉంటాయో ఆ ప్రపంచ దృక్పథ స్వభావం ఏమిటి? ప్రపంచ అస్తిత్వాన్ని, జీవిత అస్తిత్వాన్ని నైతికదృష్టితో గుర్తించడమే ఆ ప్రపంచ దృక్పథ స్వభావం.

అయితే ప్రపంచ అస్తిత్వం అంటే ఏమిటి? జీవిత అస్తిత్వం అంటే ఏమిటి?

యూరోపియనులు అభ్యుదయంపొందాలనేసంకల్పం సహజమయిందిగా భావిస్తారు. అది ప్రపంచ దృక్పథంలో వేరూనుకున్నదనీ ఆత్మక్రియనుండి ఉద్భవిస్తుందనీ గుర్తించాలనే జ్ఞానమే ఉండదు. కాని సరిగా పరిశీలిస్తే అది సరిగాదని తేలుతుంది. భారతీయుల దృష్టిలో విజ్ఞానాన్ని శక్తినీ ఆధారం

చేసుకుని విజయాలు సాధించడం, మానవుని బాహ్యజీవితాన్నీ సంఘాన్నీ బాగుపర్చుకోవడం కూడ తెలివితక్కువతనం. మానవుడు అంతర్దృష్టిని సహించి ఆంతర జీవితాన్ని అభివృద్ధి పర్చుకోవడమే సరియయిన జీవితమార్గమని వారి ఉపదేశం. సంఘం, మానవజాతి విషయం పట్టించుకోకూడదు. ఆంతర జీవితాభివృద్ధి అంటే 'ఇక జీవించరాదనే' భావానికి లొంగిపోవడమేనని వారి వ్యాఖ్యానం. కార్యరంగంనుంచి తప్పుకుని, జీవితావసరాలను నిరాకరించి జీవిత బంధనాలను వదుల్చుకొనుటకై వేచియుండు స్థితికి భౌతిక జీవితాన్ని తీసుకువస్తారు.

ప్రపంచాన్ని, జీవితాన్ని నిరాకరించే ఈ భావం ప్రకృతి విరుద్ధమయింది. ఇదెలా ఆవిర్భవించిందో పరిశోధించడం ఆసక్తి గొలుపుతుంది. ఆదిలో దీనికీ ప్రపంచ దృక్పథానికీ ఎట్టి సంబంధమూ లేదు.

ఇది పూర్వకాలపు బ్రాహ్మణమతస్థుల దృక్పథం. ప్రపంచానికీ జీవితానికీ అంటిపెట్టుకోకుండా ఉంటే, అతీత సంపద శక్తులు లభిస్తాయనీ, దేవునిమీదకూడా అధికారం సంపాదించవచ్చనీ వారి విశ్వాసం. ఈ విశ్వాసాన్ననుసరించి గృహస్థాశ్రమం కొన్నాళ్ళు గడిపి తరవాత సర్వసంగపరిత్యాగం చేయడం వారిలో సంప్రదాయమయింది.

బ్రాహ్మణుల హక్కు[illegible]క్తంగా ఉన్న ప్రపంచ జీవిత నిరాకరణభావం క్రమేణా ప్రపంచ దృక్పథంగా మారి మానవులందరికీ ఇది వర్తిస్తుందని నమ్మవలసి వచ్చింది.

అభ్యుదయం పొందాలనే సంకల్పం ఉన్నది. దీనిదీ ప్రపంచం విషయమై మనకుగల దృక్పథంమీద ఆధారపడిఉండ

ప్రపంచాన్నీ జీవితాన్నీ నిరాకరించాలనే ప్రపంచ దృక్పథం దీనినితోసి రాజంటుంది. 'ప్రపంచాన్నీ జీవితాన్నీ అంగీకరించే ప్రపంచ-జీవిత అస్తిత్వ' దృక్పథం అస్తిత్వ (Affirmation) (సత్యమే నరకం) నిరాకరణ (Negation) దీనిని కావాలంటుంది. ఆదిమ, అర్ధాదిమ మానవులలో ప్రపంచ దృక్పథమింకా ఏర్పడలేదు. వారికి ప్రపంచ - అస్తిత్వ నిరాకరణ సమస్యేలేదు. అందువల్ల అభ్యుదయం పొందాలనే సంకల్పం కలిపించదు. ఏ చిక్కులూ లేకుండా జీవితం సాక్షిగా గడపడమే వారి ఆదర్శం.

మనంకూడా కాలక్రమేణా ప్రపంచ దృక్పథంలోవచ్చిన మార్పువల్ల అభ్యుదయం పొందాలనే సంకల్పానికి వచ్చాం. ప్రాచీన యుగంలోను, మధ్యయుగంలోను ఇందుకు కృషి మాత్రమే జరిగింది. గ్రీకులు మేధావులు. ప్రపంచ - జీవిత అస్తిత్వ దృక్పథాన్ని చేపట్టాలని యత్నించారు. కాని ఈ యత్నం సఫలమై విస్తృతిలో అంతగా వ్యాపించదు. మధ్యయుగంలోని ప్రపంచదృక్పథం గ్రీకుల తత్వదర్శనాలకంటే ప్రాముఖ్యం పొందిన ప్రాచీన క్రైస్తవ మతభావాలవల్ల స్తంభింపబడింది. నాటిక్రైస్తవ మతం భావాతీతమయిన ప్రపంచంమీదనే కేంద్రీకృతమైవుండడంవల్ల ఆ ప్రపంచ దృక్పథం ప్రపంచ జీవిత నిరాకరణగానే పరిగణింపబడుతుంది. ఈ యుగంలో ప్రపంచ-జీవిత అస్తిత్వంగా భావించబడిన దంతా ఏసుక్రీస్తు మతబోధనలలోని నీతి ఫలితమే అంటాను. ఆనాటి క్రైస్తవమతం సరికొత్తగా [illegible] ప్రపంచ దృక్పథాన్ని విస్తరించింది. అది వారి ప్రకృతికి విరుద్ధమైనదే.

అయినా వారిలోని సృజనాత్మక శక్తులకు కూడా అది కారణమే.

'మహోన్నలస' ఫలితంగా పర్యవసిత జాతీయాలలో ఆవిర్భవిస్తున్న ప్రపంచ-జీవిత అస్తిత్వ జ్ఞానం అభివ్యక్తం పుట్టుకొచ్చింది. పునరుజ్జీవనం (Renaissance) అనే మహోద్యమంలో మాధ్యమయుగపు ప్రపంచ-జీవితావగాహన. ప్రపంచ దృక్పథం తోసి వేయబడింది. క్రైస్తవ మతంనుంచి ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ తత్వం తీసుకుని ఈ నూతన ప్రపంచ-జీవిత అస్తిత్వానికి నైతిక ప్రాకారం కల్పించారు. ఇది ప్రపంచ-జీవిత నిరాకరణ దృక్పథాన్ని తోసివేసిన నూతన ప్రపంచ-జీవిత అస్తిత్వ జ్ఞానంతో కలిసి ఈ వాస్తవిక ప్రపంచంలోనే అభ్యుదయ, నైతిక ప్రపంచాన్ని సృష్టించేటంత బలం సంపాదించుకుంది.

ఆధునిక యూరోపు ప్రజల స్వభావానికి ప్రాణం, నైతిక అభ్యుదయపు కృషి. ఇది ఈ ప్రజాస్వామ్య ప్రపంచ దృక్పథంనుంచి జనించింది. పునరుజ్జీవన ఫలితంగానూ, దానిని అంటిపెట్టుకున్న ఆధ్యాత్మిక, మతఉద్యమాల ఫలితంగానూ భగవంతునికి మానవునికి, మానవునికి ప్రపంచానికీ నూతన సంబంధాలు ఏర్పడ్డాయి. వ్యక్తులను, మానవజాతినీ ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళే ఆధ్యాత్మిక భౌతిక విలువలను స్వంతకార్యకలాపం ద్వారా సృజించుకోవలసిన అవసరాన్ని ఇది మేల్కొల్పింది. వ్యక్తిగతంగా ఏదో లాభం పొందాలనే ఉద్దేశ్యంతో యూరపులోని వారు అభ్యుదయంకోసం ఆశలు పెంచడంలేదు. తమ స్వంత విషయాలకంటె రాబోయే తరంవారి సౌఖ్యవిషయమే ఎక్కువగా ఆలోచిస్తున్నారు. అభ్యుదయపు కాంతి వారిని చుట్టు

ముట్టింది. ఒక నిర్ణీత క్రమంలో ప్రపంచంలోని శక్తులు దాని నెలా నిలబెడుతున్నాయో గ్రహించిన వీరికి తామూ ప్రపంచంలో ఒకశక్తిగా తయారవాలనే కోరికకలిగింది. ముందు ముందు మానవజాతికి గొప్ప భవిష్యత్తుగలదని విశ్వసిస్తున్నారు. ప్రజలు ఆచరణలోపెట్టే ఆదర్శాలు పరిస్థితులను జయించి వారిని నూతన మానవులుగా తయారు చేస్తాయని అనుభవించినట్లు తెలుసుకుంటున్నారు.

సామాజికాభ్యుదయం పొందాలనే సంకల్పం. ఆధ్యాత్మికాభ్యుదయం పొందాలనే సంకల్పం ఏకమయి ఆధునిక నాగరికతకు స్ఫూర్తినిస్తున్నాయి.

నైతిక ప్రపంచ-జీవిత ఆస్తిక్యం విషయంలో ఆధునిక యూరపు ఉపనిషత్ప్రపంచ దృక్పథానికి, బౌద్ధధర్మానికీ, చీనా మేధావుల దృక్పథానికీ ఎక్కువ సంబంధం ఉంది. చీనా నైతిక ప్రపంచ దృక్పథం నాలుగు కానఫ్యూషియస్, మెన్షియస్, మిసియస్ మొదలయిన చీనా మేధావుల రచనలలో కానవస్తోంది. వీటిలో అభ్యుదయ స్ఫూర్తి విలాసాలు, మానవకోటి. పరిస్థితి బాగుపడాలనే కృషి గోచరిస్తుంది. అయితే ఆకృషి ఆధునిక యూరపులో జరిగిన కృషి అంత బలీయమయిందికాదు. జౌరాధష్ట్రా మత ప్రభావం ప్రసరించిన ప్రదేశాలలోను, చీనాలోను యూరపులోలాగానే నైతిక ప్రపంచ-జీవిత ఆస్తిక్యాన్ని ప్రసాదించే నాగరికతలు స్థిరపడుతున్నాయి. కాని అవి ఆట్టే కాలం మనలేక అంతరించాయి. ఇస్లాంమతం జౌరాధష్ట్రా ప్రపంచదృక్పథానికి చెందిన [illegible] నాత్మ్న పారసీకనాగరికతను తుడిచిపెట్టేసింది. పాశ్చాత్యప్రభావాలు, సమష్టిగా చీనామీద విరుచుకుపడటం,

ఆ దేశంలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులవల్ల కలిగిన గందరగోళం దాని నాగరికతను సహజంగా పెంపొందకుండా కుంటుపరచి క్షీణింపజేసే ప్రమాదాన్ని తెచ్చిపెట్టాయి.

నేటి యూరోపులో ప్రపంచ-జీవితం అస్తిత్వానికి, నీతికి సహజంగా గల బంధనాలను తెంచివేసే విషాద నాటకం ప్రదర్శితమవుతోంది. దీని ఫలితంగా ఐరోపా నాగరికతను [illegible] దయం పొందాలనే సంకల్పం నడుస్తోంది. అయితే ఈ సంకల్పం బాహ్యమైనది, దోషభూయిష్టమైనది.

[illegible] జీవిత అస్తిత్వం సంపూర్ణమైనదిగాను [illegible] నాగరికతను ఉత్పన్నం చేయలేదు. ప్రపంచ - జీవిత అస్తిత్వం నుంచి ఉత్పన్నమైనదే అభ్యుదయం పొందాలనే సంకల్పం [illegible] నైతికత అయితే [illegible] [illegible] కాదు [illegible] [illegible] నైతికమైనదిగాను [illegible] నాగరికతను సృష్టిస్తుంది.

అయితే నైతికమైన ప్రపంచ-జీవిత అస్తిత్వం [illegible] [illegible] అనుభవంలో ఎంతవరకు సాధ్యమవుతుంది?

ఇవి వాస్తవంగా సైద్ధాంతికమయినవి కావు. ఈ సిద్ధ గొప్పదే, ఆవేశభరితమయిందేకాని ప్రగాఢమయిందికాదు. ప్రపంచ-జీవిత అస్తిత్వానికీ నైతికతకు గల సంబంధం దీని దృష్టిలో భావానికి అనుభవానికి చెందిందేకాని నిదర్శనయుతమయిందికాదు. ప్రపంచం - జీవితఅస్తిత్వానికి, నైతికతకుగల

ఆంతర సంబంధంలోనికి, వాటిఆంతర స్వభావంలోనికి చొచ్చుకు పోకుండా వాటిపక్షం వహించింది.

మేధ పదార్థస్వభావంలోకి చొచ్చుకుపో గలుగుతుంది. అటువంటి మేధలోనుంచి గాక విశ్వాసంలో నుంచి ఆవిర్భవించిన ప్రపంచదృక్పథం ఎంతమహోన్నతమయినదయినా, ఎంతవిలువ గలదయినా క్షీణించిపోయి మానవులమీద అధికారాన్ని పోగొట్టుకుంటుంది. నైతిక సమస్యలను గురించిన సమాలోచనలు, మానవునకు ప్రపంచానికీ గల సంబంధాన్ని గురించిన ఆలోచనలు ఈ ప్రపంచదృష్టిలోని బలహీనతలను బయట పెట్టక మానవు. దాని నాశనాన్ని త్వరితంచేయక మానవు. సహాయంచేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు కూడా వాటి కార్యకలాపం ఆటంకంగానే పరిణమించి. అనుచితమయిన ప్రమాణాలను సేకరించి ఉచితమయిన [illegible] ఎన్నో [illegible] ఇలా [illegible] నియమాలు [illegible], ఈ కొత్త రూపాలుగాని ఈ [illegible] ఆగిపోకుండా ఆపలేవు.

నాగరికతకూ, ప్రపంచదృక్పథానికీగల సంబంధాన్ని గురించిన నా ఆలోచనలు పైకి గాలికి పోయేవిగా కనిపించినా [illegible] ఆచరణాత్మకమయినవి. అందువల్ల నైతిక ప్రపంచ – జీవిత అస్తిత్వాంగీకారంలో ప్రపంచదృక్పథం నానాటికీ మసకబారుతున్న ఫలితంగా నాగరికత క్షీణిస్తోందని గ్రహించగలిగాను. ఈదుర్బలతను ఏదీ అరికట్టలేకపోతున్నది. ఈ ప్రపంచ దృక్పథాన్ని మేధాపూర్వకంగా రుజువు చేయడానికి పూనుకోకుండా

ఆంతర అవసరాన్ని బట్టి దానికి అంటిపెట్టుకుని ఉన్నానని నాకు విస్పష్టమయింది.

1915 వేసంగినాటికి నా ఆలోచనలు ఇంతవరదాకా వెళ్ళాయి. ఇక ఆపైన?

ఇంతవరకు అపరిష్కృతంగా ఉండిపోయిన సమస్య పరిష్కృతమవుతుందా? నాకరికత ఆవిర్భవించడానికి కారణభూతమయిన ప్రపంచదృక్పథం వల్లనే క్రమంగా పరిగణించాలా? ఈ ప్రపంచదృక్పథం సాంప్రదాయాలను సమర్థించలేకపోతోంది, మనమీద రాజ్యం చేయలేకపోతోంది.

దీనిని సమర్థించలేని మనస్తత్వం నాదని చెప్పడం పొర పాటు, నిరర్థకం. సిద్ధప్రమాణంగా [illegible] ప్రతిష్ఠించ [illegible] నప్పుడే అది ఆధ్యాత్మికంగా మనని [illegible].

ప్రపంచ-జీవిత అస్తిత్వానికి, నైతికసూత్రాలకు మధ్యనుండే సంబంధం ప్రపంచదృక్పథానికి చెందినవై ఉంటాయి. కాని ఆ సంబంధం సత్యాన్ని ఆశించేటంతవరకు పర్యవసించదని ఇప్పటికీ నా విశ్వాసం. అందుచేత ఇంతవరకు అనుసరించిన విశ్వసించబడుతున్న సత్యాన్ని గ్రహించవలసిన అవసరం కలుగుతోంది. ఇలా గ్రహించడం మన ఆలోచనకే అత్యవసరం. ఆ గ్రహించడం కూడా కొత్తఆలోచనలద్వారా, నిర్మలమయిన ఆలోచనల ద్వారా జరగాలి.

దీనికి పూనుకోవడంతో నా స్థితి పాతగిలిపోయిన పడవను ప్రత్యామ్నాయంగా కొత్తది నిర్మించడానికి పూనుకొని మొదలు పెట్టడం ఎలాగో తెలియనివాని స్థితిలాగా ఉంది.

నెలలతరబడి ఉద్రేకంతో తిరిగాను. ఆసుపత్రిలో పని చేస్తున్నా ప్రపంచ-జీవిత-అస్తిత్వం, నైతికతం [illegible] ప్రాధాన్యం మీద, నాటి సామాన్యభావాలమీద మనసును కేంద్రీకరించాను, కాని ప్రయోజనం లేకపోయింది. నేను [illegible]లో తిరుగాడుతున్నాను. దారి కనిపించడంలేదు. [illegible] తెరవాలని బలమంతా ఉపయోగిస్తున్నాను. కాని [illegible] కోవడం లేదు!

నేను [illegible] తత్వశాస్త్రంలో నేర్చుకున్న దేమీ అక్కరకు రావటం లేదు. [illegible] అది అంటుంటే [illegible] మయినది. [illegible] ప్రపంచానికి [illegible] సమన్వయించటం సాధ్యంకావటంలేదు. [illegible] తత్వశాస్త్రం [illegible]. [illegible] ఎన్ని [illegible] ప్రపంచా[illegible] గురించి [illegible] పూసుకోలేదు.

నా తత్వశాస్త్రం [illegible] ఎంతో అభిప్రాయం [illegible] నేను [illegible]. [illegible] మార్గాల [illegible] చాను. కాని [illegible]. [illegible] నిద్రలేని [illegible]. [illegible] నా ముందు [illegible] తున్నాయి. కాని నేను వాటిని చేజిక్కించుకుని [illegible] కరించలేక పోతున్నాను.

ఈ విధమయిన మానసికస్థితిలో ఉండగా నేను పడవ ప్రయాణం చేయవలసివచ్చింది. అది 1915 సెప్టెంబరు. నా

భార్య ఆరోగ్యం నిమిత్తం మేము [illegible] నగరంలో నివసి స్తున్నాము. ఇదే ఎగువున 160 మైళ్ళదూరంలో ఉన్న ఒక మతప్రచారకుని భార్యకు జబ్బుగా ఉంది. చికిత్స చేయడానికి నేను ఒక చిన్న స్టీమరుమీద బయలుదేరాను. దానిలో తెల్లవాణ్ణి నేనొక్కణ్ణే. కాని వారిలో ఎవరో ఒక [illegible] అతను నా స్నేహితుడు. లాంబరేనే నుంచి [illegible] బయలు దేరడంవల్ల కావలసినన్ని ఆహారం [illegible] నేను కూడా తెచ్చుకోలేదు. అందుచేత నాకు [illegible] పోయాను. ప్రయాణం నెమ్మదిగా సాగుతోంది. విసుగెత్తిపోయి [illegible] మీమాంసకాలాన్ని ఆలోచనలో మునిగిపోయాను. [illegible] సూత్రం లోనూ నాకు గోచరించని [illegible] జనీన [illegible] కోసం [illegible] మీద మనసు [illegible] కాగితం [illegible] ఒకదానికి సంబంధం [illegible] మూడవనాటి [illegible] సూర్యాస్తమయ [illegible] తలంపుగా అప్రయత్నంగా "జీవితంయెడ [illegible]లు" అన్న పదబంధం నా మనసులో తళుక్కుమంది. [illegible] పించింది. ఇనుపతలుపులు తెరుచుకున్నాయి. [illegible] అస్తిత్వం. నైతికత ఒకదాని నరసనఒకటి [illegible] నా వశమయింది. నైతిక ప్రపంచ-జీవిత [illegible] ప్రపంచ దృక్పథానికి నాగరికతా ఆదర్శాలకు సంధ [illegible] దృక్పథానికి నాకు గ్రాహ్యమయింది.

అయితే జీవితంయెడ శ్రద్ధాభక్తులు [illegible]? దాని మాటలో ఎలా ఉంటుంది?

మానవుడేగనక తన విషయం, తనకూ ప్రపంచానికీగల సంబంధం విషయం స్పష్టంగా తెలుసుకోవాలని వాంఛిస్తే వివిధ విషయాలనుగురించి ఆలోచించడం మానివేసి ముందుగా తన చైతన్యాన్నిగురించే ఆలోచించాలి. ఇలా ప్రారంభిస్తే సత్యాపూర్వకమయిన ప్రపంచ స్వరూపాన్ని తెలుసుకోగలుగుతాడు.

డెస్కార్టిస్ "నేను ఆలోచిస్తున్నాను. కాబట్టి నేను మనిషినై ఉన్నాను." అనే వాక్యంనుంచి ఆలోచన ప్రారంభించాలంటాడు. ఈ విధంగా ప్రారంభిస్తే తప్పటడుగు వేయకుండా తాత్త్వికమార్గం చేసుకోగలం. ఈ కృత్రిమమైన బాధ, విస్తారమయిన ఆలోచనవల్ల మానవుడికీ మానవుడికీగల సంబంధంగురించి, మానవుడికీ ప్రపంచానికీగల సంబంధంగురించి ఏమీ తెలియదు. కాని మానవుడి చైతన్యంలో [illegible] ఉంటుంది. ఆలోచించినంత మాత్రాన [illegible] ఆలోచించడమేగాక 'జీవించాలని కోరే [illegible] ప్రాణినినేను' అనేదే మానవుని చైతన్య [illegible]. మానవుడు తనను గురించి, తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గురించి ఆలోచించే ప్రతి క్షణంలోనూ జీవించాలనే సంకల్పానికి వస్తాడు.

జీవించాలనే సంకల్పంలో ఇంకా ఇంకా జీవించాలనే కోరిక, [illegible], నాశనమయిపోతాననే భయం ఎలా ఉన్నాయో [illegible] ఇతర మానవులలోనూ జీవించాలనే సంకల్పం ఉంటున్నాయి. కాని [illegible]

[illegible] తనకూగల సంబంధాన్ని ఇప్పుడు మానవుడు గ్రహించుకోవాలి. కాని మానవుడు

జీవించాలనే సంకల్పాన్ని జీవించకూడదనే సంకల్పంగా మార్చుకుంటేమాత్రం స్వీయం వైముఖ్యంలో చిక్కుకుంటాడు. అప్పుడు అతని ప్రపంచం, అతని దృక్పథాలు అసహజంగా, అసత్యంగా, అసంపూర్ణంగా ఉండే స్థితికి దిగజారతాయి.

భారతీయ చింతనలో, షోపెన్‌హార్ చింతనలో వైముధ్యాలు స్పష్టంగా గోచరిస్తాయి. ప్రపంచాన్ని జీవితాన్ని ఎంత నిరాకరించినా జీవించాలనే మానవుని సంకల్పానికి పెద్ద పెద్ద ప్రాధాన్యం ఇస్తూనేవున్నారు. భౌతిక జీవితాన్ని అంత మొండిగా మరోదానిని అంగీకరించినపుడే జీవించాలనే సంకల్ప నిరాకరణలో వైరుధ్యాలు ఉంటున్న[illegible]

మానవుని జీవించాలనే సంకల్పాన్ని స్వీకరించినంతటే సహజంగా, చిత్తశుద్ధితో సనిచేయు [illegible] చింతనలో స్ఫురించే [illegible] ప్రవృత్తి [illegible] క్రియను ధృవీకరిస్తాడు. మానవుని [illegible] ప్రసాదించిందిగా భావించక, నిస్వార్థమైనదిగా [illegible] తాడు. అలా అనుభవం పొందినంత [illegible] ప్రారంభమవుతుంది. జీవిత స్వీకరణనే ఆధ్యాత్మిక [illegible] మానవుడు ఆచరించకుండా ఉండలేడు [illegible] తన జీవితానికి అంకితమవుతూ [illegible] ప్రారంభం [illegible] విలువను పెంపొందిస్తాడు. జీవిత స్థిరీకరణం [illegible] జీవించాలనే సంకల్పాన్ని ప్రగాఢము, అంతర్ముఖము, ఉన్నతము చేయునదే

చింతనకు అలవాటుపడిన మానవుడు తన జీవితానికి శ్రద్ధాభక్తులు అర్పించుకోవాలనే అనుభూతికిలోనవుతాడు ఇతరుల ప్రవితాలు తన జీవితమనే అనుభూతి పొందుతాడు జగత్తాన్ని

రక్షించడం, పెంపొందించడం, ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడం ధర్మంగాను, [illegible] నాశనం చేయడం [illegible] బాధించడం [illegible] [illegible] గాను [illegible] ఇది [illegible] మయిన [illegible] సూత్రం. ఇది చాలినంత [illegible]

ఇం[illegible] [illegible]

[illegible]

[illegible] నకుగల సంబంధనీతి ప్రత్యేక మయిందికాదు. విశ్వనీతి నుంచి జనించినదే.

అందువల్ల జీవితంయెడ భక్తిశ్రద్ధలనే నీతిలో ప్రేమ, సేవా [illegible] ఇమిడి ఉంటాయి.

[illegible] సంకల్ప [illegible] ఒక [illegible] ఒకటి [illegible] ఒకటి [illegible] [illegible] [illegible] సంకల్పం ఇ[illegible] తెలుసుకో[illegible] [illegible] ఐక్యం [illegible]ంది.

అయినా ఈ ఐక్యతను మానవుడు పూర్తిగా సాధించలేడు. ఇతరుల పతనం మీద బతకడం, ఇతరులను బాధించడం, నాశనం చేయడం తప్పనిసరి అనే భయంకర సూత్రానికి మానవులు లొంగిపోతున్నారు. కాని మానవుడు నైతికజీవి. అందుచేత సాధ్యమయినంతవరకు ఈ అనర్థాన్నుండి తప్పించుకోవడానికి యత్నిస్తున్నాడు. పైగా మానవుడు జ్ఞానిని, కరుణామయుడు, తన ప్రభావం ప్రసరించినంతవరకు జీవించాలనే సంకల్పంలోని అనైక్యతను నిర్మూలించడానికి కూడా కృషి చేస్తున్నాడు. తనలోని మానవత్వాన్ని రక్షించుకోవాలనీ, ఇతరులను బాధల నుంచి తప్పించాలనీ కాంక్షిస్తాడు.

జీవించాలనే సంకల్పచింతనలో నుంచి జనించిన ఈ జీవితం యెడ శ్రద్ధాభక్తులలో ప్రపంచం జీవిత అస్తిత్వం, నైతికత మిళితమై ఉంటాయి. మానవుడియొక్క, మానవజాతి యొక్క భౌతిక, ఆధ్యాత్మిక, నైతికాభ్యుదయానికి ఉపయుక్తమయే వివిధ విధాల అభ్యుదయాన్ని సాధించి విలువ గలిగించడమే ఈసంకల్పచింతనాలక్ష్యం. అచింతనా పరమయిన ఆధునిక ప్రపంచ – జీవిత అస్తిత్వం అనేక విషయాలను కనుగొన్న శక్తితో తప్పటడుగులు వేస్తుంటే చింతనాయుత మయిన ప్రపంచ – జీవిత అస్తిత్వం మానవజాతియొక్క ఆధ్యాత్మిక నైతికజీవితాన్ని పరిపూర్ణసంతం చేయడమే ఉత్తమ ఆదర్శమును చాటిచెప్పుతోంది. ఈ ఆదర్శంనుంచే ఆభ్యుదయాదర్శాలన్నీ వాస్తవ విలువను పొందగలుగుతాయి.

నైతిక ప్రపంచ–జీవిత అస్తిత్వం ద్వారా సమాలోచనా శక్తి మనకు అలవడుతుంది. ఈ శక్తి నాగరికతకు ఏది అవస

రము, ఏది [illegible] అని విచక్షణచేయగల సామర్థ్యం కలిగిస్తుంది. [illegible] నాగరికులమని ప్రకటించుకొంటున్న మనమీనాడు దాని [illegible] కోల్పోతున్నది. విజ్ఞానం, అధికారం ఇంత అభివృద్ధిచెందినా మన నాగరికత సుఖప్రదం కాలేదు, పైగా [illegible] ఆధ్యాత్మిక భౌతికాల పరస్పరసంబంధ సమస్య [illegible]. మానవత్వాన్ని నిలుపుకునేందుకు పరిస్థితులతో పోరాటాలని మనకు తెలిసి వచ్చింది. మన లాగా ఇతరులుగా [illegible] చేసే పోరాటం జయప్రదమవుతుందని ఆశించాలని గ్రహించాం.

చింతనం నుంచి జనించిన అభ్యుదయం పొందాలనే సంకల్పం ప్రజ్వలిస్తూనే, [illegible] వెనకకు [illegible] నిర్మూలనము చేస్తుంది. ఎప్పుడో ఒకప్పుడు ప్రపంచమంతటా తెలుసుకొంటే వాస్తవికపునరుజ్జీవనం పొడగట్టి తీరుతుంది.

సంపూర్ణనాగరికతాతత్త్వపంథకం ఇప్పుడు నాకు విస్పష్టంగా గోచరించింది. దానంతటదే నాలుగు భాగాలుగా విభాజితమయింది. 1. ప్రస్తుత నాగరికతా దారిద్ర్యం, దానికి కారణాలు 2. నైతిక ప్రపంచ-జీవిత అస్తిత్వ దృక్పథానికి పునాదులు వేసేందుకు గతంలో పాశ్చాత్యతత్త్వవేత్తలుచేసిన కృషి [illegible] శ్రద్ధాభక్తులభావంమీద చర్చ 3. [illegible] శ్రద్ధాభక్తులమీద ప్రపంచదృక్పథాన్ని స్వీకరించడం 4. నాగరికతా ప్రభుత్వం.

రెండో భాగం - నైతిక ప్రపంచ-జీవిత అస్తిత్వానికి పాశ్చాత్యతత్త్వశాస్త్రం జరిపిన విషాదపోరాటవర్ణనారచనా,

నేను చేపట్టిన సమస్యను [illegible] చారిత్రకాభివృద్ధిద్వారా గ్రహించను. [illegible] పరిష్కారమార్గాన్ని ఇతర పరిష్కారమార్గాల [illegible] నా [illegible] ఆసక్తికత మూలంగా [illegible].

[illegible] పరిపాలనలో [illegible]

[illegible] ఇదివరకే నేను [illegible] విధానాన్ని [illegible] [illegible] నను. [illegible] ఒకొక్క [illegible] గా [illegible]ను. [illegible] ఎవరినీ [illegible] లేదు, సరికదా పైగా [illegible] నికి కృషిచేస్తున్నాను. నిత్యమూ ఇదితలుచుకుని పొంగిపోతున్నాను.

యుద్ధం ప్రారంభం కాబోయేముందు నాకు కావలసిన వస్తువులు అమితంగా నాకు చేరాయి. అందుచేత మందులు మొదలయినవాటికి కొరతలేదు.

[illegible] గ్యం [illegible] [illegible]16 – 17 [illegible] గ్రం [illegible] కలవ [illegible] జాగ్రత్తవల్ల [illegible]. యుద్ధం మూలంగా

ఆ ఇల్లు ఖాళీఅయింది. ఆక్కడ కూలీలు శ్లోకం కలప తెప్పలను పొడినేలమీదుగా లాగుతున్నారు. లేకపోతే కలప పురుగు పట్టిపోతుంది. మనాకా ఇల్లు ఇచ్చినందుకు కృతజ్ఞతాసూచకంగా నేనూ కూలీలతో కలిసి పనిచేయసాగాను. ఒకొక్క దుంగ బరువు రెండు మూడు టన్నులు ఉంటుంది. ఇంత బరువుదుంగలను పైకిలాగేటి ఒక్క ఎక్కించటానికి గంటలకు గంటలుపట్టేది. అటువంటి శ్రామికపని చేసినప్పుడు నాగరికతా తత్త్వం ప్రాముఖ్య నాకు బోధపడసాగింది.

—o—

౮

గరాయసన్, యస్. రెపి

1917 సెప్టెంబరులో తిరిగి నేను లాంబెరెనీలో పని ప్రారంభించగానే యుద్ధఖైదీల శిబిరంలో మమ్మల్ని నిర్బంధించి ఉంచడానికి యూరపు తీసుకు వెళ్లాలని ఆజ్ఞలు జారీ అయ్యాయి. మమ్మల్ని తీసుకుపోవడానికి వెళ్ళేనౌక అదృష్టవశాత్తూ కొన్ని రోజులు ఆలస్యంగా వచ్చింది. ఈ లోపున మందులు వైద్యపరికరాలు పెట్టెలలో సర్ది చిన్న ఇనుపరేకుల ఇంట్లో దాచాం.

“నాగరికతా తత్త్వం” తాలూకు చిత్తుప్రాతలను కూడా తీసుకుని వెళ్ళేవస్యేలేదు. సుంకాధికారులు వాటిని స్వాధీనపరచుకోవచ్చు. అందుకని లాంబెరెనీలో పనిచేస్తున్న ఫోర్డ్ అనే అమెరికన్ మతప్రచారకునికి వాటిని భద్రపరచమని ఇచ్చాను. తత్త్వశాస్త్రం నిష్ప్రయోజనమయినదీ హానికరమయినదీ అని ఆయన అభిప్రాయం. కాగితాలకట్టను ఏ నదిలోనో పారవేసేవాడే కాని దయాదాక్షిణ్యాలు గల మనిషేమో వాటిని భద్రపరచి యుద్ధం ముగిసిన తర్వాత నాకు తిరిగి పంపడానికి అంగీకరించాడు. అయినప్పటికీ ఎటువచ్చి ఎటుపోతుందో అని నా రచనను కొంతవరకయినా రక్షించాలని రెండు రాత్రులు కూర్చుని దానంతటిలోని ప్రధాన అంశాలను ముక్తసరిగా ఇది

వరలో పూర్తిచేసిన భాగాల క్రమంలో ఫ్రెంచి భాషలో వ్రాసాను. నా రచన యథార్థజీవితంతో సంబంధంలేనిదిగా, పునరుజ్జీవనయుగ చారిత్రక (Age of the Rencissance) పరిశీలనగా కనిపించడానికి తగిన శీర్షికలు అధ్యాయాలకు పెట్టాను. ఈ విధంగా అధికారులుపీటిని స్వాధీనం చేసుకోకుండా తప్పించడానికి కావలసినదంతా చేశాను.

ఇక మేము రెండు రోజులకు బయలుదేరతా మనగా తొందర తొందరగా ఒక వరబీజానికి శస్త్రచికిత్సచేశాం.

మేము పొగఓడ ఎక్కాం. నల్ల జాతివాళ్ళంతా మాకెంతో ఆప్యాయంగా వీడ్కోలు ఇస్తున్నారు. ఇంతలో కాథలిక్ మత ప్రచారక సమితి 'ఫాదర్ సుపీరియర్' ఓడమీదికి వచ్చాడు. ఆయన మా దగ్గిరకిరాకుండా అడ్డగించు నల్లసైనికులను అధికార దర్పంతో తప్పుకోమని మాతో కరస్పర్శచేశారు. "మీరు చేసిన మేలుకు నాకృతజ్ఞాభివందనాలు'' అన్నారు. ఆ తరవాత మే మెన్నడూ మరి కలుసుకోలేదు. యుద్ధం ముగిసిన కొద్ది కాలానికే మమ్మల్లను యూరపు తీసుకువెళ్ళిన ఆఫ్రిక్ అనే ఓడ బిస్కే అఖాతంలో మునిగిపోయింది. దానిలో ప్రయాణం చేస్తున్న ఈయన మరణించారు.

లాంపెడ్ అగ్రందగ్గిర ఒక-పాశ్చాత్యుడు నాదగ్గిరకివచ్చి అవసరమయితే డబ్బుయిస్తాను. తీసుకోండన్నారు. ఆయన భార్యకి ఒకప్పుడు నేను చికిత్సచేశాను. యుద్ధం వస్తుందేమో ననే భయంతో కూడా బంగారు నాణేలు తెచ్చుకోవడంనిజంగా అదృష్టమే ననాలి. ఇంకో గంటకు బయలుదేరుతా మనగా

నాకు బాగా పరిచయస్తుడయిన ఒకకలపవర్తకునికి మాబంగారు నాణేలు ఇచ్చి ఫ్రెంచినోట్లు పుచ్చుకొని మా దుస్తుల్లోపెట్టి కుట్టేశాం.

ఓడమీద ఉండగా మామీద ఒక పెద్ద [illegible] నిర్వహించారు. అక్కడవున్న ఒక్క వంటచేయువాడు (steward) అనే [illegible] తప్ప ఇంకెవరితోనూ. నేను సంబంధం [illegible]. కొన్ని [illegible] మమ్మల్ని పై టాపుమీదికి [illegible]. ఫ్రాన్సులో [illegible] ఎలాగూ [illegible] లేదు గదా, బాచ్ [illegible] రాగమాలికలు కంఠస్థం చేస్తూ కాలం గడుపుతాను.

ఆ వంటచేయువాడు పేరు మెయిలార్డ్ అనుకుంటాను అతను మమ్మల్ని చాలా మంచిగా ఆదరించాడు. 'ఏ యుద్ధఖైదీని చూడనంత దయతో మిమ్మల్ని చూచాను గమనించారా?' అని ప్రయాణం ఆఖరున అడిగాడు. "పరిశుభ్రంగా వంటచేయించాను. అన్నిగదులకంటె మీ గదిని యెక్కువశుభ్రంగాఊడిపించాను." అన్నాడు దర్జాగా. యిదంతా యెందుకుచేశానో వూహించారా? యేదో మంచి బహుమతి లభిస్తుందనే ఆశకొద్దీ [illegible] గాదు. యుద్ధఖైదీలుడబ్బివ్వగలుగుతారని యెలా ఆశించేది? యెందుకో చెప్తావినండి. కొన్ని నెలలపాటు మీ ఆసుపత్రిలో జబ్బుగా వున్న [illegible] అనే ఆయన [illegible] నా గదుల్లో ఒకదాంట్లో వున్నాడు ఆయన నాతో 'మెయిలార్డ్! తొందర్లోనే జాంజరెనీ డాక్టర్ని యుద్ధఖైదీగా నువ్వు తీసుకు

వెళ్ళవలసివస్తుంది. నీ పేషమీాద నేగనక ఆయన ప్రమాణంచేస్తే నీ పేరు [illegible] అని చెప్పాడు."

[illegible] బరతాగారు [illegible] పాటు ఉంచి [illegible] నిర్ణయించి ఉండగా [illegible] ఇక్కడ ఉండగా నాకు [illegible] కుంది. [illegible] నా [illegible] ఉంది. వాదాను కాని [illegible] ఫలితంగా [illegible] అవస్థ పడాలను [illegible].

[illegible] మనుష్యను [illegible] ప్రమాణం [illegible] ప్రయోగం [illegible] వచ్చి [illegible] తీసుకొని [illegible] నటించి [illegible]

[illegible] కాపలా [illegible] 'నా [illegible] తత్వం' రచించే సందర్భంలో [illegible] కున్న ఆస్ట్రాటిల్ రాజకీయాలమీాద గ్రంథం [illegible] దం

అతని కంటపడింది. వెంటనే అతను మండిపడుతూ "ఊఁ—యెంత నమ్మకద్రోహం యుద్ధఖైదీల శిబిరంలోకి రాజకీయగ్రంథాలు తెస్తున్నావు! ఊఁ—" అన్నాడు. ఆ గ్రంథం క్రీస్తు పుట్టకపూర్వం రచించిందని బిడియంగా జవాబిచ్చాను. "నిజంగానా? నువ్వు పండితుడవేగా చెప్పు" అని పక్కనున్న ఒక సైనికుణ్ణి అడిగాడు. ఆ సైనికుడు నే చెప్పింది యథార్థమన్నాడు. దానిమీద "అంత పూర్వకాలంనించీ జనం రాజకీయాలు మాట్లాడుకునేవారన్నమాట?" అని తిరిగి ప్రశ్నించాడు. నేను ఔనని జవాబిచ్చేసరికి "మేమయినప్పటికి యిప్పుడు రాజకీయాలు లేవు. అప్పటివి లేవు. సరే, యిది నీ దగ్గర వుంచుకో వచ్చు" అని తన నిర్ణయం తెలిపాడు.

గరయిసన్ పూర్వం పెదహాతం దూరప్రదేశాలనించి రోగిష్టులు ఇక్కడికి వచ్చేవారు. చక్కని. ప్రకృతిదృశ్యాన్ని నేను పరిచిన తరవాత ఇది భారంగా ఉంటోంది కాలిపోతోంది. యుద్ధం ప్రారంభం కాగానే శత్రుదేశాలకు చెందిన స్త్రీ పురుషులను, పిల్లలను ఇందులో ఉంచారు. ఇందులో నిర్బంధితు లయిన చేతిపనివాళ్లు ఒక సంవత్సరంలో దీనిని మరల బాగు చేశారు. నే యిందులో ఉండగా పదిమంది సంఘనుప్పుచ్చుకున్న వలస శాఖాధికారి దీనికి గవర్నరు. అతను పశ్చాత్తాప సమాజికుడు. దయాళువు. ఇతనికి ముందు పనిచేసిన అతను కఠినుడు. అందుచేత ఇతను మరీ రాణింపుకు వచ్చాడు.

నే యిక్కడికి వచ్చిన కొన్నో రోజులు నేను పుస్తకం ముందు అవసరాల్లో తిరగేసుకుంటూ ఉంటుండగా ఒక ఖైదీ తానొక మిల్లు ఇంజనీరునని తనకు తానే నాతో పరిచ

యం ఏర్పరచుకుని యేం సహాయం చేయమంటారని అడిగాడు. అతని భార్యకు నేను చికిత్సచేశాను. అందుకని అతను నాకు ఋణపడి ఉన్నాడట. అసలు విషయం. అతని భార్య ఎవరో నే ఎరగను. ఆమె నన్నెరగదు. కాని యుద్ధం ప్రారంభం కాగానే హాంబర్గు తలపవ్యాపార సంస్థ ప్రతినిధి రిచార్డ్ క్లాసెన్ అనే ఆయనను, హారోమీరా శిబిరానికి తీసుకుని వెళుతూండగా కలుగజేసుకొని, సుత్తిమందు మొదలయినవి అతనుతక్కిన యుద్ధఖైదీలకు ఉపయోగించేందుకు ఇచ్చాను. సీసాలమీద ఆహారానుంపులు ఉపయోగించే విధానం వ్రాసిపెట్టి అంటించాను. హారోమీరా నుంచి అతను తీసుకువెళ్ళి ఈ ఇంజనీరు అతని భార్యాఉన్న శిబిరంలో పెట్టాడు. నేనిచ్చిన మందులు అక్కడవాళ్ళ కంటపడలేదు. ఇంజనీరు భార్యకి [illegible] నరాలబలహీనత [illegible]. నా [illegible] ఆమెను [illegible] ఉంది. [illegible] చేసిన ప్రయత్నం ఒకటి నాకు [illegible] ఆ ఇంజనీరు [illegible]. ఇంకేం ఇక [illegible] నాయకుంచ [illegible]. [illegible] లాగానే బల్లనే ఆర్గన్‌గా భావించుకుని వాయించడం నేను [illegible] ఉండగా అభ్యసించేశాను.

కొద్దిరోజుల తరువాత [illegible] ఉన్న [illegible] అనే ప్రాంతంలో [illegible]. [illegible] "[illegible] ఎంతుమెంటాం'' [illegible] న్నాడు. అంటే నారు వాయిస్తుండగా నేను దగ్గిర ఉండవచ్చు. మా

భార్యాభర్త లిద్దరి పుట్టిన రోజు సందర్భాలను పాటకచేరి ఉంటుంటున్నారు. [illegible] నా భార్య పుట్టిన రోజు [illegible] ఈ [illegible] కూడా వాయించనున్నారు.

నేను మిత్రులకి [illegible]

[illegible]

వాళ్లు ముందుకొచ్చారు. [illegible] రోజులపాటు వంటచేసు [illegible] మీరొకే ఒక వంట చేస్తున్నారా. [illegible] వంట బాగుండకపోతే [illegible] హెచ్చరించారు. మొదటిరోజునే ఆలూగడ్డలు, కాబేజీ కూరా వండారు. రోజురోజుకీ వంట బహురుచికరంగా ఉంటోంది.

ఇం కేంఉంది వంటవాళ్లు కాని వాళ్ళు వంటవాళ్లయినాక, వంట వృత్తిగా పెట్టుకున్న వాళ్లు బయటకు నడిచారు! దీనికంతకీ కారణ మేమిటని నేను చెప్పులు కుట్టేవాడీని అడిగాను "మనిషి అన్నీ తెలుసుకుని వుండాలి. వంట శ్రద్ధాభక్తులతో చేయడం మరీ అవసరం. యిదీ యిందులో వున్న రహస్యం" అని చెప్పాడు. అప్పటినుంచీ ఏ ప్రభుత్వ శాఖకయినా దానిని గురించి తెలియని వారిని మంత్రిగా నియమించారంటే ఉద్రేకపడడం మానివే సాను. ఆ చెప్పులుకుట్టే వాడిలాగానే ఈ మంత్రీ తనపదవికి అర్హుడనిపించుకుంటాడని ఆశించసాగాను.

ఇచ్చట నిర్బంధించబడినవారిలో కల్లా నే నొక్కణ్ణే వైద్యుణ్ని. నేమిక్కడికి రాగానే రోగుల విషయం పట్టించుకోవద్దనీ, ప్రభుత్వ వైద్యుడు అదంతా చూసుకుంటాడనీ గవర్నరుగారు సెల విచ్చారు. కాని తర్వాత తర్వాత మాలోఉన్న దంతవైద్యుల లాగానేనన్నూ రోగులకుచికిత్సచేయవలసిందని అనుజ్ఞ ఇచ్చారు. ఇందు నిమిత్తం ఒక గదికూడా నాకు కేటాయించారు. వైద్యం చేయడానికి కావలసిన మందులు, పరికరాలు నావద్దఉన్నాయి. వలసలనుంచి తీసుకొచ్చిన వారికి, ఉష్ణమండలవ్యాధులలో బాధ పడేవారికి తగు చికిత్సచేశాను.

మళ్ళీ నేను వైద్యం మొదలుపెట్టాను తీరుబడి సమయాలలో 'నాగరికతాతత్త్వం' వ్రాయడానికి, బల్లా నేలా ఆధారంగా ఆర్గన్ వాయించడానికి కాలం వినియోగించాను.

నేను వైద్యుణ్ణేగదూ, ఈ శిబిరంలోని బాధలు ఇట్టేపసి కట్టేసాను. నిర్బంధం మూలంగా శారీరకంగా కష్టపడేవారి పరిస్థితి మరీఘోరంగా ఉంది. శిబిరం ముంగిటిలోకి వెళ్ళి

నప్పటినుంచి సాయంకాలం లోపలికి వెళ్ళమని బాకా ఊదేవరకు వీరు గోడలమీదుగా ప్రిసీనీస్ పర్వతశ్రేణులను నిక్కినిక్కి చూస్తుండేవారు. ఏ విషయంలోనూ మునిగిపోయే టంత అంతరంగశక్తి వీరికి లేదు. వర్షం కురుస్తుంటే వసారాలలో ఉదాసీనంగా నిల్చునేవారు. అంతేకాదు, బలవర్ధకమయిన ఆహారం కొరతవల్ల కొందరు బాధపడుతున్నారు. ఇక్కడి ఆహారం యుద్ధఖైదీలకు తగిందే, ఏమంత చెడ్డదికాదు. కాని ఒకేరకం తిండి మూలంగా రుచి చచ్చిపోయింది. గదులకు ఉష్ణం కల్పించడానికి వీలులేనందున చాలామంది జలుబుతో బాధపడసాగారు. ఈవిధంగా శారీరకంగా, మానసికంగా బలహీనులయిపోయిన వీరికి కాస్త జబ్బుచేస్తే పెద్దజబ్బు చేసినట్లనిపించేది. కుదర్చడమూ కష్టమే. పోరాటాలలో తాము సంపాదించుకున్న పదవులు కోల్పోయామనే దుఃఖంమూలంగా చాలామంది కుంగిపోసాగారు. ఇక్కడనుంచి బయటపడిన తర్వాత ఎక్కడికి వెళ్ళాలో ఏంచెయ్యాలో వీరికి తెలియదు. వీరిలో చాలామంది ఫ్రెంచి స్త్రీలను పెళ్ళాడారు. వీరిపిల్లలకు ఫ్రెంచిభాష తప్ప మరొకటిరాదు. వీరంతా ఇళ్ళువదిలిపోవలసిందేనా? మళ్లీ విదేశాలలో ఉద్యోగంకోసం వెనకటిలాగానే తిప్పలు పడవలసిందేనా ?

శిబిరం ముంగిట, వసారాలో నిత్యమూ వీరిమధ్య యుద్ధం సాగుతూనేఉంది. వీరిలో చాలామంది ఫ్రెంచివారు. కొంతమంది మిత్రరాజ్యాలపక్షం వహించారు. మరికొంతమంది ఆస్ట్రియా - జర్మనీ ప్రభుత్వపక్షంవహించారు.

ఆరోగ్యనంతులకు, చురుకయినవారికి ఆసక్తిగొల్పే దెంతో ఈ శిబిరంలో ఉంది. ఇక్కడ అనేక జాతులవారు, అనేక వృత్తులవారు - పారిస్‌లో పట్టుబడ్డ పంపేయలు, కళా కారులు ముఖ్యంగా చిత్రకారులు, జర్మన్, ఆస్ట్రియన్ చెప్పులు కుట్టేవాళ్ళు, దర్జీలు, ఫ్రాంసులోను కాని వలసలలోను స్థిరపడి పోయిన బ్యాంకు డైరెక్టర్లు, హోటలు మానేజర్లు, ఇంజనీర్లు, శిల్పులు, చేతివృత్తివాళ్లు, వ్యాపారస్తులు. సహారాకు చెందిన మతప్రచారకులు, లైబీరియా తదితర ఆఫ్రికా పశ్చిమతీరప్ర జిల్లాల వ్యాపారస్తులు, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా చీనా, ఇండియాలకు చెందిన వ్యాపారస్తులు, వాణిజ్యయాత్రి కులు, జర్మన్ - ఆస్ట్రియన్ వ్యాపారస్తులు, టర్కులు, అరే బియావారు, బాల్కన్ రాజ్యాలవారు ఎందరెందరో ఉన్నారు. హాజరుపట్టీకి పిల్చినపుడు ముంగిటలో ఎటువంటిదృశ్యం !

విద్యాభివృద్ధికి ఇక్కడ పుస్తకాల అగత్యంలేదు. ఆయా విషయాలలో ప్రత్యేకకృషిచేసినవారు సిద్ధంగా ఉన్నారు. ఈ మహాదవకాశాన్ని నేను పూర్తిగా వినియోగించుకున్నాను. ఇంకెక్కడా సముపార్జించలేని అనేక విషయాలను గురించిన సమాచారం - బాంకింగు, శిల్పం, యంత్రాగార నిర్మాణం, పరికరాల నిర్మాణం, ధాన్యం పండించడం, అగ్నిగుండ (furnace) నిర్మాణం—సంపాదించాను.

చేతిలో పనిలేనందున చేతివృత్తులవారు మహాబాధ పడ్డారు. నా భార్య ఎలాగో వెచ్చటిదుస్తులకు కావలసినబట్ట సంపాదించింది. మళ్ళీ చేతిలో బట్ట, వేళ్ళసందున సూదీదారం

ఉంటే చాలని ఉచితంగా దుస్తులు కుట్టిపెట్టడానికి అనేకమంది దర్జీలు ముందుకు వచ్చారు.

అప్పుడప్పుడూ వెళ్ళి చుట్టుప్రక్కల వ్యవసాయదారులకు తోడుపడడానికి వ్యవసాయం నేర్చినవారే గాక కాయ కష్టం ఎరగనివారుకూడా అనుమతికోరారు. నావికులు పనీపాటా చేయాలని ఉత్సాహం ఏమాత్రం చూపలేదు. నాశంమీది జీవితవిధానంవల్ల నలుగురూ కలిసి ప్రశాంతంగా కాలం గడపడం వీరు నేర్చుకున్నారు.

1918 వ సంవత్సరారంభంలో బెల్జియంలోని ప్రజానీకం మీద జర్మన్లు తీసుకున్న చర్యలు ఫలానా తేదీలోపల మాను కోకపోతే మా శిబిరంలోని ప్రముఖులను ఉత్తరాఫ్రికాలోని ప్రతీకారచర్యాశిబిరానిక పంపుతామని మాకు తెలియజేసారు. ఈ దుర్దశనుంచి రక్షిస్తారేమో ఈ వార్త మీమీ బంధువు లకు తెలియజేయవలసిందని మాకు సలహాకూడా ఇచ్చారు. మామూలు జనంమీద ప్రతీకారం తీసుకునేకన్న బ్యాంకు డైరెక్టర్లు, హోటలు మానేజర్లు, పండితులు, వ్యాపారస్తులు, కళాకారులు మొదలయిన ప్రముఖులమీద తీసుకుంటే వారి వారి జిల్లాల ప్రజల దృష్టిని ఆకర్షించి నట్టవుతుంది. మాలో ప్రముఖులమని చెప్పుకునే చాలామంది నిజంగా ప్రముఖులు కారని దీనితో తేలిపోయింది. హోటళ్ళలో పనిచేసే వారు తాము హోటలు యజమానులమని చెప్పుకుంటే శిబి రంలో ప్రతిష్ఠఉంటుందని అలా చెప్పుకున్నారు. దుకాణాలలో పని చేసేవారు వ్యాపారస్తులమని చెప్పుకున్నారు. ఇలా చెప్పు కున్నందువల్ల తమకు వచ్చిన ప్రమాదాన్నిగురించి కనిపించిన

వారందరితో చెప్పుకుని ఏడ్చాను. కాని అంతా శుభాంతం గానే పరిణమించింది. బెల్జియన్లమీద తీసుకున్న చర్యలు రద్దుచేయబడ్డాయి. గరయిసాన్‌లోని ప్రముఖులకువారు నిజంగా ప్రముఖులయినా, కపట ప్రముఖులయినా ప్రతీకార భయం తప్పింది.

శీతాకాలం గడించింది. వసంతకాలం వచ్చింది. అల్సేటియన్ల కోసం ప్రత్యేకించబడిన శిబిరానికి నన్నూ నాభార్యని పంపాలని ఆజ్ఞలు వచ్చాయి. ఈ శిబిరం రెమీలో ఉంది. ఈ ఆజ్ఞ రద్దుచేయమని మేము వేడుకున్నాం కాని లాభం లేకపోయింది.

మార్చి ఆఖరున మమ్ములను రెమీకి మార్చారు. గరాయిసన్‌లోని శిబిరంలోలాగా ఇక్కడ రకరకాల జనం లేరు. ఇందులో ఉన్నది ముఖ్యంగా బడిపంతుళ్ళు, రైల్వే ఉద్యోగులు, అటవీశాఖ ఉద్యోగులు. కాని ఇదివరలో నే నెరుగున్న వారెందరినో ఇక్కడ కలుసుకోగలిగాను. వారిలో ముఖ్యులు గన్స్‌బాచ్‌లో బడిపంతులుగా పనిచేసిన జాన్ ఇల్టిన్ అనే ఆయన ఒకరు. రెండోవారు లీబ్రిచ్ అనే పాస్టరు. ఇతను నాదగ్గిర చదువుకున్న విద్యార్థి. ఆదివారం ప్రార్థనలు జరపడానికి అనుమతి రావడం మూలంగా ఇతనికి సహాయంగా తరుచు మతబోధచేసే అవకాశాలు నాకు లభించాయి.

ఈ శిబిరానికి గవర్నరు బాగ్నాడ్. ఈయన ఇదివరలో పోలీసు కమీషనరు పనిచేసి పింఛను పుచ్చుకున్నారు. ఈయన అధికారం కఠినంగా చెలాయించే మనిషికాదు. ఫలానా

వస్తువు తెచ్చుకోవచ్చునా అనే ప్రశ్నకు ఈయన ఇచ్చే జవాబు "నిజానికి యేదీ తెచ్చుకోవడానికి వీల్లేదు. కాకపోతే మీరు సబబుగా ప్రవర్తిస్తే కొన్ని వస్తువులు తెచ్చుకోవచ్చు" ఆయన స్వభావాన్ని వ్యక్తీకరిస్తుంది. ఆయన పేరును సరిగా ఉచ్చరించలేక 'మాన్సియర్ అల్బర్ట్' అని పిలుస్తుండేవాళ్ళం.

పగటిపూట మేము గడపడానికి ప్రత్యేకించిన గదిలోకి వెళ్ళేసరికి ఎందుకో నాకది చిరపరిచితమయినదిగా కనిపించింది. ఆ గదికి అలంకారాలేమీ లేవు. అసహ్యం గొలుపుతోంది. ఆ ఇనపపొయ్యిని, గదికి ఆ మూలనుంచి ఈ మూలకు ఉన్న ఆ పొగగొట్టం ఎక్కడ చూశాను చెప్మా? రహస్యం బయట పడ్డది. వాన్‌గాగ్ గీసిన చిత్రంలో వీటిని చూసాను. మేము నివసించే భవనం కోటమధ్యలో ఉంది. పూర్వం అది ఒకమఠం. ఇటీవల దీనిని పిచ్చిఆసుపత్రిగా మార్చారు. ఆ పిచ్చి ఆసుపత్రిలో కొంతకాలం ఉన్న వాన్‌గాగ్ ఈ గదిని అమోఘంగా చిత్రించి దానికి అమరత్వం సిద్ధింపజేశాడు. ఆ చిత్రంలోని పొయ్యి, పొగగొట్టం ఇవే. చలిగాలి తీవ్రంగా వీచినపుడు మాలాగానే ఆయనా బాధపడ్డారు, మాలాగానే ఆయనా తోటలో తిరిగారు.

ఈ శిబిరంలో నిర్బధింబబడిన వారిలో ఒక వైద్యుడు కూడా ఉండడంవల్ల నాకు వైద్యంపని లేకపోయింది. 'నాగరిక రాజ్యం' అనే గ్రంధరచనకు రోజల్లా గడిపే అవకాశం చిక్కింది. కాని ఇంతలో ఈ వైద్యుణ్ని తమ యుద్ధ ఖైదీతో మార్పిడి వేసుకుని ఇంటికిపంపించివేశారు. అందువల్ల నేను ఈ శిబిరంలో

వైద్యంచేయనారంభించింది. అయితే గరాయిసాన్‌లో ఉన్నంత పని ఒత్తిడి ఇక్కడలేదు,

గరాయిసాన్ [illegible] కొంతకాలానికి నా భార్య ఆరోగ్యం బాగు పడింది. కానీ ఇక్కడి చలిగాలి ఆమెకు సరిపడలేదు. ఈ[illegible]తిలో నే[illegible]కి ఆమె అలవాటుకాలేదు, పైగా నా ఆరోగ్యం [illegible]. బాల్యంలో గ్రహణితో బాధపడ్డా నేనూ [illegible] తిరిగి [illegible]స్తుందనే భయం ఎడతెగకుండా నన్ను వేధించసాగింది. కాస్తకే నేనూ నా భార్యా అలసి పోవసాగాము. కొన్ని నిర్దిష్టదినాలలో మమ్మందరినీ సైనికుల కాపలాతో [illegible] తీసుకువెళ్ళేవారు. మాకు తక్కినవారితో పాటు నడవాల్సి ఉండేదికాదు. ఖైదీలు గబగబానడిచేవారు. సాధ్యమయినంత దూరం నడవాలనీ, ఈ విధంగా వ్యాయామం చేయాలని తలచారు. మమ్ములనుమాత్రం గవర్నరు స్వయంగా వెంటబెట్టుకు వెళ్ళేవారు. ఆయనకు మా కృతజ్ఞతాభినందనాలు.

—...—

9

తిరిగి అల్సాసేలో

నా భార్య ఈ నిర్బంధంవల్ల ఇంటిమీద బెంగతో బాధపడుతోంది. ఇంతలో జూలై మధ్యలో మమ్మందరినీ తమ యుద్ధఖైదీలతో మార్పిడి వేసుకున్నారనీ కొద్దిరోజుల్లో స్విట్జర్లండు మీదుగా ఎవరి ఇళ్ళకు వాళ్ళను పంపించి వేస్తారనీ తెలిసింది. గవర్నరుకు వచ్చిన జాబితాలో నా పేరు లేదు. అదృష్టవశాత్తు ఈ సంగతి నా భార్యకు తెలియదు. జులై 12 రాత్రి మేలుకొలిపి మమ్ములను పంపించివేయమని తంతి వచ్చిందని త్వరగా ప్రయాణసన్నాహం కమ్మనీ చెప్పారు. ఈతడవ జాబితాలో నా పేరుకూడా ఉంది. సూర్యోదయం కాగానే తనిఖీనిమిత్తం మా సామానంతా బైట పడేశాము. 'నాగరికతా తత్త్వం' రచనకయి నేను వ్రాసుకున్న చిత్తుకాగితాలు పరీక్షించి కొన్ని పేజీలమీద ముద్రవేసి తీసుకువెళ్ళడానికి అనుమతి ఇచ్చారు. మా ఖైదీలంతా బైటికి వెళ్ళుతూండగా నేను వెనక్కి పరుగెత్తుకుని గవర్నరు దగ్గిరికి వెళ్ళాను. ఆయన కచేరీగదిలో విచారంగా కూర్చొన్నారు. ఈ ఖైదీలందరినీ విడిచిఉండడం ఆయనకి బాధాకరంగా ఉంది. ఇప్పటికీ మేము ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకుంటూనే ఉన్నాం.

టారాస్కన్ స్టేషనువద్ద దూరాన ఉన్న గూడ్సుపెట్టెలో రైలుకోసం నిరీక్షిస్తూ ఉండవలసివచ్చింది. మా సామాను

బరువుగాఉండేమో రైలుపట్టాలదాటి వెళ్ళలేకపోయాము ఇది చూసి శిబిరంలో నాచేత చికిత్సపొందిన ఒక అరబిటిమనిషి సహాయం చేయడానికి ముందుకువచ్చాడు. అతనికి సామానేమీలేదు. సరే అంగీకరించాను. ఎండ చుర్రుమంటోంది. ఒకరిపక్కన ఒకరం నడుస్తూ రైలుస్టేషన్దగ్గిర సామాను మోసుకోలేక బాధపడుతున్నవారికి ఇతని జ్ఞాపకార్థం తోడు పడతానని శపథం తీసుకున్నాను శపథం నిలబెట్టుకున్నాను. కాని ఒక క్షణమాత్రం దొంగలించే ఉద్దేశంతో సామాను మోయడానికి పూనుకున్నానని నన్ను అనుమానించారు.

టూరాస్కాన్, అయినాన్ మధ్య ఒకచిత్రం జరిగింది. ఒక స్టేషనులో ఒక సంఘంవారు మాకు ఘనస్వాగతమిచ్చి ఫలహారాలకు తీసుకువెళ్ళారు. ఫలహారాలు మంచి రుచికరంగా ఉన్నాయి. ఇంతలో మాకు స్వాగతమిచ్చినవారు కంగారుపడి తొందరతొందరగా నాలుగు ముక్కలు మాట్లాడి వెళ్ళిపోయారు. అసలు విషయం ఈ స్వాగతం. ఈ ఫలహారాలు మాకోసం కాదట! పొరబడ్డారు. ఉత్తరఫ్రాన్సులోని ఆక్రమిత ప్రాంతంనుంచి కొంతమంది నిర్బంధితులను స్విట్జర్లండు మీదుగా ఫ్రాన్సు పంపించివేస్తున్నారు. వారిని కొంతకాలం పాటు దక్షిణ ఫ్రాన్సులో ఉంచుకోవలసివచ్చింది. రైలురాగానే ఆ మనుష్యులం మేమే ననుకుని మాకు స్వాగం ఇచ్చారు. తీరా మేమూ ఫ్రెంచిభాషకు బదులు అల్సేటియన్ భాష మాట్లాడేసరికి పొరపాటు పడ్డామని గుర్తించారు. ఇలా భ్రమపడ్డ ఆ సంఘంవారు మాతోపాటు నవ్వడంతో ఈ తమాషా సమాప్తమయింది. కాని మాలో అధిక సంఖ్యాకులకు ఈ

గొడవ తెలియదు. తమకొరకే ఏర్పాటైన విందులో సుష్టుగా భోజనం చేశామని చిత్తశుద్ధిగా విశ్వసించారు!

మేము ప్రయాణం సాగిస్తున్నాము. ఇతర శిబిరాలలోని ఖైదీలను తీసుకువచ్చిన రైళ్ళెన్నో మా రైళ్ళకు ఆయా స్టేషన్లవద్ద తగిలించారు. జూలైలో మా రైలు ఇంత పొడుగయింది! రెండు పెట్టెలనిండా బట్టలు లేనివారు, కత్తులకు సానపట్టినవారు, తిండిలేక బోసిపోయిన వాళ్ళు, ఎక్కువగా ఉన్నారు.

స్విట్జర్లండు సరిహద్దు చేరుకున్నాము. మార్పిడి పొందే ఖైదీల రైలుకూడా సరిహద్దు చేరుతుందనే తెలిసేవరకు మా రైలును ఆపేశారు.

జులై 15 ఉదయం మేము జూరిచ్ చేరుకున్నాము. నాకు స్వాగత మివ్వడానికని మత విజ్ఞాన శాస్త్రాచార్యులు ఆర్నాల్డ మేయర్, సంగీత పాటకుడు కాఫ్మన్ తదితర మిత్రులు వచ్చి నను పిలిచేసరికి నేను ఆశ్చర్యంలో మునిగిపోయాను. నేను వస్తున్నానని వారికి కొన్ని వారాలక్రితమే తెలిసిందట! కాన్‌స్టన్సుకి ప్రయాణం చేసేటపుడు కిటికీలవద్దనే కాలమంతా గడిపాలి. స్విడ్జర్లండులోని పంటపొలాలను, శుభ్రంగా ఉండే ఇళ్ళను ఎంతచూసినా తనివితీరలేదు. ఆ ప్రాంతంలో యుద్ధ చిహ్నాలేలేవు.

కాన్‌స్టన్సులో దృశ్యాలు మహాభయంకరంగా ఉన్నాయి. ఇంతవరకు జనం తిండిలేక మాడిపోతున్నారని విన్నామేకాని చూడలేదు. ఇక్కడ మా కళ్ళముందు క్షామదేవత ప్రత్యక్షమయింది. వీధుల్లో ఎటుచూసినా పాలిపోయిన ముఖాలే!

శుష్కించిపోయిన దేహాలే! కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్నారు, నిలబడ గలుగుతున్నారు, ఆశ్చర్యం !

నా భార్యా తలిదండ్రులు వచ్చి మమ్మల్ని కలుసుకున్నారు. వారింటికి స్ట్రాస్ బర్గ్ వెళ్ళడానికి అనుమతి మాకు దొరికింది. తక్కిన వారితోపాటు నేనూ ఇంకోరోజు ఉండి అవసరమయిన వ్యవహారాలన్నీ పూర్తిచేసుకోవలసివచ్చింది. ఆరాత్రికి స్ట్రాస్ బర్గ్ చేరుకున్నాను. వీధులలో ఒక్క దీపమయినా వెలగడం లేదు. ఒక్క ఇంట్లోనుంచీ దీపం మిణుకుమినుకు మనడం లేదు. విమానదాడుల ప్రమాదం మూలంగా వీధులన్నీ చీకటిమయంగా ఉన్నాయి. మా అత్తమామలు నివసించే చోటకు చేరుకో కలుగుతానన్న ఆశలేదు. సెయింట్ థామస్ చర్చి సమీపంలో ఉన్న ఫిషర్ ఇంటికి దోవ కనుక్కోవడంకూడా కష్టమయింది.

గన్స్‌బాచ్ సైనిక విన్యాస మండలంలో ఉండడంవల్ల మా తలిదండ్రులను చూడడానికి అనుమతి నిమిత్తం అధికారులను అనేకసార్లు చూడవలసివచ్చింది. కోల్మార్ వరకు రైలు వెళ్ళుతుంది. ఆ పైన పదిమైళ్ళు కాలినడకన ప్రయాణం చేయాలి.

1913 లో నేను వదిలిపెట్టివెళ్ళిన లోయ ఇదేనా! పర్వతాల మీదనుంచి శతఘ్నులు మందంగా మోగుతున్నాయి. రోడ్లమీద తీగలమధ్యగా నడవవలసిఉంది. శత్రు శతఘ్నుల బారిపడకుండా ప్రయాణీకులను కాపాడడానికి తీగలు, వాటిమధ్య గడ్డి వేశారు. ఎక్కడచూచినా మరతుపాకులు నెలకొలపడానికి కట్టిన రాతిస్థావరాలే! వెనక నేను చూచి

నప్పుడు కొండలమీద చెట్టూచేమా ఉండేవి. ఇపుడంతా శూన్యంగా ఉంది. శతఘ్ని కాల్పులవల్ల కూలిపోయినవి అక్కడక్కడ కుప్పలుకుప్పలుగా పడిఉన్నాయి. ప్రతివారూ విష వాయు నిరోధక ముసుగులు (Gasmasks) వెంట ఉంచుకోవాలనే ఆజ్ఞాపత్రికలు గ్రామాలలో ఎక్కడచూసినా కనిపించసాగాయి.

గన్సబాచ్ కందకాలకు దగ్గరలోఉన్న పర్వతాలమధ్య ఉండడంవల్ల శత్రువుల శతఘ్నులకారికిగురై నాశనం కాలేదు. సైనిక పటాలాలమధ్య, శతఘ్నులు అమర్చిన ఇండ్లమధ్య నివసిస్తున్నా అక్కడిప్రజలు యుద్ధంజరుగుతున్నట్లే భావించడంలేదు. పగటివేళకూడా నిర్భయంగా రెండోపంట ఇంటికి చేర్చుకుంటున్నారు. మా తండ్రిగారికి ప్రమాదభయమేలేదు. విమాన దాడులు జరుగుతూంటే నలుగురితోపాటు వెళ్ళి దాక్కోకుండా చదువులగదిలో కూర్చుండి పోయేవారు. అధికారులతోను, సైనికులతోనుకలిసి ఉండనికాలం అంటూ ఒకటుండేదని ఆయన నేటికీ ఊహించలేక పోతున్నారు.

యుద్ధం అంటే ఉదాసీనం వహించేవారికి పంటకోత విషయం మహా ఆదుర్దాగా ఉంది. వర్షం చినుకు పడలేదు. పొలాలు ఎండిపోతున్నాయి. మైదానాలలో పచ్చిగడ్డి మొలవనేలేదు. పశువులశాలలోంచి పశువుల ఆకలి అరుపులు వినిపిస్తున్నాయి. ఎప్పుడయినా వాన మబ్బులు పట్టినా వాన కురవడంలేదు. గాలివీచి పొలాలలోఉన్న ఆ కాస్తతడీ ఆరిపోతోంది. క్షామదేవత ప్రళయతాండవం చేస్తోంది.

ఈ లోపున గన్స్‌బాచ్ రావడానికి నా భార్యకి అను మతి లభించింది.

పుట్టి పెరిగిన కొండలమధ్య ఉంటే శోష తగ్గుతుందని ఆశించాను. అంతేకాదు రెమిూలో ఉండగా ఆఖరి రోజులలో జ్వరపడ్డాను. ఆజ్వరం మధ్యమధ్య నన్ను తీవ్రంగా బాధిస్తూనే ఉంది. ఇది నయమవుతుం దనుకున్నాను. కాని నా స్థితి నానాటికీ విషమిస్తోంది. ఆగస్టు ఆఖరున తీవ్రజ్వరం, ప్రాణంతీసే నెప్పులు మూలంగా జార్డోలో వచ్చిన గ్రహిణి రోగఫలితమే ఇదంతాననీ, శస్త్రచికిత్స చేయించుకోవాలనీ నిశ్చయించుకున్నాను నా భార్యని వెంటపెట్టుకుని బయలు దేరాను. కోల్‌మార్ దిక్కుగా పదికిలోమీటర్లు చచ్చిచెడి నడిచి వెళ్ళితేనేగాని మాకు వాహనం అంటూ ఒకటి దొరక లేదు. సెప్టెంబరు 1 న స్ట్రాస్‌బర్గ్‌లో స్టోల్జ్ నాకు శస్త్రచికిత్స చేశారు.

పని చేయడానికి కొంచెం ఓపిక రాగానే స్ట్రాస్‌బర్గ్ నగర మేయరు ష్వాండర్ నన్ను పురపాలక ఆసుపత్రిలో నియ మిస్తానన్నారు. జీవయాత్ర గడపడం ఎలాగో నా కర్థంకాలేదు. అందుకని సంతోషంతో ఆయన సూచన అంగీకరించాను. చర్మవ్యాధుల శాఖ, రెండు స్త్రీ వార్డులు నాకు అప్పగిం చారు. సెయింట్ నికొలస్ చర్చిలో క్యూరేటుపదవికూడా ఇచ్చారు. అంతేకాదు నేను క్యూరేటుని మాత్రమే అయినా. ఉడగడానికి హక్కులేకపోయినా, సెయింట్ థామస్ చర్చి ఆవరణలో ఉండడానికి ఇల్లు ఇచ్చారు.

యుద్ధసంధి మూలంగా అల్సాసేల్లో జర్మన్ పరిపాలన అంతమయి ఫ్రెంచివారి పరిపాలన ప్రారంభమయింది. కొంత కాలంవరకు నేనే స్వయంగా సెయింట్ నికొలస్ చర్చిలో ప్రార్థనలు జరిపించాలిసి వచ్చింది.

ఇదవరలో ప్రార్థనలు జరిపించే గెరోల్డ్ జర్మనీకి వ్యతిరేకంగా మాట్లాడడంవల్ల అతనిని జర్మన్ అధికారులు తొలగించారు. ఫ్రెంచి అధికారులు ఆయనను తిరిగి ఇంకా నియమించ లేదు. నిటెల్ తర్వాతవచ్చిన ఎర్నెస్ట్ ఫ్రెంచివారికి అనుకూలుడు కాకపోవడంవల్ల రాజీనామా పెట్టవలసివచ్చింది.

యుద్ధ సంధికాలంలోనూ, తరవాత రెండు సంవత్సరాల పాటూ రైన్‌నంతెన వద్దనున్న సుంకాధికారులకు నేను చిరపరిచితుణ్ణయాను. జర్మనీలో అలమటిస్తున్న స్నేహితులకు పంపే నిమిత్తం రిక్షానిండా ఆహారపదార్థాలు వేసుకుని అక్కడికి వెళ్ళేవాడిని. ఈ విధంగా ఫ్రూ కోసిమా వాగ్నర్‌కు, ముసిలి చిత్రకారుడు హాన్స్ థోమాకు, అతని సోదరిఅగాథాకు సాయం చేయాలని నియమం పెట్టుకున్నాను. ఫ్రూ చార్లటీ షూమన్ ద్వారా హాన్స్ థోమాతో నాకు చాలాకాలంకిందటే పరిచయమైంది. ఆమె భర్తా, థోరా చిన్ననాటి స్నేహితులు.

—...—

10

ఆసుపత్రిలో వైద్యం, చర్చిలో మతబోధ

ఈ రెండు ఉద్యోగాలు చేస్తూ తీరుబడి సమయాలలో బాచ్ బృందగీతాల పల్లవులమీద పని చేయ నారంభించాను. అమెరికాలో ప్రచురణకు ఆఖరి మూడు సంపుటాల వ్రాత ప్రతి లాంబరెనీలో తయారుచేశాను గనుక, అవి అందగానే అచ్చుకు ఇచ్చి వేయాలని నా ఉద్దేశం. అయితే ఆ వ్రాతప్రతి నా చేతికి అందనూలేదు, అమెరికా ప్రచురణకర్త తొందర పెట్టనూలేదు. అందుకని ఈపని కట్టిపెట్టి 'నాగరికతా తత్త్వం' రచించడానికి ఉపక్రమించాను. ఆ ప్రచురణకర్త తొందర పెట్టినా ఆ మూడు సంపుటాలు ఇంతవరకు తయారు చేయలేక పోయాను.

ఆఫ్రికానుంచి 'నాగరికతా తత్వం' వ్రాత ప్రతికోసరం నిరీక్షిస్తూ ప్రపంచమతాలను, వాటిలోని ప్రపంచ దృక్పథాలను అధ్యయనం చేయసాగాను. నాగరికతను ప్రోత్సహించే నైతిక ప్రపంచ - జీవిత అస్తిత్వాన్ని తత్త్వశాస్త్రం ఎంత వరకు బలపరుస్తుందోనని పరిశీలించాను. అలాగే ప్రపంచ - జీవిత అస్తిత్వం, ప్రపంచ - జీవిత నిరాకరణ, నైతికత జుడాయిజంలో, క్రైస్తవ మతంలో, ఇస్లాంలో, జరాతుష్ట్ర మతంలో, బౌద్ధమతంలో, హిందూమతంలో, చీనావారి మత చింతనలో ఉన్నాయో స్పష్టం చేసుకోవడానికి యత్నిస్తూ

ఈ పరిశీలనల ఫలితంగా నాగరికత, నైతిక ప్రపంచ - జీవిత అస్తిత్వంమీంద ఆధార పడిందనే నా ఊహ బలపడింది.

ఇటువంటి పనులలో నేను నిమగ్నుడనయి ఉండగా 1919 క్రిస్మస్ పండుగలకు కొద్దిరోజులముందు ఆర్చిబిషప్ సోడర్‌బ్లామ్ ద్వారా 1920 ఈస్టరు పండుగల తర్వాత ఉప్సాలా విశ్వవిద్యాలయంలో ఓలస్-పెట్రీసంస్థపక్షాన కొన్ని ఉపన్యాసాలివ్వవలసిందని ఆహ్వానం వచ్చింది. ఈ ఆహ్వానం వస్తుందని నే నెన్నడూ ఆశించలేదు. యుద్ధకాలంనుంచీ స్ట్రాస్‌బర్గ్‌లో ఒంటరి జీవితం గడుపుతున్నపుడు, ప్రపంచం నన్ను మరిచేపోయిందనే భావించాను.

ఒక్కమాటే బయట ప్రపంచంతో సంబంధం కల్పించుకున్నాను. 1919 అక్టోబరులో ప్రయాణం చేయడానికి అనుమతి సంపాదించుకున్నాను. షిల్లింగుదగ్గరనుంచీ పోగుచేసి బార్సెలోనాలోని ఓర్ఫియోకటాలాకు చెందిన నా స్నేహితులకు ఆర్గన్ వాయించి వినిపించే ఉద్దేశంతో వెళ్లాను. ఇలాటి ప్రపంచంలోకి తిరిగీ ప్రవేశించడంవల్ల కళాకారునిగా నాకింకా కొంత విలువఉందని తెలిసివచ్చింది.

తిరుగు ప్రయాణంలో 'ఎర్నెస్ట్ రెనాన్' అనే యుద్ధ నావకు చెందిన కొంతమంది నావికులతో కూడా ప్రయాణం చేశాను. వారి టోపీలమీద ఎవరిపేరో వ్రాసిఉంది. అతను ఎలాంటివాడు అని అడగ్గా "అతన్నిగురించి మా కెవరూ చెప్పలేదు. బహుశా అది చనిపోయిన సేనాని పేరయి ఉంటుంది" అని జవాబిచ్చారు.

విజ్ఞానవేత్తలు నన్ను పూర్తిగా మరిచేపోయేవారేగాని జూరిచ్, బెర్నేలోని మత విజ్ఞానశాస్త్ర పరిషత్తుల ధర్మమా అంటూ అటువంటి దేమీ జరగలేదు.

తత్త్వశాస్త్రంలో, ప్రపంచ మతాలలో ప్రపంచ-జీవిత అస్తిత్వ సమస్యనుగురించి ఉప్సాలాలో ఉపన్యసిద్దామని నిశ్చయించుకున్నాను. దీనిమీద పని ప్రారంభించాను. కాని నేను ఆఫ్రికాలో వదిలివచ్చిన వ్రాతప్రతి ఇంకా రాలేదు. అందుకని తిరిగి వ్రాయవలసివచ్చింది. మొదట్లో ఇది కొంత బాధాకరమనిపించింది గాని తిరిగి వ్రాయడం నష్టకరం కాదని తరవాత తరవాత గ్రహించాను. సరే ఏంచేస్తాం? 1920 వేసంగిలో నేను ఉప్సాలానుంచి తిరిగివచ్చిన తరవాత ఆ వ్రాత ప్రతి ఆఫ్రికానుంచి నాకు చేరింది.

అయితే సంవత్సరాలనుంచీ నాలో రాజుకొంటున్న భావాలు మొదటిసారిగా ఉప్సాలాలో ప్రతిధ్వనించడం విన్నాను. అక్కడ ఉపన్యాసంలో జీవితంపట్ల శ్రద్ధాభక్తులనే దానిలోని ప్రధాన భావాలను పెంపొందించుకోవాల్సి ఉంటుందంటే నా హృదయం కదిలిపోయినా మాటలు పలికితే...

1919 సంవత్సరంలో తిరిగి శస్త్రచికిత్స చేయించుకోవలసి వచ్చింది. స్వీడనుకు అనుకోకుండా, కొనసాగుతూ జబ్బుతో వచ్చాను. ఉప్సాలాలోని శుభ్రమయిన గాలి, ఆర్చి బిషప్పుగారి ఇంట్లో దయాపూరిత వాతావరణం నా ఆరోగ్యం కోలుకోడానికి కారణాలయినాయి.

యుద్ధకాలంలో ఆసుపత్రి నడపడానికిగాను పారిస్ మత ప్రచారక సమితివద్ద, పారిస్‌లోని నా పరిచయస్తులవద్ద అప్పు

చేశాను. ఆ అప్పు తీర్చవలసినభారం నామీద ఉంది. ఒకమాటు షికారు చేస్తుండగా ఈ అప్పు విషయమయి నా ఆందోళన గ్రహించి, యుద్ధంమూలాన స్వీడన్‌కి ఆర్థికంగా బాధించింది కాబట్టి ఆర్గన్ ప్రదర్శనాలు, ఉపన్యాసాలు ఇస్తూ దేశమంతా తిరిగితే డబ్బు సంపాదించవచ్చు నని ఆర్చిబిషప్పు సలహా ఇవ్వడమేగాకుండా ఆదేశంలోని నగర పెద్దలకు పరిచయ లేఖలుకూడా ఇచ్చారు. మత విజ్ఞానశాస్త్ర విద్యార్థి ఎరియన్ సోడర్‌స్ట్రాం నాతో కూడా తిరగడానికి అంగీకరించాడు. వేదిక మీద చర్చిలో నా పక్కననిల్చొని అతని ఆసుపత్రిమీది నా ఉపన్యాసాలు వాక్యం తరవాత వాక్యం తర్జుమాచేస్తుంటే అది తర్జుమాఅని ఎవరూ అనుకోలేదు. స్వంతవాక్యాలుగానే భావించారు. దుబాసీద్వారా ఉపన్యాసకళలో ప్రావీణ్యం సంపాదించడం ఎంతమంచిదయింది! ఉపన్యాసకళలో ముఖ్యమయిందేమిటంటే, చిన్నచిన్న వాక్యాలలో స్పష్టంగా చెప్పవలచింది చెప్పడం, ముందుగానే దుబాసీతో కలిసి అతిజాగ్రతగా ప్రసంగపాఠం పరిశీలించడం, ఆశించినరూపంలో దుబాసీ ఉపన్యసించడం. ఈ సన్నాహంలో దుబాసీ వాక్యాల అర్థం తెలుసుకోవడానికి కష్టపడనక్కరలేదు. బంతి ఆటలో బంతిని అందుకుని ఇంకొకరికి అందించినట్టే శ్రోతలకు నా ఉపన్యాస వాక్యాలు అందిస్తాడు ఈ విధానం అవలంబిస్తే దుబాసీద్వారా శాస్త్రాలకు సంబంధించిన ఉపన్యాసాలుకూడా ఇవ్వవచ్చు. బాగా నేర్వని భాషలో ఉపన్యాసాలకు పూనుకుని తనుబాధ పడుతూ శ్రోతలను బాధపెట్టడంకంటె ఇది ఎంతో ఉత్తమ పద్ధతి.

పెద్దవి కాకపోయినా చక్కగా ప్రతిధ్వనించే స్వీడిష్ ఆర్గన్లు నాకెంతో సంతృప్తి కలిగించాయి. బాచ్ సంగీతం వాయించే విధానానికి ఇవి ఎంతో అనుగుణ్యంగా ఉన్నాయి.

కొద్దివారాలలోనే తొందరఅప్పులు తీర్చివేయడానికి వీలయినంత డబ్బు ప్రదర్శనాలవల్ల, ఉపన్యాసాలవల్ల సంపాదించాను.

జులైమధ్యలో స్వీడన్‌నుంచి బయలుదేరేటప్పుడు తిరిగి లాంబరెనీవెళ్ళి వైద్యం చేయాలని సంకల్పించాను. ఇంతవరకు ఈ విషయం ఆలోచించనేలేదు. తిరిగి అధ్యాపకవృత్తి చేపట్టాలనే ఊహాలోఉన్నాను. నేను స్వీడన్‌కు బయలుదేరేముందు వచ్చిన సూచనలనుబట్టి స్విడ్జర్లండులో నా ఆశ నెరవేరుతుందని భావించాను. 1920 లో జూరిచ్‌లోని మతవిజ్ఞాన పరిషత్తు నాకు గౌరవ డివినిటీపట్ట ప్రదానంచేసింది.



11

ఆఫ్రికా స్మృతులు

ఇంటికి చేరుకోగానే "ఆఫ్రికాలోని నా స్మృతులను" 'ఆదిమారణ్యాపుటంచున' అనే పేరుతో గ్రంథం రచించడానికి పూనుకున్నాను. ఉప్సాలాలోని లిండ్‌బ్లాడ్ ప్రచురణాలయం ఇటువంటి గ్రంథం వ్రాయమని నన్ను కోరింది. కాని ఇన్ని వేల పదాలలో గ్రంథం ముగించాలని షరతుపెట్టడంవల్ల ఈ పని ఏమంత తేలికయిందికాదు. వ్రాత పూర్తిచేసిచూస్తే కొన్ని వేలపదాలు తీసి వేయవలసివచ్చింది. అయితే ఏవితీసేయాలనేది పూర్తిగ్రంథం రచించడంకంటె ఎక్కువ తిప్పలు పెట్టింది. చివరికి కలహస్తకంమీద అధ్యాయం అంతా తీసి పారేయవలసిందే కాని నా కోరికమీద ప్రచురణకర్త ఆ అధ్యాయంతో సహా ప్రచురించడానికి అంగీకరించారు.

ఇన్ని వేల పదాలకంటె ఎక్కువ ఉపయోగపడే హద్దు పెట్టడం పుస్తకానికెంతో ఉపయుక్తమయింది. నాగరికతా తత్త్వం స్వీకరించడంలోకూడా నేను నా భావాలను స్వీకరించవలసి వచ్చింది.

ఈ గ్రంథం 1921 లో స్వీడిష్‌భాషలో ప్రచురించ బడింది. అనువదించింది గ్రెటాలాగర్‌ఫెల్ట్. ఆ సంవత్సరంలోనే ఇంగ్లీషు, జర్మన్ అనువాదాలు వెలువడ్డాయి. ఇంగ్లీషు లోకి నా స్నేహితుడు సి. టి. కాంపియన్ అనువదించారు.

తరవాత తరవాత డచ్చి, ఫ్రెంచి, డేనిష్, ఫిన్నిష్ భాషలలో కూడా వెలువడింది.

ఇందులోని బొమ్మలు రమణీయంగా ఉన్నాయి. రిచార్డ్ క్లాసెన్ 1914 లో లాంబరెనీకి కలపకొనడానికి వచ్చినప్పుడు ఆ చుట్టుపక్కల తీసిన ఛాయాచిత్రాల ననుసరించి ఈ బొమ్మలు గీయబడ్డాయి. ఈ గ్రంథంలో నేను [illegible] నా కార్యక్రమాలను [illegible] సమస్యల [illegible] ఇందు మూలంగా నాకు అవకాశం చిక్కలేదు.

ఈ ఆదిమవాసి జాతులవారి పరిపాలనను చెప్పే హక్కు మన తెల్లవాళ్ళకున్నదా? వారిమీద పరిపాలన సాగించి ఆర్థికంగా లాభం పొందే [illegible] అటువంటి హక్కు మనకు లేదు. [illegible] సుఖశాంతుల జీవనం గడిపే స్థితికి [illegible] సాధిస్తే మాత్రం అటువంటి హక్కు ఉంది. వారంతట వారు జీవించేఅవకాశం నిజంగాఉంటే వారిజోలికి మనంపోకుండా ఉండటం మంచిది. కాని ప్రపంచ వాణిజ్యం అందరినీ అలముకుంది. దానిని ప్రతిఘటించే శక్తి మనకీలేదు వాళ్ళకీలేదు. తమ స్వాతంత్ర్యం నశించి పోయిందని వాళ్ళు భావిస్తున్నారు. ఈ వాణిజ్యం మూలంగా ఆర్థిక, సాంఘిక సంబంధాలు సడలిపోయాయి. వాణిజ్యంద్వారా లభించిన ఆయుధాలు, అధికారం ఆధారం చేసుకుని నల్లజాతులవారిని బానిసలుగా తయారుచేశారు. కొద్దిమంది భాగ్యవంతులుకావడానికి ఈ నల్లజాతిజనం ఎగుమతీ వ్యాపారంలో పనిచేయవలసివచ్చింది. బానిసవ్యాపారపు రోజుల్లో

లాగానే ఈ జనమే వ్యాపారవస్తువులుగా తయారయారు. డబ్బుకి, తుపాకిమందుకి, బ్రాందీకి, పొగాకుకు అమ్ముడుపోతున్నారు.ప్రపంచ వాణిజ్యంవల్ల ఉత్పన్నమయిన ఈపరిస్థితి దృష్ట్యా వాస్తవిక స్వాతంత్ర్యం అనే సమస్య వీరికిలేదు. నల్లజాతికి చెందిన క్రూరపాలకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండడమా లేక పాశ్చాత్యరాజ్యాలవారిపాలనకింద ఉండడమా? ఇదే వారి సమస్య.

వలసరాజ్యాలను స్వాధీనపర్చుకుని పరిపాలించడానికి నియమించబడినవారు నల్లజాతి పాలకులలాగా అన్యాయాలకు, హింసకు, క్రూరకృత్యాలకు పాల్పడ్డారని వచ్చిన అప్రతిష్ఠలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. నేటికీ నల్లవాళ్లను పెట్టుతున్న బాధలను గురించిన సమాచారం అణచివేస్తే అణగారదు. ఇప్పుడు వీరికి స్వాతంత్ర్యం ఇస్తామన్నంతమాత్రాన వెనుక మనం చేసిన పాపాలు మాసిపోవు. మన చేతిలోవున్న అధికారాన్ని వాళ్లకి ఉపయోగపడేటట్లు సద్వినియోగించేస్తే నైతికంగా మన పాలనను సమర్థించుకోవచ్చు. ఇంతవరకు వ్యాపించిన 'సామ్రాజ్యవాద తత్త్వం'లో నైతిక విలువలున్నాయని వాదించవచ్చు! ఈ సామ్రాజ్యతత్వం బానిసవ్యాపారాన్ని అంతమొందించింది. ఈ ఆదిమజాతులవారు ఎడతెగకుండా యుద్ధాలు చేసుకోవడం ఆపింది. ప్రపంచంలో చాలాభాగానికి శాంతిని ప్రసాదించింది. ప్రపంచవాణిజ్యంద్వారా వలసలలోని ప్రజలను దోచుకోవడానికి వీలులేని పరిస్థితులను కల్పించడానికి పాటుపడుతోంది, ఒకేవేళల్లో ఇప్పుడు ప్రభుత్వాధికారులు వర్తకులను ప్రతిఘటించి కూలీలహక్కులు సంరక్షిస్తున్నారు. ఆ అధికారులనే

గనక అక్కడినుంచి పంపించివేస్తే ఆ కూలీలగతి ఏమికానున్నదో వర్ణించలేం.

ఈ ఆదిమజాతివారి దృష్టిలో స్వపరిపాలన అంటే ఏమిటో తెలుసుకోవాలంటే లైబేరియా నీగ్రో రిపబ్లికు వృత్తాంతం తెలుసుకోవాలి. అక్కడ గృహబానిసత్వం, అంతకంటె అధ్వాన్నమైన కార్మికులను ఇతరదేశాలకు పంపించడం, నేటికీ సాగుతూనేఉంది. అయితే ఈ రెండు పనులు 1930 అక్టోబరు 1 న అయినా కాగితంమీదనే నిషేధింపబడ్డాయి.

వలస తత్వప్రయోజనాలు, నాగరికతా ప్రయోజనాలు సంఘర్షణపడేటంత మనలేవు. ప్రపంచ వాణిజ్యానికి సాధ్యమయినంత దూరంగా ఉంటూ, తెలివిగల ప్రభుత్వపాలన కింద వ్యవసాయం చేతిపృత్తులు నేర్చుకుని ఈ ఆదిమజాతివారు స్థిరనివాసం ఏర్పాటుచేసుకోవడం ఉత్తమం. అయితే ప్రపంచానికి అతిశీఘ్ర అభివృద్ధిని సంపాదించు ఉత్సాహంనుంచి విరమించుకోవడానికి [illegible] ఇష్టపడదు. ప్రపంచ వ్యాపారస్తులుకూడా వీరివద్ద ముడిసరుకులనుకొని వాటికిబదులు వస్తువులను దిగుమతి చేయకపోరు. నిజమయిన నాగరికతగా వర్ణించదగిన వలస విధానం పూర్తిగా అనుకూలపడ్డప్పుడు ఇంటిమూలంగా అసాధ్యమవుతోంది. వ్యవసాయం, చేతిపృత్తులద్వారా కావలసిన వస్తువులను తమంతటతాము తయారుచేసుకోవడంలోనే నిజమయిన సౌభాగ్యం ఉంది. ఇలా చేయడానికి బదులు ప్రపంచ వాణిజ్యానికి కావలసిన ముడిసరుకులు అమ్మటమే వీరు పరమావధిగా పెట్టుకున్నారు. దీనివల్ల శీఘ్రధనం లభిస్తుంది. కాని ఆధనంతో

వాళ్ళు ఇతర దేశాలలో తయారయిన వస్తువులు, ఆహారపదార్థాలు కొంటున్నారు. అందువల్ల గృహపరిశ్రమలు దెబ్బతింటున్నాయి. వ్యాపారంకూడా కుంటుపడుతోంది. ప్రపంచానికి [illegible], పత్తి, కాఫీ, కోకో, కలప, ఖనిజాలు అమ్ముతున్న ఆదిమ జాతివారి పరిస్థితి ఇది.

కలప వ్యాపారం సాగాలనుకుంటే [illegible] చెట్టు [illegible] వ్యాపారపు [illegible] ఉపేక్షిస్తారు. [illegible] [illegible] [illegible] ఆహారపదార్థాలు కొనుక్కొని తింటారు.

గృహపరిశ్రమలకు వ్యాపారానికి తోడుగా [illegible] యాన్త్రిక [illegible] ఉపయోగించుకొని నాగరికతా [illegible] జనాభా ఎక్కువలేకపోతే దేశాభివృద్ధి. ప్రపంచవాణిజ్యానికి సమన్యాయం కుదుర్చుకోవటం కష్టం. ఎగుమతి వ్యాపారం వృద్ధి అవుతున్నదంటే ఆ వలస పురోవృద్ధి చెందుతున్నదని అర్థంకాదు. వినాశనమార్గం పట్టిందనికూడా అర్థం చెప్పుకోవచ్చు.

రోడ్లు, రైల్వే నిర్మాణంకూడా ఈ ఆదిమ జాతివారి విషయంలో క్లిష్టసమస్యగానే పరిణమించింది. మనుష్యులను సామానుమోసే దుస్థితినుంచి తప్పించడానికి రోడ్లు రైలు మార్గాలు అవసరమే. కరువురోజులలో కరువు ప్రాంతాలకు సునాయాసంగా ఆహారపదార్థాలు రవాణాచేయవచ్చు. వాణిజ్యంకూడా దినదినాభివృద్ధిగాంచుతుంది. కాని అవి దేశపురోభివృద్ధికి ఆటంకాలుగా తయారయ్యే ప్రమాదంకూడాఉంది. దేశావ

పరాలకు పోగా మిగిలిన కార్మికశక్తి కంటె ఎక్కువ వాటికి కావలసి వపుడు ఈ ప్రమాదం సంభవిస్తుంది. కార్మికులకు భోజన వసతులు ఎంత ఎక్కువగా ఇచ్చినా ఎక్కువగా ప్రాణనష్టం కలిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈరోడ్లు రైల్వేనిర్మాణం మూలంగా ఆయా ప్రాంతాలు నాశనం కావచ్చు. రైలుమార్గాలు వేసేముందు బాగా ఆలోచించి సరి నిర్ణయాలు చేయాలి. ప్రజాహిత కార్యాలు ఎంతో అవసరమయినవనీ సులభసాధ్యమయినవనీ చెప్తూ ఉన్నారు. కాని వాటిని నెమ్మది నెమ్మదిగా సాగించాలి. అవసరమయితే ఆపివేయాలి కూడా. అలాచేస్తే అనేకమంది ప్రాణాలు రక్షించవచ్చు.

[illegible] ప్రాంతాలలో ఉన్న పల్లెలను రోడ్డుదగ్గరకో రైలుమార్గందగ్గరకో తీసుకువచ్చి నెలకొల్పవలసి వస్తుంది. అయితే ఇష్టంలేకుండా [illegible] ఈ పని చేయకూడదు. అప్పుడైనా ఈ పల్లెవాళ్ళ మానవహక్కులను హరించే ఉద్దేశ్యం మాత్రం పనికిరాదు. కీర్తికాంక్షతో ప్రభుత్వాధికారులు యుక్తమయినవని తలచి ప్రవేశపెట్టిన నిర్బంధ చర్యలు ఈ వలసలలో ఎంత అసంతృప్తిని రేకెత్తించాయో తెలుసా ?

వెట్టిచాకిరీ సమర్థనీయమా కాదా అని నేడెంతో చర్చింపబడుతోంది. దీని విషయమై నా అభిప్రాయం ఇది : కొద్దికాలమయినా హెచ్చుకాలమయినా, స్వంత పనులకు ఎవరూ వెట్టిచేయించుకోరాదు. సన్నిహితబంధువులు వెట్టిచాకిరీ చేస్తామన్నా చేయించుకోరాదు. ప్రజాహిత కార్యాలకు మాత్రం అదైనా పభుత్వాధికారుల పర్యవేక్షణకింద వెట్టిచాకిరీ చేయించవచ్చు.

నానాటికి పన్నులు పెంచడం ద్వారా నల్లవాళ్ళకి వెట్టిచాకిరీ అలవాటుచేద్దామని భావించరాదు. పన్నులు కట్టేందుకు డబ్బుకోసం పనిచేస్తారు. కాని ఈ రహస్యవెట్టి బహిరంగవెట్టిలాగానే సోమారిపోతులను పనివంతులను చేయలేదు. అన్యాయం నైతిక ఫలితాలను ఇవ్వలేదు.

ప్రపంచంలోని ప్రతి వలసరాజ్యంలోనూ పన్నులభారం అమితంగా ఉంది. ప్రజలు పన్నులు ఇచ్చుకోలేకపోతున్నారు. అనాలోచితంగా ఈ వలసలకు భారీ సొమ్ము పెట్టుబడి పెడుతున్నారు. వాటి వడ్డీ అయినా ఇచ్చుకోలేని స్థితిలో అవి ఉన్నాయి.

నల్లవాళ్ల చదువు సంధ్యల సమస్య ఆర్థిక సాంఘిక సమస్యలతో ముడిపడి ఉంది. తక్కిన వాటిలాగా ఈ సమస్యా క్లిష్టంగా తయారయింది.

వ్యవసాయం, చేతివృత్తులు నాగరికతకు పునాదులు. ఈ పునాదులు ఉన్నచోట్లనే వ్యాపార మేధావృత్తులు అవలంబించేందుకు ఏర్పడదగిన పరిస్థితులు చక్కబడతాయి. కాని వలసలలోని నల్లవాళ్ళతో వ్యవహరించేటప్పుడు వ్యవసాయం చేతివృత్తులతో కాక చదువు సంధ్యలతో నాగరికత ప్రారంభమవుతుందని భావిస్తున్నాము. ఈ వలసలలోని పాఠశాలలు మతపాఠశాలలకు నకళ్ళు. వీటిలో తయారయిన 'విద్యావంతులు' కాయకష్టం తమ గౌరవానికి భంగకరమని భావించి వాణిజ్య మేధావృత్తులలో ఏదో ఒకటి అవలంబించాలని చూస్తారు. వ్యాపార సంస్థలలోగానీ ప్రభుత్వకచేరీలలోగాని తగిన ఉద్యోగాలు లభించనివారు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటారు. లేకపోతే జూదానికి దిగుతారు. వలసరాజ్యాలలోని విద్యావంతులు వ్యవసాయం,

చేతివృత్తులు అభివృద్ధిపర్చకపోగా అసలు వాటిని చేపట్టడమే లేదు. కిందితరగతి మనుష్యులుగా మారినప్పుడు ఆర్థికంగా, సాంఘికంగా విషమపరిస్థితులు ఏర్పడతాయి. వ్యవసాయానికీ చేతివృత్తులకూ విముఖులుకాకుండా సుముఖులయేటట్లు విద్యగరపడమే సరియైన వలసతత్త్వం. వలసలలోని పాఠశాలలలో విజ్ఞానంతోపాటు చేతివృత్తులన్నీ నేర్పాలి. ఇటుకలు కాల్చడం, ఇళ్ళు కట్టడం, మానులు చెక్కలుగా కోయడం, సుత్తీ ఉలీ పట్టడం వాళ్ళ నాగరికతకు విద్యకంటె ఎక్కువ అవసరం.

అన్నిటికంటే ప్రధానమయినది, ఈ ఆదిమజాతి నశించిపోకుండా నిరోధించడం. వ్యాపారంద్వారా లభించే మద్యం (Alcohol), మసం ఇచ్చిపెట్టిన రోగాలు, అదివరకె అక్కడ ఉన్న రోగాలు ఈ జాతి ఉనికికి ప్రమాదంగా ఉన్నాయి. అదివరకె అక్కడె ఉన్న రోగాలు మర్మరోగంలాగా వలసవిధానం ద్వారా లభించిన సంబంధాలమూలంగా నలుదిక్కులా వ్యాపించాయి. నేడు ఈ రోగం లక్షలాది జనాన్ని మ్రింగివేస్తోంది.

ద్రాక్షసారా, బీరు నిషేధించకుండా బ్రాందీ, రమ్ము నిషేధించడంవల్ల మద్యం దిగుమతిచేసినందువల్ల కలిగేహానిని అరికట్టలేము. వలసదేశాలలో ద్రాక్షసారా, బీరు యూరపులో కంటె ఎక్కువ హానికరమయినవి. ఉష్ణ, అర్ధోష్ణమండలాలలో ఇవి చెడకుండా ఉంచేందుకు కల్తీలేని మద్యం కలుపుతారు. బ్రాందీ, రమ్ము బదులు ఇటువంటిద్రాక్షరసం, బీరు విపరీతంగా వాడుతున్నారు. మద్యంవల్ల కలిగేప్రమాదాన్ని అరికట్టాలంటే ఏ రకమయిన సారాకూడా దిగుమతి కాకుండా నిషేధించాలి.

ఇంచుమించు అన్నివలసలలోను వ్యాధినిర్మూలనోద్యమం చాలా తీవ్రంగా ప్రారంభించారు. అదయినా చురుకుగా సాగుతోంది. [illegible] వైద్యశాస్త్రం ప్రసాదించిన ఆయు [illegible] ఉపయోగించి [illegible]

[illegible] ఎక్కువ [illegible] ? [illegible] సంఘం చాలామంది వైద్యులను పంపించాల. ఈ అనుభవం ద్వారా బాధఅంటే ఏమిటో, ఆదుర్దాఅంటే ఏమిటో తెలుసుకున్న వారు తాముపొందిన వైద్యసహాయం వలసలలోనివారుకూడా పొందేటట్లు చూడాలి. అటువంటివారు వారికి మాత్రమే చెందరు. వారు బాధపడుతున్నవారందరికీ సోదరులు. [illegible] జాతి [illegible] వలసలలో [illegible] ఈ 'సోదరుల' [illegible] సాధించాలో దానికి వైద్యులు దూరప్రదేశాలలో బాధపడుతున్న వారి మధ్య సాధించాలి. 'బాధితులసోదరసంఘం' అనే

దానిలోని ప్రాథమిక సత్యాన్ని ఆధారం చేసుకుని లాంబెరె నీలో అటవీ ఆసుపత్రిని స్థాపించడానికి సాహసించాను. ఈ సత్యం గుర్తింపబడింది. నలుదిక్కులా ఇపుడు వ్యాపిస్తోంది.

వలస దేశ ప్రజలకు మనంచేసే సహాయం సహాయం కాదు.మనం ఆ దేశాలలో కాలుపెట్టినదగ్గరనుంచి వారికి తెచ్చి పెట్టిన బాధలకిది పరిహారం. నేడు వలస దేశాలలో ఉన్న సమస్యలు రాజకీయ చర్యలద్వారా పరిష్కరించలేము. నూత్న విధానం ప్రవేశపెట్టాలి. నల్లవాళ్ళతో నైతికభావ వాతావరణంలో కలసిమెలగాలి. అప్పుడే ఒకరినొకరు అర్థంచేసుకోవడం సాధ్యమవుతుంది.

అటువంటి వాతావరణం సృష్టించడమే భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాలు సలక్షణమార్గం పట్టేటట్టు చేయడమే.

—o—

12

గన్స్‌బాచ్, విదేశ యాత్రలు

1921 లో 'పాం సండే' ముందు ఆదివారమునాడు బార్సిలోనాలోని ఒర్ఫియోకటాలోలో బాచ్ రచించిన 'సెయింట్ మాథ్యూ పాషన్' ప్రదర్శనంలో ఆర్గన్ వాయించాను. స్పెయిన్‌లో ఇది ప్రదర్శించడం ఇదే మొదలు.

రచన, ఆర్గన్ – ఈ రెంటినీ జీవనాధారం చేసుకోవా లని నిశ్చయించుకుని స్ట్రాస్‌బర్గ్‌లోని నా రెండు ఉద్యోగా లకు రాజీనామా ఇచ్చాను. ప్రశాంతంగా కూర్చుని 'నాగరి కతా తత్త్వం' రచించాలనే ఉద్దేశంతో నేను, నా భార్య, కూతురు గన్స్‌బాచ్‌కి మకాం మార్చాం. అన్నట్టు చెప్పడం మరిచాను.1919 జనవరి 14న నాపుట్టినరోజు పండగనాడు నాకు కూతురు పుట్టింది. తరచు గ్రంథాలయంలోని గ్రంథాలు చూడ వలసిఉంది. అందువల్ల మధ్యమధ్య ఎక్కువకాలం స్ట్రాస్‌బర్గ్‌లో గడపాలి. అలాంటప్పుడు ఉండడానికి కీర్తిశేషుడు పాస్కార్ ఫ్రీజ్ హార్టర్ భార్య నాకు మిద్దెమీదగది ఇచ్చింది.

ప్రయాణాలు తగలడంవల్ల నా రచనకు తరుచు ఆటంకం కలుగుతుండేది. నాగరికతా తత్త్వంమీదనో, ఆదిమ క్రైస్తవమత సమస్యలమీదనో ఉపన్యాసాలిమ్మని నన్ను ఆహ్వానించేవారు. లాంబరెనీలోని ఆసుపత్రి నడవడానికి నిధి

ప్రోగుచేయడానికి, మేము తిరిగి ఆఫ్రికా వెళ్ళితే మా కుటుంబ ఖర్చులు సమకూర్చుకోవడానికీ ఉపన్యాసాలు ఇవ్వవలసివచ్చింది.

1921 ఆకురాలుకాలంలో స్విట్జర్లండులో ఉన్నాను. అక్కడనుంచి నవంబరులో స్వీడన్ వెళ్ళాను. జనవరి ఆఖరున మాన్స్‌ఫీల్డు కళాశాలలో డేల్ స్మారక ఉపన్యాసా లివ్వడానికి ఆక్స్‌ఫర్డ్ వెళ్ళాను. ఆ తరవాత నేను బర్మింగ్‌హాంలోని సెల్లీ ఓక్ కళాశాలలో 'క్రైస్తవమతం– ప్రపంచమతాలు' అనే విషయంపై ఉపన్యసించాను. లండన్‌లోని మతశాస్త్ర అధ్యయన సంఘంలో పాలిన్ సమస్యలమీద ప్రసంగించాను. అంతే కాను, ఇంగ్లండులో ఆర్గన్ వాయిద్య ప్రదర్శనా లనేకం ఇచ్చాను.

1922 మార్చి మధ్యలో ఇంకా కొన్ని ఆర్గన్ వాయిద్య ప్రదర్శనాలు, ఉపన్యాసాలు ఇవ్వడానికి తిరిగీ స్వీడన్ వెళ్ళాను. ఆ తరవాత గట్టిగా పదిరోజులపాటు ఇంటిదగ్గిర ఉన్నానో లేదో మళ్ళీ స్విట్జర్లండ్ వెళ్ళాను.

1933 వేసంగిలో నిరాటంకంగా 'నాగరికతా తత్త్వం' రచించసాగాను.

ఆకురాలు కాలంలో తిరిగీ స్విట్జర్లండు వెళ్ళాను. ఆ తరవాత కోపెన్ హాగెన్ విశ్వవిద్యాలయ మత విజ్ఞానశాస్త్ర పరిషత్తుఆహ్వానంమీదనీతిశాస్త్రంమీద ఉపన్యాసాలిచ్చాను. వీటితోపాటే డెన్మార్కులో మరికొన్ని ఉపన్యాసాలు, అర్గన్ వాయిద్య ప్రదర్శనాలు ఇచ్చాను.

ప్రొఫెసర్ ఆస్కార్ క్రాస్ ఆహ్వానంమీద ప్రేగ్ వెళ్ళి

అక్కడ నాగరికతా తత్త్వంమీద 1925 జనవరిలో ఉపన్యసించాను. క్రాస్‌తో నాకు గాఢమైత్రి ఏర్పడింది.

ఈ కాలంలో నాకు కలిగిన అనుభవాలు ఎంతఅద్భుతమయినవి ! నేను మొదటిసారి ఆఫ్రికా వెళ్ళినపుడు మూడు త్యాగాలు చేయడానికి సిద్ధపడ్డాను. ఒకటి: ఆర్గన్ వాయించడం మానివేయడం, రెండు : నా కెంతో ప్రీతిపాత్రమయిన ఉపాధ్యాయ వృత్తి త్యజించడం, మూడు : జీవితకాలమంతా స్నేహితులమీద ఆధారపడుతూ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోల్పోవడం.

ఈ మూడు త్యాగాలూ చేశాను. వీటివల్ల నేనెంత కష్టపడ్డానో నా అంతరంగిక మిత్రులకు మాత్రమే తెలుసు.

అభ్యాసం కొంతను [illegible] పంజరిగింగో సరిగా అదే నా [illegible] జరిగింది. అతనికిలాగానే నాకూ [illegible] ఉద్యమాలకు అనుగుణ్యంగా [illegible] నాకు బహూకరించిన [illegible] జయించిన నా ఆరోగ్యం ఆర్గన్ వాయించడం [illegible] కుండా కాపాడాయి. ఆ [illegible] సంవత్సరాలు గడిపిన కాలంలో [illegible] బాచ్ గీతాలు ప్రశాంతంగా వాయించానేమో, [illegible] భావాలలోతులు గ్రహించగలిగాను. శిల్పంలో నిష్ణాతుడనయాను. యూరపు తిరిగివెళ్ళేసరికి పూర్వంకంటె ఎక్కువగా నను గౌరవించారు.

స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకవృత్తి త్యజిం చానన్నమాటేగాని అనేక విషయాలమీద ఉపన్యసించే అవకాశాలు లభించాయి. ఈవిధంగా ఆ త్యాగచింత లేకుండా పోయింది.

ఆర్థికస్వాతంత్ర్యం కొంతకాలంపాటు కోల్పోయాను. నిజమే కాని ఇప్పుడు రచనద్వారా, ఆర్గన్ వాయించడంద్వారా తిరిగీ ఆ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోగలిగాను.

పై మూడు త్యాగాలనుంచి విముక్తుడ నవడంవల్ల కలిగిన అనుభవం యుద్ధానంతరం వచ్చిపడిన కష్టనష్టాలను దాటేట్లు చేసింది, ఇంకా కృషిచేయడానికి, త్యాగాలు చేయడానికి సన్నద్ధుణ్ణి చేసింది.

1923 వసంతకాలంలో 'నాగరికతా తత్త్వం' మొదటి సంపుటాలు పూర్తయినాయి. ఆ సంవత్సరమే ప్రచురింపబడ్డాయి. మొదటి సంపుటంపేరు 'నాగరికతాపతనం, పునరుద్ధరణ.' రెండవదానిపేరు 'నాగరికత స్థితి.' మొదటి సంపుటంలో నాగరికతకు ప్రపంచ దృక్పథానికీగల సంబంధం వర్ణించి చెప్పాను.

నాగరికత పతనమవడానికి కారణం పందొమ్మిదో శతాబ్దపు తత్త్వశాస్త్రమే. ఆఫ్‌కలారాంగ్ కాలంనాటి నాగరికతా భావం నశించకుండా కాపాడేవిధానందీనికి అర్థంకాలేదు. 18 | శతాబ్దంలో నీతిమీద, ప్రపంచ దృక్పథంమీద సమాలోచన కొంతవరకే జరిగింది. దానిని కొనసాగించడమే కర్తవ్యమని గుర్తించవలసింది. కాని అలాజరగలేదు. అందుకుబదులు ఈ శతాబ్దపు తత్త్వశాస్త్రం అప్రధాన విషయాలలో తలము

కలువేసింది. మానవుని ప్రపంచ దృక్పథాన్వేషణతో సంబంధం తెంచివేసుకుని కేవలం తాత్త్విక చరిత్రాశాస్త్రంగా మారిపోయింది. చరిత్ర, విజ్ఞానశాస్త్రాల సమ్మేళనంనుంచి ప్రపంచ దృక్పథాన్ని సృష్టించుకుంది. నిర్జీవంగా తయారయి నాగరికత ఎడ సుముఖతను కాపాడలేకపోయింది.

నాగరికతపట్ల ప్రపంచదృక్పథం శక్తివిహీనంకాగానే దానికి భౌతికంగా ప్రమాదం ఏర్పడింది. యంత్రయుగం మూలంగా ఏర్పడ్డ పరిస్థితులవల్ల నాగరికత అసంభవమయింది. మానవునికి నాగరికతపట్ల ప్రపంచదృక్పథం లోపించినందున నాగరికతా నిరోధకశక్తులు ప్రతిఘటన లేకుండా విజృంభించి విషఫలితాల నిచ్చాయి. మానవునికి తీరికలేకుండాపోయింది. యథార్థ సంక్షోభావం నశించింది. ఆధ్యాత్మిక పారతంత్ర్యానికి, పైపై మెరుగులకు, చరిత్ర జీవితాల విలువల తప్పుడు అంచనాలకు, ఆ విలువలనుంచి జనించిన జాతీయతకు దాసుడయిపోయాడు. చివరికి మానవతా భావమే మానవునిలో లోపించింది.

యథార్థ నాగరికతాభావాలతో కూడిన ప్రపంచ దృక్పథాన్ని తిరిగి అలవర్చుకోవడానికి నూతన ఆలోచనా మార్గాలలో పయనించాలి. మన నైతిక విలువలమీద, ప్రపంచానికీ మనకుగల ఆధ్యాత్మిక సంబంధంమీద ఆలోచించడం ప్రారంభిస్తే అనాగరికతనుంచి నాగరికతకు చేరుకోగలము.

వ్యక్తులు, మానవజాతి నైతికంగా అభివృద్ధిచెంది సకల కార్యరంగాలలోను ఆధ్యాత్మిక- భౌతిక పురోగాభివృద్ధి సాధించడమే నాగరికత.

'నాగరికత-నీతి' అనే గ్రంథంలో నైతిక ప్రపంచ-జీవిత అస్తిత్వం సాధించడానికి పాశ్చాత్య మేధావివర్గం సాగించిన విఫలయత్న చరిత్రను చిత్రించాను. ప్రపంచమతాలలో వృద్ధి చెందిన నాగరికతపట్ల పపంచ దృక్పథంకోసరం కృషినికూడా వర్ణించేవాడినే కాని గ్రంథం పెరిగిపోతుందనేభయంతో మాను కున్నాను. అయినా ఆ విషయం ఇక్కడ కొద్దిగా ముచ్చ టిస్తాను.

ఉద్దేశ పూర్వకంగానే తత్వశాస్త్రానికి సంబంధించిన పారిభాషిక శబ్దాలు వదలివేస్తాను ప్రతిమానవుని మనసుకూ తట్టే అస్తిత్వ సమస్యమీంది ప్రాథమిక ఆలోచనలను రేకెత్తించ దలచి స్త్రీ పురుషులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

నీతికోసరం, ప్రగాఢ ప్రపంచ - జీవిత అస్తిత్వంకోసరం జరిగేపోరాటంలో ఏంజరుగుతోంది ?

నీతిసహేతుకమయినదని నిరూపించడానికి, ప్రపంచ - జీవిత అస్తిత్వంలోని అర్థం గ్రహించడానికి పూర్వ మేధావివర్గం బ్రహ్మాండంగా కృషిచేసింది. కాని కఠినతర్కం మూలంగా పరిత్యాగానికి లోనైపోయింది. ప్రపంచ కార్యకలాపాలలో పాల్గొన నిరాకరించే మేధావి ఆదర్శాన్ని స్వీకరించడంలో ఈ పరిత్యాగం వెల్లడవుతోంది.

మార్కస్ యూరీలస్, ఎపిక్టెటస్ మొదలయిన వారి వైరాగ్యం (Stoicism) సిద్ధాంతంలో నైతిక ప్రపంచ దృక్పథం తలయెత్తింది. భౌతిక, ఆధ్యాత్మిక పరిస్థితులను బాగు పర్చడానికిప్రపంచంలోప్రతివ్యక్తీ పాటుపడాలని శాసించింది. ఈ

ప్రపంచ దృక్పథం 'ఆఫ్‌కలరాంగ్'యుగంలో సహేతుకమయినదిగా మానవ హృదయాలమీద రాజ్యంచేసిన ప్రపంచ దృక్పథానికి పూర్వరంగమే చరిత్రలో ప్రప్రథమంగా ప్రత్యక్షమవడంవల్ల ఇది తన స్థానాన్ని ప్రతిష్ఠించుకోలేక పోయింది. సంస్కరణశక్తిని వ్యక్తం చేయలేకపోయింది. వైరాగ్య చక్రవర్తులు దీనిని ఆరాధించారు. దాని ప్రభావంతో పూర్వ ప్రపంచం పతనంచెందకుండా నిరోధించాలని యత్నించారు కూడా. కాని సామాన్య ప్రజానీకంమీద మాత్రం ఈ ప్రపంచ దృక్పథ ప్రభావం పడలేదు.

వైరాగ్య సిద్ధాంతం, 18 వ శతాబ్దపు హేతువాదం నైతిక ప్రపంచ - జీవిత అస్తిత్వాన్ని సాధించగలిగాయి. ప్రపంచాన్ని ఉన్నది ఉన్నట్టుగా అంగీకరించికాదు. ప్రపంచ సంఘటనలను సహేతుకమయిన, నైతికమయిన ప్రపంచ సంకల్పంగా భావించడంవల్లనే సాధించగలిగాయి.

మానవుని ప్రపంచ - జీవిత అస్తిత్వ నైతికసంకల్పం ప్రపంచ సంఘటనలలో విజృంభించిన శక్తి తనను తాను వ్యాఖ్యానించుకుంటుంది. జీవితదృక్పథం ప్రపంచ దృక్పథరూపం ధరించింది. కాని అదెంతవరకు జరుగుతోందో విస్పష్టం కావడంలేదు పైగా ప్రపంచస్వభావ విజ్ఞానఫలితమే తానని విశ్వసిస్తోంది.

తత్త్వశాస్త్రం ఎక్కడ నైతిక ప్రపంచ- జీవిత అస్తిత్వ భావాన్ని చేరుకుంటే అక్కడ ఇదే జరుగుతుంది. ప్రపంచ చరిత్ర గమనవ్యాఖ్యానంనుంచి ఈ సూత్రాన్ని రాబట్టుకుం

౹౹౧౭. ఈ వ్యాఖ్యానం ప్రపంచచరిత్ర గమనానికి అర్థం ఉందనీ, నైతికవిలువ ఉందనీ విస్పష్టం చేయచూస్తుంది. అంతే కాకుండా ఈ వ్యాఖ్యానం ఈ ప్రపంచ ప్రయోజనసేవలో నైతిక కార్య కలాపం ద్వారా ప్రవేశించేటట్టు చేస్తుంది

కాన్‌ఫ్యూసియస్, జరాతూస్ట్రాల నైతిక ప్రపంచ - జీవిత అస్తిత్వం ఇలా ఊహించబడిన ప్రపంచాన్ని విశదీకరించ డానికి వెనకటివాటినే ఆధారం చేసుకుంటుంది.

18 వ శతాబ్దపు నైతికయుక్తివాదంలో ప్రపంచాన్ని ఇలా వ్యాఖ్యానించడానికి కాంట్, ఫిచ్చే, హీంజెల్ మొద లయిన ఊహామాత్ర తత్త్వశాస్త్రజ్ఞులు పూనుకోలేదు. వీరు సంక్లిష్టమయిన మేధాక్రియలద్వారా దీనిని విశదీకరించారు. నైతిక ప్రపంచ - జీవిత అస్తిత్వ దృక్పథం, విజ్ఞాన సిద్ధాంత సమస్యను సరిగా పరిష్కరించడంద్వారాగాని, సకలకాలాలలో సంఘటనా ప్రపంచంగా జీవి వృద్ధిచెందేవిధానం సహేతుకంగా గ్రహించడంద్వారాగాని, లభిస్తుందనే సూత్రంతో ఇవి అంత మవుతాయి.

ఈ మహాసిద్ధాంతాలు ఉపయోగించే కృత్రిమ ఆలో చనా విధానంలో 19 వ శతాబ్దపు తొలిరోజుల్లోని విద్యావం తులు ఈ నైతిక ప్రపంచ - జీవిత అస్తిత్వ ప్రపంచ దృక్ప థాన్ని కలిగిఉన్నామని విశ్వసించారు. కాని వారి సంతోషం ఆట్టేకాలం నిలవలేదు. 19 వ శతాబ్దం మధ్యలో యాథార్థ, శాస్త్రీయ ఆలోచనా విధానపు ఒత్తిడికి ఈ గాలిమేడలు కూలిపోయాయి. పూర్తిగా భ్రమలు తొలగిపోయాయి. నిర్బం

ధంతోగాని ఉపాయంతోగాని ప్రపంచాన్ని విశదీకరించే యత్నం చింతన మానుకుంటుంది. వాస్తవికతతో రాజీపడి, నైతిక ప్రపంచ – జీవిత అస్తిత్వంతో మేళవించని కార్యకలాపాలకు, దానినుంచి కారణాలను స్వీకరించడానికి సిద్ధమవుతుంది. కాని వాస్తవికత దీనిని తిరస్కరిస్తుంది. మానవజాతి విషయంలో నైతిక కార్యకలాపానికి నిర్దిష్టస్థానం ఇచ్చే వ్యాఖ్యానాన్ని ప్రపంచం సహించలేదు.

చింతన ఇన్ని చిక్కులతో కూడిన ఈ వ్యతిరేక ఫలితాలను అంగీకరించదు. నైతిక ప్రపంచ – జీవిత అస్తిత్వ దృక్పథ ప్రభావం దానితో సంబంధించిన నాగరికతా ఆదర్శాల ప్రభావం ప్రపంచంలో లేదనే యథార్థంలోనే ఈ వ్యతిరేక ఫలితాలు గోచరిస్తాయి.

ప్రపంచాన్ని ఇతర విధానాలద్వారా వ్యాఖ్యానించి నైతిక ప్రపంచ – జీవిత అస్తిత్వాన్ని పొందడానికిచేసే యత్నం ఫలించే ఆశకావరావడంలేదు

ప్రపంచాన్ని యథాతథంగా తీసుకుంటేనే జీవితంయెడ శ్రద్ధాభక్తుల ప్రపంచ దృక్పథం లభ్యమవుతుంది ఇక ప్రపంచ మంటే సుఖదుఃఖాలు రెంటితోనూ కూడింది. ఔన్నత్యంలో నీచత్వం, అర్థంలో అర్థరాహిత్యం కలది. కాని చాలామందికి ఈ ప్రపంచం అర్థంకాని సమస్యగానే ఉంది ప్రపంచసంఘటనా క్రమంలోని అర్థం గ్రహించగలమనే ఆశవదులుకున్నా జీవిత సమస్య ముందు వణికి పోవలసిన అవసరం కనిపించదు. విశ్వవిజ్ఞానంతో సంబంధంలేని ప్రపంచంలో, 'జీవితంయెడ శ్రద్ధా

భక్తులు' ఆధ్యాత్మిక సంబంధం కల్పిస్తాయి. పరిత్యాగాంధ కారంనుంచి నైతిక ప్రపంచ - జీవిత ఆస్తిత్వపు వెలుగులోకి అది మనలను తీసుకువెళ్ళుతుంది.

ప్రపంచ పరిజ్ఞానంనుంచి జీవితదృక్పథాన్ని గ్రహించ వలసిన అవసరం ఇంకేమాత్రమూ లేదు. జీవితంయెడ శ్రద్ధా భక్తులమీాది సుముఖితలో జీవిత దృక్పథం ఉంది. ఈ జీవిత దృక్పథంలోనే మనం అన్వేషించే ప్రపంచదృక్పథం సంసిద్ధంగా ఉంది. ఆలోచనా పూర్వకంగా మనం మనకేసీ, మనచుట్టూ ఉన్న జీవకోటికేసీ చూచినప్పుడల్లా మనలో ఇది తిరిగి సిద్ధ మవుతుంది.

ప్రపంచంలో మనకు సంబంధం విజ్ఞానంద్వారాగాక అనుభవంద్వారా కలుగుతుంది. లోతుగావెళ్ళిన చింతన నైతిక మర్మంగా తయారవుతుంది. యుక్తి యుక్తమయినది యుక్తి విరుద్ధంగా మారుతుంది. చివరకంటూ లాగబడిన హేతువాదమే జీవితంయెడ శ్రద్ధాభక్తులు నైతికమర్మం.

నేను 'నాగరికత - నీతి' అనే గ్రంథం అచ్చుప్రూఫులు దిద్దుతూనే ఆఫ్రికాకు తిరిగివెళ్ళడానికి సామాను సర్దుకున్నాను.

1923 ఆఖరాలుకాలంలో కొంతకాలంపాటు అచ్చు వేయడం సాగలేదు. ఈ గ్రంథాన్ని అచ్చువేస్తున్న ముద్రా శాలను నోట్లు అచ్చువేయడానికి బల్గేరియా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

అల్సాసే, స్విట్జర్లండు, స్వీడన్, డెన్మార్కు, ఇంగ్లండు, జెకోస్లొవేకియా దేశాలలోని ప్రొటెస్టెంటు మతస్థులు నా ఉపన్యాసాలు విన్నారు. వారి మనస్సులు కరిగి ఆఫ్రికాలోని నా కార్యకలాపాలకు ధనసహాయం చేశారు. యూరపులో ఉన్న నా స్నేహితులుకూడా ఎక్కువగా తోడ్పడ్డారు.

ఆఫ్రికాకు బయలుదేరేముందు, బర్మింగ్‌హాంలోని సెల్లీ ఒకకళాశాలలో 'క్రైస్తవమతం – ప్రపంచమతాలు' అనేవిషయంమీద ఇచ్చిన ఉపన్యాసాలు అచ్చుకు సిద్ధపర్చాను. ప్రపంచ – జీవిత అస్తిత్వానికి, ప్రపంచ – జీవిత నిరాకరణకు నీతికి ఈ మతాలలో ఇచ్చిన ప్రాధాన్యతనుబట్టి తాత్త్విక దృక్పథంలో ఈ మతాల స్వభావాన్ని నిర్వచించడానికి ఈ ఉపన్యాసాలలో యత్నించాను. ఈ ఉపన్యాసాలను యథాతథంగా ప్రకటించ వలసినందున ఈ మతాలపరిశీలనను కొద్దిలో ముగించాను.

సామాను సర్దుకుంటూనే బాల్య, యవ్వన స్మృతులను వ్రాయడానికి కారకుడు డా॥ ఒ. ఫిస్టర్. ఈయన ప్రఖ్యాతమనోవిజ్ఞాన పరిశీలకుడు. జూరిచ్‌నివాసి. 1923 వేసవి ప్రారంభంలో స్విట్జర్లండులో ప్రయాణంచేస్తూ జూరిచ్‌లో రెండు గంటలు ఆగవలసివచ్చింది. అప్పుడు వీరిని చూడడానికి వెళ్ళాను వీరు నా దాహంతీర్చి విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పించారు. యువజన పత్రికలో ప్రచురించేందుకు నా బాల్యంలోని కొన్ని సంఘటలను చెప్పమనికోరారు. ఆ రెండుగంటలలో వారు

సంక్షిప్త లేఖన రూపంలో వ్రాసుకున్నది నాకు పంపారు. దానిని ప్రచురించవద్దనీ, దానిని నేనే పూర్తి చేస్తాననీ వారికి తెలియజేశాను. ఆ తరవాత ఆఫ్రికాకు బయలుదేరేముందు ఆదివారం మధ్యాహ్నం వాన మంచుకురుస్తున్న సమయంలో కూర్చుని ఇంతవరకు నేను చెప్పినదానికి ఉపసంహార వాక్యాలుగా వెనుకచూపుతో నా యవ్వన కాలాన్ని తలుచుకున్నపుడు నన్ను కదిలించివేసిన భావాలను అక్షరరూపంలో వ్రాసిఉంచాను.

13

రెండోసారి ఆఫ్రికాలో....

1924 ఫిబ్రవరి 14 న నేను స్ట్రాస్‌బర్గ్‌నుంచి బయలు దేరాను. నా భార్య ఆరోగ్యం బాగుండనందున ఈసారి ఆమె నాతో బయలు దేరలేదు. ఇంతవరకు ఆమె నాకోసం ఎంతో త్యాగంచేసింది. ఈ పరిస్థితిలో కూడా నేను లాంబారెనీ వెళ్ళడానికి అంగీకరించింది. ఆమెకు నేను సదా కృతజ్ఞుణ్ణి. నాతో కూడా నోయెల్ గిల్లెస్పీ అనే రసాయనిక శాస్త్ర విద్యార్థి బయలుదేరాడు. ఈయన ఆక్స్‌ఫర్డులో చదివాడు. కొన్ని నెలల పాటు ఈతని సహాయం పొందమని ఈయన తల్లి నాకు అప్పగించింది.

మేము బోర్డోలో నావ ఎక్కాం. అక్కడి సుంకశాఖాధికారి ప్రయాణీకుల సామాను పైపైన తనిఖీచేసి పోనిచ్చాడు. నామీద అనుమానం కలిగింది. నాతో కూడా జవాబు ఇవ్వవలసిన ఉత్తరాలు నాలుగు సంచులలో తీసుకు వెళుతున్నాను. ఈ ప్రయాణంలో వాటికి జవాబులు వ్రాద్దామనుకున్నాను. ఇన్ని ఉత్తరాలుకూడా తీసుకు వెళ్ళే ప్రయాణీకుడు బహుశా ఇంతవరకు ఆ అధికారికి తటస్థపడలేదు. అంతేకాకుండా ఆరోజుల్లో ఫ్రెంచి డబ్బు ఇంకో దేశానికి తీసుకువెళ్ళడం కఠినంగా నిషేధింపబడింది. ప్రయాణీకులుకూడా అయిదువేల ఫ్రాంకులు కంటెఎక్కువ తీసుకువెళ్లడానికి వీల్లేదు. నా ఉత్తరాలలో డబ్బు

దాచానేమోనని అతనికి అనుమానంవచ్చింది ఒకొక్కఉత్తరం తీసి పరీక్షగాచూస్తూ గంటన్నరగడిపాడు. రెండోసంచి అడుగు దాకాచూచి తలాడించి ప్రయోజనంలేదని వదలేశాడు

మే మెక్కినది డచ్చిసరుకుల నావ. పేరు ఆరిస్టీ. పశ్చిమ తీరంమీది ప్రదేశాలను బాగా తెలుసుకోవడానికి ఇపుడు అవకాశం చిక్కింది. ఏప్రిల్ 19 న సూర్యోదయం అయేసరికి మేము లాంబెరెనీ చేరుకున్నాం.

ఇనపరేకుల పాక, సగంపడిపోయిన గుడిసె ఇవీ నా ఆసుపత్రి అంతటికీ మిగిలాయి. ఏడు సంవత్సరాలు నేనిక్కడ లేనేమో తక్కిన భవనాలన్నీ జీర్ణించి కూలిపోయాయి. ఆసుపత్రినుంచి కొండమీది నా బంగాళాకు వెళ్లేదారి గడ్డితో పూర్తిగా కప్పిపోయి కనిపించడమేలేదు. బంగళా పైకప్పు చెడిపోయి కారుతోంది. దీనికి, ఇంకా కూలిపోకుండా ఉన్న రెండు ఆసుపత్రి భవనాలకు అవసరమయిన మరమ్మతులు చేయించడం మొదటిపనిగా పెట్టుకున్నాను. పడిపోయిన ఇళ్ళను తిరిగి కట్టించడానికి పూనుకున్నాను ఈ పని కొన్ని నెలలు పట్టింది సాయంకాలమయేసరికి అలిసిపోయేవాడిని. 1911 లో నేను 'సెయింట్‌పాల్ మర్మతత్వం' అనే గ్రంథం ప్రారంభించాను. దానిని ఇపుడు పూర్తిచేదామంటే ఈ అలసట ఒకటి వచ్చిపడింది.

ఉదయంపూట వైద్యం, మధ్యాహ్నంపూట భవన నిర్మాణం – ఇదీ ఈ నెలలలో నా జీవితం. వెనకటిలాగానే ఇపుడూ కలపవ్యాపారం జోరుగా సాగుతూండడంవల్ల కూలీలు కరువయినారు. ఆసుపత్రిలోని రోగులవెంటవచ్చినవారి సహాయం

నే నీ నిర్మాణంలో పుచ్చుకోవలసి వచ్చింది. వారయినా ఉసూరుమంటూ పనిచేసేవారు. లేకపోతే అవసరమయినరోజున వెళ్ళి ఎక్కడయినా దాక్కునేవారు.

ఈ కాలంలోనే ఒక కలపవర్తకుడు మాతోపాటు మధ్యాహ్న భోజనానికి వచ్చాడు. ఈయన పూర్తిగా ఆఫ్రికా మనిషిగా మారిపోయాడు. భోజనానంతరం నాతో మంచిగా మాట్లాడదలచి అన్నాడు: "డాక్టర్! మీరు హార్మోనియం అద్భుతంగా వాయిస్తారని నాకు తెలుసు. గెధీ గీతం ఒక్కటి విందామని ఉంది కాని తుపాను రాకముందే ఇంటికి చేరుకోవాలి."

1924, 1925 సంవత్సరాలలో రోగుల సంఖ్య నానాటికీ పెరిగిపోసాగింది. అందుకని ఇంకా ఇద్దరు వైద్యులను, ఇద్దరు నర్సులను యూరపునుంచి పిలిపించాను

చివరికి ఎలాగయితేనేం 1925 ఆకురాలుకాలంలో ఆసుపత్రిని పునర్నిర్మించాను. ఇక సాయంకాలం 'సెయింట్ పాల్ మర్మతత్త్వం' రచన ప్రారంభించవచ్చుగదాఅని సంతోషించాను దేశమంతటా జనం కలప కొట్టడంలో నిమగ్నులయి వ్యవసాయం వదిలేశారు. ఇంకేముంది కరువువచ్చిపడింది. అంతే కాదు. ఈ సమయంలో గ్రహిణికూడా తీవ్రంగా వ్యాపించ సాగింది. ఈ రెంటిమూలంగా నాకు, నా సహాయకులకు కొన్ని నెలలపాటు క్షణంకూడా తీరికలేకుండా పోయింది. ఆసుపత్రిజనానికి తిండికోసం అనేకసార్లు మా రెండు మోటారు పడవలలోను ప్రయాణంచేసి ఏమీదొరకకపోతే చివరికిధాన్యం సంపాదించుకువచ్చాము.

గ్రహిణి వ్యాప్తి చెందడంవల్ల ఆసుపత్రిని విశాలమయిన స్థలంలోకి మార్చవలసిన అవసరం కలిగింది. పూర్వం 50మంది రోగులు, వారి అనుచరులు ఆసుపత్రిలో ఉండేవారు. ఇపుడు ప్రతిరోజూ 150 మందికి బసచూపించవలసి వచ్చింది. ఇక్కడి మతప్రచారక సమితి తాలూకు స్థలానికి చుట్టూ కొండలు, గుంటలు, చిత్తడినేలా ఉన్నాయి. ఆసుపత్రిని ఎటూ విస్తరించ డానికి వీలులేదు.

అసలు ఆసుపత్రిని తిరిగి కట్టేటపుడే నాకీ ఆలోచన వచ్చింది కాని ఇంతమందిరోగులు ఎప్పుడూ ఉండవచ్చారా అనుకున్నాను. ఈ గ్రహిణిమూలంగా ఇంకో బెడదవచ్చిపడింది. ఈ అంటువ్యాధి సోకినవారిని వేరే ఉంచడానికి ప్రత్యేకంగా గదులు లేవు. గ్రహిణి రోగులకు దూరంగా ఉంచడానికి వీలులేక పోవడంవల్ల ఆసుపత్రిలోని వాళ్ళందరికీ ఈ వ్యాధి వ్యాపించే లాగాఉంది.

పిచ్చివాళ్ళని ఆసుపత్రిలో చేర్చుకునే విషయంలో ఇంకో చిక్కువచ్చింది. వాళ్ళకోసరం ప్రత్యేకించిన రెండు గదుల్లోనూ ఖాళీ ఉండేదికాదు. కొత్తవాళ్ళని చేర్చుకోకుండా తిరగగొట్టవలసి వచ్చేది.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రెండుమైళ్ళ దూరంలో ఉన్న ఇంకోస్థలానికి ఆసుపత్రిని మార్చాలని నిశ్చయించుకున్నాను. ఈ స్థలం నదికి ఎగువునఉంది. ఆసుపత్రిని కావలసినంతగా విస్త రించుకోవచ్చు గుడిసెలకు అస్తమానమూ మరమ్మతులు చేయవలసి వస్తోంది. అందుకని ఆసుపత్రిని మార్చేసందర్భంలో వాటిబదులు ఇనపరేకుల పాకలువేయ సాహసించాను. వరదం

నుంచి, వాగులనుంచి ఆసుపత్రిని కాపాడడానికి అజ్ఞాతయుగ (Prehistoric) మానవుడిగా తయారయాను. ఆసుపత్రిని మంచెలమీది గ్రామంలాగా ఇనపరేకులతో నిర్మించాను.

ఆసుపత్రి పనిఅంతా ఇపుడునాతోపాటు పనిచేస్తున్న డా. నెన్‌మనన్, డా. క్రెంజ్ అనేవారికి అప్పగించాను.

ఆసుపత్రి స్థలంలో పెరిగిన చెట్టుచేమా పడగొట్టేకూలీల మీద, ఆసుపత్రికట్టే కూలీలమీద సంవత్సరం నరగా నేనే అజమాయిషీ చేస్తున్నాను. ఈ కూలీలందరు రోగులకు అనుచరులు. స్వచ్ఛందంగా పనికి పూనుకున్నవారు. వీరు నామాట తప్పితే ఎవరిమాటా వినరు. చెట్లు కొట్టివేస్తున్న కూలీల జట్టు మీద అజమాయిషీ చేస్తుండగా ప్రేగ్ విశ్వవిద్యాలయ తత్వశాస్త్ర పరిషత్తు నాకు గౌరవ డాక్టరు పట్టా ఇచ్చినట్టు వార్త విన్నాను.

చెట్లు చేమాకొట్టి ఆసుపత్రి స్థలాన్ని శుభ్రంచేసి వ్యవసాయానికి పనికివచ్చేటట్లు చేశాను. అడవిని పంటపొలాలుగా మార్చాను! నా కెంతో సంతోషమయింది.

ఆసుపత్రిచుట్టూ నందనవనం నిర్మించాలనే ఉద్దేశంతో సంవత్సరాల తరబడి కృషిచేశాను. వందలకొలదీ పండ్ల చెట్లు నాటాను. కొంతకాలం అయేసరికి సమృద్ధిగా పండ్లు లభిస్తాయి. ఎవరికి కావలసినన్ని వారు తీసుకోవచ్చు. ఇక్కడ దొంగతన మన్నమాటే ఉండదు. అపుడే మామిడిచెట్లు, బొప్పాసిచెట్లు విపరీతంగా కాస్తున్నాయి. అనుపత్రి అవసరాలకు మంచి బొప్పాసిపండ్లు లభిస్తున్నాయి. ఇక మామిడిచెట్లు, అడవినిండా అవే. వాటిచుట్టూఉన్న ఇతర చెట్లను కొట్టివేయగానే తోటలుగా

ఏర్పడ్డాయి. ఇలా సూర్యరశ్మి తగలకుండా ఆడ్డగిస్తున్న పెద్దపెద్ద చెట్లను, మీాదపాకుతున్న తీగెను తొలగించగానే అవి కాపుపట్టాయి.

ఈ ఆడవులలో అనాదినుంచీ పండ్లవృక్షాలులేవు. నది ఒడ్డువెంబడే పూర్వముండున్న గ్రామాలనుంచి ఇవి అడవికి దిగుమతి అయాయి. పక్షులు పక్క గ్రామాలనుంచి ఏరుకువచ్చి పార వేసిన గింజలు మొలిచి తక్కిన చెట్లు వ్యాపించాయి. పూర్వం ఈ అడవులలో తినడానికి తగిన ఫలాలు లభ్యమయేవికావు. ఆహారపదార్థాలు అయిపోతే ప్రయాణీకులు మాడి చావవలసిందే. అరటి, మామిడి మొదలయిన ఫలవృక్షాలను పాశ్చాత్యులు పశ్చిమఇండియాదీవులనుంచి, తదితర ఉష్ణమండలదేశాలనుంచి తెచ్చి ఇక్కడ నాటినసంగతి అందరికీ తెలిసిందే.

వేడిమి, చెమ్మ మూలంగా ఇక్కడ పండ్లను నిలవ ఆరం జేయడంసాధ్యపడదు. చెట్టునుంచి కోయగానే కుళ్ళిపోవడం ఖిస్తాయి.

ఆసుపత్రి తోటలో అరటిచెట్లు ఎంతకాస్తున్నా రోగులకు చాలడంలేదు. అందువల్ల చుట్టుపక్కల గ్రామాలనుంచి అరటిపండ్లుకొని తెప్పించసాగాను. అయితే నేను కూలిపెట్టి కాయించిన పండ్లకంటె నల్లవాళ్లు తెచ్చేపండ్లు ఎంతోచవుక. కాని నల్లవాళ్లు శాశ్వతంగా ఒకచోటఉండరు. దేశాలవెంబడి తిరుగుతూంటారు. అందుచేత వాళ్ళు పండ్లచెట్లనుపెంచరు.

అరటిపండ్లుకూడా నిలవఉండవు. చుట్టుపట్ల కాపుతగ్గి ఎక్కువగా దొరకకపోవచ్చు. అందుకని ధాన్యం ఎక్కువగా నిలవజేయ వలవచ్చింది.

నేను ఇక్కడికి చేరుకోగానే కొత్తఆసుపత్రి పర్మించవం మంచిదేఅయింది. ఇందువల్ల మాకు కలిగిన అనుభవం ఇప్పుడు బాగా ఉపయోగించింది.

ఆసుపత్రిని తిరిగికట్టినంతకాలం మొహర్జాలీ అనే వడ్రంగి ఒక్కడే పనిచేశాడు. అతను లేకపోతే పని సవ్యంగా సాగేది కాదు. ఆఖరు నెలల్లో స్విడ్జర్లండునుంచివచ్చిన ఒక వడ్రంగి కూడా మాకు సహాయం చేశాడు

రెండు సంవత్సరాల అనంతరం తిరిగి యూరపువెళ్ళుదామని తలపోసాను. కాని సాగలేదు. మూడున్నర సంవత్సరాలు ఉండిపోవలసి వచ్చింది. అదేపనిగా ఎండలో తిరగడంవల్ల సాయంత్రమయేసరికి అలసిపోయేవాడిని. బుద్ధిమందగించేది. కలంపట్టడం సాధ్యమయేది కాదు. ఎలాగో ఓపిక జేసుకుని పియానో వాయిస్తూండేవాడిని. 'పాల్ మర్మతత్వం' మూలపడింది. కాని ఈ మూడున్నర సంవత్సరాలలో సంగీతం మాత్రం బాగా అభివృద్ధి పర్చుకున్నాను.

ఆఫ్రికాలో ఈసారి కార్యకలాపాన్ని 'మిఖెయిల్ జచ్-లాంబరెనీ' అనే గ్రంథంలో వర్ణించాను. పనిమధ్య విరామం దొరకినపుడు నా స్నేహితులకు సహాయకులకు తెలిసేందుకని చూచాయగా ఈ గ్రంథం వ్రాసాను.

నేను లేనపుడు ఆసుపత్రి పోషణకు చేయవలసినపని ఎమ్మా మార్టిన్ సతికి, రెవరెండు హాన్సచాయెక్ డి. డికి, నా బావమరది రెవ రెండు ఆల్బర్ట్ వాయట్ కి అప్పగించాను. ఏను, తదితరులు స్వచ్ఛందంగా సహాయం చేయకపోయిన

టయితే పని ఇంత ఎక్కువగా సాగేదుండేదికాదు.

కొన్ని కొత్తభవనాలు పూర్తిఅయాయి. 1927 జనవరి 21న పాత ఆసుపత్రినుంచి కొత్తఆసుపత్రికి రోగులను మార్చడం జరిగింది. ఆరోజు ఆఖరిసారిగా ఉన్నత్తరోగులను వెంటబెట్టుకుని వెళ్ళాను. కొత్త ఆసుపత్రిలో చెక్కనేల గదులలో వారు నివసిస్తారనే విషయం వారిసంరక్షకులు వారికి నచ్చచెప్పలేదు. పాతఆసుపత్రిగదులలో నేల చెమ్మగా ఉండేది.

ఆ సాయంకాలం నేను ఆసుపత్రిని సందర్శిస్తూంటే ప్రతి నగడునుంచీ, ప్రతి దోమతెరనుంచి నన్ను "చాలా బాగుంది, డాక్టర్, చాలాబాగుంది" అంటూ అభినందన పరంపరలు వచ్చిపడ్డాయి. నేను ఆఫ్రికాలో కార్యక్రమం ప్రారంభించిన తరవాత మొదటిసారిగా నాకుగూడ మానవ నివాసయోగ్యమైన భవనంలో నివసించసాగాను.

ఆసుపత్రిచుట్టూ చెట్లుచేమలను కొట్టివేసే కూలీల మీద అజమాయిషీ 1927 ఏప్రిల్‌లో అప్పుడే వచ్చిన సి. ఇ. బి. రస్సెల్ సతికి అప్పగించాను చెప్పినట్లు చేసేటట్లు చేయగలశక్తి ఆమెకుంది. ఆమె అజమాయిషీకిందనే తోటలు వేసే కార్యక్రమంకూడా ప్రారంభమయింది. ఈ ఆదిమ నివాసులు పురుషుల మాటకంటె తెల్లజాతి స్త్రీలమాటనే తల దాలుస్తారని నాటినుంచీ అనుభవంమీద తెలుసుకున్నాను.

ఆ సంవత్సరం వేసవిమధ్యలో ఇంకా కొన్నివార్డులు పూర్తి అయాయి. అప్పటికి ఆసుపత్రిలో చాలమంది రోగులకు వారితో వచ్చినవారికి వసతిచూపించగలిగే పరిస్థితి ఏర్ప

డింది. ఇటీవలి నెలలో రోగులసంఖ్య 140, 160 వరకు ఉంది. గ్రహిణిరోగులను వేరుగా ఉంచే ఏర్పాటుకూడా చేశాము. లండన్‌లోని గిల్డ్‌హౌస్ కాంగ్రగేషన్ సభ్యుడు అంబ్రోజ్ శామెరాకు – క్రాగ్ చనిపోతే అతని జ్ఞాపకార్థం ఏర్పర్చిన నిధులనుంచి ఇచ్చిన డబ్బుతో పిచ్చిరోగులకు భవనం కట్టించాము.

ఆసుపత్రి ఆంతరంగిక వ్యవహారాలు చూడడానికి అవసరమయిన ఏర్పాట్లన్నీ చేసి నా సహచరులకు ఆసుపత్రి అప్పగించి నేను ఇంటికి తిరిగి వెళ్దామని తలపోశాను. జూలై 21వ తేదీన నేను లాంబరెనీనుంచి బయలుదేరాను. 1924 వేసవి నుంచి మా ఆసుపత్రిలో పనిచేసిన మథిల్డెకోట్మన్ కన్య నాతో కూడా బయలుదేరింది. డా. లాటర్‌బర్గ్ సోదరి ఎమ్మాహౌస్క్నెచ్ కన్య లాంబరెనీలోనే ఉండిపోయింది. త్వరలోనే ఇంకా కొంతమంది నర్సులు ఆసుపత్రిలో చేరారు.

—o—

14

యూరప్‌లో రెండేళ్ళు-మూడవసారి ఆఫ్రికాలో

నేను యూరప్‌లో నివసించిన రెండు సంవత్సరాలలో ఎక్కువకాలం ఉపన్యాసాలివ్వడానికి, వాద్యగోష్ఠులు జరవడానికీ తిరగడంతో సరిపోయింది.

1927 ఆకురాలుకాలం, శీతాకాలం నేను స్వీడన్, డెన్మార్కులలో గడిపాను. వసంతకాలం- వేసవిప్రారంభకాలం, నేను హాలండు ఇంగ్లండులలో గడిపాను. మళ్ళీ ఆకురాలుకాలం, శీతాకాలం స్విడ్జర్లండు, జర్మనీ, జెకోస్లొవేకియాలలో ఉన్నాను.

లాంబెరెనె శిబిరంలో వనస్థితికి తట్టుకోలేక, కుటుంబ పరిస్థితులమూలంగానో ముందుగానే యూరపు తిరిగి వెళ్ళదలచిన డాక్టర్లు నర్సులకు బదులు ఇతరులనుపంపే పని ఎక్కువై నన్ను కలతపెట్టసాగింది. డా. ఐన్‌స్టలర్, డా. హెడిజర్, డా. స్టాల్డర్, డా. మాన్డేల్‌లను లాంబెరెనీ వెళ్ళడానికి ఒప్పించాను. వీరంతా స్విడ్జర్లండువారే. డా. ఎలిక్ స్టోల్జ్ అను స్విడ్జర్లండు డాక్టరు లాంబెరెనీ వెళ్ళతూ 1929 అక్టోబరులో బహుశా గుండె ఆగిపోవడంవల్ల గ్రాండ్‌బాసమ్ నౌకాశ్రయంలో చనిపోవడం మా కెంతో విచారకరమయింది.

యూరప్‌లోఉండగా తీరుబడిసమయాలలో నా 'పాల్ మర్మతత్వం' అనే గ్రంథం అచ్చుకు సిద్ధంచేయడంలో నిమగ్నుడనయినాను. వ్రాతప్రతిని మూడోసారిగా ఆఫ్రికాకు తీసుకువెళ్ళడం నా కిష్టంలేకపోయింది. తిరిగీ ఆ గ్రంథం

విషయంలో నిపుణ్ని డను కాగలిగాను. అధ్యాయం తరవాత అధ్యాయం పూర్తవుతూ వచ్చింది.

◊ ◊ ◊ ◊

"పాల్ మర్మత త్వం" ఆఖరు అధ్యాయం 1929 డిశం బరులో నాకిలో బోర్డ్‌లో పెక్ అగ్రాలమధ్య పీఠక క్రిస్‌మస్ పండుగనాటికి స్కేర్టు మీద వ్రాశాను. స్టేర్టుమీద నేను, నాభార్య, ప్రయోగశాలలో పనిచేయడానికి వచ్చిన మేరీ సెక్రటరీ కన్న లాంబరెనీ చేరుకున్నాము.

లాంబరెనీకి నేను రావడం ఇది మూడవసారి. దురదృష్ట వశాత్తు ఇంకా కొన్ని భవనాలు కట్టించవలసివచ్చింది. నేను లాంబరెనీ చేరుకునేసరికి గ్రహణీవ్యాధి దారుణంగా వ్యాపించి అప్పుడే తగ్గింది. వార్డులు చాలడం లేదు. పిచ్చివాళ్ళ భవ నంలో గ్రహణీవ్యాధిపీడితులను ఉంచవలసివచ్చింది. పిచ్చి వాళ్ళకోసం ఇంకొక భవనం కట్టాలి. ఈలోపున కలిగిన అను భవాలనుబట్టి కొత్తగదులు పాతవాటికంటె బందోబస్తుగా తేలికగా బాగా గాలివచ్చేటట్టుగా కట్టాము. ఆ తరవాత తీవ్ర రోగులకు వేరే పెద్దహాలు, ఆహారపదార్థాలు నిలవచేయడానికి దొంగలు చొరరాని ఒకహాలు, ఆసుపత్రిలోని నల్లఆర్డర్లీలకు గదులు కట్టించాను. ఆసుపత్రిలో పని చూసుకుంటూ నల్ల వడ్రంగి మోనెన్జలీ సాయంతో పన్నెండు నెలలలో ఈ పని అంతా పూర్తిచేశాను. వర్షపునీరు నిలవచేయడానికి పెద్ద పెద్ద సిమెంటు రిజర్వాయర్లు, భోజనాలు వగైరాలకు బాగా గాలి వీచే ఇంకో సిమెంటు భవంతి కట్టించాము.

1930 ఈస్టరులో శీతోష్ణస్థితికి తట్టుకోలేక నాభార్య దురదృష్టవశాత్తూ యూరపుకు తిరిగివెళ్ళిపోవలసివచ్చింది.

వేసవిలో అల్సేటియానుంచి డా. మోలాండరు అనే వైద్యుడు వచ్చి మా ఆసుపత్రిలో చేరాడు.

వందలకొలది కిలోమీటర్ల దూరంవరకు మా ఆసుపత్రి పేరు పాకింది. శస్త్రచికిత్స చేయించుకోవడానికి వారాలకు వారాలు ప్రయాణంచేసి జనం రాసాగారు. యూరపులోని మిత్రులదయవల్ల అన్నిహంగులూగల శస్త్రచికిత్సాలయం మాకు ఏర్పడింది. అంతేగాదు, వారి దయవల్ల ఉష్ణమండల వ్యాధుల కుపయోగించే ఖరీదయిన మందులతోసహా అన్ని మందులు మా ఆసుపత్రిలో ఉన్నాయి. ఆహారం కొనుక్కోలేని బీదరోగులకు తగినంత ఆహారం ఉచితంగా ఇచ్చే స్తోమత ఏర్పడింది. ఇప్పుడు లాంబెరెనీ ఆసుపత్రిలో పనిచేయడం చాలా హాయిగాఉంది. అలసిపోయేవరకు పనిచేయనక్కరలేకుండా ఇపుడు తగినంతమంది డాక్టర్లు, నర్సులు ఉన్నారు. ఇలా పని చేయడం సాధ్యమవడానికి కారకులయిన ఆసుపత్రిఅభిమానులకు మేమెంతో ఋణపడిఉన్నాము.

పూర్వంలాగా ఆసుపత్రిలో శక్తికిమించిన పని లేక పోయినా ఇంకా పని ఒత్తిడిగానే ఉంది. అయినా సాయంకాలంపూట సృజనాత్మక కార్యకలాపం చేపట్టడానికి ఉత్సాహం కలుగుతోంది. కాని తీరుబడిసమయంలో చేసే ఈ పని వారాలకు వారాలు ఆగిపోతోంది. శస్త్రచికిత్స రోగులనుగురించి, మామూలు రోగులనుగురించి నేను ఆందోళన చెందుతూండడంవల్ల వేరేపనిమీద ధ్యాసపోలేదు. అలాగే

ఈతడన ఆఫ్రికాలో నివసించినప్పుడు నా జీవితం కార్యకలాపా లను తెలిపే రచన మొదటగా సాగిద్దామనుకున్నానుగాని అదీ నెలలకు నెలలు తీసుకుంటోంది.

ఉపసంహారం

నాలో రెండుభావాలు చెలరేగసాగాయి. ఒకటి : ఈ ప్రపంచం నిగూఢమయింది. కష్టభూయిష్టమయింది. రెండు : మానవజాతి ఆధ్యాత్మికంగా పతనమయినకాలంలో నేను పుట్టాను. జీవితంయెడ శ్రద్ధాభక్తులతో నైతిక ప్రపంచం,జీవిత అస్తిత్వభావానికి దారితీసే చింతనద్వారా ఈ రెండు భావా లతో వ్యవహరించడానికి సంసిద్ధుడనయినాను. ఈ సూత్రంలో గట్టిపునాదులు, విస్పష్టమార్గం నాకు గోచరించాయి. చింతన ద్వారా మానవులను ఎక్కువ నిశితపరులుగను, విజ్ఞానవంతులు గను చేయాలనే లక్ష్యంతో ఈ ప్రపంచంలో నిలబడి పని చేస్తున్నాను.

చింతనను తిరస్కరించే ఈ యుగభావాన్ని నేను వ్యతి రేకిస్తున్నాను. చింతన తనముందున్న లక్ష్యాన్ని ఎన్నడూ చేరకపోవడమే దాని వైఖరిని స్పష్టంచేస్తుంది. విజ్ఞానికి అను గుణమయి, నైతికంగా సంతృప్తికరమయిన ప్రపంచ దృక్ప థాన్ని విస్పష్టంగా స్థాపించుకున్నదని అనేకసార్లు విశ్వసించింది కాని,అందులో విజయం లభించలేదనికూడా నిజమయింది.

మన జీవితాలకు అర్థం, ప్రయోజనం ఇవ్వగలవిధంగా ప్రపంచానికీ మనకీగల సంబంధాన్ని గురించిన, ప్రపంచాన్ని గురించిన ప్రస్తుతకాలపు ప్రశ్నలకు జవాబు చెప్పగలశక్తి చింతనకు ఎన్నటికయినా కలుగుతుందా అనికూడా అనుమా నం వేస్తుంది,

ఈ చింతనఎడ ఉపేక్షాభావమేగాక అందులో విశ్వాసం కూడా లేకుండాపోయింది. నేటికాలంలోని రాజకీయ, సాంఘిక మతసంస్థలు మానవుడు స్వంతంగా ఆలోచించుకుని ఒక నిశ్చయానికి రాకుండానూ, ఇతరులచే రూపొందించబడిన నిర్ణయాలు అతనివిగా చేసుకోవడానికి కృషి చేస్తున్నాయి. స్వంతంగా ఆలోచించుకుని స్వతంత్రభావాలు పెంపొందించుకునే మానవులు ఈ సంస్థలకు అననుకూలురుగాను, విపరీతమయినవారుగానూ తోస్తారు. వారు కోరినవిధంగా ఈ మానవులు వారి సంస్థలలో కలిసిపోతారనే నమ్మకం లేదు. నేటి సంస్థలు తాము ప్రాతినిధ్యం వహించే ఆధ్యాత్మికభావాలలో, అట్టి భావాలుగల మానవులలో తమశక్తి ఇమిడిఉందని భావించడం లేదు. సాధ్యమయినంత ఎక్కువ ఐక్యత, ప్రత్యేకతకోసం తంటాలుపడుతున్నాయి.

చింతనకు తన కర్తవ్యాన్ని నెరవేర్చేశక్తి లేకపోతున్నందుకు విచారించడానికి బదులు యుగతత్వం సంతోషిస్తోంది. ఎట్లాఉన్నా ఇంతవరకు చింతన సాధించిన విజయాలను సైతం గుర్తించడం లేదు. అంతే కాదు. ఇంతవరకు జరిగిన ఆధ్యాత్మిక ప్రగతి చింతనావిజయాలమూలంగానే జరిగిందని అంగీకరించడం లేదు. ఇంతవరకు సాధించలేకపోయినవాటిని భవితవ్యంలో సాధించగలుగుతుందేమోనని కూడా ఆలోచించడం లేదు. ఇటువంటి విషయాలను యుగతత్వం పట్టించుకోదు. వ్యక్తి చింతనను అప్రదిష్టపాలు చేయడానికి సాధ్యమయినన్ని మార్గాలా యత్నిస్తుంది. "యేమీ లేకపోయినా ఆ వున్నకాస్తా తీసుకోబడుతుంది" అనే సూక్తిని అనుసరించి వ్యవహరిస్తుంది.

స్వీయచింతనలో విశ్వాసం సడలిపోవడానికి నేటి మానవులమీద జీవితాంతంవరకు అనేక ప్రభావాలు పడుతున్నాయి. ఆధ్యాత్మిక జ్ఞానిసత్వభావం నేటిమానవులు విసే ప్రతీదానిలో, చదివే ప్రతీదానిలో కానవస్తున్నది. నిత్యం కలుసుకునే ప్రజలలో ఉంది. వారిని తనవారని వాదించే పత్రికలలో, సంస్థలలో ఉంది. అక్కడా ఇక్కడా ఏమిటి, అతని జీవితపరిస్థితులన్నింటిలోను విస్తరించుకుని ఉన్నది.

మానవులకు కావలసిన సత్యాలు, విశ్వాసాలు అతని మీద హక్కుకలిగిన సంస్థలనుండి తీసుకోవాలని చెవిదగ్గర ఇల్లుకట్టుకుని పోరుతోంది. యుగతత్వం మానవుని తన విషయం తాను ఆలోచించుకోనీయదు. పెట్టుబడి బాగా ఉన్న వ్యాపారస్తుడు అవి కొనండి ఇవి కొనండని ప్రకటనలద్వారా వస్తువులను మానవులపై రుద్దినట్లు విశ్వాసాలు బలవంతాన మానవులమీద రుద్దబడుతున్నాయి.

యుగతత్వంమూలాన నేటి మానవుడు తన చింతనసే సంశయించేస్థితికి కొనిరాబడుతున్నాడు. అధికారపూర్వకంగా వచ్చే సత్యాన్ని విశ్వసించేందుకే ఇలా సంశయాత్మకత చేయడం.

మానవుడు అతి శ్రమమూలంగా మనసును కేంద్రీకరించలేకపోవడంమూలంగా ఈ నిరంతరప్రభావాన్ని కావలసినంతగా ప్రతిఘటించలేకపోతున్నాడు.

స్వయంగా ఆలోచించడానికి తనకు అర్హతలేదనే నిర్ణయానికి రావడానికి అతని భౌతికబంధనాలు పనిచేస్తున్నాయి. రోజురోజుకీ పెరిగిపోతున్న విజ్ఞానరాశిఒత్తిడిమూలంగా ఆత్మవిశ్వాసాన్ని కూడా మానవుడుకోల్పోతున్నాడు. క్రొత్తగా

కనిపెట్టబడిన విషయా లనేకం ఎడతెగకుండా ప్రకటిత మవుతు న్నాయి. వాటి అర్థం గ్రహించగల స్థితిలో మానవుడు లేడు. అర్థం కాకపోయినా అవి యథార్థాలని అంగీకరించక తప్పడం లేదు. శాస్త్రీయ సత్యాలకూ మానవునికీగల ఈ సంబంధం మూలంగా ఆలోచనా విషయాలలో తన నిర్ణయాలను నమ్మ రాదనే భావానికి మానవుడు నెట్టబడుతున్నాడు.

ఈ విధంగా యుగతత్త్వానికి మనం లొంగిపోయేటట్లు యుగపరిస్థితులు చేస్తున్నాయి.

అనుమాన బీజాలు అంకురించాయి. యథార్థానికి ఆధునిక మానవునికి ఏమాత్రం ఆత్మవిశ్వాసంలేదు. పైకి ఆత్మవిశ్వాసంనటిస్తూ దానిముసుగులో విశ్వాస రాహిత్యాన్ని దాచుకుంటున్నాడు. భౌతిక విషయాలలో గొప్ప శక్తి సామర్థ్యాలు ఉన్నా ఆలోచనా శక్తిని ఉపయోగించక పోవడంవల్ల ఎదుగూబొదుగూ లేకుండా పోతోంది. అనేక నూతనవిషయాలను కనిపెట్టిన ఈ తరంవారు ఆలోచనను విడనాడేటంత భావ పతనం ఎలా పొందారో అంతుపట్టడం లేదు.

హేతువాదం, స్వతంత్రాలోచన లాంటివి అసంగత మయినవని ఈకాలంలో భావించబడుతున్నాయి. అంతేకాదు, 18 వ శతాబ్దిలో సముపార్జించుకున్న మానవ హక్కులలోని న్యాయం ఈ యుగంలో పరిహాసింప బడుతోంది. హేతు యుక్తమయిన చింతనలో నాకు విశ్వాసం కుదిరింది గత కాలంలోని హేతువాదం మొదట్లో కాల్పనికత్వ (Romanticism), ఆ తరవాత యథార్థ రాజకీయాలకు (Realpolitik) లొంగిపోయింది కాబట్టి హేతువాదంతో ఇక

నిమిత్తంలేదని భావించడం తప్పని నాతరంవారికి చెప్పగల చాను. ఈ యథార్థ రాజకీయాలు ఆధ్యాత్మికరంగం మీద, భౌతికరంగంమీద అధికారం చెలాయిస్తున్నాయి. ఈ రాజ కీయాల అవివేకానికి తలవొగ్గి కష్టపరంపరల్లో చిక్కుకున్న పురుకొత్తసేతువాదంలో విశ్వాసముంచి దానిలోనే ముక్తి సాధించడంకన్న గత్యంతరంలేదని ఈతరంవారు గుర్తిస్తారు.

చింతనా పరిత్యాగమంటే ఆధ్యాత్మిక క్షీణతను అంగీక రించడమే. స్వయంగాఆలోచించడంద్వారా సత్యాన్ని తెలుసు కోగలమనే విశ్వాసం లేనపుడే సందేహవాదం (sceptism) తలెత్తుతుంది. స్వయంగా సత్యాన్ని తెలుసుకునే ఆశ పరిత్య జించడం మూలంగా మానవులు అధికారరీత్యా ప్రచార రీత్యా రుద్దబడినదానినే సత్యంగా అంగీకరిస్తారనే భావంతోనే ఈ యుగాన్ని సందేహవాదంలో నింపాలని చూస్తున్నారు.

కాని వారి అంచనాలు సవ్యమయినవి కావు. సందేహ వాదాన్ని దేశంమీదికి వదిలితే మళ్ళీ దానిని అరికట్టడం సాధ్యంకాదు. స్వంత ఆలోచనలద్వారా సత్యాన్ని కనుగొన లేమని నిరాశపడినవారిలో కొద్దిమందిమాత్రమే ఇతరులనుంచి లభించిన సత్యంతో సంతృప్తి పడతారు. తక్కిన జనసామాన్య మంతా సందేహంతో కొట్టుకుంటూనే ఉంటారు. ఆలోచించ నవసరంలేని సుఖమయ జీవితానికి అలవాటుపడి వీరు సత్యం కోసరం, దాని ఆవశ్యకతకోసరం బాధపడరు.

సాధికార సత్యంలో ఎంత ఆధ్యాత్మిక తత్త్వం, ఎంత నైతికతత్త్వం ఉన్నా సందేహవాదాన్ని అంత మొందించలేదని, స్వయంగా సత్యాన్ని తెలుసుకోవచ్చని విశ్వసించలేని అసహజ

పరిస్థితి అలాగే ఉండిపోయి సహజస్ఖలితాల నిస్తుంది. సందేహ వాదమనే బురద నేలమీద సత్యమనే నగరం నిర్మించలేము. సందేహవాదం లోతుగా చొచ్చుకు పోవడం మూలంగా మన ఆధ్యాత్మిక జీవితం క్షీణించి పోతోంది. దీని ఫలితంగా అస త్యంతో నిండిన ప్రపంచంలో మనం నివసించవలసి వస్తోంది. సత్యాన్ని సక్రమంగా రూపొందించలేని మనం నాశనమయే తరుణం సమీపించింది.

సందేహవాదం విశ్వసనీయంగా తయారయింది. ఇది సమాకూర్చే సత్యం, చింతనలో జనించిన సత్యంయొక్క లక్ష ణాలను కలిగిఉండదు. బాహ్యలక్షణాలను మాత్రమే కలిగి నిర్జీవంగా ఉంటుంది. దాని ప్రభావం మానవులమీద పడు తుంది. కాని వారితో తాదాత్మ్యంపొందదు. సజీవమయినసత్యం ఒక్కటే చింతనలో జనించుతుంది.

చెట్టు ఒకేరకం పండ్లు సంవత్సరం సంవత్సరంకాస్తుంది. అవే. కాని కొత్తవి అలాగే శాశ్వత విలువగల భావాలు చింత నలోనుంచి తిరిగి ఆవిర్భవించాలి. కాని ఈయుగంలో సందేహ వాదమనే గొడ్డుమోతుచెట్టు కొమ్మలకు సత్యం అనే పండ్లు కట్టి దానిని ఫలవంతం చేయాలని చూస్తున్నారు.

మన స్వంత ఆలోచనలద్వారా సత్యాల్ని చేరుకో గల మనే విశ్వాసం కలిగినపుడే బయటనుంచి వచ్చే సత్యాన్ని ఆమోదించగలం. స్వేచ్ఛాచింతన పరిగాఢమయినదయితే ఎన్నటికీ ఆత్మపరత (Subjectivity) కిందకు దిగజారిపోదు. సంప్రదాయసిద్ధంగా సత్యంగా భావించబడుతున్న భావా లను తనస్వంత భావాలతో మథించి వాటిని విజ్ఞానంగా మార్చే

యత్నం చేస్తుంది.

సత్యాన్ని సాధించాలనే సంకల్పంమంత బలీయంగానూ చిత్తశుద్ధినిసాధించాలనే సంకల్పంఉండాలి.చిత్తశుద్ధిని ధైర్యంగా చూపించగల యుగంలోమాత్రమే ఆధ్యాత్మికశక్తిగా పనిచేసే సత్యం మన గలుగుతుంది.

అధ్యాత్మిక జీవితానికి చిత్తశుద్ధి పునాదిరాయి. మన తరంవారు చింతనను అలక్ష్యం చేయడంవల్లనే చిత్తశుద్ధి భావాన్నీ, దీనితోపాటు సత్యాన్నీ కోల్పోయారు. తిరిగి చింతనామార్గానికి పట్టించినపుడే మనం మన తరంవారికి సహాయపడగలం.

ఇలా చింతనామార్గానికి మన తరంవారిని పపించగల మనే విశ్వాసంతోనే నేను ఈ యుగతత్వాన్ని వ్యతిరేకిస్తు న్నాను

జీవితంయెడ శ్రద్ధాభక్తులు అనే ధోరణిలో సందేహ వాదంమీాది ధ్వజం ఎత్తడానికి చింతన సహజంగా తగి ఉన్నది. అది ప్రాథమికం.

విశ్వానికీ మానవునికీ గల సంబంధాన్ని గురించిన మూల సమస్యలనుంచీ, జీవితఅంతరార్థంనుంచీ, సన్మార్గస్వభా వంనుంచీ ప్రాథమిక చింతన బయలుదేరుతుంది. ప్రతిమానవుని లోనూ ప్రేరణద్వారా ఉద్దీపితయే చింతనతో తక్షణం సంబంధంకలిగి ఉంటుంది. ఆచింతనలో ప్రవేశించి దానిని విశాలవంతము ప్రగాఢ అయిన దానినిగాచేస్తుంది.

అటువంటి ప్రాథమిక చింతన వైరాగ్య (Stoicism) వాదనలో కనిపిస్తుంది. నేను తత్వశాస్త్ర చరిత్ర అధ్యయనం

చేసేటపుడు ఈ వైరాగ్య వాదననుంచి తప్పించుకుని దాని తర వాత వచ్చిన విభిన్నమయిన చింతన ద్వారా నా మార్గాన్ని అనుసరించడం కష్టమయిపోయింది. వైరాగ్యవాదనా ఫలితాలు నన్ను సంతృప్తిపరచలేక పోయాయన్నది నిజమేకాని, ఈ విధ మయిన సామాన్య తత్త్వవాదన సరియయినదనే భావం నాకు కలిగింది దీనిని మానవులు ఎలా పరిత్యజించారో నాకు అవ గాహన కాలేదు.

వైరాగ్య వాదన సూటిగా తన లక్ష్యంవైపు పయ నిస్తుంది అందరికీ అర్థమవుతుందికాని అగాధమయినది. అసం తృప్తికరమయినా తాను గుర్తించిన సత్యాన్ని పూర్తిగా విని యోగించుకుంటుంది. ఆ సత్యానికి జీవం పోస్తుంది అందులో చిత్తశుద్ధి భావం ఇమిడి ఉంది. ఆలోచనలను సమీకరించుకుని అంతర్ముఖులు కమ్మని మానవులను ప్రబోధిస్తుంది. మానవు లలో బాధ్యతాభావాన్ని రేకెత్తిస్తుంది. ఈ కారణాలవల్ల వైరాగ్యవాదన గొప్పదనే అభిప్రాయం నాలో కలిగింది.

మానవుడు ప్రపంచంతో అధ్యాత్మిక సంబంధం కలిగిం చుకుని దానితో ఐక్యమవాలనే వైరాగ్య వాదనలోని మూల సూత్రంలో సత్యం ఉందనే భావంకూడా నాకు కలిగింది. వైరాగ్య వాదన సహజమున తత్త్వశాస్త్రం, ఆది చివరికి మర్మవాదంతో (Mystcism) అంతమవుతుంది. ఇదే దాని సారాంశం.

వైరాగ్య వాదంలోని చింతనలాగానే లావ్-సే చింతన కూడా ప్రాథమికమయినదే. సామాన్య చింతనద్వారా మాన వుడు ప్రపంచంతో ఆధ్యాత్మిక సంబంధం కలిగించుకుని దానితో

ఐక్యతను జీవితంద్వారా రుజువుపర్చుకోవాలనేదే వారి తత్త్వం లోని ప్రధానాంశం.

అందుచేత గ్రీకుల వైరాగ్య వాదానికీ, చీనా వారి వైరాగ్య వాదానికీ ఎంతో సంబంధం ఉంది. గ్రీకుల వైరాగ్య వాదం బాగా పురోవృద్ధిగాంచి, హేతుయుక్తమయిన చింతన లోనుంచి జనించింది. ఇక చీనావారి వైరాగ్య వాదం సహజ చింతనలో జనించింది. వీరి సహజ చింతన పురోవృద్ధి పొందక పోయినా ప్రగాఢమయినది. ఇదే ఈ రెండు వైరాగ్య వాదన లలో తారతమ్యం.

పాశ్చాత్య, ప్రాచ్య తత్త్వశాస్త్రాలలో జనించిన ఈ ప్రాథమిక చింతన తాను సంపాదించుకున్న నాయకత్వాన్ని నిలబెట్టుకోలేకపోయింది. అప్రాథమిక మయినదానికి తన స్థానాన్ని కోల్పోవలసివచ్చింది. దీని ఫలితాలు సంతృప్తికరంగా లేవుకాబట్టే విఫలమయి పోయింది ఆధ్యాత్మికంగా పురోవృద్ధి గాంచిన మానవుని జీవించాలనేసంకల్పంలోని ఉత్సాహాన్నీ, నైతిక విద్యలను ప్రేరేపించే దానినీ అర్థం చేసుకోలేక పోతు న్నది. అందువల్ల గ్రీకుల వైరాగ్య వాదం పరిత్యాగ ఆద ర్శాన్ని దాటిపోవడం లేదు. చీనావారి వైరాగ్యవాదన సభ్యతను దాటిపోవడం లేదు. ఈ సభ్యత పాశ్చాత్యులకు చిత్రంగా ఉంటుంది.

మానవునికి సహజమయిన నైతిక ప్రపంచ – జీవిత అస్తిత్వ చింతన, మానవుని గురించీ, మానవునికీ – విశ్వానికీ గల సంబంధాన్ని గురించీ సామాన్య హేతుయుక్త చింతనతో సంతృప్తికరంగా ఎన్నడూ ఏకీభవించదనే తత్త్వశాస్త్ర చరిత్ర

వివరించి చెబుతోంది. దీనికంతకీ కారణం ఈ రెండూ ఒక దానితో ఒకటి ఇమడలేక పోవడమే. అందువల్ల ఇవి చింతనను చుట్టుకోనను పట్టించి, తద్వారా తమ లక్ష్యాన్ని చేరుకోవాలని చూస్తాయి. ఈ విధంగా ప్రాథమిక చింతనతోపాటు వివిధ రూపాలలో అప్రాథమిక చింతనకూడా తలెత్తుతూంటుంది. చుట్టూ వ్యాపించి దానిని పూర్తిగా మరుగుపరుస్తుంది.

నైతిక ప్రవర్తనా సంకల్పం ప్రయోజనకారి అని చిత్రించే ప్రపంచాన్ని విశదీకరించే దిక్కుగా ఈ చుట్టుకోవను తీసుకుపోతాయి. ఎపిక్టెటస్, మార్కస్ యురీలియస్‌ల వైరాగ్యవాదంలో, 18 వ శతాబ్దపు హేతువాదంలో, కాన్ ఫ్యూసియస్, మెన్సియస్, తదితర చీనా మేధావుల వాదనలలో మానవునికీ – ప్రపంచానికీ గల సంబంధాన్ని గురించిన ప్రాథమిక సమస్యలతో ప్రారంభమయి, నైతిక లక్ష్యాలతో కూడిన ప్రపంచ సంకల్పంవరకు ప్రపంచ సంఘటనలను సమీక్షించి నైతిక ప్రపంచ – జీవిత అస్తిత్వాన్ని తత్త్వశాస్త్రం చేరుకుంటుంది. బ్రాహ్మణ మతంలో, బౌద్ధమతంలో, తదితర భారతీయ మతాలలో, స్కాపెన్ హార్ మతంలో కాలావధులకు బద్ధమయిన మానవజీవితం నిష్ప్రయోజనమైనది. అందువల్ల దానిని శీఘ్రం అంతమొందించడం మంచిది. ప్రపంచం కోసం, జీవితం కోసం ఆత్మార్పణ చేయడమే మానవుని వివేక కృత్యం.

ఈ విధమయిన చింతనతోపాటు తాత్త్విక రంగంలో అందులోనూ ముఖ్యంగా పాశ్చాత్య తత్త్వశాస్త్ర రంగంలోకి ఇంకొక విధమయిన చింతన ప్రవేశించింది. ఈ చింతనలో

ప్రపంచానికీ - మానవునికీ గల సంబంధాన్ని గురించిన సమస్య లకు ప్రాధాన్యం లేదు. విజ్ఞాన స్వభావాన్ని గురించి, హేతు యుక్తమయిన చింతను గురించి, విజ్ఞాన శాస్త్రాలను గురించి, మన సత్వ శాస్త్రం, సాంఘిక శాస్త్రాలను గురించి, తదితర విషయాలను గురించి ఎక్కువగా పట్టించుకొంటుంది. ఈ సమ స్యలన్నీ తత్త్వశాస్త్రానికి సంబంధించినవని భావిస్తోంది. లేక పోతే వివిధ శాస్త్రాల ఫలితాలను పరిశీలించి ఒక క్రమంలోకి తీసుకురావడమే తన విధిగా తలపోస్తోంది. మానవుని తనను గురించీ, తనకూ - ప్రపంచానికీ గల సంబంధాన్ని గురించీ ఆలోచించమని ప్రబోధించడానికి బదులు వివిధ శాస్త్రాలను అతని ముందుపెట్టి జీవిత దృక్పథాన్నీ, ప్రపంచానికీ - అతనికీ గల సంబంధాన్నీ రూపొందించుకోవలసిందని కోరుతుంది. ఈ విషయాలన్నిటిలో ప్రపంచంలో ఉండీ, ప్రపంచంలో జీవించే మానవునిగాగాక, ప్రపంచం దగ్గరఉండీ, బయటనుంచి దానిని గురించి ఆలోచించే మానవునిగా భావించి హితబోధ చేస్తుంది.

మానవునికీ - ప్రపంచానికీ గల సంబంధాన్ని ఏదో అనాలోచితమయిన దృక్పథంనుంచి చూడడమో లేక పూర్తిగా విస్మరించడమో చేస్తుంది. కాబట్టే పాశ్చాత్య తత్త్వ శాస్త్రంలో ఐక్యత, అనుగుణ్యత కొరవడినాయి. అందు వల్లనే అది కృతకంగా, విపరీతంగా, అసంపూర్ణంగా, వ్యాకు లంగా కనిపిస్తుంది. కాని అది సుసంపన్నమయినది; సార్వజనీన మయినది. ఇందులోని వివిధ మతాలు ఒక దానిలో ఒకటి చొచ్చుకుపోతున్నా వివిధ దృక్పథాలనుంచీ, ప్రపంచ దృక్ప థాన్ని గురించి ఆలోచించగలుగుతుంది.

భవిష్యత్ప్రపంచ తత్వశాస్త్రం పాశ్చాత్య పాశ్చాత్యేతర చింతనల సమన్వయంలోనుంచికంటె ప్రాథమికా, ప్రాథమికచింతనసమన్వయంనుండే ఉత్పన్నమవుతుంది.

మనకాలపు మేధాజీవితానికి మర్మవాదం దూరంగా వైదొలగుతుంది. ఇదికూడా ఒకవిధమయిన ప్రాథమిక చింతనే. వ్యక్తిని ప్రపంచంతో ఆధ్యాత్మికసంబంధం పెట్టుకోకుండా ప్రత్యక్షంగా పనిచేస్తోంది. కాని హేతుయుక్తమయిన చింతన ద్వారా ఇదిసాధ్యమవుతుందేమోనని భయపడుతూ అంతరజ్ఞానాన్ని ఆశ్రయిస్తుంది. ఈ అంతరజ్ఞానంలో చింతన చురుకుగా పనిచేస్తుంది. ఒకవిధంగా చూస్తే గతకాలంలోని మర్మవాదం చుట్టుదారులు తొక్కే ఒకవిధమయిన చింతనకే దారితీస్తుంది. హేతుయుక్తమయిన చింతఫలితంగా వచ్చినవిజ్ఞానంమాత్రమే సత్యమని మనం భావించడంవల్ల పైనచెప్పిన మర్మవాదమును రూపొందించే విశ్వాసాలు అవి ప్రకటింపబడి రుజువు చేయబడినరూపంలో మనకు ఆధ్యాత్మికనిధి కాజాలవు. అంతే కాదు, అవి సంతృప్తికరంగాకూడా లేవు. గతంలోని మర్మవాదంలోని నైతికత చాలా అల్పమని చెప్పకతప్పదు. అది మానవులను అంతర్ముఖులను చేయగలుగుతుందేగాని సజీవ నైతికతామార్గం పట్టించదు. క్రియాత్మకమయిన నైతికతలో మానవులను అంతర్ముఖులను చేసే ప్రపంచ దృక్పథానికి దారితీసే విశ్వానికి జీవితానికి ఆధ్యాత్మికసంబంధం ద్వారా ప్రపంచదృక్పథ సత్యాన్ని నిరూపించవలసిఉంటుంది.

మన యుగలక్షణమయిన చింతనారాహిత్యాన్ని తొలగించడానికి ప్రపంచాన్ని వివరించడంలో చుట్టుదారులు

తోక్కే అప్రాథమిక చింతనగాని, నిగూఢ అంతరజ్ఞానంగాని ఫలప్రదంగా పనిచేయజాలవు. మానవులకు సహజమయిన సామాన్యచింతనను తీసుకుని వృద్ధిచేసే ప్రాథమిక చింతనకు మాత్రమే సందేహవాదంమీద అధికారం ఉంది. ఒకే ఒక మార్గాన సంపాదించిన చింతనా ఫలితాలను మానవుల ముందుంచే అప్రాథమిక చింతన వారి స్వంతచింతనను నిలబెట్టలేకపోతోంది. పైగా వారి స్వంతచింతనను తొలగించి ఇంకోవిధమయిన చింతనను వారిలో నెలకొల్పుతోంది. ఇంకో విధమయిన చింతనను ఆమోదించడంవల్ల స్వంతచింతన బలహీనపడిపోతుంది. ఇది బయటినుంచి వచ్చిన సత్యాన్ని ఆమోదించడమే. అంతేకాదు, సందేహవాదం వేపు అడుగు వేయడమే. ఈవిధంగానే జర్మన్‌తత్వశాస్త్రంలోని గొప్పగొప్ప వాదనలు ఆరంభంలో ఎంతో ఉత్సాహజనకంగా ఉన్నా పందొమ్మిదవ శతాబ్దారంభంలో సందేహవాదం అభివృద్ధిచెందడానికి కావలసిన ప్రాతిపదికలు తయారుచేసిపెట్టాయి.

ఇంకోసారి మానవులను చింతనాపరులుగా చేయాలంటే వారి జీవితానికి కావలసిన విజ్ఞానాన్ని సముపార్జించుకోవడానికి వారి స్వంతచింతనను ఆశ్రయించేటట్లు చేయవలసి ఉంటుంది. జీవితంయెడ శ్రద్ధాభక్తులనుంచి జనించే చింతనలో ప్రాథమికచింతన కానవస్తుంది. భూమి అడుగునుంచి చాలా దూరం ప్రవహించే ప్రవాహం తిరిగి భూమిపైకి వస్తుంది.

ఇపుడు ప్రాథమిక చింతన ప్రపంచ-జీవిత అస్తిత్వానికి చేరుకుంటోందనే నమ్మకం భ్రమ కాదు. చింతన పూర్తిగా వాస్తవికతఅయిపోయిందనే విషయంతో దీనికి సంబంధముంది.

ప్రపంచం సంఘటనల సమ్మేళనం అనే దృష్టితో ఇది వ్యవహరిస్తోంది. ఈ సంఘటనల సమ్మేళనంలో మానవుడు చేరుకునే ఆధ్యాత్మికసంబంధం పరిత్యాగంద్వారా దానికింద ఆధ్యాత్మికస్థానాన్ని సంపాదించుకోవడమే. దానికి సహజంగా లొంగిఉండడమే. ఇటువంటి ప్రపంచభావంలో మానవుని చేష్టలకు అర్థం, ప్రయోజనం ఉందనుకోవడం అసాధ్యం. తనను అణచివేసే ఈ సంఘటనల సమ్మేళనానికి బానిసగా మానవుడుండలేడు. ప్రపంచ-జీవిత అస్తిత్వానికి, నైతికతకు అతని మార్గం అవరోధింపబడుతుంది.

ఈవిధంగా ప్రపంచాన్ని నిర్జీవంగా అసంపూర్ణంగా ద్యోతకంచేయడంవల్ల కలిగిన అవరోధంవల్లనే సహజమార్గాన చింతన చేసుకోలేనిదానిని ఒకవిధమయిన ప్రపంచ వివరణ ద్వారా చేసుకోవాలని అది విఫలప్రయత్నం చేస్తుంది. సముద్రానికి పయనించే నదిలాంటిదీ చింతన. నది పర్వతశ్రేణులచే దారిమధ్య అడ్డగింపబడుతుంది. చుట్టుమార్గాన సముద్రాన్ని చేరుకోవాలని నీరు యత్నిస్తుంది. కాని లోయలలో పడి వాటిని నింపుతుంది. కొన్ని శతాబ్దాలతరవాత నిలవనీరు ఏదోవిధంగా కట్టను తెంచుకొంటుంది.

ప్రపంచం ఒక్క సంఘటనలతోకూడిందే కాదు. జీవితంతోకూడిందికూడా. నా చేరువలోకి వచ్చినంతవరకు ప్రపంచంలోని జీవితంతో నేను తటస్థవిధానమేగాక క్రియాత్మకమయిన విధానంకూడా అవలంబించాలి. సజీవమయినదాని సేవకు నేను పూనుకోగానే నాలో చురుకుదనం వస్తుంది. ప్రపంచంమీద దీని ప్రభావం వల్ల అర్థవంతం, ప్రయోజనకారి అవుతుంది.

ఒకసారి సాధించిన తరవాత ఒక విషయం ఎంత చిన్నదిగా స్పష్టమయినదిగా కనిపించినా ప్రపంచంఎడ నిర్జీవ భావానికి బదులు జీవితంలో నిండిన యథార్థ ప్రపంచభావాన్ని నిలవడానికి ఎంతో కాలం పరిణతి చెందాలి. సముద్రంలో నుంచి లేచిన పర్వతశ్రేణిమీద సున్నపు పొరలను వర్షం తుడిచిపెట్టిన తరవాతనే ఆ పర్వతశ్రేణిలో మనకు గోచరించినట్లుగా ప్రపంచదృక్పథవిషయాలలో వాస్తవిక చింతనమీద అవాస్తవిక చింతన పొరలాగా కప్పుపడిఉంటుంది.

మానవునికి ప్రపంచానికిగల వాస్తవిక సంబంధ ప్రశ్నకు జీవితంఎడ శ్రద్ధాభక్తులనే భావం వాస్తవిక ప్రత్యుత్తరం ఇస్తుంది. అస్తిత్వంగల ప్రతీదీ, తనలాగే జీవించాలనే సంకల్పరూపమని మానవుడు భావిస్తాడు. ఈప్రపంచంలో అతనికి తెలిసింది ఇంతే. ఈ ప్రపంచంలో తటస్థ విధానం క్రియాత్మకవిధానం అవలంబిస్తాడు. జీవితసమ్మేళనంలోని సంఘటనలకు ఒక వేపున తలవంచుతాడు. ఇంకో వేపున అతనిచేరువకు వచ్చిన జీవితాన్ని వృద్ధిలోకి తీసుకురాగలడు, నాశనం చేయగలడు.

మానవుని జీవితం అర్థవంతం కావాలంటే ప్రపంచంలో అతని సహజసంబంధాన్ని ఆధ్యాత్మికస్థాయికి తీసుకురావాలి. ప్రపంచంఎడ తటస్థతవహించిన మానవుడు అపుడు పరిత్యాగంద్వారా ఆధ్యాత్మికసంబంధం ప్రపంచంతో నెలకొల్పుకోగలుగుతాడు. ప్రపంచ సంఘటనలకు తలవొగ్గవలసి ఉన్నా బాహ్యజీవితాన్ని రూపొందించే భాగ్యభోగాలనుంచి ఆంతరస్వాతంత్ర్యం పొందుతాడు. ఇదే నిజమయిన పరి

త్యాగం. ఆంతరస్వాతంత్ర్యంఅంటే, జీవితంలో వచ్చేకష్టాలను ఎదుర్కొనకలిగిన శక్తి. ఇది అతనుఅంతర్ముఖుడు కావడానికి, గంభీరుడు కావడానికి, పవిత్రుడు కావడానికి, ప్రశాంతత అల వర్చుకోవడానికి తోడ్పడుతుంది. అందువల్ల పరిత్యాగంమానవుని స్వీయజీవితంయొక్క ఆధ్యాత్మిక, నైతిక అస్తిత్వమే. పరిత్యాగదశను దాటిననాడే ప్రపంచ అస్తిత్వభావాన్ని చేరుకోగలుగుతాడు.

ప్రపంచంతో క్రియాత్మకసంబంధంగల మానవుడు తనకోసరం జీవించడమే కాకుండా, అతని చేరువలోకి వచ్చిన జీవితమంతటితోనూ తాదాత్మ్యం చెందడంద్వారా ప్రపంచంతో ఆధ్యాత్మిక సంబంధం నెలకొల్పుకో గలుగుతాడు. జీవిత అనుభవాలన్నింటినీ తనవిగా భావించుకుంటాడు, చేయగలిగిన సహాయంచేస్తాడు, జీవితాన్ని సంరక్షించడం, వృద్ధిలోకి తీసుకురావడం పరమానందంగా భావిస్తాడు.

మానవుడు తనజీవిత నిగూఢతనుగురించి, తనను ప్రపంచంలో నిబిడీకృతమయిన జీవితాన్ని బంధించే బంధనం గురించి ఆలోచించడం ప్రారంభిస్తే అతని జీవితంమీద, అతని చేరువలోకి వచ్చే జీవితంమీద జీవితంఎడ శ్రద్ధాభక్తులనేభావం ప్రసరిస్తుంది. క్రియారూపంలో ఈ నైతిక ప్రపంచ – జీవిత అస్తిత్వసూత్రం గోచరిస్తుంది. తనకోసమే జీవించినప్పటికంటె మానవుడికి అన్నివిధాలా కష్టంగానే వుంటుందిగాని అది మరింత సౌభాగ్యవంతంగానూ, రమణీయంగానూ, సుఖప్రదంగానూ ఉంటుంది.

జీవితంగురించి, ప్రపంచంగురించి ఆలోచన మానవుని

సూటిగా తప్పనిసరిగా జీవితంఎడ శ్రద్ధాభక్తులభావానికి చేరుస్తుంది. ఇంకోకేవుకునారశ్న్య ఫలితాంశాలకు దారితీయదు.

ఒకమారు ఆలోచించడం ప్రారంభించిన మానవుడు తన స్వాంతజీవితంలోనే నిపుణ్ణుడవాలని పట్టుదలపట్టితే ఆ భావం వచ్చినప్పుడల్లా అచింతనకు లొంగిపోయి జడపదార్థంలాగా అందులో పడిఉండవలసివస్తుంది. చింతనను పరిత్యజించకపోతే జీవితంఎడ శ్రద్ధాభక్తులభావానికిమాత్రమే వచ్చి తీరుతాడు.

సందేహవాదాన్నిగాని, నైతిక ఆశయాలుగల జీవితాన్నిగాని సచింతనద్వారా చేసుకుంటున్నామని వాదిస్తున్నారో ఆచింతన చింతనకాదు. చింతనలాగా నటించే అచింతన. జీవిత నిగూఢతతో ప్రపంచంతో అది సంబంధంపెట్టుకోకపోవడమే ఇందుకు నిదర్శనం.

జీవితంఎడ శ్రద్ధాభక్తులలోనే పరిత్యాగభావం ఇమిడిఉంది. ప్రపంచం,జీవితఅస్తిత్వం, నైతికత—ఈమూడు ప్రపంచదృక్పథంలో అత్యంత ప్రధానమయినవి. ఈ మూడూ చింతనాఫలితాలతో ముడిపడిఉన్నాయి.

ఇప్పటివరకు పరిత్యాగ ప్రపంచదృక్పథం, ప్రపంచజీవిత అస్తిత్వ ప్రపంచదృక్పథం, నైతికతాకాంక్షలను సంతృప్తిపరచడానికి యత్నించే ప్రపంచదృక్పథాలుమాత్రమే ఉన్నాయి. ఈ మూడింటిని సమ్మేళనంచేయగలిగిందేదీలేదు. ఈమూడూ జీవితంఎడ శ్రద్ధాభక్తులు అనే ప్రపంచ విశ్వాసంనుంచి జనించినవని భావించి అందులో అన్నీ నిబిడీకృతమయి ఉన్నాయని గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. నైతికతప్రక్కన పరిత్యాగా

నికి, ప్రపంచ-జీవిత అస్తిత్వానికి ప్రత్యేక ప్రతిపత్తి లేదు. అవి దానికి తగ్గుతాయిలోవే.

వాస్తవిక చింతనలోనుంచి జనించడంవల్ల జీవితంఎడ శ్రద్ధాభక్తుల నైతికతాభావంకూడా వాస్తవికమయినదే. మానవుని అది వాస్తవికతకు చేర్చి దానిని దృఢంగా వ్యవహరించేటట్టు చేస్తుంది.

జీవితంఎడ శ్రద్ధాభక్తులనే భావం సజీవనైతిక విషయాన్ని అందివ్వలేనంత నిర్జీవమయినది, సామాన్యమయినది అని మొదటలో తోచవచ్చు కాని, చింతన ద్యోతకమయేరూపం సజీవమయిందా కాదా అని బాధపడనక్కరలేదు. ఆ రూపం దాని కర్తవ్యం నిర్వర్తించి సజీవంగాఉంటే చాలు. జీవితంఎడ శ్రద్ధాభకుల నైతికతాభావప్రభావానికి లోనయినవారు ఆ నిర్జీవరూపంలో ఎంత అగ్ని ఇమిడిఉందో గ్రహించగలుగుతారు. జీవితంఎడ శ్రద్ధాభక్తుల నైతికతాభావం సార్వజనీన వ్యాప్తిగాంచిన నైతికప్రేమయే. ఈ నైతికత జీసస్ బోధించినదే. ఇది చింతనకు చాలా అవసరమని ఇప్పుడు గుర్తించారు.

నైతికత సమాజజీవనానికి అమిత విలువనిస్తోందని ఒక అభ్యంతరం లేవదీస్తున్నారు. తాము వ్యవహరించవలసిన జీవితం నిగూఢమయినదనే విషయం గుర్తించలేకపోవడంవల్లనే పూర్వపు నైతికతత్వాలు విఫలమయినాయని జవాబు చెప్పవచ్చు. ఆధ్యాత్మిక జీవితం సమాజజీవితంలో మనకు తటస్థపడుతోంది. జీవితంఎడ శ్రద్ధాభకులభావం సమాజజీవితానికి ఆధ్యాత్మికజీవితానికి ఒకేవిధంగా వర్తిస్తుంది. జీసస్ చెప్పిన నీతికథలో గొర్రెలకాపరి తప్పిపోయిన గొర్రెఆత్మనేకాకుండా గొర్రె నంతటినీ రక్షిస్తాడు. సమాజజీవితంఎడ శ్రద్ధాభక్తులు బలియ

మయినకొలదీ ఆధ్యాత్మికజీవితంఎడ శ్రద్ధాభక్తులుకూడా బలీయమవుతాయి.

జీవితంఎడ శ్రద్ధాభక్తుల నైతికతాభావం విచిత్రంగా గోచరిస్తుంది. అది జీవితంలో హెచ్చుతగ్గుల విలువ అవిలువలకు మధ్య భేదం కన్పించదు.ఇలాభేదం కన్పించకపోవడానికి దానికుండే కారణాలు దానికున్నాయి.

వివిధ జీవితాల విలువలతోను సార్వజనీనంగావర్గీకరించి చూపడం, మనలనుమనం విమర్శించుకున్నట్టే. మానవజాతి నుంచి అవి కనిపించే దూరాల హెచ్చుతగ్గులనుబట్టి వాటిని లెక్కకట్టినట్టవుతుంది. ఇంకోరకమయిన జీవితం, విశ్వంలో ఒకభాగంగా, ఎంత ప్రాధాన్యమయినదో ఎవరికి తెలుసు?

అటువంటి విభేదాన్నికనక పాటిస్తే నిరర్థకమయిన జీవితం ఒకటిఉందనీ, దానికి హానికలిగించినా, దానిని నాశనం చేసినా పరవాలేదనే దృక్పథం ఏర్పడుతుంది. నిరర్థకమయిన జీవులలో పరిస్థితులనుబట్టి వివిధకీటకాలను, ఆదిమానవులను చేర్చాలనే నిర్ణయానికి వస్తాం.

యథార్థ నైతికతలుగల మానవునికి మానవునిదృష్టిలో తక్కువ తరగతికిచెందిన జీవితంతో సమజీవితమంతా పవిత్రమయిందే. తనముందుకు వచ్చినపుడు తప్పనిసరిఅయి ఈ విభేదాలు మానవుడు చేసుకుంటాడు. ఉదాహరణకు ఒకప్రాణిని రక్షించడానికి రెండుప్రాణుల్లో దేనిని బలిచేయాలి అన్నవిషయం వచ్చినపుడు ఈ విభేదం పాటించవలసివస్తుంది. ఈ నిర్ణయాలను చేసేటపుడు స్వంతకారణాలతో స్వచ్ఛందంగా చేస్తున్నాననే పరిజ్ఞానం అతనికి ఉంటుంది. ఒక జీవిని నాశనం చేసిన బాధ్యత తనదనీ అతనికి తెలుసు.

పూర్వం రోగులు బాధపడుతుంటే కళ్ళప్పగించి చూస్తూ ఊరకుండవలసి వచ్చేది. ఇప్పుడు మత్తుమందు కనిపెట్టడం నాకెంతో సంతోషం చేకూర్చింది. నేను దుర్భిణీ యంత్రంలో రోగ క్రిములను చూసినప్పుడల్లా ఇతర జీవులను రక్షించడానికి వీటిని నాశనంచేయక తప్పదని భావిస్తుంటాను.

నల్లవాళ్ళ చేతిలో చావకుండా నేను రాబందు పిల్లలను కొని రక్షిస్తూంటాను. వాటిని ఏంచేయాలి? ఆకలితో మాడి చావనీయాలా? లేక వాటికి ఆహారంగా చిన్న చేపలను చంపి వేయాలా? రెండో మార్గమే అనుసరించాను, కాని ప్రతిరోజూ ఈ రాబందుల రక్షణకు చిన్న చేపలను బలిపెడుతున్నానే అని బాధపడుతూనే ఉన్నాను.

జీవించాలనే సంకల్పంగల జీవులమధ్య జీవించే మానవుడు ఇతర జీవితాలను బలిపెట్టి తన జీవితాన్ని, వాటి జీవితాలను రక్షించాలనే స్థితికి వస్తాడు. కాని జీవితంయెడ శ్రద్ధాభక్తుల నైతిక భావంగల మానవుడు తప్పనిసరి అయిన పరిస్థితులలోనే జీవితాలకి హాని కలిగిస్తాడు, నాశనం చేస్తాడు. అంతేకాని, అనాలోచితంగా మాత్రం చెయ్యడు. స్వాతంత్ర్యం ఉంటే మాత్రం మానవుడు జీవులకు సహాయంచేసి కష్టాలనుంచి, నాశనంనుంచి కాపాడాలనే చూస్తాడు.

బాల్యం నుంచీ జంతువులంటే నాకు ఆశక్తి హెచ్చు. జంతువులయెడ సానుభూతి చూపడం దయాదాక్షిణ్యాలవల్లనే నని భావింపబడుతుంది. కాని, జీవితం యెడ శ్రద్ధాభక్తుల నైతిక భావం దానిని చింతనాపరుడయిన మానవుడు తప్పించుకోలేని విద్యుక్తధర్మంగా చిత్రిస్తోంది. అంతవరకు మానవునికి

జంతువుకు గల సంబంధ సమస్యను అర్థంకానిదిగా, అసాధ్యమైన దిగా ఎంచి నైతికశాస్త్రం వ్యవహరిస్తోంది. జంతువుల యెడ సానుభూతి మంచిదని భావింపబడినా, నీతిశాస్త్రం కిందకి దానిని తీసుకుని రావడం లేదు. దీనికి కారణమేమిటి? దీనికి కారణ మానవునికీ-మానవునికీ గల సంబంధంమీద మాత్రమే నీతిశాస్త్రం కేంద్రీకరింపబడడమే!

జంతువులను బాధించే ఏ విధమైన వినోదాలనయినా మానవులు ఎప్పుడు ఏవగించుకుంటారో గదా!

చింతనలో జనించే నీతి హేతుబద్ధమైనది కాదు. హేతు విరుద్ధమయినది. విద్యుక్త ధర్మాలను నేర్పుతో నిర్ణయించి పెట్టదు. ప్రతివ్యక్తిమీదా అతని చేరువలోని జీవితాల బాధ్య తను ఉంచి, దానికి సహాయంచేసేటట్టు చేస్తుంది.

ప్రగాఢమయిన ప్రపంచ దృక్పథం నిగూఢమయిందే. మానవునికీ, అనంతానికీ సంబంధం ఇందులో ఏర్పడుతుంది. జీవితంయెడ శ్రద్ధాభక్తుల ప్రపంచ దృక్పథం నైతికమార్గమే. ఈ నైతిక మర్మం హేతుబద్ధమయిన చింతనలో జనిస్తుంది. జీవించాలనే సంకల్పం తననుగురించీ, ప్రపంచాన్ని గురించీ ఆలో చించడం ప్రారంభిస్తే మన చేరువలోని ప్రపంచ జీవితాన్ని మన జీవితంలో అనుభవించి, మన చేతలద్వారా మనం జీవిం చాలనే సంకల్పాన్ని జీవించాలనే అనంత సంకల్పానికి వినియో గిస్తాము. హేతుబద్ధమయిన చింతన ప్రగాఢమయితే మర్మ తత్వంలోని హేతువిరుద్ధతలో అంతమవుతుంది: ప్రపంచం, జీవితం హేతుబద్ధమయినవే. వాటితో హేతుబద్ధ చింతన వ్యవ హరించవలసి ఉంటుంది.

ఈ ప్రపంచంలో జీవించాలనే అనంతసంకల్పం సృజించాలనే సంకల్పరూపంగా ద్యోతకమవుతుంది. ఇది అనేక బాధాకరమయిన సమస్యలతో నిండి ఉంటుంది ఇది మనలో ప్రేమించాలనే సంకల్పంగా వ్యక్తమవుతుంది. ఈ ప్రేమించాలనే సంకల్ప సమస్యను మన ద్వారా పరిష్కరిస్తుంది.

జీవితం యెడ శ్రద్ధాభక్తుల భావానికి అనుగుణంగా మత లక్షణాలు పడతాయి. ఇందులో విశ్వాసం ఉంచి, ఆ విశ్వాసం ప్రకారం నడుచుకునే మానవుడు ప్రాథమికమయిన ధర్మ నిష్ఠను కనపరుస్తాడు. మతలక్షణాలతో కూడిన ప్రేమధర్మం ద్వారా జీవితంయెడ శ్రద్ధాభక్తుల. ప్రపంచదృక్పథానికీ క్రైస్తవ మతానికీ సంబంధం ఏర్పడుతోంది. ఆధ్యాత్మిక జీవితాన్ని పెంపొందించేందుకుగాను క్రైస్తవ మతానికీ చింతనకూ నూత్న సంబంధం ఏర్పడే అవకాశం ఉంది.

18 వ శతాబ్ది హేతువాదయుగంలో క్రైస్తవమతానికీ చింతనకీ ఎంతో సంబంధం ఉండేది. దీనికి కారణం నైతిక భావానికి మతలక్షణా లుండటమే. నిజానికి చింతననుంచి ఈ నైతికభావం జనించలేదు. అజ్ఞాతంగా క్రైస్తవ మతాన్నుంచి స్వీకరించింది. తరవాత తరవాత చింతన పూర్తిగా తన స్వంత నైతిక భావాలమీద ఆధారపడవలసి వచ్చింది. అప్పుడు ఈ స్వంత నైతిక భావాలలో జీవం, మతభావాలు లేకపోవడం వల్ల క్రైస్తవ నైతిక భావాలతో దీనికి సామ్యం లేకుండా పోయింది దానిమీద క్రైస్తవమతానికీ క్రియాత్మక చింతనకూ గల సంబంధం సడలింది. నేడు క్రైస్తవమతం తనలోకి తాను కుంచించుకుపోయి తన భావాలను మాత్రమే ప్రచారంచేసు

కోవడం మొదలుపెట్టింది. చింతనకు, తన భావాలకు ఐక్యత కలదని ఋజువుచేసుకోవడం నిరర్థకమనీ, తన భావాలు చింతనకు బయటవనీ, దానికంటే గొప్పవనీ ఎంచసాగింది. దీనిమూలంగా ఆధ్యాత్మిక జీవితంతో సంబంధం, దానిమీద తన ప్రభావం ప్రసరించే అవకాశం కోల్పోయింది.

ఇక ఇప్పుడు జీవితం యొక్క శ్రద్ధాత్మక ప్రపంచ దృక్పథంతో ముఖాముఖి రావడంవల్ల చింతనతో చేతులు కలపడమా లేదా అని తేల్చుకోవలసి వచ్చింది.

క్రైస్తవ మతం తనను తాను సరిగా తెలుసుకోవాలంటే దానికి చింతన అత్యావశ్యకం. మధ్యయుగంలో బానిసత్వం, మాంత్రికులను దహనం చేయడం, చిత్రహింస మొదలయిన అమానుష కృత్యాలను వ్యతిరేకించే హేతువుగా కాకుండా ప్రేమా, దాక్షిణ్యాలను సంప్రదాయ సిద్ధమయిన సత్యాలుగా శతాబ్దాల తరబడీ భావించింది. విజ్ఞానయుగ చింతనా ప్రభావాన్ని రుచిచూచిన తర్వాతనే మానవజాతి కోసరం పోరాటంలోకి దిగింది. ఈ విషయం జ్ఞప్తిలో ఉన్నంత కాలం చింతనకంటే తాను గొప్ప అనే భావం నశించదు.

హేతువాద యుగంలో క్రైస్తవమతం సంకుచితమయి పోయిందని పదేపదే అంటున్నారు. కాని ఈ సంకుచితత్వానికి పరిహారంగా క్రైస్తవమతం ఎంత సేవ చేసిందో మనం తెలుసుకోవాలి. తిరిగీ నేడు చిత్రహింస అమలులోకి వచ్చింది. పోలీసు, జైలు అధికారుల విచారణ ఒకమూల సాగుతూంటే నేరస్థులచేత నేరం ఒప్పించడానికి వారిని నానాహింసలు పెడుతున్నారు. గంటగంటకు ఎంత హింసాకాండ జరుగుతోందో

ఊహించడం కష్టం. కాని ఈ చిత్రహింసకు వ్యతిరేకంగా నేటి క్రైస్తవమతం చర్యలు తీసుకోకపోగా నోరుకూడా మెదపడంలేదు. ఇలాగే నేటి మూఢవిశ్వాసాలను అంతమొందించడానికి చర్యలు తీసుకోవడంలేదు. వీటిని ప్రతిఘటించాలనీ, 18వ శతాబ్దం సాధించినవాటిని చేపట్టాలనీ నిశ్చయించుకున్నా యుగతత్వంమీద అధికారం లేకపోవడంవల్ల అది వీటిని సాధించలేదు.

తన నైతిక, ఆధ్యాత్మిక స్వభావంలోని వాస్తవికతను రుజువు పర్చుకోవడానికి నేటి క్రైస్తవమతం చర్చిద్వారా తన స్థానాన్ని రోజురోజుకు బలీయం చేసుకుంటున్నాననే వ్యామోహంలో పడింది. ఒక విధమయిన ఆధునిక లౌకికజ్ఞానాన్ని అనుసరిస్తూ యుగతత్వానికి స్థానం కల్పిస్తోంది. ఇతర సంస్థల లాగానే తానూ చరిత్రాత్మక మయినదనీ, ఆచరణ యోగ్యమయినదనీ అనిపించుకోవాలని యత్నిస్తున్నది. బాహ్య శక్తిని ఎంత సంపాదించుకుంటే అంత ఆధ్యాత్మిక శక్తిని కోల్పోతోంది.

క్రైస్తవ మతం చింతనయొక్క స్థానాన్ని ఆక్రమించలేదు. దానిలోనించి జనించాలి. చింతన, వైరాగ్యంలేని కొరతను అది స్వయంగా తీర్చలేదు. చింతననుంచి జనించిన ప్రాథమిక ధర్మనిష్ఠవల్ల చైతన్యవంతమయిన యుగం ఒక్కటే తన స్వంత ఆలోచనలలోని అవినాశనకరమయిన అంశాలను గ్రహించగలదు.

భూజెం మీదుగా ప్రవహించే ప్రవాహాపునీరు నష్టమయిపోకుండా కాపాడినట్లే క్రైస్తవ మతానికికూడా చింతనలో

జనించిన ధర్మనిష్ఠ అనే భూజల ఎంతో అవసరం. చింతననుంచి మతానికి మార్గం మూసివేయకపోతే ఆధ్యాత్మిక శక్తిని పొందగలుగుతుంది.

చింతన మూలంగా నేను మతంలో, ముఖ్యంగా క్రైస్తవ మతంలో విశ్వాసం నిలుపుకోగలుగుతున్నాను.

చింతనాపరుడు సంప్రదాయ మత సత్యాన్ని ఎక్కువ ర్కాని నిలబడగలడు. దానిలోని ప్రగాఢ, శాశ్వత హంశాలను ఎక్కువగా పోగుచేసుకోగలడుకూడా.

భగవంతునితో తాదాత్మ్యం ఒక్క ప్రేమద్వారా మాత్రమే పొందగలమనేదే క్రీస్తుబోధనలోని సారాంశం చింతనకూడా దీనినే వ్యక్తీకరిస్తోంది. భగవంతుని విషయమయిన జ్ఞానమంతా మన జీవితాలలో ప్రేమించాలనే సంకల్పంగా భగవానుని అనుభూతి పొందగలుగుతామనే దానిమీదే ఆధారపడిఉంది.

అనంతంనుంచి మనసుచేరే కాంతిపుంజమే ప్రేమభావం అని గుర్తించిన మానవుడు అతీంద్రియ జ్ఞానమును ప్రసాదించమని మతాన్ని అర్థించాడు. ప్రపంచంలోని చెడుకి అర్థమేమిటి? ఆదిపురుషుడైన భగవంతునిలో సృజించాలనే సంకల్పానికీ, ప్రేమించాలనే సంకల్పానికీ అభేదం ఎందువల్ల? ఆధ్యాత్మిక, భౌతిక జీవితాలకుగల సంబంధమేమిటి? మనజీవితం తాత్కాలికమైన దయినా ఎలా శాశ్వతమైనది? అనే ప్రశ్నల మీద ఆలోచిస్తాము. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పడం సాధ్యం కాదనే నిరాశ ఎంత బాధిస్తున్నా వాటిని పక్కకు నెట్టివేస్తు

న్నాడు. ప్రేమద్వారా భగవంతునిలో, ఆధ్యాత్మిక జీవిత విజ్ఞానంలో అతనికి కావలసింది లభిస్తుంది.

"ప్రేమ ఎన్నటికీ విఫలంకాదు......" అన్నారు సెయింట్ పాల్.

ధర్మనిష్ఠ ఎంత ప్రగాఢమైతే అతీంద్రియ విషయాల విజ్ఞానాన్ని అంత తక్కువగా కోరుతుంది.

చింతనలో జనించిన ధర్మనిష్ఠవైపు మొగ్గే క్రైస్తవమతం అద్వైతంలోకి అడుగిడుతుందనే భయం వాస్తవమయింది కాదు. అస్తిత్వంగల ప్రతీదీ ఆదిపురుషునిలోనిదే ననే దృక్పథం వహిస్తుందికాబట్టి సజీవ క్రైస్తవ మతరూపాలన్నీ అద్వైతం కిందకే వస్తాయి. నైతిక ధర్మనిష్ఠ అద్వైత మర్మతత్వంకంటే గొప్పది. దీని ప్రకారం ప్రకృతిలో ప్రేమదైవం కనిపించడు. ప్రేమించాలనే సంకల్పంగా మనలో ద్యోతకం అవడంవల్లనే ఆయననుగురించి తెలియవస్తుంది. ప్రకృతిలో ద్యోతకమయే ఆదిపురుషుడు మన దృష్టిలో నిరాకారుడు. కాని ప్రేమించా లనే సంకల్పరూపంలో ద్యోతకమయే ఆదిపురుషునితో నైతిక వ్యక్తిలాగా సంబంధం పెట్టుకుంటాం. ఆస్తికమతం అద్వైతానికి వ్యతిరేకమయినదికాదు. దానిలోనుంచి సహజ మైన, అనిర్ణీతమైనదానినుండి నైతికంగా నిర్ణీతమయినదిగా జనిస్తుంది.

చింతనాదశను దాటిన క్రైస్తవ మతం మానవునకు అతని పాపాలను తీవ్రంగా గ్రహించేటట్లు చేయగలుగుతుందా అనే అనుమానంకూడా నిరాధారమయిందే. పాపాల విష యంలో దాని తీవ్రత ఎక్కువగా బోధపడదు. దీనిని గురించి

'పర్వతాగ్రం మీాదనుంచి క్రీస్తు ప్రబోధం' (Sermon on the Mount) లో ఎక్కువగా కనిపించదు. మానవ హృదయాలలో ఏసుక్రీస్తు ప్రతిష్ఠించిన పాపవిమోచన కాంక్ష, చిత్తశుద్ధి కాంక్ష పరిత్యాగాన్ని ప్రబోధిస్తాయి.

సంప్రదాయబద్ధమయిగాని, తదితర కారణాలవల్లగాని క్రైస్తవమతం నైతికమత చింతనద్వారా వ్యాఖ్యానింపబడడానికి నిరాకరిస్తే దానికీ మానవజాతికీకూడా దురదృష్టం చుట్టుకుంటుంది.

ఏసుక్రీస్తు తత్త్వంతో నేడు క్రైస్తవమతం నిండిపోవాలి. అలా నిండిపోవడంవల్ల చేకూరిన బలంతో అంతర్ముఖమయిన మతంగా, ప్రేమాత్మకమయిన మతంగా రూపొందాలి. అప్పుడే మానవజాతియొక్క ఆధ్యాత్మిక జీవితసారం తయారవుతుంది.

ఈ పందొమ్మిది శతాబ్దాలలోను క్రైస్తవ మతం బలహీనతలతో, పొరపాట్లతోకూడిన ప్రారంభదశలోనే ఉంది గాని ఏసుక్రీస్తు తత్త్వంలో జనించి పెంపొందింది గాలేదు.

క్రైస్తవ మతమంటే నాకెంతో భక్తిశ్రద్ధలున్నాయి కాబట్టే చిత్తశుద్ధితో, విశ్వాసంతో దాని సేవకు పూనుకున్నాను. లేకపోతే క్రైస్తవాన్ని బలపరిచే మత విజ్ఞానశాఖకు చెందిన చింతనతో నేను తగాదా పెట్టుకునేవాడిని గాను. తన సహజ స్వభావాన్ని గుర్తించే నిమిత్తం చిత్తశుద్ధితో, చింతనతో తనను తాను సరిచేసుకొమ్మని క్రైస్తవ మతాన్ని కోరతాను.

జీవితం యెడ శ్రద్ధాభక్తులనే నైతిక మతభావానికి మనలను చేర్చే ప్రాథమిక చింతన ముందుకువస్తే అది

కై) స్వభావానికి ఎంతో సన్నిహిత సంబంధం కలిగిస్తుందని ఆశిస్తున్నాను.

నీవు నిరాశావాదివా ఆశావాదివా అని ప్రశ్నిస్తే నా విజ్ఞానం నిరాశాపూరితమయినది, కాని నా సంకల్పం, నా వాంఛ ఆశాపూరితములు అని నేను జవాబిస్తాను.

ప్రపంచ సంఘటనలలో ఒక ఉద్దేశ్యం కూడా లేదనే జ్ఞానం నన్ను కలవరపరచదు. ఎప్పుడోగాని జీవించి ఉన్నాననే సంతోషం వాస్తవంగా పొందలేకపోతున్నాను. నా చుట్టూ ఉన్న మానవులు పడుతున్న బాధలేగాక మన స్వ సృష్టి పడుతున్న బాధలు చూస్తే నా హృదయం కరిగిపోతుంది. ఇలా బాధపడే మానవసంఘానికి దూరంగా ఉండాలని నేనెన్నడూ యత్నించలేదు. ప్రపంచంలోని బాధలలో మన వంతు భాగం అనుభవించవలసినట్లు కనిపిస్తుంది. నేను చదువుకునే రోజుల్లో ప్రపంచంలోని ఈ బాధలను సమర్థించే ఏవాదమూ నన్ను సంతృప్తిపర్చలేకపోయింది. ఈ వాదములన్నీ కుతంత్రంలో అంతమవుతాయి. ఎక్కడైనా కించపడకుండా ఈ కష్టాలన్నిటినీ అనుభవించడం సాధ్యంచేయడమే వాటి ఉద్దేశం. లిచ్నిట్జ్ అంతటి మేధావి ఈ ప్రపంచం అంత మంచిది కాకపోయినా ఉన్నంతలో మెరుగైనదనే నిర్ణయానికి ఎలా వచ్చారో నాకు అర్థం కావడం లేదు.

ఈ ప్రపంచంలోని కష్టాలను గురించిన సత్యాలతో సంబంధం పెట్టుకున్నా వాటిని గురించి ఆలోచిస్తూ నేను కృంగిపోవడం లేదు. ఈ కష్టాలలో కొంతవరకైనా అంతమొందించడానికి ప్రతిఒక్కరం ఏదో కొంతపని చేయగలమనే అభి

ప్రాయానికి అంటిపెట్టుకునేఉన్నాను. విముక్తినిసాధించడానికి ఎవరి మార్గాన వారు నడుచుకోవాలనే పరిజ్ఞానం ఒక్కటే ఈ సమస్యవిషయంలో నాకు అర్థమయింది. సంతృప్తికలిగించింది.

నేటి మానవజాతి పరిస్థితి విషయంలోకూడా నాకు నిరాశే కనిపిస్తోంది. ఈ పరిస్థితి కనిపించేటంత ఘోరంగా లేదని విశ్వసించలేకపోతున్నాను. కాని మనం అనుసరిస్తున్న మార్గం మనలను తిరిగీ నూత్నరూపంలో మధ్యయుగానికి తీసుకుపోతుందని అంతరంగంలో భావిస్తూనే ఉన్నాను. కాని నేను ఆశావాదినే. సత్యంలోవిశ్వాసం-చిన్నతనంలోనే ఇది నాకు అలవడింది. దీని నెన్నడూ కోల్పోలేననే ధైర్యం. సత్యంతో నిండిన తత్త్వం పరిస్థితిబలంకన్న బలీయమయిందనే నా విశ్వాసం. మానవజాతి తన విధిని తానే సృష్టించుకుంటుంది. అందువల్ల సర్వనాశనాన్ని చేకూర్చేదారిని అనుసరించదనే నా నమ్మకం.

అచింతనాతత్త్వంమీద తిరుగుబాటుచేయగల మానవులు, నైతికాభ్యుదయ ఆదర్శాలను శక్తిరూపంలో తమలో నుండి ప్రసాదింపగల మానవులు పుట్టితే మానవజాతిలో నూత్న మేధా, ఆధ్యాత్మికవైఖరి రేకెత్తించేటంత బలీయమయిన ఆత్మసంచలనం ప్రారంభమవుతుంది.

సత్యంయొక్క శక్తిలో, ఆత్మయొక్క శక్తిలో నాకు విశ్వాసం ఉంది కాబట్టే, మానవజాతి భవితవ్యంలోకూడా విశ్వాసం ఏర్పడింది. నైతిక ప్రపంచ-జీవిత అస్తిత్వంలోని ఆశాపూరిత సంకల్పకాంక్ష ఎన్నటికీ నశించేదికాదు. అందు

వల్ల వా స్తవికాన్ని ఎదురో్కడానికిగాని, దాని నిజస్వరూపాన్ని చూడడానికిగాని అది ఎన్నడూ భయపడదు.

ఇక నా జీవితంలో కష్టాలు, దుఃఖాలు కుప్పతిప్పలుగా వచ్చిపడ్డాయి. నరాల బలిమిమూలంగాగాని లేకపోతే నేను పూర్తిగా కుంగిపోయేవాడినే! సంవత్సరాలకొలది అలసటతో బాధ్యతతో సతమతమయినాను. నా స్వంత విషయాలు చూచుకునేందుకుగాని, నా భార్యాబిడ్డల విషయాలు చూచేందుకుగాని సరిగా తీరుబడి ఉండేదికాదు.

అయితే నా జీవితంలో ఆనందం లేకపోలేదు. కష్టపడే వారికి సేవచేసే అవకాశం నాకు లభించింది. నా కార్యకలాపాలు విజయవంతంగాసాగాయి. ఇతరులనుంచి కోకొల్లలుగా ప్రేమ, దయ లభించాయి. నాకార్యకలాపం తమదిగా ఎంచుకునే విశ్వాసపాత్రులయిన సహాయకులు లభించారు. ఎంత కష్టమయిన పనినయినా చేపట్టడానికి కావలసినంత ఆరోగ్యం నాకు ఉంది. నాది శాంతస్వభావం. ప్రశాంతంగా, సాలోచితంగా పనిచేసే శక్తిసామర్థ్యాలు నాకు ఉన్నాయి. ఏ కాస్త సౌఖ్యం లభించినా కృతజ్ఞతచూపాలనేభావం నాకు ఉంది.

అసంఖ్యాక జనానీకానికి స్వేచ్ఛకొరవడిన ఈరోజుల్లో నేను స్వేచ్ఛగా పనిచేయగలుగుతున్నాను. తక్షణ కార్యకలాపం భౌతికమయినదయినా మేధా, ఆధ్యాత్మిక రంగాలలో పనిచేసే అవకాశాలుకూడా నాకు లభించాయి.

నా జీవిత పరిస్థితులు వివిధవిధాల నాపనికి అనుకూల వాతావరణాన్ని చేకూర్చగలిగాయి. ఇందుకు నేను తగుదునో లేనో?

నా మనసులో తలపెట్టిన కార్యక్రమం ఎంతవరకు కొనసాగించగలనో?

నా తల నెరిసిపోతోంది. నేనుపడ్డ శ్రమ చిహ్నాలు, ఏళ్ళుపైబడ్డ చిహ్నాలు నా శరీరంమీద కనిపిస్తున్నాయి

గతంలో నిరాటంకంగా శారీరక, మేధా కార్యకలాపం కొనసాగించగలిగినందుకు కృతజ్ఞుణ్ణి. భవిష్యత్తులోకి ప్రశాంతంతో, వినమ్రంగా మనస్ఫూర్తిగా పరిత్యాగం చేయవలసి వస్తే నేను అందుకూ సిద్ధమే. అనుగ్రహమయిన శాంతిని చేసుకున్న మనం కార్మికులమయినా, బాధితులమయినా శక్తిని కాపాడుకోవడం మన విద్యుక్తధర్మం

లాంబరెనీ,
మార్చి 7, 1931

పరిశిష్టం
[1932 - 194[illegible]]

రచన:
ఎవరెట్ స్కిల్లింగ్స్

రెండో ప్రపంచయుద్ధం ముందు

1932 వ సంవత్సరంలో జర్మను మహాకవి గేటీ శతవార్షిక వర్ధంతి సమావేశంలో ప్రసంగించటానికి అల్బర్ట్ ష్వయిట్జర్‌కి ఫ్రాంక్‌ఫర్ట్ నగరంనుంచి ఆహ్వానం వచ్చింది. ఆయన అప్పుడే ఆత్మకథ పూర్తిచేశారు. దగ్గర గేటీ సంపూర్ణ గ్రంథావళి వుంది. అందుకని తక్షణమే ఆ స్మారకోపన్యాసాన్ని గురించి ఆలోచించసాగారు. జనవరిలో యూరపు బయలు దేరేనాటికి ఆ ప్రసంగం ఆకారం చూచాయగా తయారయింది. ఆఫ్రికాలో నల్లకూలీలమీద అజమాయిషీ నడిపించిన మార్గరెట్ డెనకే కన్యకూడా ష్వయిట్జర్ వెంటబయలు దేరింది. ఈమెగాక యింకా ముగ్గురు మనుష్యులుకూడా ఆయన వెంట ఉన్నారు. ఈ బృందమంతా మంచి ఉత్సాహంగా ఉన్నారనీ ప్రయాణం సుఖప్రదంగాఉందనీ డెనకే కన్య రాసింది. ఆసుపత్రిలో పని చాలా జరిగింది. కొన్ని కొత్త భవనాలు కట్టారు. కొత్తరోడ్లు, బాటలు వేశారు. అనుకున్న

ప్రకారం నదీతీరానలాకుకట్టడం పూర్తయింది. ష్వాయిట్సర్ యుక్తకాలంలో వ్రాసుకునేవారు. సాయంకాలం విశ్రాంతి తీసుకునేవారు. సంగీత కాలక్షేపం ఉండేది. ఇంగ్లీషు నేర్చుకునేవారు. ఆ బోధనకూడా అల్లరిచిల్లరి ఆటగా ఉండేదట! 18 రోజులు ప్రయాణంచేసి బోర్డోరేవు చేరుకునేసరికి గ్రైటీ స్మారకోపన్యాసరచన పూర్తి అయింది.

శతవార్షిక వర్ధంత్యుత్సవాలు 1932 మార్చి 22న ప్రారంభమయ్యాయి. సరిగా గ్రైటీమహాకవి నిర్యాణంచెందిన ఘడియలో ష్వాయిట్సర్ ప్రసంగించడం మొదలుపెట్టారు. శ్రోతలందరికీ తాము దేశీయమయినమహావిపత్తును ఎదుర్కొంటున్నామని తెలుసు. ప్రపంచాన్నంతటినీ ముంచెత్తడానికి సిద్ధంగాఉన్న మహావిపత్తును ఆయన దివ్యదృష్టితో విస్పష్టంగా విశ్లేషించి చూపారు. ష్వాయిట్సర్ తో కలిసి పనిచేసిన ఆయన స్నేహితురాలు సి.ఇ బి.రస్సెల్ సతి ఇలా వ్రాసింది.

"ఆ వర్ధంతి ఎంత ఆవేశజనకం!......ఆ మహాకవి జన్మస్థలంలోని సంగీత నాటకశాల శ్రోతలతో కిక్కిరిసిపోయింది. ఉపన్యాసంవింటూ ముగ్ధులయిపోయారు. ష్వాయిట్సర్ స్వరంమినహా 'సూదిపడ్డచప్పుడు' కూడా వినిపించలేదు. ఆయన ఆధునికకాలం మహా భయానకంగా ఉందని పదేపదే వక్కాణించారు. ప్రపంచనాటకరంగంమీద ఫాస్ట్ నాటకంపెద్దఎత్తునతిరిగీ ప్రదర్శింపబడుతోందని ప్రకటించారు"

ష్వాయిట్సర్ ప్రసంగం కొంత ఉటంకిస్తాను.

"ఫిలెమన్, బాసిస్‌ల కుటీరం వేయిఅగ్నిజ్వాలలతో దహించుకుపోతోంది! వేయిరెట్ల హింసాకాండతో, హత్యా

లలో పశుత్వానికి దిగజారిన మానవజాతి విలయనాట్యం చేస్తోంది. మెఫిస్టాఫిలీస్ మనలనుచూసి వేయివిధాల మొహం ముడుచుకుంటున్నాడు. వాస్తవికతతో సహజ సంబంధాలను విడనాడి ఆర్థిక, సాంఘిక మాయామంత్రాలలో తన క్షేమం కోసం అన్వేషించమని మానవజాతి నేడు శతవిధాల ప్రోత్సహింపబడుతోంది. ఆర్థికసాంఘికకష్టాలనుంచి విముక్తి పొందే అవకాశం ఈ మాయమంత్రాలవల్ల మానవజాతికి దూరమై పోతోంది.

"వ్యక్తి తన భౌతిక, ఆధ్యాత్మిక వ్యక్తిత్వాన్ని విడనాడి అతనిమీద ఆధిపత్యంవహింపజూచే జనసమూహంలో ఒకడుగా జీవించాలనేదే ఈ మాయతంత్రాల నిషాద అంద రార్థం. అయితే, ఈ జనసమూహం ఆధ్యాత్మిక శాంతి లేనిది, భౌతికవాంఛా ప్రధానమయినది."

ష్వాయిట్చర్ స్వభావసిద్ధంగా ఆశను ద్యోతకంచేస్తూ ఇలా ప్రసంగించారు:

"నిరంతర పరిణామక్రమంలో చరిత్రలోని సమస్తమూ పతనమయితీరుతుందనే పైపై అభిప్రాయం సరయినదికాదు. శాశ్వతవిలువగల ఆదర్శాలు పరిణామంచెందే పరిస్థితులతో సమన్వయంచెంది వాటిమధ్య ఇంకా బలపడతాయి. మానవ వ్యక్తి ఆదర్శమే అది. యీ ఆదర్శాన్నే విడనాడితే మానవాత్మే నాశనమైపోతుంది అంటే, నాగరికత చివరికి, మానవ జాతే నాశనమయిపోతుందన్నమాట...

"ఇక యిరవయిసంవత్సరాలకు యీ మహాకవిద్విశత వార్షికోత్సవజయంతి జరుగుతుంది. ఆ సందర్భంలో స్మారకో

పన్యాసం యిచ్చేవారు నేడు అవతరించిన గాఢాంధకారం పటాపంచలయి వెలుగు ప్రకాశిస్తోందనీ, నా ప్రతివృత్తిలో దానిని అంతం చేసుకోవాలని ఒక జాతి ప్రయత్నిస్తోందనీ, మానవ వ్యక్తిత్వ ఆదర్శానికి కట్టుబడిఉండాలనే నిశ్చయంతో ఆ జాతి భౌతిక, సాంఘిక అవసరాలను లోబర్చుకోవటం ప్రారంభించిందనీ వెల్లడిస్తే యెంత గొప్పగా వుండును!"

1931 ఫిబ్రవరినుంచి 1933 మార్చివరకు యూరపులో ఉన్న కాలంలో ష్వైట్జర్ గెటే స్మారకోపన్యాసమే కాకుండా హాలండు, ఇంగ్లండు, స్వీడను, జర్మనీ, స్విట్జర్లండు దేశాలలో చాలా ఉపన్యాసాలు, వాద్యగోష్ఠులు జరిపారు. పీర్ వాన్ పాసెన్ ఇలా చెబుతున్నారు: "ఒక మారు డా. ష్వైట్జర్ క్రిస్మసు ధర్మప్రసంగం ఇవ్వడానికి జన్ ఫెన్ (హాలండు) రావడం నాకు బాగా జ్ఞాపకం. నేనప్పుడు ఒక నాతా పాస్యానియింట్లో అతిథిగా వున్నాను. ఆయన సోమవారం వచ్చారు. శనివారందాకా క్రిస్మసు పండుగ. ఆ మధ్య మూడు నాలుగు రోజులదాకా మాకు కనిపించలేదు. చివరికి ఒకనాడు చర్చిప్రక్కగా వెళ్తూ ఆర్గన్ మోత విన్నాను. వెళ్ళిచూద్దును కదా, ష్వైట్జర్ మిద్దెమీది కొట్లో గొట్టాలు శుభ్రం చేస్తున్నారు. ఆయన తలపనుంచటూ దుమ్ము, చెమటా! క్రిస్మసు పండుగనాడు ప్రసంగించటమే కాకుండా ఆర్గన్ కూడా వాయించారు. చర్చిలో అడుగుపెట్టగానే జనం పల్లవి విని ఆశ్చర్యపోయి 'ఇది మన పాత ఆర్గనేనా' అన్నారు. వూళ్ళలోకూడా ష్వైట్జర్ ఒకమారు యిలానే చేశారని

లర్చి బిషప్ సాడర్ బ్లాం సాత్రో చెప్పారు. కాని ఆ ఆర్గన్ బాగుచేయడానికి రెండు నెలలు శ్రమపడ్డారట!''

ష్వాయిట్సర్‌కి ఎక్కువగా ఇంగ్లండులో పర్యటించడం మామూలు. 1932 జనవరి మొదట్లో ప్రారంభించి ఇంగ్లండు లోని వివిధ ప్రదేశాలలో ఉపన్యాసాలిచ్చారు. వాద్యగోష్ఠులు జరిపారు. స్నేహితులను సందర్శించారు. వెస్ట్ మినిస్టర్‌లోని సెయింట్ మార్గరెట్ చర్చినుంచి రేడియో ఉపన్యాసం ఇచ్చారు. రికార్డులు ఇచ్చారు. మాడేరాయిడన్ పురమందిరంలో మత బోధ చేశారు. మొదటిసారిగా స్కాట్లండు దర్శించారు. స్కాట్లండు అంటే వీరికి ఎక్కువ ఆసక్తి. వీరి తల్లి సర్ వాల్టర్ స్కాట్ జన్మభూమి అయిన స్కాట్లండు దర్శించాలని అభిల షించిందికాని, పాపం! బతికిఉండగా పడలేదు. ష్వాయిట్సర్‌కి స్కాట్లండు అంటే ఆసక్తికి ఇదే కారణం.

ఈ తడవ బ్రిటన్ సందర్శించినపుడు వీరికి నాలుగు గౌరవ పట్టాలు లభించాయి. ఆక్స్‌ఫర్డ్‌లో మతవిజ్ఞానశాస్త్రంలో పట్టా, ఎడిన్ బరోలో మతవిజ్ఞానశాస్త్రంలో సంగీతంలో పట్టాలు, సెయింట్ ఆండ్రూస్‌లో న్యాయశాస్త్రంలో పట్టా లభించాయి. సెయింట్ ఆండ్రూస్ విశ్వవిద్యాలయ రెక్టారు పదవికి పోటీచేయమని అడిగారు. కాని ఇంగ్లీషు సరిగా రాదనే కారణంతో ష్వాయిట్సర్ అందుకు ఒప్పుకోలేదు. గ్లాస్కోలో వీరి గౌరవార్థం పెద్దపౌర విందు జరిగింది.

మంచి యుక్తవయసులో ఉండగా ష్వాయిట్సర్ పర్య టనా సందర్భంలో పనిచేయడానికి రోజుకు 16 గంటల కార్య క్రమం వేసుకునేవారు. పనికూడా చురుకుగా చకచకా సాగించే

వారు. వంటిసత్తువ జాగ్రత్తగా కాపాడుకొనేవారేమో, ఏ మాత్రం తింటే నిద్రా ఉన్నా సరిపోయేది. ఒకరోజున తెల్ల వారగట్ల నాలుగుగంటలవరకు ష్వాయిట్సర్ పని చేసుకున్నారు. ఒక మిత్రుడు అన్నారు: "విశ్రాంతి లేకుండా యెంతకాలం యిలా పనిచేయగలుగుతారు?" దానిమీద ష్వాయిట్సర్, "యెంతకాలమేమిటి? ఆయుర్దాయం పూర్తిచేసుకొని, యెంత కాల మైనా సరే" అని జవాబిచ్చారు.

ప్రయాణం చేసేటప్పుడు రెండు గోనెసంచులు ఎప్పుడూ కూడా తీసుకుని వెళ్ళేవారు. వాటిలో ఆయన వ్రాసిన ఉత్త రాలు, వచ్చిన ఉత్తరాలు ఉండేవి. సాధారణంగా ఉత్తరాలకు జవాబివ్వడం ఆలసించేవారు కాదు. ఉత్తరానికి జవాబివ్వగానే దానిని వేరే సంచీలో పడవేసేవారు.

ఆర్గన్ వాద్యగోష్ఠికి ముందు ఎనిమిది గంటలయినా అభ్యాసం చేసేవారు.

అమెరికాలోని ఒక స్నేహితుడికి వ్రాసిన ఉత్తరంలో ష్వాయిట్సర్ తాను ప్రసంగాలను ఏ విధంగా తయారుచేసుకుని, ఏ విధంగా ఇచ్చేదీ వర్ణించారు.

"నేను చేయదలచిన ప్రసంగాన్ని ముందుగా వ్రాసి, వ్రాసింది వ్రాసినట్లుగా చదువుకునేవాడిని. ఆ తరవాత దుబాసీ దానిని అధ్యయనం చేసేవాడు. నేను ఒక్కొక్క వాక్యం చదువుతూంటే దానిని అతను తర్జుమా చేసేవాడు. ఇందువల్ల మేము నిజంగా శ్రోతలముందు ప్రసంగించేటపుడు అతను తడుముకోనక్కరలేకుండా పోతుంది. ఈ విధంగా మా ఇద్దరికీ ఆ ప్రసంగం కంఠోపాఠమవుతుంది. రెండు భాషల

లోను ప్రసంగం చకాచకా సాగిపోతుంది. శ్రోతలకు తర్జుమా వింటున్నామనే భావం కలగదు. ఇలా అభ్యాసం చేయడం మా ఇద్దరికీ శ్రమే. కాని ఇందువల్ల విదేశాలలో నేను మాట్లాడే టపుడు శ్రోతలకు ఎలాంటి కష్టమూ ఉండదు.

ఇంగ్లండునుంచి తిరిగివచ్చిన తరవాత ష్వాయిట్సర్ గన్సబాచ్‌లోని తన అతిథిగృహంలో అనేకమందిని కలుసుకుని మాట్లాడారు. 1933 మార్చిలో తిరిగీ ఆఫ్రికాకు బయలు దేరే వరకూ ఎక్కువ కాలం చేనా, భారతీయ తత్త్వశాస్త్రాలను గురించి వ్రాయడంలో నిమగ్నులయారు. యూరపులో ష్వాయిట్సర్ కార్యకలాపానికి ఈ అతిథిగృహమే కేంద్రమయింది. ఇక్కడ ష్వాయిట్సర్ కార్యదర్శిని ఎమ్మా మార్టిన్ సతి మందులుకొనే విషయంలో వ్యాపార సంస్థలతోను, ఆసుపత్రికి సహాయం చేసే వివిధ దేశాలలోని స్నేహితులతోను, ష్వాయిట్సర్‌తో కలిసి ఆఫ్రికాలో పనిచేసే అవకాశం కల్పించమని వ్రాసే స్త్రీ పురుషులతోను ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూంటుంది. లాంబరెనీ నుంచి శెలవుమీద యూరపు తిరిగి వచ్చిన డాక్టర్లు, నర్సులు కొద్ది రోజులపాటయినా ఇక్కడ గడుపుతూంటారు. గ్లోరియా కూలిడ్జ్ అనే అమెరికన్ నర్సు 1948 జనవరిలో ఆఫ్రికాకు బయలుదేరే ముందు ఆసుపత్రిపని సవివరంగా మార్టిన్ సతిదగ్గర నెలల తలబడి ఉండి నేర్చుకుంది.

యూరపులో ఉన్న కాలంలో ష్వాయిట్సర్ గన్సబాచ్‌లో కూర్చునే ఎక్కువగా వ్రాసుకునేవారు. పనిఒత్తిడి ఉన్నా, చూడవచ్చినవారితో మాట్లాడడానికి కొంత కాలం వినియోగించేవారు. అకస్మాత్తుగా స్టేషనుదగ్గర ఎవరయినా అతిథి

కలిస్తే, ఆయన సామాను బుజాన వేసుకుని ఇంటికి తీసుకువచ్చా వచ్చేవారు. తనను చూడడానికి వచ్చినవారికి గ్రామమంతా చూపించి చివరికి చర్చికి తీసుకువెళ్ళి ఆర్గన్ ప్రక్కన కూర్చొబెట్టుకుని బాచ్ గీతమో, మెండల్సొన్ గీతమో వాయించి వినిపించేవారు.

1920 ప్రాంతంలో, ష్వాయిట్జర్ యూరపులో ఉండగా కలుసుకుని బోస్టన్ వచ్చి లోవెల్ ఉపన్యాసం ఇవ్వవలసిందిగా కోరమని లోవెల్ అధ్యక్షుడు ఆ సమయంలో హార్వర్డ్‌లో ఉన్న కోల్బీ కళాశాలాధ్యక్షులు జె. యస్. బిక్స్లర్‌ని అడిగారు. అప్పటికింకా ష్వాయిట్జర్ అతిథిగృహం పూర్తికాలేదు. అందుకని కోనిగ్స్‌ఫెల్డ్‌లోని తన స్వంత ఇంటిలో కలుసుకోవలసిందిగా ష్వాయిట్జర్ బిక్స్లర్‌ని ఆహ్వానించారు. ష్వాయిట్జర్ స్వంత ఇల్లు ఇప్పటికీ నల్ల అడవులలోని కొండలలో ఉంది. డా. బిక్స్లర్ ఇలా వ్రాస్తున్నారు:

"నేను రెండుసార్లు డా. ష్వాయిట్జర్‌ని సందర్శించాను. నా జీవితం చరితార్థమయింది. మూడు సంఘటనలు నా మనస్సులో బాగా హత్తుకుపోయాయి. ఒకటి: 'యాట్జ్'కి వేళ అయినట్టుంది" అన్న మాటలు వారి నోటవెంట విన్నాను. యాట్జ్ అనే పదం నే నెన్నడూ వినలేదు. కంగారుపడ్డాను. కాని ఆయన పియానోముందు కూర్చుని వాయించడం ప్రారంభించగానే 'జాజ్' యాట్జ్‌లాగా నాకు వినిపించింది, వారన్నది జాజ్ అని గుర్తించాను. రెండు: పెద్ద సంచినిండా ఉత్తరాల కట్టలు. సంచి మూతికట్టి విసుక్కుంటూ ఒకమూల పారేశారు. ఆయన జవాబివ్వవలసిన ఉత్తరాలు ఒకటా, రెండా బండెడు!

అయినా ముక్కూ, మొహమూ ఎరగని నాతో మాట్లాడ డానికి తీసుబడి చేసుకున్నారు. ఇక మూడోది : అన్నిటికంటె ఎక్కువగా నా హృదయంలో అచ్చుపడ్డది ఆయన అన్న ఒక మాట: మతరీత్యా మానవుని కుండవలసిన ప్రధాన లక్షణం 'సత్యంకోసం ఆత్మార్పణ.' ఈ విషయం చాలాసార్లు ఆలో చించాను 'చారిత్రక జీసస్ కోసం అన్వేషణ' అనే గ్రంథంలో యధార్థం యెడ ఆయన ప్రదర్శించిన ఆకాంక్షతో దీనిని ముడి పెట్టి చూసాను. కొద్ది రోజుల తరవాత స్ట్రీబర్గ్‌లో బాచ్ గీతాలు వాయిస్తూ ఈ భావాన్నే ద్యోతకం చేశారు. ఆ తర వాత ఒకమారు తాము ఆఫ్రికా వెళ్ళింది న్యాయరక్షణకేనని చెప్పారు. దీనితో చిత్రం పూర్తి అయింది.

"డా. ష్వయిట్జర్ దృష్టిలో సత్యం, సుందరం, న్యాయం అనే ఈ మూటికీ ఆత్మార్పణ చేయడం అంటే 'నా సంకల్పం కాదు, ప్రభువు సంకల్పమే కొనసాగాలి' అనే మతసూక్తి ఆచరణలో పెట్టడమే."

నాజీ పతనానికి కొద్దిగా ముందు ష్వయిట్జర్ అమెరికా లోని ఒక మిత్రునికి ఇలా వ్రాసారు:

"గన్స్‌బాచ్‌లోని నా ఇల్లు విమానదాడులవల్ల చెక్కు చెదరలేదని అల్సేసునుంచి నాకు కేబులు వచ్చింది. మన్స్టర్ లోయలో విమానదాడులు ఉగ్రంగా సాగాయి. గన్స్‌బాచ్ గ్రామం దెబ్బతినలేదు. కాని మన్స్టర్ మాత్రం కొంత భాగం నాశనమయింది..."

1933 లో ష్వయిట్జర్ సతి తన కుమార్తెతో లాసా నేలో స్థిరపడిపోదామని చెప్పింది. పర్యటనా, వేరే పనీ

లేనప్పుడల్లా డా ష్వయిట్జర్ కూడా ఇక్కడే కాలంగడిపేవారు. లాహానే శీతోష్ణస్థితి మంచిది. పైగా వారి కుమార్తె చదువుకు ఆ నగరవాసులు సహాయాలు చూపారు. ష్వయిట్జర్ ఇలా వ్రాశారు: "ఈ నగర వాసులకి సానుభూతి ఎక్కువ. ఇక్కడ నాకు ప్రాణస్నేహితులనేకున్నారు. అందుకే మమ్మలను ఈ నగరం అంతగా ఆకర్షిస్తోంది"

నాలుగోసారి ఆఫ్రికాలో ఉన్న కాలంలో ఆసుపత్రి పనులను గురించి తన ఇంగ్లీషు స్నేహితులకు తెలిసేందుకు గాను ష్వయిట్జర్ 1935 సెప్టెంబరు 6 'స్పెక్టేటర్' పత్రికలో ఒక వ్యాసం ప్రచురించారు. దాని సారాంశం ఇదీ:

"ఒక తెల్లజాతిరోగి కృతజ్ఞతాపూర్వకంగా ఆసుపత్రికి ఒక కిరసనాయిలు లాంతరు బహూకరించాడు. ఇక రాత్రిపూట అత్యవసరమయిన పరిస్థితులలో శస్త్రచికిత్స చేయగలుగుతాము. ఇక మత్తుకు ఈథర్ ఉపయోగించవలసిన పనిలేదు. అయినా ఆయా శరీర భాగాలకో, వెన్నెముకకో మత్తు కలుగజేయవలసి వస్తోంది. ఇంఫ్లుయెంజా జ్వరం వ్యాపించడం మూలంగా ఆసుపత్రి నిండా రోగులే. ఈ కాలంలో తడవకు 30 మంది వాపున రోగులు శస్త్రచికిత్స చేయించుకోవడానికి సిద్ధమయ్యారు. (శరీరంలోని వివిధ భాగాలలో ఉండే క్రిములవల్ల జబ్బుచేస్తుందని నల్లవాళ్ళ నమ్మిక. ఈ క్రిములను శరీరంనుంచి తొలగించివేస్తే జబ్బు నిమ్మళిస్తుందనే విశ్వాసంతో శస్త్రచికిత్స చేయించుకోవాలని ఆరాటపడతారు) ఇటీవల డా. గోల్డ్‌స్మిడ్ ఒక రోగిని ఆపరేషను బల్లమీద పడుకోబెట్టి మత్తు ఇంజక్షన్ ఇచ్చేటప్పుడు ఆమె దృష్టి మళ్ళించ

డానికని ఆమెతో సర్దాగా మాట్లాడటం మొదలుపెట్టేసరికి ఆమె అన్నదీ: "ఇది బాతాఖానీకి సమయం కాదు. కోసేసెయ్."

1934 లో 6[illegible] మందికి పెద్దజబ్బులకు శస్త్రచికిత్స జరిగింది. ఒకరోజు మధ్యాహ్నం ఒంటిగంటా, ఒంటిగంటన్నర మధ్య మూడు దిక్కులనుంచి ముగ్గురు వరిబీజం కోయించుకోడానికి వచ్చారు. (ఆడవాళ్ళచేత ఎక్కువగా పనిచేయించడం వల్ల పురుషుల కండరాలు బిగి తప్పిపోయి ఈ వ్యాధితో బాధ పడతారు.) వరిబీజం, బోదకాలు, కడుపుపొప్పి శస్త్రచికిత్స చేయవలసినవాటిలో ముఖ్యమయినవి. కొరుకుపుండు (cancer) ఆంత్ర ప్రదాహరోగం (Appendicitis) నల్లవాళ్ళలో కనిపించవు.

1934 ఫిబ్రవరికల్లా ష్వయిట్సర్ తిరిగి యూరపు వచ్చి ఆ వసంత వేసవికాలాలు ఎక్కువగా గన్స్‌బాచ్‌లో గడిపారు. ఆ సమయంలో వారి తత్వశాస్త్ర గ్రంథం మూడవ సంపుటానికి, గిఫర్డ్ ఉపన్యాసాలకు ఎక్కువ కాలం వినియోగించారు. ఆ సంవత్సరంలోనే డా. ఎర్నెస్ట్ బ్యాడింగ్ పారిస్‌లోని పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్‌లో ష్వయిట్సర్‌ని కలుసుకున్నారు. ఆ సంఘటన ఆసక్తిని రేకెత్తించే పరిస్థితులలో జరిగింది. డా. ష్వయిట్సర్ విశాలహృదయాన్ని, వైద్యం ఎడ వారి వైఖరినీ తెలిపే ఈ సంఘటనను డా. బ్యాడింగ్ ఇలా వర్ణించారు: "పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్‌లో కొంతమంది పరిశోధకులు పచ్చజ్వరం నివారణకు టీకామందు తయారుచేసి పరిశీలిస్తున్నారు. ఒకనాడు అల్సాసేలోని కోల్మార్ నుంచి

ఈ టీకామందు విషయం వివరించమని ఫోనులో ఎవరో కోరారు. ఈ మందు ఆఫ్రికా తీసుకువెళ్ళి అక్కడ ఆసుపత్రిలోని రోగులకు, నల్లవాళ్ళకు ఇస్తానని చెప్పాడు. ఈ టీకా వేయడంవల్ల తీవ్రమయిన దుష్ఫలితాలు కలుగుతాయని తెలియజేయగా ఆయన ముందు నేను వేయించుకుని ఎలాంటి దుష్ఫలితాలు కలుగుతాయో చూచి ఆ పైన పెద్ద ఎత్తున ఈ టీకామందు తీసుకువెళ్ళే విషయం ఆలోచిస్తానని జవాబిచ్చాడు దానిమీద మీ వయసు ఎంత అని అడగగా అరవై ఏళ్ళని చెప్పాడు. ఈ టీకా వేయించుకోవద్దని గట్టిగా ఆయనకు చెప్పడమయింది. కాని ఏం ప్రయోజనం! ఈ విషయంలో ఇంకా చర్చించడానికి మర్నాడు వస్తున్నానని కాల్మెర్ డాక్టరు తెలియజేశాడు. ఆఫ్రికాలోని నల్లవాళ్ళకి ఈ మందు పనికివస్తే తనకూ పనికివస్తుందని జవాబిచ్చాడు. ఫోనులో ఈ చర్చ జరుగుతూండగా నా పరిశోధనశాలలోనే ఉన్నాను. తక్షణమే ఈ కాల్మెర్ డాక్టరు ష్వాయిట్జర్ అయి ఉంటారని నాకు తోచింది. నా ఊహ సరయిందే. మర్నాడు ఉదయం ఆయన వచ్చేలోపున అక్కడివారికి ఆయన వ్యక్తిత్వాన్ని గురించి, భావాలను గురించి, ఆయన సాధించిన వాటిని గురించీ సవిస్తరంగా చెప్పాను. ష్వాయిట్జర్ ప్రయోగశాలకు రాగానే ప్రయోగశాలాధికారి తిరిగి ఈ టీకా వేయించుకోవడం మంచిదికాదని ఎన్నో విధాల చెప్పాడు. కాని లాభం లేకపోయింది. టీకా వేయించుకోవాలని పట్టు పట్టారు. మందు జాగ్రతకోసం ష్వాయిట్జర్‌ను పాశ్చర్ ఆసుపత్రిలో రెండు రోజులు ఉంచారు. అదృష్టవశాత్తూ ఈ టీకా

వల్ల ష్వాయిట్జర్‌కు దుష్ఫలితాలేమీ కలగలేదు. కాని ఆసుపత్రిలో రెండు రోజులు వుండడంవల్ల పనులు పాడయినాయని విసుక్కున్నారు.”

1934 ఆకురాలు కాలంలో ‘ఆధునిక నాగరికతలో మతం’ అనే విషయంమీద ఆక్స్‌ఫర్డ్, మాంచెస్టర్ కళాశాలలో హిబ్బర్ట్ ఉపన్యాసం ఇవ్వడానికి ష్వాయిట్జర్ తిరిగి ఇంగ్లండు వెళ్ళారు. అక్టోబరు 16–25 తేదీల మధ్య రోజువిడిచి రోజు చొప్పున నాలుగు ఉపన్యాసాలిచ్చారు. వాటినే తిరిగి లండన్ విశ్వవిద్యాలయంలో చెప్పారు. ఈ ఉపన్యాసాలు ఇంతవరకు ప్రచురితం కాలేదు. కాని వీటి సారాంశాన్ని ష్వాయిట్జర్ స్వయంగా వ్రాసి క్రిస్టియన్ సెంచరీ 1934 నవంబరు 21, 28 సంచికలలో ప్రచురించారు. ఈ సారాంశంలోని మొదటి, చివరి పేరాలు :

“నేటి ఆధ్యాత్మిక జీవితంలోని, నాగరికతలోని మతాన్ని గురించి చర్చించబోతున్నాను. మొదటి ప్రశ్న : నేటికాలపు ఆధ్యాత్మిక జీవితంలో మతం ఒక శక్తిగా పనిచేయగలదా ? మీ పక్షాన, నా పక్షాన ఒకటే జవాబు ఇస్తున్నాను : ‘పని చేయలేదు’ అని... కాని చర్చితో సంబంధం పెట్టుకునిన వారిలో చాలా మందికి మతంమీద ఆకాంక్షలు బయలుదేరింది. మంచిదే. కాని మతం శక్తివంతగా పనిచేయదనే యదార్థాన్ని వదులుకోలేం. ఎందుకని ? యుద్ధం......

“మన మిపుడు అజ్ఞానాంధకారంలో తిరుగుతున్నాము. కాని వెలుగులో తిరుగాడుతున్నామనే విశ్వసిస్తున్నాము. మతం, నైతిక చింతన కలిసిపోయే కాలం వస్తుంది. మన జీవి

తాలలో నైతికాదర్శాలకు చురుకు కలిగిస్తే ప్రజలంతా అలాగే చేస్తారనే విశ్వాసంతో మన నైతిక చింతనల కలయికకు పాటుపడదాం. వెలుగువైపు దృష్టినిలిపి చింతన మన కోసం ఏమి సిద్ధంచేసి పెడుతుందో అనేవిషయం ఆలోచిద్దాం."

ష్వయిట్జర్ నవంబరులో గిఫర్డ్ ఉపన్యాసా లివ్వడానికి ఎడిన్‌బరో వెళ్ళారు. అక్కడ వారానికి మూడు వ్యాఖ్యానాలు 'సహజ తత్త్వశాస్త్రం, సహజ నీతిశాస్త్ర సమస్యలు' అనే విషయంమీద పది ఉపన్యాసా లిచ్చారు. ఈ ఉపన్యాసాలలో ఇండియా, చీనా, గ్రీసు, పర్షియా దేశ మహా మేధావులతో ప్రారంభించి మానవమేధా పురోవృద్ధిని విశదీకరించారు భారతీయ తత్త్వచింతనా పరిణామంమీది అధ్యాయం దీర్ఘం అవడం వల్ల ప్రత్యేక గ్రంథంగా ప్రచురించాలని నిశ్చయించారు. దీని జర్మన్ అనువాదం 1934లో మ్యూనిచ్‌లో బెక్ అనే ఆయన ప్రచురించారు. ఫ్రెంచిభాషలోకి ష్వయిట్జర్ 1936 లో స్వయంగా అనువదించారు. ఆ సంవత్సరమే పారిస్‌లో పయట్ అనే ఆయన ప్రచురించారు. ఇంగ్లీషులోకి సి. ఇ. బి. రస్సెల్ సతి అనువదించారు. 1936 లో లండన్‌లోని హడన్ అండ్ స్టేటన్ కంపెనీవారు, అమెరికాలో హెన్రీ హోల్ట్ కంపెనీవారు ప్రచురించారు. గ్రంథ రచనలో గాంధీ స్నేహితులు సి. యఫ్. ఆండ్రూస్ ముఖ్యంగా 'నేటి భారతీయ తత్త్వచింతన' అనే అధ్యాయరచనలో సహకరించారు. భారతదేశ విషయాలలో ప్రామాణికుడయిన ప్రొ. వింటర్ నిట్జ్ విమర్శనార్థం ష్వయిట్జర్ పంపిన భాగాలు పరిశీలించారు. చీనా ప్రామాణిక తత్త్వ

వేత్తకు చూపించిన తరవాత ష్వాయిట్జర్ చీనా మేధావుల మీది గ్రంథం ప్రచురింప దలిచారు.

"హాంబ్రట్స్, గిఫర్డ్ ఉపన్యాసాలలో కొంతవరకు చెప్పిందే చెప్పడమయింది: ఈ రెండూ కలిసి నాగరికతా తత్త్వం అనే పుస్తకంలో విస్తరించిన ఇతివృత్తపు ప్రబోధరూపానికి సంక్షిప్తంగా ఇవి ప్రాతినిధ్యం వహిస్తాయి."

ష్వాయిట్జర్ గిఫర్డ్ ఉపన్యాసాలివ్వడానికి ఎడిన్‌బరో వెళ్ళేటప్పటికి లబ్రేడర్‌నుంచి సర్ విల్‌ఫ్రెడ్ గ్రెన్‌ఫెల్ వచ్చి ఉండడం సంభవించింది. ఉభయులకూ కావలసిన మిత్రుడొకడు సమావేశం కలిపించారు. "మా మా ఆసుపత్రుల నిర్వహణను గురించి మాట్లాడుకున్నాం. కణితిలేళ్ళు (Reindeer) మాయమయి పోయాయని ఆయన గోలపెట్టాడు. దొంగతనాలు, పాముకాట్లవల్ల మేకలు మాయమయినాయని నేను గోల పెట్టాను. ఆ తరవాత కడుపుబ్బ నవ్వుకున్నాం. రోగులకు చికిత్స చేయవలసిన వైద్యులంగా గాక, పశువులతో సంబంధించిన రైతులంగా మాట్లాడుకుంటున్నాం." అని ష్వాయిట్జర్ ఆ సమావేశాన్ని వర్ణించాడు.

వారు బయలుదేరుతూంటే మామూలుగా అతిథులు సంతకంచేసే పుస్తకం వారి చేతికిచ్చారు. గ్రెన్‌ఫెల్ సంతకం చేసారు. ఇక ష్వాయిట్జర్ వంతు. అతని కాయం పెద్దది. గ్రెన్‌ఫెల్ మరీ పొట్టి. వారిద్దరికీ గల ఈ తేడాకి ష్వాయిట్జర్‌కు నవ్వొచ్చింది. వెంటనే ఆ పుస్తకంలో "తెల్ల ఎలుగుగొడ్డును కలుసుకుని నీటిగుర్రం ఆనందించింది" అని వ్రాసారు.

1935 జనవరి 14 న స్ట్రాస్‌బర్గ్ నగరంలోని రమణీయమయిన ఉద్యానవనాలలో ఒక దానికి 'ష్వాయిట్జర్ ఉద్యానవనం' అని పేరుపెట్టి షష్టిపూర్తి ఉత్సవం జరిపారు. ఫిబ్రవరి ఆఖరున ష్వాయిట్జర్ తిరిగి లాంబరెనీ వెళ్ళారు. నవంబరు ప్రారంభంలో మళ్ళీ ఎడిన్‌బరోలో గిఫర్డ్ ఉపన్యాసాలివ్వడానికి ఒప్పుకున్నందున లాంబరెనీలో ఏడు నెలలు మాత్రమే ఉండగలిగారు.

ఈ ఉపన్యాసాలివ్వడానికి బ్రిటన్ వెళ్ళినప్పుడు వరసగా రెండు నెలలపాటు ఉపన్యాసాలు, జంత్రసమ్మేళన ప్రదర్శనాలు ఇచ్చారు. "పర్యటనలో కొంత కాలంపాటు నా స్నేహితుడు, సహవాసి అయిన సి. టి. కాంపియన్ నాతో కూడా వున్నారు. యిదే చివరి పర్యాయం మేము కలిసి గడపడం. కొన్ని సంవత్సరాల తరవాత నేను ఆఫ్రికాలో వుండగా ఆయన చనిపోయారనే దుర్వార్త వినవలసి వచ్చింది" అని ష్వాయిట్జర్ వ్రాసారు.

ష్వాయిట్జర్ అంటే బ్రిటిష్‌వారికి మహా ప్రేమ అని అనేక విధాల వెల్లడయింది. లీడ్స్‌లో ఆయనకి అతిథ్యం ఇచ్చిన ఒకాయన ఇలా వ్రాస్తున్నారు :

"నా ఇల్లు సామాన్యమయింది. వారు వస్తున్నారంటే మాకు కొద్దిగా భయం వేసింది. కాని ఆయన మా గదిలో అడుగుపెట్టగానే మా మనసులు కుదటపడ్డాయి. ఆయన తనతో కూడా సుహృద్భావ వాతావరణం, ఆనందప్రద వాతావరణం కొనివచ్చారు... ఏడేళ్ళ నాకూతుర్ని ఒళ్ళో కూర్చోబెట్టుకుని పియానో వాయించి వినిపిస్తూ, మెట్లమీాద దానిచేత

వాయింపిస్తూన్న దృశ్యం ఇప్పటికీ నా కనులకు కడుతూనే వుంది."

ష్వాయిట్సర్ పీటర్‌బరో సందర్శించినపుడు, "కొద్ది గంటలలో అటు దంతవైద్యుణ్ణి కలుసుకోవడం, ఇటు చర్చి ఆర్గన్ మీద వాయించడం, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం, మంచి నేర్పుగల దుబాసి సహాయంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తూ స్వభాషలో ప్రసంగం వింటున్నామా అని భ్రమచెందేట్టు చేయడం" అక్కడి మతాచార్యులు (Dean) స్మృతిపథంలో శాశ్వతంగా నిలిచిపోయాయి.

కాంటర్‌బరీ మతాచార్యులు డా. హ్యూలెట్ జాన్సన్ ఇలా వ్రాస్తున్నారు:

"డా. ష్వాయిట్సర్ మా నగరం సందర్శించడం మహా గొప్ప సంఘటన. నా కచేరీ గదిలో 150_200 మంది శ్రోతలనుద్దేశించి ప్రసంగించారు... వారి రూపురేఖలు వారు చేప్పే దానిని వేయిరెట్లు ప్రకాశింపజేసాయి... వారు, గ్రన్ ఫెల్, నేను, జపాన్ క్రైస్తవులు కవాగా ఆ క్రిందటి సంవత్సరం చీనాలో వరదలవల్ల బాధితులయినవారి సహాయార్థం వెళ్ళాలని ఒక ప్రతిపాదన వచ్చింది. ఏర్పాట్లు సాగలేదు. చివరికి నే నొక్కడినే వెళ్ళాను. డా. ష్వాయిట్సర్ నాతో కూడా రావడం సంతోషదాయకమేననీ, కాని ఆఫ్రికాలో పనులు తనను బంధించివేసాయనీ, ముసలి గుర్రంవలె అలవాటు చొప్పున అక్కడ బండి ఈడ్వడానికి కావలసిన బలం ఇంకా ఉందనీ వ్రాశారు...

"ఆయనలోని ఆశాభావం, శక్తి, ఉల్లాసం కొంద లయిన గుణాలన్నీ కలిసి ఆయన మహా పురుషుడనే భావం కలగజేస్తాయి. ఇటువంటి మహాపురుషుణ్ణి నే నింతవరకు చూడ లేదు. ఒక విధంగా ఆయనకు, గ్రెన్ ఫెల్‌కి చాలా పోలిక లున్నాయి. కాని ష్వాయిట్జర్‌లో గొప్ప పండిత్యం, విజ్ఞానం అధికంగా ఉన్నాయి. అయితే ఆ పాండిత్యం, విజ్ఞానం పైకి కనపడనీయడు... ఆయనలోని మానవత తక్కిన గుణాలన్నిటినీ తోసి రాజంటుంది..."

1936 వసంతకాలంలో ష్వాయిట్జర్ ఆయన ఎక్కువగా ప్రేమించే స్విట్జర్లాంటు దేశంలో ఉపన్యాసాలు, జంత్ర గోష్ఠులు జరిపారు... తక్కిన కాలమంతా గన్స్‌బాచ్‌లో వ్రాసుకుంటూ గడిపారు. భారతీయ తత్త్వవేత్తలను గురించిన గ్రంథం ఫ్రెంచిభాషలోకి అనువదించారు. 'నాగరికతా తత్త్వం-జీవితంయొక శ్రద్ధాభక్తులు' అనే ఆయన గ్రంథం మూడో సంపుటం రచించడానికి ఎక్కువకాలం వినియోగించారు. అక్టోబరులో స్ట్రాస్‌బర్గ్‌లోని సెయింట్ అరూలియా చర్చి ఆర్గన్‌మీద ఆయన వాద్యం లండన్ కొలంబియా రికార్డు కంపెనీవారు రికార్డుచేశారు.

జనవరి చివరకు "మూడవ సంపుటం" వ్రాతప్రతి వెంట తీసుకొని ఆరవపర్యాయం ఆఫ్రికాకు బయలుదేరి వెళ్ళారు. ఈ తడవ ఆ మూడవ సంపుటం పూర్తిచేయడం సాధ్యమవుతుం దనే వారి విశ్వాసం. కాని ఆసుపత్రిలో బాధ్యతలు హెచ్చి నందువల్ల ఈ సంపుటం పూర్తిచేయడానికి వ్యవధి చిక్కలేదు. 1933 లో ఆఫ్రికా నల్లజాతివాళ్ళ జీవితాలకు, భావాలకు

సంబంధించిన గాథలు చిన్న గ్రంథంగా వ్రాయగలిగారు. ఈ గ్రంథాన్ని 1933 లో మీానర్ లీప్జిగ్‌లో ప్రచురించారు. 1941 లో ఫ్రెంచి అనువాదాన్ని పారిస్‌లో పయట్ ప్రచురించారు. 1938 లో అలెన్ అండ్ అన్‌విన్ కంపెనీవారు లండన్‌లోను, 1941 లో హెన్రీ హోల్ట్ న్యూయార్కులోను ఇంగ్లీషు అనువాదం ప్రకటించారు.

1937 లో ఆసుపత్రి సమీపంలో ఒక నీటిబుగ్గ బయట పడింది. ష్వాయిట్జర్ డొరొథీ మానరింగ్ కన్య జ్ఞాపకార్థం దానికి ఆమె పేరుపెట్టారు. ఈ మానరింగ్ కన్య లండన్‌లోని డా మాడేరాయడన్ గిల్డ్‌హౌసు ఫెలోషిప్‌కి గౌరవ కార్యదర్శిని. ఈ సంస్థ లాంబరెనీ ఆసుపత్రికి చాలా సహాయం చేసింది. ష్వాయిట్జర్ రాయడెన్‌కన్యను ఇలా వ్రాశారు:

"అదృష్టవశాత్తూ ఎండిపోనడమంటూ ఎరగని నీటి బుగ్గ ఒకటి బయటపడింది. బుగ్గలోకి చుట్టూ భూమి కూలిపోకుండా పెద్ద సిమెంటు బండలు 750 అడ్డంపెట్టాము. ఈ బండలను నేనూ హౌస్కునె సతి కలిసి తయారు చేశాము."

1938 లో లాంబరెనీ ఆసుపత్రి రజతోత్సవ సందర్భంలో ఒగేలే ప్రాంతలో నివసించే పాశ్చాత్యులు యక్సురే యంత్రం కొనేందుకని 90 వేల ఫ్రాంకులు ష్వాయిట్జర్‌కి బహూకరించారు. కాని దూరదృష్టిలో ఆలోచించి యక్సురే యంత్రానికి బదులు మందులు మొదలయిన అత్యవసర వస్తులను అమితంగా తెప్పించడానికి వారిసమ్మతి పొందారు. ఇంతలో యుద్ధం వచ్చింది. ష్వాయిట్జర్ దూరదృష్టితో చేసిన ఈ పని వివేకవంతమయిందని తేలింది.

యుద్ధకాలంలో, ఆ తరవాత

ష్వాయిట్సర్ కుటుంబం తిరిగీ యుద్ధాన్ని ఎదుర్కో వలసి వచ్చింది. 1937 కి ముందే యుద్ధం తప్పదని వారికి స్పష్టంగా తెలుసు. యుద్ధం ఏ నిమిషాన్నయినా రావచ్చనీ, ఆసుపత్రికి యూరపునుంచి వచ్చే సహాయం ఆగిపోయే ప్రమాదం ఉండనీ ముందుగానే ఊహించారు. అందుకని 1937 లో, 1938 లో ష్వాయిట్సర్ సతి అమెరికా వచ్చి ఆసుపత్రి నిధి పోగుచేయడానికి ఉపన్యాసా లిచ్చారు. పాత స్నేహితులను కలుసుకున్నారు కొత్తవారిని స్నేహం చేసుకున్నారు. ఆమె కుమార్తె రేనా కూడా వెంటఉంది.

1939 ఫిబ్రవరి 1 న డా. ష్వాయిట్సర్ బోర్డో వచ్చారు విశ్రాంతి కావలసిఉండేమో వెంటనే గన్స్‌బాచ్ వెళ్ళారు.. యుద్ధభయం యూరపునంతటినీ ముంచెత్తుతోంది. ఆయన మూటాముల్లే విప్పకుండానే మళ్ళా వెంటనే బోర్డో వెళ్ళి తాను వచ్చిన నావలోనే తిరిగీ ఆఫ్రికాకు బయలుదేరారు. తన జీవితంలో 30 సంవత్సరాలు ఆఫ్రికాలో నల్లవాళ్ళకి సేవ చేశారు. ఈ సమయంలో వాళ్ళని రక్షించాలనేకోరికే ఈ ఆకస్మిక ప్రయాణానికి మూలకారణం. ఈ తడవ ఆయనవెంట భార్య వెళ్ళలేదు.

యుద్ధం ప్రారంభంకాగానే ష్వాయిట్సర్ అమెరికాలోని స్నేహితునికి ఇలా వ్రాశారు :

"యుద్ధంవల్ల ఉత్పన్నమయిన అనేక సమస్యలను ఇచ్చటి నల్లవాళ్ళు కంగారుపడుతున్నారని మాకు తెలుసు.

ప్రేమతత్వాన్ని బోధించే తెల్లవాళ్ళు ఒకరిగొంతు ఒకరు కోసుకుంటూ ఏసుప్రభువు ఆదేశాలను గాలికి వదలివేయడం ఎలా సంభవమయింది? ఈ ప్రశ్నకు మేమూ జవాబివ్వ లేకుండా ఉన్నాం. ఈ విషయమయి చింతనాపరులు నన్ను ప్రశ్నించినపుడు నేనీ విషయం విశదీకరించాలని కాని, పరిష్కరించాలని కాని యత్నించకుండా మహాభయంకరమయినది. అగ్రాహ్యమయినది మనముందున్నదని మాత్రమే చెప్తున్నాను. ఈ అమాయిక ప్రజలమధ్య తెల్లవారి నైతిక మతప్రాబల్యం ఈ యుద్ధంవల్ల ఎంతవరకు క్షీణించిపోయిందో ముందుముందుగాని చెప్పలేము. కాని ఆ ప్రాబల్యం క్షీణిస్తుందనే నా సంకోచం."

డా. ష్వాయిట్జర్ లాంబరెనీలో యుద్ధకాల పరిస్థితులను వర్ణిస్తూ ఒక ప్రకటనపత్రం వ్రాసి, 1947 జనవరిలో అమెరికాలో ప్రచురించారు. దానిలోని కొన్నిభాగాలు ఈ కింద ఉల్లేఖిస్తాను:

"1939 మార్చి 5 న చిన్న స్టీమరులో నేను తిరిగి ఒగోవె నదిలో బయలుదేరాను. ఈ నదినుంచి సముద్రంలో నావ ప్రవేశించేలోగా ఎటువంటి సంఘటనలు జరుగుతాయో అనే ఆలోచనతో నా గుండె కొట్టుకోసాగింది. ఆ తరవాత కొన్ని నెలలపాటు ఆసుపత్రి నిధిలో కావలసిన మందులు ఆఫ్రికాలో దొరికినంతవరకు కొన్నాను. దొరకనివాటిని యూరపునుంచి పంపమని వ్రాశాను. అదృష్టవశాత్తూ యుద్ధం ప్రారంభంకాకముందే ఈ సరకులు మాకు చేరాయి.

"శస్త్రచికిత్స చేయించుకొనే నిమిత్తం దేశం మధ్య నుంచి వచ్చిన రోగులను చాలామందిని స్టీంబరులో వారి వారి ఇండ్లకు పంపించివేసాము. మందులు మొదలయినవి చాలా పొదుపుగా వాడవలసి ఉన్నందున అత్యవసర పరిస్థితుల లోనే శస్త్రచికిత్స చేస్తున్నాము. తీవ్రరోగులనుకూడా పంపించి వేశాము. వీరందరినీ వారివారి ఇళ్ళకు పంపివేస్తుంటే మాకెంతో విచారం వేసింది. ఏమయినాసరే ఉండిపోతామని బతిమాలినా నిరాకరించవలసి వచ్చింది. ఇండ్లకు వెళ్ళేవారిలో కొంతమంది స్టీమరుమీద, కొంతమంది మోటారుబోట్లమీద వెళ్ళారు. కాని తక్కినవారు అడవిబాటలవెంట ఎంతోదూరం నడిచి వెళ్ళవలసి వచ్చింది. చివరికి ఎలాగయితేనేం అంతా వెళ్ళిపోయారు. మనసును కరిగించే దృశ్యాలు పూర్తయినాయి!

"బోర్డో, ఆఫ్రికాలమధ్య తిరిగే 'టూజా' అనే నావ మార్చిలో ఫినిస్టర్ అగ్రం దగ్గిర మునిగిపోయింది. కొద్ది మంది ప్రయాణీకులను మాత్రమే రక్షించడం సాధ్యమయింది. ఇలా చనిపోయినవారిలో మా జిల్లావాళ్ళు చాలామంది ఉన్నారు. ఆ నావతోపాటు యూరపునుంచి మాకు పంపిన సరుకుకూడా నాశనమయిపోయింది.

"1940 లో డిగాలే సైన్యాలు, విచీసైన్యాలు లాంబ రెనీని వశపర్చుకోడానికి పోరాటం సాగించాయి. మా ఆసు పత్రి లాంబరెనీకి 212 మైళ్ళ దూరంలో ఒగేవేనదికి ఎగు వన ఉంది. 600 గజాల వెడల్పు నదీశాఖ మా ఆసుపత్రిని లాంబరెనీనుంచి వేరుచేస్తోంది. మా ఆసుపత్రిమీద బాంబులు వేయవద్దని ఉభయపక్షాల వైమానికులను వారి నాయకులు

ఆదేశించినందున నష్టమేమీ వాటిల్లలేదు. తెల్లవాళ్ళు, నల్ల వాళ్ళు మా ఆసుపత్రిలో తలదాచుకున్నారు. లాంబరేన్ వైపున కొయ్యగోడలకు లావుపాటి ఇనపరేకులు అడ్డంపెట్టి ఎదురుగా వచ్చిపడే బాంబుల ప్రమాదం తప్పించుకున్నాము.

"1940 లో మా వలస ప్రభుత్వం మిత్రరాజ్యాల వారితో సహకరించసాగింది. అందువల్ల ఫ్రాన్సుతోను, యూరపుఖండంతోను సంబంధాలు తెగిపోయాయి. కాని ఇంగ్లండుతోన, అమెరికాతోను, మధ్యమధ్య ఇంగ్లండుద్వారా స్వీడన్‌తోనూ సంబంధాలు పెట్టుకోవడానికి వీలుచిక్కింది. తదితర దేశాలతో తపాలా ఏర్పాట్లకు చాలాకాలంపట్టింది కొంతకాలంవరకు ఆఫ్రికాలోని వ్యాపారస్థలాలలో ప్రతిది అమ్మకానికి దొరికేది. చాలామాట్లు వర్తకులు చవకధరలకు వరిధాన్యం నాకు అమ్మజూపారు. చవకగా అమ్మడానికి కారణం ఆ ధాన్యం మంచి రకమయినవి కాకపోవడమే. వాటిలో అప్పుడే పురుగు ప్రవేశించింది. బలవంతాన చాలా ధాన్యం నాకు అంటగట్టారు. అదృష్టవశాత్తూ వీటిని నిలవచేయడానికి కావలసిన స్థలం ఉంది. మూడేళ్ళపాటు ఆసుపత్రి రోగులకు భోజనం ఇబ్బంది లేకుండా పోయింది. ఈ దేశంలో ఎక్కువగా నిలవ ఉంచుకోవడం మంచిది. పంటపంటకి మధ్య అరటి పండ్లు మొదలయినవి దొరకడం కష్టం. వర్షాలు అధికంగా కురిసి కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదంకూడా ఎక్కువ. అదృష్టంకొద్దీ ఈ కారణాన యుద్ధకాలంలో కరువు సంభవించ లేదు. కాని యుద్ధకాలంలో నేను భయపడినంతా జరిగింది. 1944 వేసంగిలో తోటలు వేసేందుకని అడవులను శుభ్రం

వేశారు. అందులోని చెత్తా చెదారం తగలబెట్టడానికి వర్షం అడ్డం వచ్చింది. 1942 నుంచీ జిల్లా అధికారి వరి వండించమని ఇక్కడి వారిని ఒత్తిడి చేస్తున్నారు. నేనే గనక జోలెడు వరి ధాన్యం ముందుగా సంపాదించక పోయినట్లైతే పిల్లలకు ఆహారం ఇవ్వలేక బడులు మూసివేసినట్లే నేనూ ఆసుపత్రి మూసివేయవలసి వచ్చేది.

“1940 ఆఖరున నేను ఆశ్చర్యంలో మునిగిపోయాను. నాకు కావలసిన మందులూ అవి చెప్పితే పంపిస్తామని అమెరికా నుంచి కబురు వచ్చింది. సంవత్సరం తరవాత 1942 లో మాకు ఆ సరుకులు చేరాయి. మా దగ్గరున్నవన్నీ అయిపోవచ్చాయి. సరిగ్గా సమయానికి అమెరికానుంచి సరుకు దిగింది. పెట్టెలలో మందులు మాత్రమే కాదు. ఉపయుక్తమయిన వస్తువులు ఇంకా అనేకం ఉన్నాయి. పెట్టెలు తెరిచి చూస్తూంటే మాకు కావలసిన వస్తువులు కనిపించే సరికి హర్షధ్వానాలు మిన్నుముట్టేవి. వీటిలో ముఖ్యంగా చెప్పుకోతగ్గవి రబ్బరు చేతితొడుగులు (Gloves). ఇవి నా చేతులకు సరిగా సరిపోయాయి. కొన్ని నెలలనుంచీ శస్త్రచికిత్స చేసేటప్పుడు చాలీచాలని తొడుగులు వాడవలసి వచ్చింది. వంటపాత్రలు కొత్తవి వచ్చాయి. వంటసాలవారికి సంతోషం పట్టసాధ్యం కాలేదు. తరవాత ఇంకా కొంత సరుకు దిగింది. 1943 లో వచ్చిన చెప్పులు, కళ్ళజోళ్లు మాలో చాలా మందికి ఎంతగానో ఉపకరించాయి.

“1941 లో వచ్చిన చందాలలో ఏదో ఒక మాదిరిగా ఆసుపత్రిని నడిపించాము. తరవాత 1942, 1943 లలో

చందాలు అధికంగా రావడంవల్ల ఇంకా కొంత మంది రోగులను క్రమంగా చేర్చుకునే అవకాశం లభించింది. ఇప్పుడు అవసరంగా చేర్చుకోవలసిన వాళ్ళందరినీ వివిధ దేశాలలోని నా మిత్రుల సహాయంవల్ల చేర్చుకోగలుగుతున్నాను. నేను వారికెంతో కృతజ్ఞుణ్ణి. మా కెంతో ప్రోత్సాహం లభించింది. ఇచ్చటి శీతోష్ణస్థితిని భరించడం కష్టం. ఇటువంటిచోట ఎక్కువ కాలం ఉండి, అలసిపోయినకొద్దీ పని ఎక్కువయేది. దీనికి ఎక్కువగా కారణం తెల్లజాతి రోగులు. వారాలతరబడీ ఆసుపత్రిలో ఖాళీ అంటూ ఉండేది కాదు. ఇచ్చటి శీతోష్ణస్థితితోపాటు ఆహారంలో క్షారం లోపించడమే వీరి అనారోగ్యానికి ప్రధాన కారణం. అదృష్టవశాత్తు స్విట్జర్లండు, అమెరికాలలో తయారయిన క్షార ఔషధాలు మా వద్ద కొల్లలుగా ఉన్నాయి. క్షారం జీర్ణం అవడానికి సహాయపడే భాస్వర మందులు ఫ్రాన్సునుంచి వచ్చాయి. ఇంగ్లండు, అమెరికా, స్విట్జర్లండు దేశాలనుంచి కాలేయ, లోహవర్జీకరణాలు వచ్చాయి.

"మగతరోగ నివారణోద్యమం ప్రభుత్వం చేపట్టింది. మా పనల్లా ఇలాంటి రోగులను 'వలస ఆరోగ్యశాఖ'కు పంపించడమే. నదికి దిగువున ఈ మగత రోగులకోసం ప్రత్యేకంగా శిబిరం స్థాపించబడ్డది. వైద్యులు, వారి తెల్లసహాయకులు గ్రామాలకు వెళ్ళి భూతఅద్దాల సహాయంతో అక్కడివారి రక్తంలో ఈ రోగ క్రిములున్నాయేమో పరీక్షిస్తున్నారు. దురదృష్టవశాత్తూ మా ప్రాంతంలో ఈ జాడ్యం తగ్గడానికి బదులు నానాటికీ హెచ్చుతోంది.

"నల్లజాతివాళ్ళల్లో కుష్ఠురోగం ఎక్కువ. ఈ రోగుల విషయంలో మేము ఎక్కువగా ఆందోళన పడుతున్నాము. ఇంగ్లండునుంచి వచ్చిన 'డిఫ్తీరియా టాక్సాయిడు' ఈ రోగం మీద బాగా పనిచేస్తోంది. అయితే ఏం లాభం? రోగం తగ్గేవరకూ ఆసుపత్రిలో ఉండే ఓపిక వీరికి లేదు. రోగం కాస్త తగ్గుముఖం పట్టి, పుండ్లు మానడానికి ఆరంభించగానే ఇక మందు అవసరం లేదనుకుని ఇంటికి వెళ్ళిపోయేవారు. కొద్ది నెలల తరవాత రోగం బాగా ముదరగానే తిరిగి ఆసుపత్రికి చేరుకునేవారు. ఇటీవల కుష్ఠురోగ నివారణ విషయంలో ఎక్కువ ఆశ కనిపిస్తోంది. మడగాస్కర్‌లోని ఫ్రెంచి డాక్టర్లు ఆ దీవిలో దొరికే ఒక మొక్కతో చేసిన మందుమీద పరిశోధనలు సాగిస్తున్నారు. ఈ మందుతో కుష్ఠుపుండ్లు త్వరగా నయమవుతున్నాయి. అమెరికాలో ప్రొమైన్ అనే మందు మంచి ఫలితాలిస్తున్నది.

"అడవిజంతువులు చేసిన గాయాలతో నల్లవాళ్లు మా ఆసుపత్రికి వచ్చిపడుతూంటారు. చెదపురుగులుకూడా ఇక్కడ ఎక్కువే. కొంత నష్టం జరిగిన తరవాతగాని ఇవి ఎక్కడనుంచి బయలుదేరుతున్నదీ తెలుసుకోవడం కష్టం. దానికోసరమని ఆసుపత్రి అంతా గాలించాలి. వీటి మూలంగా ఎంతో శ్రమ. కాలం వృథా అయిపోతోంది. ఇంతవరకు వీటిని పారదోలడానికి ఏ మందూ సరిగా పనిచేయలేదు. డిడిటీ ఉపయోగిస్తే వీటి బాధ నివారణ అవుతుందని ఆశగా ఉంది.

"ఏనుగుల మూలంగాకూడా మాకు అపరిమితమయిన నష్టం వాటిల్లుతోంది. ఇవి నల్లవాళ్ళ ఆరటితోటలలో ప్రవే

శించి వాటిని నాశనం చేస్తూండడంవల్ల ఆసుపత్రికి కావలసిన అరటిపండ్లు దొరకడం కష్టమవుతూవున్నది. ఈ మృగాలు మాకెంత చేరువలోకి వస్తాయో తెలుసుకునే అవకాశం కొద్ది వారాల క్రితం నాకు కలిగింది. ఆసుపత్రి స్థలంలో కొందరు నల్లవాళ్లు మొక్కలు నాటుతూంటే సరిహద్దులను తిరిగి సరి చేయవలసి వచ్చింది. నేను సరిహద్దుల వెంట రాళ్లు పాతిస్తుండగా మానవకంఠాల లాంటివి వినిపించాయి. పనివాళ్ళ నుద్దేశించి, "యేమిటిదంతా? ఆడవాళ్ళు పిల్లలు ఏంచేస్తున్నారు?" అన్నాను. వాళ్ళు నవ్వుతూ, 'ఈ ఆడవిలో మీ గొంతు వినిపించేసరికి కోతులకి వళ్లు తెలీడంలేదు' అని జవాబిచ్చారు.

"యుద్ధం వచ్చిపడడంతో కలపవ్యాపారం పడిపోయింది. కూలీ చవకయింది. చాలా కాలంనుంచీ వాయిదా వేసు కుంటూ వచ్చిన చిన్నచిన్న పనులు ఇపుడు ప్రారంభించాలని నిశ్చయించుకున్నాను. సేద్యం కోసరం చాలా ప్రదేశం నరికి శుభ్రం చేయాలి నదీసానువులమీది మా పెద్దతోట వర్షాలకి దిగజారిపోనారంభించింది. ఇలా జరగకుండా చేయాలంటే గట్టి పునాదులమీద అనేక వందలగజాల గోడకట్టాలి. రాళ్లు కట్టడం ఏమంత తేలిక కాదు. ఈ చుట్టుపక్కల అవి ఎక్కువగా దొరకవు. పిడుగుపాటువల్ల దెబ్బతిన్న వీథులు బాగు చేయాలి. కొండలనుంచి వచ్చిపడే నీరునుంచి రక్షించడానికి శాశ్వతంగా గోడలు కట్టవలసి వచ్చింది. యుద్ధం ఆరంభమైన తరవాత మొదటి రెండు సంవత్సరాలు ఈ అవసర పనులలో నిమగ్నులయిన కూలీలమీద అజమాయిషీ చేస్తూ మధ్యాహ్న వేళలు గడిపాను.

"యుద్ధకాలంలో కీలకంగా అత్యవసరమయిన రోడ్లను నిర్మించడంతో మా దేశంలో 1941 నుంచి గొప్ప మార్పు వచ్చింది. కేప్ టౌను నుంచి అల్జీర్స్‌కి వెళ్ళే రాజబాట లాంబరెనీ మీదుగా వెళ్ళుతుంది. కాని ఈ కొత్త రోడ్లు చక్కగా నిర్మాణం కాకపోవడంవల్ల వీటిమీద ప్రయాణం చేయడం సుఖంగా ఉండదు. కాని ప్రయాణ సదుపాయాలలో ఒక అడుగు ముందుకు వేశామనే చెప్పాలి.

"1939 వసంత, వేసవికాలాలలో ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు నర్సులు స్విట్జర్లండులోని తమతమ ఇండ్లకు వెళ్ళారు. ఇక్కడ పని నేను, డా. లడిస్లాస్ గోల్డ్‌స్మిడ్, డా. అన్నా విల్డ్‌కాన్ నడుపుకోవలసి వచ్చింది. డా. గోల్డ్‌స్మిడ్ 1933 నుంచి ఇక్కడ పనిచేస్తూ 1938 లో శెలవుమీద యూరపు వెళ్ళి తిరిగి వచ్చారు. డా. విల్డ్‌కాన్ లాంబరెనీలో 1935 నుంచి 1937 దాకా పనిచేసి యూరపు వెళ్ళింది. 1940 జనవరిలో యుద్ధం మూలంగా నానా అగచాట్లూ పడి ఎలాగో తిరిగి ఇక్కడికి చేరుకుంది. డా. విల్డ్‌కాన్ చేరుకోగానే గెట్రూడ్ కాచ్ సతి విమానంలో స్విట్జర్లండు వెళ్ళింది.

"1943 లో డా. గోల్డ్‌స్మిడ్ శెలవుమీద బెల్జియం కాంగోలో కొన్ని నెలలపాటు గడిపారు. ఆయనగారు లేనపుడు ఆసుపత్రి పనులు సక్రమంగా నడిపి డా. విల్డ్‌కాన్ 1944 లో కొన్ని నెలలు శెలవుమీద వెళ్ళింది. 1944 ఏప్రిల్ నుంచి మాకు సమీపంలో ఉన్న వ్యాధిగ్రస్తరోగుల శిబిరంలో ప్రభుత్వ వైద్యుని బదులు పనిచేయడానికి డా గోల్డ్‌స్మిడ్ పూనుకున్నారు. ఆ తరవాత ఉదయంపూట శస్త్రచికిత్స చేసే

టపుడు, మధ్యాహ్నం మూడుగంటలసేపు వీరు మాకుసహాయం చేస్తుండేవారు.

"1941 వేసవిలో నా భార్య లాంబరెనీ చేరుకుంది ఫ్రాన్సునుంచి ఏదోవిధంగా లిస్బన్ చేరుకుని అక్కడనుంచి ఒక పోర్చుగీసుస్టీమరులో కాంగో ముఖద్వారంలో ఉన్న అంగోలా అనే పోర్చుగీసు వలసకువెళ్ళి అక్కడనుంచి మళ్ళీ చుట్టుతిరిగి బెల్జియం కాంగోమీదుగా ఆగస్టులో ఇక్కడకు వచ్చింది.

"యుద్ధారంభకాలంలో ఆసుపత్రి తగ్గించివేయడంవల్ల కొంతమంది నర్సులు ఇతరత్రా పనులు చూచుకుంటున్నారు. నలుగురు నర్సులు మాత్రమే మిగిలారు. నా భార్య వంతుల ప్రకారం వీరికి బదులు పనిచేసి యుద్ధం ప్రారంభమయిన దగ్గర నుంచి ఏకబిగువున పని చేసిన వీరికి విశ్రాంతి కలగజేసింది. శస్త్ర చికిత్సకు కావలసిన సన్నాహం చేసేది, అవసరమయినప్పుడల్లా సహాయం చేసేది, ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయడంలో నాకు తోడ్పడేది, నేను అనుకున్నంతకంటె ఎక్కువగానే ఇక్కడి శీతోష్ణస్థితిని తట్టుకోగలిగింది. రోజంతా ఏదో పని చేస్తూనే ఉంటుంది. ఆమె సహాయం చాలా అమూల్యమయినది.

"1938 నుంచి మాతో కూడాఉన్న నోడ్జినీ సతి 1943 జూన్ ఆరంభంలో స్విడ్జర్లండువెళ్ళింది. అక్కడనుంచి ఆరునెల్లకు ఇంటికి చేరుకోగలిగింది. ప్రయాణానికి కావలసినవస్త్రాలన్నీ సంపాదించుకుని కోచ్ సతి జులైలో తిరిగివచ్చి నోడ్జినీ స్థానంలో పని చేయసాగింది. స్విడ్జర్లండునుంచి వచ్చేటపుడు మందులు పెట్టెలకు పెట్టెలు కూడా తెచ్చింది. ఆమె వచ్చిరావడంతోనే

వంటశాల వ్యవహారాలు చేపట్టింది. డచ్చి నర్సు మేరియా సతి అనారోగ్యంగా ఉన్నందున ఆమెకి సహాయం చేయసాగింది.

మేరియా సతి అనారోగ్యం మూలంగా పనిచేయలేక పోవడంవల్ల 1944 వ సంవత్సరమంతా మేము ఇబ్బంది పడ్డాం. ఆగస్టులో ఆమెని కమరూన్ కొండలలోని ఆసుపత్రికి పంపాను. ఆమె అక్కడ కోలుకొని 1945 లో విమానంలో బయలు దేరి హాలండు విముక్తిదినాలలో పారిస్ చేరుకుంది.

"ఇప్పుడు ఆసుపత్రి పనిఅంతా కోచ్ సతి చూస్తోంది. ఎమ్మా వంటపని, తోటలపని, ఇంటిపని చూస్తోంది. చాలా కాలంపాటు నలుగురికి బదులు ముగ్గురు నర్సులే పనిచేశారు. మేము ఎంత అలిసిపోయామో మా కప్పుడు తెలిసివచ్చింది. అపరిమితమయిన ఎండే కాకుండా విరామం లేకుండా పని చేయడంవల్ల మా కీ అలసట కలిగింది. రోజువారీ పనులు నిర్వహించాలంటే, కృంగిపోయే మనస్తత్వం అలవడ్చుకో రాదని ఒకరి కొకరం చెప్పుకున్నాము.

"మే 7 న యూరపులో యుద్ధం ముగిసిందనే వార్త విన్నాము. నేను వ్రాతబల్లముందు కూర్చుని అత్యవసర మయిన ఉత్తరాలు వ్రాసుకుంటున్నాను. రెండు గంటలకు బయలుదేరే స్టీమరుకు వీటిని అందివ్వాలి. సరిగా ఆ సమ యానికి ఒక తెల్లరోగి నా కిటికీ దగ్గరకు వచ్చి యూరపులో యుద్ధవిరామ సంధి ప్రకటించారని చెప్పాడు. అతను అసు పత్రికి వచ్చేటప్పుడు కూడా రేడియో తెచ్చాడు. నేను ఉత్త రాలు వ్రాయడం పూర్తిచేయాలి. తరవాత ఆసుపత్రికి వెళ్లి తీరాలి. మధ్యాహ్నంపూట మా ఆసుపత్రి గంట గణగణా

మోగింది. ఈ శుభవార్త వినడానికి అందరమూ పోగయి నాము. ఆ తరవాత బాగా అలసిపోయినప్పటికీ హోటలో పని ఎంతవరకు అయిందో చూడడానికి నేను కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళాను. యుద్ధం అంతం కావడం గురించి, దానిలోని అర్థం గురించి సాయంకాలంగాని నేను ఆలోచించలేకపోయాను. బయట చీకటిలో తాటిచెట్లు అల్లల్లాడుతున్నాయి. క్రీస్తుకు పూర్వం 6 వ శతాబ్దంలో జీవించిన లావ్ - సే అనే చీనా మేధావి సూక్తులు నేను చిన్న పుస్తకంలో వ్రాసిపెట్టి ఉంచాను. దానిని అలమారాలో నుంచి తీసి యుద్ధంమీద, విజయంమీద ఆయన చెప్పిన మాటలు చదివాను. 'ఆయు ధాలు వినాశనకరమయినవి. అవి ఉత్తముల పరికరాలు కావు. గత్యంతరంలేకనే వీటిని ఉపయోగించడం. శాంతి భద్రతలే సత్పురుషులకు ఉత్తమమయినవి. జయిస్తారుగాని విజయం వారికి సంతోషం కలిగించదు. ఆ విజయానికి సంతోషించేవారు హత్యకీ సంతోషించేవారే. ఉత్తర క్రియలలో పాల్గొన్నట్టు సేనాధిపతి విజయోత్సవాలలో పాల్గొనాలి. లక్షలాది మానవులను నిలువునా హత్యచేసినందుకు కన్నీళ్ళు కాలువలు కట్టేటట్టు ఏడవాలి. కాబట్టి యుద్ధంలో జయించినవారు విషా దోత్సవాలలో పాల్గొంటున్నట్టు భావించుకోవాలి.'

యూరపులో యుద్ధం ఆఖరయింది కాబట్టి మా సహా యార్థం కొత్తగా నర్సులు డాక్టర్లు రావడానికి వీలవుతుందని ఆశించాం. ప్రయాణానికి ముందు తతంగం కొన్ని నెలలు పట్టింది. కాట్మన్ సతి లిబ్రవిలీకి విమానంలో వచ్చి అక్కడ నుంచి ఆగస్టులో లాంబరెనీ చేరుకుంది. ఆమె రాగానే పని

ప్రారంభించడంవల్ల నాకూ - హాస్క్-నెచ్ సతికి కొంత విశ్రాంతి చిక్కింది.

"1941 ఆగస్టు నుంచి నా భార్య లాంబరెనీలోనే ఉండి 1945 సెప్టెంబరు వర్షాకాలం ప్రారంభమయేముందు యూరపుకు బయలుదేరి వెళ్ళింది. అప్పటినుంచీ వాతావరణం బాగున్నకాలంలోనే అంటే మే నుంచి సెప్టెంబరు వరకు వచ్చి పోతూండేది.

"మా వలసలోని పాశ్చాత్యులను ఇంటికి తీసుకువెళ్ళడానికి 'ప్రావిడెన్స్' అనే నావ అక్టోబరులో వచ్చింది. అనారోగ్య కారణంగా సాధ్యమయినంత తొందరలో వెళ్ళిపోవలసిన వారితోసహా మాజిల్లాలోని వందలకొలది తెల్లవాళ్ళు ఆ నావ ఎక్కి వెళ్ళారు.

యుద్ధం పూర్తి అయింది. ధరలు క్రమేపీ పెరిగి పోతున్నాయి. ఎంత మితంగా ఉన్నా ఆసుపత్రి ఖర్చు పూర్వంకంటె నాలుగురెట్లు ఎక్కువ అవుతోంది. విదేశాలనుంచి వచ్చే సరుకులకేగాక అరటిపండ్లు మొదలయిన వాటికికూడా ఎక్కువ ధరపెట్టి కొనవలసి వస్తోంది. అందువల్ల నల్లవాళ్ళ కూలీకూడా ఎక్కువయిపోయింది. వీటన్నిటిని మించి యూరపుకు రాకపోకలకు డబ్బు విపరీతంగా అయిపోయింది."

యుద్ధకాలంలో 8 సంవత్సరాలపాటు శెలవు తీసుకోకుండా లాంబరెనీలో ఉన్న ఎమ్మా హాస్క్ నెచ్ 1945 లో ఇలా వ్రాసింది:

"నేను డా. ష్వాయిట్జర్ ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తున్నాను. లాంబరెనీలో నేను పనిలో చేరి 20 సంవత్సరా

లయింది. యుద్ధకాలమంతా నేను డాక్టరుగారితో కలిసి పని చేశాను. మేమంతా విపరీతంగా అలిసిపోయాము. కాని మాలోకల్లా డాక్టరుగారొకరే ధైర్యంగా నిలబడ్డారు

"పగటిపని పూర్తిఅయిన తరవాత వారు ఆర్గన్ వాయించేవారు. రాత్రినిశ్శబ్దంగా వుండేది. చుట్టూ పెద్ద అడవి. మా మా గదులలో ఉండి వారి వాయిద్యం విని సంతోషించేవారం. ఇలా వినడంవల్ల మా మనసులకు స్వస్థత చిక్కేది, ఆత్మకు వికాసం కలిగేది. ఇంటిమీద బెంగలేకుండా డాక్టరుగారి వాద్యం వల్లమనగలిగాను."

"యుద్ధకాలంలో అమెరికాలోని మిత్రులు అందజేసిన సహాయం యెన్నటికీ మరచిపోలేము. ఈ ప్రాంతంలో ఆసుపత్రి ఉండకాని లేకపోతేనా! మాచుట్టూ ఉన్నవారి దుర్దశచూస్తే ఎదో విధంగా ఓపికపట్టి పనిచేయవలసిందే ననిపించేది."

ఈ లోపున, అంటే 1939 మే మధ్యలో, ష్వాయిట్జర్ సతి, ఆమె కూతురు లాంబరెనీకి బయలుదేరారు. వారు ఆఫ్రికా రావడం ఇదే మొదలు. అందరూ మహా సంతోషించారు. డా. ష్వాయిట్జర్ అమెరికాలోని ఒక మిత్రునికి ఇలా వ్రాశారు: "నా కూతురు నా ఆసుపత్రి చూసే అవకాశం కలగడం నా కెంతో సంతోషంగా ఉంది. ఆసుపత్రి ఆవరణలో ఆడుకునే కోతులను, జింకలనుచూసి ఆనందించింది." యుద్ధం ప్రారంభం కావడానికి ముందే వారు యూరపు తిరిగి చేరుకున్నారు. పారిస్‌లో ఆమె భర్తను కలుసుకుంది. చిరకాల స్నేహితుడు, ఆర్గన్ నిర్మాత ఎక్కార్ట్ అనే ఆయనను రేనా పెండ్లాడింది.

1904 లో ఫ్రెంచి ప్రభుత్వం పతనమవగానే సమయంలో ష్వాయిట్సర్ సతి కూతుర్ని, పిల్లల్ని చూడడానికి పారిస్ వెళ్లింది. దక్షిణ ఫ్రాంసువారంతా ఎలా పారిపోయారో రేనా అమెరికాలోని ఒక స్నేహితురాలికి ఇలా వ్రాసింది: "అవసర మయిన వస్తువులన్నిటినీ వేసుకుని మా చిన్న కారులో బయలు దేరాము. మా అమ్మ, నా భర్త, నా కూతురు, నేను ఫ్రాన్సుగుండా ప్రయాణం చేశాము. కారులోనే నిద్రపోతూ, ఏది దొరికితే అదే తింటూ రోడ్ల మీద సుమారు నెలరోజులు గడిపాము."

లియాన్‌లో ఎక్హర్ట్‌కి ఉద్యోగం, అద్దెకు ఇల్లుదొరి కాయి. వారు అక్కడ స్థిరపడకముందే రేనాకి ఇంకో బిడ్డ పుట్టింది. 1941 వేసవిలో ష్వాయిట్సర్ సతి భర్తను కలుసుకోవ డానికి ఆఫ్రికా వెళ్ళింది. ఆతరవాత ఎక్హర్ట్ దంపతులు స్విట్జ ర్లండు వెళ్ళారు. జూరిచ్‌లో ఎక్హర్ట్‌కి ఒక ఆర్గన్ నిర్మాణ కంపె నీలో ఉద్యోగం దొరికింది. తరవాత తరవాత ఆయన ఆకంపె నీకి డైరక్టరు అయినారు. ష్వాయిట్సర్ రచనల సంపుటిని ప్రచు రించిన ప్రచురణ కర్తలు ఆసుపత్రి సహాయకులకు పంపడానికి జాబితా ఇమ్మని కోరగా ష్వాయిట్సర్ "నేనింతవరకు చూడని నా మనుమలకు మనుమరాండ్రకు నాలుగేసి కాపీలు పంపండి" అని జవాబు యిచ్చారు.

యుద్ధం ప్రారంభంకాగానే లాంబరేనీలోనే ఉండి మానవ సేవను కొనసాగించడమూ లేక ఆసుపత్రిని కట్టేసి యూరపు తిరిగివెళ్ళడమూ ఏంచేయాలో తోచకుండాఉందని ష్వాయిట్సర్ అమెరికాలోని మిత్రులకు వ్రాసారు. తరవాత ఆసుపత్రిని నడ

పాలని ష్వాయిట్జర్ నిశ్చయించుకొన్నట్లు వినగానే ఆ అమెరి కన్ స్నేహితులు కలుసుకొని సహాయం పంపేవిషయం ఆలో చించారు.

1939 చివర ఈ విధంగా అమెరికాలో ఆల్బర్ట్ ష్వాయి ట్జర్ ఫెలోషిప్ అనే సంస్థ ఆవిర్భవించింది. 'ఆదిమ అడవి అంచున' అనే గ్రంథం ఆఖరి అధ్యాయంలో ష్వాయిట్జర్ 'ఫెలో షిప్ 'అనేపదం ఉపయోగించారు. అందుకని అమెరికన్ మిత్రులు తమ సంస్థకు ఆ పేరు పెట్టారు. "బాధా చిహ్నితుల సోదర బృందం"గురించి ష్వాయిట్జర్ వ్రాశారు. అందులో "ఈసంస్థలో సభ్యులెవరు ? శారీరకబాధ ఆతురత అనుభవించిన విశ్వమానవు లంతా ఒకటే. వీరందరు ఒకరితో ఒకరు బంధింపబడ్డారు. మాన వునకు దాపరించే బాధలు.వీరందరికీ తెలుసు. బాధనుంచి విముక్తి పొందాలనే ఆ కాంక్ష ఎటువంటిదో వీరు ఎరుగున్నారు."

ఈ సంస్థను స్థాపించడానికి సన్నాహాలు జరుగుతున్నా యని విని ష్వాయిట్జర్ ఇలా వ్రాసారు : "ఇక అమెరికానుంచి సహాయం వస్తుందని విని నా మనసు ఎంతో కుదటపడింది. ఇదంతా ఏదో అద్భుతంగా ఉంది. తగినంత కృతజ్ఞత మీాకు నేను చూపలేను." ఏచర్చితోగానీ, ఏ మతప్రచారక సంస్థతో గానీ తదితర ఏ సంస్థతోనూ సంబంధంలేని తన పనిస్వభా వాన్ని గురించి ఈ లేఖలో వారు వివరించారు. ఈ సంస్థ స్వరూపం సాధ్యమయినంత సామాన్యంగా ఉండాలని సలహా ఇచ్చారు. తన పనిలో పూర్తిగా ఆధ్యాత్మికసంబంధం. ఆసక్తి కలిగించేందుకుగాను వ్యక్తులు ఒకరినొకరు కలుసుకునే విధానం అవలంబించడం మంచిదని చెప్పారు.

ష్వాయిట్జర్ కార్యకలాపంలో అమెరికావారికి ఆసక్తి విపరీతమయిపోయింది. కాలిఫోర్నియాలో ఈ సంస్థకు శాఖ ఏర్పడింది. ఈ శాఖ వేలకొలది డాలర్లు వసూలుచేసి పంపింది. ఆ ప్రాంతంలో ష్వాయిట్జర్ కార్యకలాపంలో నిరంతరం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ఆలిస్ ఎహ్లర్ సతి 'హార్సికార్డ్సు' వాయించడంలో నేర్పరి. ఆమెకు యూరపులో ష్వాయిట్జర్ దంపతుల పరిచయం కలిగింది. లాంబరెనీ సహాయార్థం పశ్చిమ దేశాలలో ఆమె చాలా ప్రదర్శనా లిచ్చింది.

అమెరికాలో ఆర్గన్ వాద్యవేత్తలు తమ సంస్థద్వారా ష్వాయిట్జర్‌కి ఎంతో సహాయం అందజేశారు. ఈ విషయంలో ఎడ్వర్డ్ నీస్ బెర్జర్ అనే ఆయన చొరవ తీసుకుని అనేక ప్రదర్శనా లిచ్చారు.

ఆస్ట్రేలియా, న్యూజిలండులనుంచి కూడా ఆల్బర్ట్ ష్వాయిట్జర్ ఫెలోషిప్‌ను గురించి సమాచారం పంపమని ఉత్తరాలు రాసాగాయి. జాతిసామరస్య కార్యకలాపంలో ష్వాయిట్జర్ల అంతర్జాతీయ ప్రాధాన్యం వారు గుర్తించారు. ఆస్ట్రేలియా ప్రెస్బిటేరియన్ చర్చి డైరెక్టరు ఇలా వ్రాశారు: "ప్రస్తుతం ఇటలీలో ఉన్న ఒక న్యూజిలెండు చాప్లెన్ (మత గురువు) తో మీకయిన పరిచయాన్ని పురస్కరించుకుని మెల్బోర్న్‌లో ఉన్న నాకు ఆఫ్రికా వ్యవహారాలను గురించి మీరు వ్రాయడం ఆశ్చర్యకరమయిన అంతర్జాతీయత."

1945 జనవరి 14 వ తేదీకి ష్వాయిట్జర్‌కి 70 ఏళ్ళు నిండాయి. అమెరికా అంతటా సంగీత సంఘాలు, వారపత్రి

కలు, చర్చిలు, తదితరసంస్థలు ఆ రోజుకు చాలా ప్రాధాన్య మిచ్చాయి. డా. ష్వాయిట్జర్ 'ఫెలోషిప్'కి ఇలా వ్రాశారు :

నాకు సహాయం పంపుతున్నామంటూ జనవరి 14 న మీరు పంపిన కేబిలు అందింది. చాలా సంతోషించాను. దీనిని పంపడానికి సహాయపడినవారందరికీ ఎంతో కృతజ్ఞత. యూనిటేరియన్ సర్వీసు కంపెనీకి చెందిన డా. జామ్ దగ్గరనుంచి, కాంగ్రిగేషనల్ చర్చిల జనరల్ కౌన్సిలుదగ్గర నుంచి, ఎపిస్కోపల్ చర్చి మిత్రులదగ్గరనుంచికూడా కేబిలులు వచ్చాయి. ఈ మూడుసంస్థలవారూ నన్ను అభినందిస్తూ ఆసుపత్రికి సహాయం పంపుతున్నామంటూ కేబిలు ద్వారా తెలియపర్చారు. ఇంతమంది నా పనికి గొప్ప సానుభూతి ప్రదర్శించడంవల్ల నాలో నూతన శక్తి జనిస్తోంది.

"65వ ఏడు దాటింతరవాత లాంబెరెనీకి నాకు సాయపడడానికివచ్చేవారికిఆసుపత్రిపని అప్పజెప్పి నేనుయూరపులో గ్రంథరచన సాగిస్తూ, వాద్యగోష్ఠులు జరుపుతూ నెలల తరబడి గడుపుదామని తలపోశాను. కొన్ని వారాలపాటు శెలవు పెట్టి విశ్రాంతితీసుకుందామని కలలుకన్నాను. యుద్ధంరావడం మూలాన అంతా తలకిందులయింది. ఈ యుద్ధసమయంలో అలసటతో అవస్థపడ్డాను. కాని ఇక్కడి దారుణ శీతోష్ణస్థితినిఎదుర్కొని రోజల్లా పనిచేయగలుగుతున్నాను."

క్రిస్మస్ సెంచరీపత్రిక 1945ఫిబ్రవరి14వ సంచికలో డా. ష్వాయిట్జర్ 70వజన్మదినోత్సవసందర్భంలో వ్యాఖ్యానిస్తూ ఇలా వ్రాసింది: "తత్వశాస్త్రంమీద గ్రంథం పూర్తిచేయ

గలశక్తి,ఆయనకు కలదనే ఆశిస్తున్నాము. భ్రాతృహత్యలతో కూడిన మన నాగరికతవిలువనుకట్టి జీవితంఎడ శ్రద్ధాభక్తులనే సూత్రానికి మరలవలసిందిగా మనలను హెచ్చరించేందుకు వారికంటె తగినవారు ఇంకెవరున్నారు?...ఆరోజున ఆయన ఏంచేశారో మనకు తెలియదు. కాని ముప్ఫైవళ్ళ క్రితం ఆసుపత్రి స్థాపించినదగ్గరనుంచి గడచిన 11వేల రోజులలో ఆయన చేసినదానికీ ఆరోజునచేసినదానికీ పెద్ద భేదం లేదనే అనుకుంటున్నాము."

జన్మదినంనాడు ఆయన చేసిన పనులనుగురించిన ప్రశ్నకు డా. ష్వాయిట్సర్ ఇలా జవాబిచ్చారు:

"నేను చేయవలసిఉన్న పనికి డెభ్భైవళ్ళవాణ్ణిగాక, ముప్ఫైవళ్ళవాణ్ణయితే బాగుండేది...ఆరోజు నేను ఎలా గడిపానా అని మీరు ఆశ్చర్యపోయిఉండవచ్చు. ఆ రోజు ఆదివారం. రోజూకంటె ఎక్కువపని తగిలింది. నేనూ, నాతోపాటు పనిచేసే డాక్టరూ కలిసి వరిబీజానికి శస్త్రచికిత్స చేశాము. గుండెజబ్బురోగులమూలంగా ఆందోళన ఎక్కువగా పడవలసివచ్చింది. ఉష్ణమండలానికి అలవాటుపడ్డవాళ్ళు కూడా భరించలేనంత ఎండకాసింది."

లండన్‌లోకూడా ష్వాయిట్సర్ డెబ్బదవజన్మదినోత్సవం జరిగింది. క్రిస్టియన్ సెంచరీ పత్రిక బ్రిటిష్ విలేఖరి ఎడ్వర్డ్ షిబిటో 1945 ఫిబ్రవరి 21వ తేదీ సంచికలో ఇలా వ్రాశాడు.

"ఇంతటి స్నేహపాత్రులు, ఇంతటి నిష్కపటమనస్కులు ఈదేశంలో అడుగుపెట్టలేదు. ఎక్కడపడితేఅక్కడ

పేరిని గౌరవిస్తున్నారు... రేడియో ప్రసంగం చేసేముందు అధ్య క్షులు 'మిమ్మల్ని ఏమని పరిచయంచేయమంటా'రని అడిగితే ష్వాయిట్సర్ 'స్కాట్లండులోని కూలివాడిలాగా ష్వాయిట్సర్ ఉంటాడని చెప్పండి' అని జవాబిచ్చారు. వెస్ట్‌మినిస్టర్ అబీలో మొదటిసారిగా ఆర్గన్ వాయించినపుడు శ్రోతలు ఎప్పుడు తలుపులు తెరుస్తారా అని వరుసలో నిలబడ్డారు.

"ఇంతవరకు జీసస్ ప్రబోధాలను వ్యాఖ్యానించిన వారంతా ఆయన తమ యుగానికి చెందినవానినిగా భావించు కుని వ్యాఖ్యానంచేసారు. కాని జీసస్ పూర్వకాలపు వాడనే దృష్టితో ష్వాయిట్సర్ వ్యాఖ్యానించారు." అంటూ డా. మిక్లెని రేడియోలో ప్రకటించారు.

యుద్ధకాలంనుంచి చాలామంది అమెరికన్లు ష్వాయి ట్సర్‌ని ఆయనఆసుపత్రిలో సందర్శించారు. ఆల్బర్టు ష్వాయి ట్సర్ ఫెలోషిప్ కార్యదర్శి, కోశాధికారి అయిన డా. ఎమొరీ రాస్,ఆయనభార్య 1946ఆగస్టులో లాంబెరెనీ వెళ్ళారు. వారి దినచర్యలనుంచి కొంతభాగం ఉటంకిస్తాను.

"సుప్రసిద్ధులయిన డా. ష్వాయిట్సర్ ఆసుపత్రిని చూచినమీాదట కలిగిన అనుభూతిని వర్ణించడానికి తగినశక్తి నిమ్మని 'చదువులరాశిని' ప్రార్థిస్తున్నాను.

"మేము చీకటిపడ్డతరవాత సుమారు 7-30 గంటలకు లాంబెరెనీ చేరుకున్నాము. ఆ చీకటిలోనే లాంచి దిగాము. ఇసుకలో చాలాదూరం నడిచాము. మా టార్చిలైట్ల సహా యంతో మిట్టలు ఎక్కి ఎక్కి పైకివెళ్ళాము. ఆపైన కొండవి. అక్కడక్కడా దీపాలు మిణుకుమిణుకుమంటున్నాయి. అక

స్వాత్తుగా కిటికీలముందుకు చేరుకున్నాము. తొంగిచూడగా లోపల పెద్దగది, గదిలో బల్లమీద భోజనపదార్థాలు, బల్లచుట్టూ జనం కనిపించారు. బల్లమీద మూడు నాలుగు కిరసనాయిలు దీపాలున్నాయి.

నేను మీ దృశ్యం చూస్తుండగా మా మాటలు విని ష్వాయిట్జర్ బల్లదగ్గరనుంచి లేచారు. నేను మా గుమ్మం దగ్గరకు చేరుకునేసరికి ష్వాయిట్జర్ నన్ను లను ఆహ్వానించ డానికి మెట్లమీదకు వచ్చారు. నేము గొప్పవారనిభావించే వీరిని ఈవిధంగా కలుసుకున్నాము. ఆయనతో కలిసి గడిపిన కొద్దిరోజులలో ఆయనగొప్పతనం మా కింకా బాగా తెలిసి వచ్చింది. ఉదయం 7–30 గంటలకు భోజనాలకి గంట మోగింది. రాత్రి మేము వచ్చినప్పటిలాగానే ఈ విచిత్ర ప్రపంచాన్ని అంధకారం ఆవరించి ఉంది. ఏం ప్రపంచం! ఏం ప్రపంచం! ఫ్రెంచి, జర్మన్ గృహాలు, వ్యవసాయక్షేత్ర గృహాలుచూసినవారు దీనిని మనసులో చిత్రించుకోగలరు... ఇంటికిందా, చుట్టూ మృగశాలలాగా ఉంది. కోడిపిల్లలు, బాతులు, టర్కీకోళ్ళు, పిల్లులు, కుక్కలు, లేళ్ళు, పక్షులు మొదలగునవెన్నో ఉన్నాయి. గూడకొంగలు చాలా విశ్వా సంగల పక్షులు. ష్వాయిట్జర్ సతి వాటిని వెళ్ళి నిద్రపొమ్మని ఎంత తరిమినా, అవి రోజూ ష్వాయిట్జర్ చుట్టూచేరే మృగ పక్షిసముదాయంలోవచ్చి చేరుతూనే ఉండేవి... నిజంగా ఆయన రెండవ సెయింట్ ఫ్రాన్సిస్...రాత్రిపూట తత్త్వ శాస్త్రంమీద రచనలు సాగిస్తుండగా దీపంచుట్టూ పిల్లి ముడుచుకుని పడుకునేది. ఆ పిల్లిని కూనఅప్పుడు ష్వాయి

ట్సర్ రక్షించారట. కారల్ బార్తు తదితర తత్వవేత్తలను గురించి మాతో ముచ్చటించేటప్పుడు మధ్యమధ్య దాని తల మీద మృదువుగా నిమిరి దానితోనో, దానిని గురించో మాట్లాడేవారు. ఇంతటి మెత్తటిమనసు, ఇంతటి హాస్య ప్రియత నేనెవరిలోనూ చూడలేదు. భోజనసమయంలో కడుపుబ్బ నవ్వించారు.

"ఆ ఆసుపత్రి న్యూయార్కులోని ఆసుపత్రులలాగా లేదు. ప్రతీదీ ప్రజల సంస్కృతికి అనుగుణంగా ఉండాలని ష్వయిట్సర్ విశ్వాసం. అసంపూర్ణంగా ఉన్నా ఈ ఆసుపత్రి పరిణామంలోను, గుణంలోను గొప్పవిజయమే సాధించింది. చుట్టుప్రక్కల వందలకొలదీ మైళ్ళదూరాన్నుంచి తెల్లవాళ్లూ, నల్లవాళ్లూ వచ్చి మూగుతారు...నానారోగాలతో బాధపడే ఆఫ్రికన్లు ఈ ఆసుపత్రిలో ఎందరోఉన్నారు. డాక్టరుగారితో కలిసి వారి దగ్గరికి ఒకనాడు వెళ్ళాను. వారి యెడ ఆయన దయాదాక్షిణ్యాలు, ఆందోళన, సన్నిహితత్వం చూడ ముచ్చటగా ఉంటుంది."

1947 వేసవిలో డా. చార్లెస్ ఆర్. జాయ్, మెల్విన్ ఆర్నాల్డ్ ష్వయిట్సర్‌ను సందర్శించేందుకు విమానంలో ఆఫ్రికా వెళ్ళారు. డా. ష్వయిట్సర్ పేరు, ఆయనరచనలు అమెరికాలో ఎక్కువ ప్రచారంలోకి తీసుకురావడానికి బీకన్ ప్రెస్సు, తదితర ప్రచురణకర్తలు పూనుకున్నారు. ఈ సందర్భంలో ప్రచురించదలచిన గ్రంథంలో ఆసుపత్రిబొమ్మలు వేయాలని తలపెట్టి ఛాయాచిత్రాలు తీసుకోవాలనికూడా వారు వచ్చారు. వారు మామూలు సందర్శకులు గారు.

నాలు ఆసుపత్రికూటంలో సవారయిపోయారు. ఈ చిత్రమయిన డాక్టరు ఎదుర్కొనే సమస్యలలో, ఆందోళనలలో, ఆశలలో, పథకాలలో, స్వప్నాలలో వీరు భాగస్వాములయి పోయారు. 'నాగరికతాతత్త్వం' అనే గ్రంథం పూర్తిచేయాలని ష్వాయిట్జర్ ఎంత ఆందోళనపడుతున్నారో వారు చెప్పగా వినాలి.

"రాత్రి బాగా పొద్దుపోయినతరవాత చదువుకి, ఆఫీసుకి, పడకకి ఉపయోగించే చిన్నగదిలో మినుకుమినుకుమనే దీపంముందు కూర్చుని వ్రాసుకుంటారు. ఒక్కొక్క అధ్యాయం పూర్తికాగానే తలకిసూటిగా పైనున్న అలమారాపై పొరలో వాటిని పడవేసేవారు. ఇంకా పూర్తికాని అధ్యాయంలతాలూకు కాగితాలను వెనకసక్కన తీగలతో మేకుకు వేలాడవేసేవారు.'వేటగాడు జీనస్ పక్షులను వేలాడగట్టినట్టు' అని నవ్వేవారు.

పదిసంవత్సరాల ఈ మధ్య ప్రపంచవ్యవహారాలపై మొదటిసారిగా మాట్లాడుతూ డా. ష్వాయిట్జర్ మాతో ఇలా అన్నారు: "ప్రచారంస్థానంలో నిజమయిన నిజాన్ని అర్థంచేసుకునేశక్తిని మనం ప్రవేశపెట్టాలి. నేటి దేశభక్తికి బదులు మానవజాతికంతటికీ గర్వకారణమయే గొప్ప దేశభక్తిని ప్రతిష్ఠించాలి. ఆదర్శజాతీయతకుబదులు సర్వసామాన్యమయిన నాగరికతతో కూడిన మానవతను ప్రవేశపెట్టాలి. యథార్థమయిన ఆదర్శాలు లేని సంఘానికిబదులు నాగరికతారాజ్యంలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలి...నిజమయిన ఆధ్యాత్మికతను కోల్పోయిన మనస్తత్వానికిబదులు

అభ్యుదయం సాధ్యమనే విశ్వాసం నెలకొల్పాలి. ఇవి మన ముందున్న పనులు.”

సుమారు 10 సంవత్సరాలపాటు శెలవుతీసుకోకుండా డా. ష్వయిట్సర్ లాంబెరెనీలోనే ఉండిపోయారు. 1948 నవంబరులో వారు గన్స్‌బాచ్ తిరిగివచ్చేసరికి వారు పొందిన అలసటకు మిత్రులు చాలా ఆందోళనపడ్డారని మార్టిన్ సతి తెలిపింది. ‘నల్ల అడవికొండలలోని కోనింగ్స్‌ఫీల్డ్‌లోను, స్విట్జర్లండులోను విశ్రాంతితీసుకున్నతరవాత తిరిగి బలం పడుతోంది. స్విట్జర్లండులో ఉండగా తన కూతురి సంతానాన్ని మొదటిసారిగా చూచారు. 1949 వేసవిలో అమెరికా రావాలని అనుకుంటున్నట్లు వారి శారు.”

ఇన్ని సంవత్సరాల పొడుగునా అమెరికా రమ్మని ఆహ్వానాలు వెళ్ళుతూనేఉన్నాయి. ఆ ఆహ్వానాలలో కొన్నింటిని ఉల్లేఖిస్తాను.

‘లవెల్ ఉపన్యాసా’ లిచ్చి ఆతరవాత త్రిశత సార్షికోత్సవాలలో పాల్గొనవలసిందిగా హార్వార్డు విశ్వవిద్యాలయం ఆహ్వానించింది. ప్రిన్స్‌టన్‌లోని ‘ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్’ అక్కడికి వచ్చి ‘మానవసంప్రదాయం’ పూర్తిచేయవలసిందని కోరింది. ఇవిగాక ఇంకా ఎన్నోవిద్యా పరిషత్తులు, మత సంస్థలు, సంగీతసమితులు వచ్చి ఉపన్యాసాలు వాద్యప్రదర్శనాలుఇమ్మనికోరాయి. చివరకుకోలొరాడ్‌లోని ఆస్పెన్‌లో జరిగే గోథే ద్విశత జయంత్యుత్సవాలకు స్మారకోపన్యాసంఇవ్వడానికి డా. ష్వయిట్సర్ అంగీకరించారు.

సంపూర్ణం.

తరవాత తరవాత డచ్చి, ఫ్రెంచి, డేనిష్, ఫిన్నిష్ భాషలలో కూడా వెలువడింది.

ఇందులోని బొమ్మలు రమణీయంగా ఉన్నాయి. రిచార్డ్ క్లాసెన్ 1914 లో లాంబరీనీకి కలపకొనడానికి వచ్చినప్పుడు ఆ చుట్టుపక్కల తీసిన ఛాయాచిత్రాల ననుసరించి ఈ బొమ్మలు గీయబడ్డాయి. ఈ గ్రంథంలో నేను ఇచ్చిన [illegible] నా కార్యక్షేత్రాన్ని [illegible] ప్రాంతాన్ని [illegible]. వలసరాజ్యాల విషయం నా [illegible] ప్రస్తావించకపోతే ఇంతవరకూ [illegible] నాకు అవకాశం చిక్కదు.

ఈ ఆదిమజాతి వారిమీద పరిపాలనను నడిపే హక్కు మన కెవ్వరిచ్చారు? వారిమీద పరిపాలన సాగించి ఆర్థికంగా లాభం పొందడానికి [illegible] అటువంటి హక్కు మనకు లేదు. [illegible] సుఖసంతోషాలతో జీవనం గడిపే స్థితికి తీసుకు [illegible] పాటుపడితే మాత్రం అటువంటి హక్కు ఉంది. వారంతట వారు జీవించే అవకాశం నిజంగా ఉంటే వారితో లేక సంబంధం పెట్టుకోకుండా ఉండడం మంచిది. కాని ప్రపంచ వాణిజ్యం అందరినీ అలముకుంది. దానిని ప్రతిఘటించే శక్తి మనకీలేదు వాళ్ళకీలేదు. తమ స్వాతంత్ర్యం నశించి పోయిందని వాళ్ళు భావిస్తున్నారు. ఈ వాణిజ్యం మూలంగా ఆర్థిక, సాంఘిక సంబంధాలు మారిపోయాయి. వాణిజ్యంద్వారా లభించిన ఆయుధాలు, అధికారం ఆధారం చేసుకుని నల్ల జాతులవారిని బానిసలుగా తయారుచేశారు. కొద్దిమంది భాగ్యవంతులుకావడానికి ఈ నల్లజాతిజనం ఎగుమతీ వ్యాపారంలో పనిచేయవలసివచ్చింది. బానిసవ్యాపారపు రోజుల్లో